ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

విశాఖపట్నం

: fb.com/vaartha Digital

కోల్‌కతాలో భూకంపం.. జనం పరుగులు

5లో

సోషల్ మీడియాపై నియంత్రణా, నిషేధమా?

Published from Visakhapatnam, Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

28-2-2026 శనివారం సంపుటి: 32 సంచిక: 28 పేజీలు: 16 వెల: 6.50



## హైకోర్టు కొత్త సిజెగా జస్టిస్ లీసా గిల్

### 'సుప్రీం' కొలీజియం సిఫారసు

**విజయవాడ,ఫిబ్రవరి 27,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ హైకోర్టు నూతన ప్రధాన న్యాయమూర్తి(సీజె)గా జస్టిస్ లీసా గిల్‌ను నియమించాలని సుప్రీంకోర్టు కొలీజియం సిఫారసు చేసింది. ప్రస్తుత సిజె జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాగూర్ మరో 2 నెలల్లో రిటైర్ కానున్నారు. ఈ నేపథ్యంలో కొలిజియం ఈ నిర్ణయం తీసుకుంది. జస్టిస్ లీసా పంజాబ్ హర్యానా హైకోర్టులో న్యాయమూర్తిగా విధులు నిర్వర్తిస్తున్నారు. బిఎ. బిఎల్. ఎల్‌ఎల్‌ఎం పూర్తి చేసిన ఈమె 1990లో న్యాయవాదిగా ప్రాక్టీస్ మొదలుపెట్టారు. 2014లో పంజాబ్ హర్యానా జడ్జిగా నియమితులయ్యారు.



# కేజ్రీవాల్, కవితకు క్లీన్‌చిట్

## ఢిల్లీ లిక్కర్ స్కాంలో సిసోడియా సహా 23 మందిపై అభియోగాలు కొట్టివేత

- సిబిఐ ఛార్జిషీట్‌లో మెరిట్‌లేదన్న రౌస్ అవెన్యూ కోర్టు
- దర్యాప్తు అధికారిపై శాఖాపరమైన విచారణకు ఆదేశం
- ట్రయల్ కోర్టు తీర్పును హైకోర్టులో సవాల్ చేసిన సిబిఐ
- రాజకీయ కుట్రతోనే కేసు: కేజ్రీవాల్

**దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో ఆమ్ ఆద్మీ పార్టీ అధినేత, ఢిల్లీ మాజీ సిఎం ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్‌కు భారీ ఊరట లభించింది. ఢిల్లీ లిక్కర్ పాలసీ కేసులో ఆయనపై ఉన్న అభియోగాలను కొట్టివేస్తూ రౌస్ అవెన్యూ కోర్టు తీర్పు ఇచ్చింది. అంతేకాదు ఆయనతో పాటు మనీష్ సిసోడియా, కల్వకుంట్ల కవిత తదితరులు 23 మందిపై ఉన్న అభియోగాలను కూడా తొలగించినట్టు పేర్కొంది. ఈ కేసు విచారణ సందర్భంగా సిబిఐ దాఖలు చేసిన చార్జ్‌షీట్‌లో మెరిట్ లేదని రౌస్ అవెన్యూ కోర్టు స్పష్టం చేసింది.**



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 27:** లిక్కర్ పాలసీ కేసులో అరవింద్ కేజ్రీవాల్, మనీష్ సిసోడియా సహా అందరు నిందితులను విడుదల చేశారు, ఢిల్లీ కోర్టు సిబిఐని తప్పుపట్టింది. లిక్కర్ పాలసీ కుంభకోణానికి సంబంధించిన అవినీతి కేసులో ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి, ఆమ్ ఆద్మీ పార్టీ అధినేత అరవింద్ కేజ్రీవాల్‌ను శుక్రవారం ఢిల్లీ కోర్టు విడుదల చేసింది. రౌస్ అవెన్యూ కోర్టుల ప్రత్యేక న్యాయమూర్తి జితేంద్ర సింగ్ కూడా ఈ కేసులో ఆప్ నాయకుడు మనీష్ సిసోడియాను విడుదల చేశారు. ముఖ్యంగా, ఈ కేసులో నిందితులైన 23 మందినీ న్యాయమూర్తి విడుదల చేశారు. వారు కుల్దీప్ సింగ్, నరేందర్ సింగ్, విజయ్ నాయర్, అబిషేక్ బోయిన్‌పల్లి, అరుణ్ పిళ్లై, మూత గౌతమ్, సమీర్ మహేంద్రు, మనీష్ సిసోడియా, అమన్‌దీప్ సింగ్ ధాల్, అర్జున్ పాండే, బుచ్చిబాబు గోరంట్ల, రాజేష్ జోషి, దామోదర్ ప్రసాద్

>>2

# ఉద్యాన హబ్‌గా 'సీమ'

## సాగుకు ఉచిత విద్యుత్ కోసం రూ.13,722 కోట్లు

### ఏలూరు వద్ద అతిపెద్ద కోకో సీటీ

### ఆక్వాకల్చర్ హబ్‌గా రాష్ట్రం అభివృద్ధి

### వ్యవసాయం, అనుబంధ రంగాల పద్దులపై అసెంబ్లీలో సిఎం చంద్రబాబు



**విజయవాడ.ఫిబ్రవరి27,ప్రభాతవార్తప్రతినిధి:** వ్యవసాయరంగంలో ఆంధ్ర ప్రదేశ్ విప్లవాత్మక విధానాలు పాటిస్తుందని సీఎం చంద్రబాబు తెలిపారు. అనేక సంస్కరణలను అమలు చేస్తోందన్నారు. పంట ఉత్పత్తులకు గిట్టుబాటు ధర కల్పించే దిశలో చర్యలు తీసుకుందన్నారు. వ్యవసాయం, అనుబంధ రంగాలు, హౌసింగ్ బడ్జెట్ పద్దుపై శాసనసభలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రసంగిస్తూ జాతీయ స్థూల ఉత్పత్తిలో 10 శాతం మేర వ్యవసాయం నుంచి ఏపీ కంట్రిబ్యూట్ చేస్తోంది అన్నారు. వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేయడానికి నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటలు, ఫుడ్ ప్రాసెసింగ్, మార్కెటింగ్, ప్రభుత్వ మద్దతు అనే పంచ సూత్రాల విధానాన్ని అమలు చేస్తున్నామన్నారు. 22.5 లక్షల వ్యవసాయ పంపుసెట్లు ప్రస్తుతం పనిచేస్తున్నాయి. ఈ ఏడాది 69 వేల కనెక్షన్లు కొత్తగా ఇచ్చామన్నారు. వ్యవసాయానికి ఉచిత విద్యుత్ కోసం 2025-26ఆర్థిక సంవత్సరంలో రూ.13,722 కోట్లు కేటాయించాని పేర్కొన్నారు. 1250 మెట్రిక్ టన్నుల మైక్రో న్యూట్రియెంట్లను కూడా వ్యవసాయానికి సరఫరా చేశామని, అన్నదాత సుఖీభవ కింద రూ.20 వేల మొత్తాన్ని రైతులకు మూడు విడతల్లో ఇస్తున్నామన్నారు. గతంలో రూ.7500 మాత్రమే రైతులకు ఇచ్చారు. దానికి రెండింతలు మేర రాష్ట్ర ప్రభుత్వం తరపున రూ.14వేలు ఇస్తున్నామన్నారు. 47లక్షలమంది రైతులకు రూ.310 కోట్లు

>>2



## స్థానిక ఎన్నికలపై కౌంటర్ దాఖలు చేయండి

### ప్రభుత్వానికి, ఇసికి హైకోర్టు నోటీసులు

**విజయవాడ,ఫిబ్రవరి 27,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలోని 13,325 గ్రామపంచాయతీలు, 123 పట్టణ స్థానిక సంస్థలకు త్వరలో కాల పరిమితి ముగియనున్నది. ఈ క్రమంలో సకాలంలో ఎన్నికలు నిర్వహించేలా రాష్ట్ర ప్రభుత్వం, ఎస్ఈసీని ఆదేశించాలని కోరుతూ దాఖలైన ప్రజాహిత వ్యాజ్యంపై హైకోర్టు విచారణ జరిపింది. దీనిపై పూర్తి వివరాలతో కౌంటర్ దాఖలు చేయాలని వ్యాజ్యంలో

>>2



## కొత్త సిఎస్‌గా జి.సాయిప్రసాద్

### నేడు బాధ్యతలు స్వీకరణ

**విజయవాడ,ఫిబ్రవరి 27,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నూతన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా జి.సాయి ప్రసాద్ నియమితులయ్యారు. ఆయన శనివారం ఎపి సచివాలయంలో పదవీ బాధ్యతలు స్వీకరించనున్నారు. రాష్ట్ర ప్రభుత్వం గత నవంబరు 29వ తేదీన జిఓఆర్టి సంఖ్య 2230 ద్వారా ప్రస్తుత సిఎస్ విజయానంద్ పదవీ కాలాన్ని మూడు మాసాలు అనగా ఈనెల 28వ తేదీ వరకూ పొడిగిస్తూ తదుపరి సిఎస్ గా ప్రస్తుతం జలవనరుల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా మరియు ఇఓ స్పెషల్ సిఎస్‌టు సిఎంగా ఉన్నసాయి ప్రసాద్‌ను

>>2



మహేంద్ర యాదవ్



కిరణ్ కుమార్ యాదవ్

## వివేకా హత్యకేసు వడివడిగా సిబిఐ దర్యాప్తు

### మహేంద్ర యాదవ్, కిరణ్ యాదవ్‌ను ప్రశ్నించిన దర్యాప్తు అధికారులు

### తమ ప్రాణాలకు ముప్పు ఉందన్న కిరణ్

**పులివెందుల, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త :** వివేకా హత్య కేసు దర్యాప్తులో సీబీఐ మరోసారి వేగాన్ని పెంచింది. మాజీ మంత్రి వైయస్ వివేకానందరెడ్డి కుమార్తె సునీత సుప్రీం కోర్ట్ నందు విచారణపై చేసిన అభ్యంతరాల మేరకు సీబీఐ అధికారులు ముఖ్య నిందితుడైన వైయస్ కుటుంబ బంధువులైన అర్జున్ రెడ్డి, సునీల్ యాదవ్ సోదరుడు కిరణ్ యాధవ్, మహీంద్రా యాదవ్ లను శుక్రవారం సిబిఐ అధికారులు నేరుగా పులివెందులకు చేరుకుని విచారించా రు. యాదాటి కిరణ్ కుమార్ యాదవ్, గొర్ల మహేంద్ర యాదవ్‌లకు హైదరాబా దులోని సీబీఐ కార్యాలయం లో విచారణకు హాజరుకా వాలంటూ ముందుగా నోటీసులు జారీ అయ్యాయి. వారు హాజరు కాలేమని తెలియజేయడంతో సీబీఐ అధికారులు పులివెందుల పోలీస్ స్టేషన్‌లోనే విచారణ చేపట్టారు. మొదటగా గొర్ల మహేంద్ర యాదవ్ సీబీఐ అధికారుల ముందు హాజరై సుమారు రెండు గంటల పాటు ప్రశ్నలకు సమాధానమిచ్చారు. అనంతరం స్టేషన్ నుంచి వెళ్లిపోయారు. అనంతరం వివేకా హత్య కేసులో ఏ2గా ఉన్న సునీల్ యాదవ్ సోదరుడు కిరణ్ కుమార్ యాదవ్ కూడా విచారణకు హాజరయ్యారు. ఇటీవల హైదరాబాద్‌లో కూడా ఆయనను అర్జున్ రెడ్డితో కలిసి ప్రశ్నించినట్లు సమాచారం. ఈసారి పులివెందులలో సీబీఐ అధికారి రోహిత్ యాదవ్ సుమారు రెండు గంటల పాటు కిరణ్ యాదవ్‌ను విచారించారు. సునీత రెడ్డి సుప్రీం కోర్టును ఆశ్రయిస్తూ కిరణ్ యాదవ్, అర్జున్ రెడ్డి కాల్‌డేటాపై విచారణ జరపాలని కోరిన విషయం తెలిసిందే. కోర్టు ఆదేశాల మేరకు సీబీఐ ఈ అంశంపై దృష్టి సారించింది. కిరణ్ యాదవ్ పై అర్జున్ రెడ్డి ల మధ్య గల సంబంధం కాల్ డేట్ పై పలు ప్రశ్నలు వర్షం కురిపించినట్టు తెలిసింది. వివేకా హత్య కేసులో వరుసగా జరుగుతున్న సీబీఐ విచారణలు కేసును మరింత కీలక దశకు తీసుకెళ్తున్నాయి. కాల్‌డేటా విశ్లేషణ, కోర్టు ఆదేశాలు, ప్రత్యక్ష విచారణలతో దర్యాప్తు ముమ్మరమైంది. పులివెందులలో జరిగిన తాజా పరిణామాలు కేసు దిశను ప్రభావితం చేసే అవకాశముందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. వివేక హత్య కేసులో ఎటు నిందితులుగా ఉన్న సునీల్ యాదవ్ సోదరుడు కిరణ్ కుమార్ యాదవ్‌ను సీబీఐ అధికారుల విచారణ అనంతరం మీడియాతో మాట్లాడిన కిరణ్ తో మాట్లాడుతూ సీబీఐ అడిగిన ప్రతి ప్రశ్నకు సమాధానం ఇచ్చానన్నారు. కాల్‌డేటాపై ప్రశ్నలు అడిగినట్లు తెలిపారు. విచారణకు పూర్తిగా సహకరిస్తానని చెప్పారు. తమ ప్రాణాలకు ముప్పు ఉందని ఆరోపించారు.

## గురుకులంలో డయేరియా

### మన్యం జిల్లాలో తల్లిదండ్రుల ఆందోళన

**కురుపాం (పార్వతిపురం మన్యం జిల్లా), ఫిబ్రవరి 27 ప్రభాతవార్త:** పార్వతీపురం మన్యం జిల్లా గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలలో డయేరియా వ్యాప్తి చెందడంతో విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళనకు గురిచేస్తోంది. ఇది ఫుడ్ కారణంగా వ్యాపించి ఉంటుందని పలువురు భావిస్తున్నారు. ఆరో తరగతి చదువుతున్న విద్యార్థులు మండలి హేమలత,కోలక అనసూయ, కొండ గౌరి అనుశ్రీలకు డయేరియా వ్యాపించడంతో విద్యార్థుల్లో కలకాలం రేగింది. వెంటనే వీరికి పాఠశాల ఆవరణలోనే

>>2





## ప్రేమ పెళ్లి విషాదం

### పెళ్లిరోజునే సోదరి భర్తను కొట్టి చంపిన సోదరులు

### వేములపల్లిలో పరువు హత్య



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త:** ఇద్దరూ చిన్నప్పటినుండి కలసి చదువుకున్నారు, వేర్వేరు కులాలు, అయినా ప్రేమించి పెళ్లి చేసుకున్నారు, అయితే యువతి కుటుంబ సభ్యులకు ఈ వివాహం ఇష్టం లేకపోవడంతో ఆమె సోదరులు యువకుడి ఇంటికి వెళ్లి రాళ్లతో పాసవికంగా దాడి చేసే హత్య చేశారు. ఈ సంఘటన తూర్పుగోదావరి జిల్లా

>>2



## కౌన్సిల్ విపక్షనేత బొత్సకు బ్రెయిన్ స్ట్రోక్

### హైదరాబాద్‌కు తరలింపు

**విజయవాడ.ఫిబ్రవరి27,ప్రభాతవార్తప్రతినిధి:** వైఎస్సార్ సీపీ. నాయకుడు , ఏపీ శాసన మండలిలో ప్రతిపక్ష నాయకుడు బొత్స సత్య నారాయణ బ్రెయిన్ స్ట్రోక్‌కు గురయ్యారు. ఆయన నిన్న రాత్రి ఉన్నట్లుండి కుప్పకూలి పోయారు. అపస్మారక స్థితిలోకి వెళ్లిపోయారు. హుటాహుటిన వైద్యులు ఆయనకు వైద్య పరీక్షలు చేసారు. ఆయనకు బ్రెయిన్ స్ట్రోక్ వచ్చినట్లు గుర్తించారు. దీంతో ఆయనను నిన్న హైదరాబాద్‌కు తరలించారు. సిటీ న్యూరో సెంటర్‌లో చికిత్స అందిస్తున్నారు. ప్రస్తుతం బొత్స ఆరోగ్యం నిలకడగానే ఉన్నట్లు వైద్యులు తెలిపారు. గతేడాది జూన్ లో కూడా వెన్నుపోటు దినం సందర్భంగా విజయనగరం జిల్లా చీపురుపల్లిలో నిర్వహించిన నిరసనలో కుప్పకూలిన బొత్స డీహైడ్రేషన్ కాస్త జ్వరంతో ఉండగా బీపీ షుగర్ పెరిగిపోవడంతో అపస్మారక స్థితిలోకి బొత్స వెళ్ళారు. అప్పట్లో ఆయన కోలుకుని, క్రియాశీలకమయ్యారు. ప్రస్తుతం బొత్స పరిస్థితి అన్ని విధాలుగా బాగుందని, రెండు ,మూడు రోజుల్లో బొత్సా ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ అయ్యే అవకాశం ఉందని కుటుంబ సభ్యులు తెలిపారు.


ఎపి సిఎం చంద్రబాబుతో తెలంగాణా డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క

# ఎపి సిఎం చంద్రబాబుతో తెలంగాణ డిప్యూటీ సిఎం భట్టి భేటీ

● కుమారుడి వివాహానికి ప్రత్యేక ఆహ్వానం

విజయవాడ, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త ప్రతినిధి: ఎపి సిఎం చంద్రబాబును తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మర్యాదపూర్వకంగా కలిశారు. తన కుమారుడి వివాహానికి హాజరు కావాలని చంద్రబాబును భట్టి విక్రమార్క ప్రత్యేకంగా ఆహ్వానించారు. భట్టి విక్రమార్క కుమారుడు సూర్య విక్రమాదిత్య వివాహం మార్చి 5వ తేదీన హైదరాబాద్‌లో జరగనుంది. ఈ వేడుకకు సంబంధించిన ఆహ్వాన పత్రికను డిప్యూటీ సీఎం భట్టి, మంత్రి శ్రీధర్ బాబు కలిసి చంద్రబాబుకు అందజేశారు. ఈ సందర్భంగా ఇరు రాష్ట్రాల నేతలు కాసేపు ముచ్చటించుకున్నారు. ఈ సమావేశం పూర్తిగా మర్యాదపూర్వకంగానే జరిగిందని, ఎలాంటి రాజకీయ ప్రాధాన్యత లేదని స్పష్టమవుతోంది. తన కుమారుడి వివాహ వేడుకకు హాజరై వధూవరులను ఆశీర్వదించాలని చంద్రబాబును భట్టి విక్రమార్క కోరారు. ఎపి శాసనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుడిని తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క, తెలంగాణ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు మర్యాదపూర్వకంగా కలిశారు. వీరు ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో అయ్యన్న పాత్రుడిని కలిశారు. ఈ సందర్భంగా తన కుమారుడు సూర్య విక్రమాదిత్య వివాహానికి రావాల్సిందిగా భట్టి ఆహ్వాన పత్రిక అందజేశారు. అనంతరం వారు కాసేపు ముచ్చటించుకున్నారు. కాగా, మార్చి 5వ తేదీన హైదరాబాద్‌లో భట్టివిక్రమార్క తనయుడి వివాహం జరగనుంది.

## యుద్ధ హెలికాప్టర్ ప్రచండలో

# రాష్ట్రపతి ద్రౌపదిముర్ము విహారం!

జైసల్మేర్, ఫిబ్రవరి 27: రాష్ట్రపతి ద్రౌపది ముర్ము శుక్రవారం లైట్ కంబాట్ హెలికాప్టర్ ప్రచండ్‌లో విహరించారు. సుమారు 25 నిమిషాల పాటు ఆమె సోర్టీ నిర్వహించారు. భారత్, పాకిస్థాన్ బోర్డర్‌లో ఉన్న జైసల్మేర్ జిల్లాలో ముర్ము విహరించారు. జైసల్మేర్ ఎయిర్ ఫోర్స్ స్టేషన్ నుంచి హెలికాప్టర్ టేకాఫ్ తీసుకున్నది. టేకాఫ్‌కు ముందు ఆ హెలికాప్టర్ గురించి రాష్ట్రపతి ముర్ముకు కెప్టెన్ బ్రీఫింగ్ ఇచ్చారు. కాక్‌పిట్ నుంచి ఆమె చేతులు ఊపారు. సైనిక దళాల సుప్రీం కమాండర్ హోదాలో ముర్ము విహరించారు. స్వయం సమృద్ధికి శక్తివంతమైన సంకేతంగా ప్రచండ హెలికాప్టర్ నిలుస్తుందని, జైసల్మేర్ జిల్లాలో విహరిస్తున్నానని, మన వీరోచిత సైనికులకు హృదయపూర్వక గ్రీటింగ్స్ చెబుతున్నానని ముర్ము ఆ హెలికాప్టర్ కాక్‌పిట్ నుంచి సందేశం వినిపించారు. సైనికులకు సెల్యూట్ చేస్తున్నానని, జై హింద్, జై భారత్ అని ఆమె అన్నారు. పోక్రాన్ ఫైరింగ్ రేంజ్ సమీపంలో హెలికాప్టర్ చక్కర్లు కొట్టింది. ఇక్కడే ఇవాళ సాయంత్రం వాయు శక్తి పేరుతో విన్యాసాలు నిర్వహించనున్నారు. ఇవాళ్టి సోర్టీతో యుద్ధ హెలికాప్టర్‌లో ప్రయాణించి తొలి భారత రాష్ట్రపతిగా ముర్ము రికార్డు క్రియేట్ చేశారు. గత ఏడాది అక్టోబర్‌లో ఆమె అంబాలా ఎయిర్ ఫోర్స్ స్టేషన్ నుంచి రఫేల్ యుద్ధ విమానంలో విహరించిన విషయం తెలిసిందే. 2023 ఏప్రిల్‌లో ఆమె సుఖోయ్ 30 ఎంకేఐ ఫైటర్ ప్లేన్‌లో ఎగిరారు. హిందుస్తాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ సంస్థ ఎల్‌సీహెచ్ ప్రచండ హెలికాప్టర్ ను నిర్మించింది. పూర్తిగా స్వదేశీ పరిజ్ఞానంతో దీన్ని డిజైన్ చేసి డెవలప్ చేశారు. అడ్వాన్స్‌డ్ ఏవియానిక్స్, స్టీల్త్ ఫీచర్స్, నైట్ అటాక్ కెపాసిటీ, ఎయిర్ టు ఎయిర్ మిస్సైల్స్ తీసుకెళ్లే సామర్థ్యం ఉన్నది.


యుద్ధ హెలికాప్టర్ ప్రచండలోకి ఎక్కిన రాష్ట్రపతి ద్రౌపదిముర్ము


బాలీవుడ్ నటుడు సంజయ్ దత్‌తో నారా లోకేశ్...

# సంజయ్ దత్‌ను కలిసిన నారా లోకేశ్

● రాష్ట్రంలో సినిమా పరిశ్రమ అభివృద్ధి, మౌలిక వసతుల కల్పనపై ఇరువురు నడమ చర్చ
● 'లెజెండరీ బాలీవుడ్ స్టార్ సంజయ్ దత్‌ను కలవడం చాలా ఆనందంగా ఉందంటూ లోకేష్ ట్వీట్

విజయవాడ, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త ప్రతినిధి: ఆంధ్రప్రదేశ్ విద్య, ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ ముంబైలో పర్యటిస్తున్నారు. ఈ టూర్‌లో భాగంగా ప్రముఖ బాలీవుడ్ నటుడు సంజయ్ దత్‌తో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో సినిమా పరిశ్రమ అభివృద్ధి, మౌలిక వసతుల కల్పనపై ఇరువురూ కాసేపు చర్చించుకున్నారు. ముఖ్యంగా ఏపీలో సినిమా షూటింగ్‌లకు అనుకూలమైన వాతావరణం కల్పించడంపై ప్రధానంగా దృష్టి సారించారు. ఎపిలో అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన కొత్త ఫిలిం సిటీని ఏర్పాటు చేసే అవకాశాలపై సంజయ్ దత్‌తో లోకేశ్ చర్చించారు. రాష్ట్రంలో సినిమా షూటింగ్‌లు జరుపుకునే వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా, వేగంగా అనుమతులు మంజూరు చేసేందుకు సింగిల్ విండో విధానాన్ని తీసుకురావాలనే ఆలోచనను ఆయన పంచుకున్నారు. ఈ విధానం వల్ల నిర్మాతల సమయం ఆదా అవ్వడంతో పాటు, ఏపీ వైపు సినీ పరిశ్రమ ఆకర్షితమవుతుందని భావిస్తున్నారు. ఈ భేటీ అనంతరం నారా లోకేశ్ సోషల్ మీడియా వేదికగా స్పందిస్తూ.. "లెజెండరీ బాలీవుడ్ స్టార్ సంజయ్ దత్‌ను కలవడం చాలా ఆనందంగా ఉంది. ఏపీలో సినిమా షూటింగ్ ఎకోసిస్టమ్‌ను సృష్టించే అవకాశాలపై నేను చాలా ఉత్సాహంగా ఉన్నాను" అని పేర్కొన్నారు. పరిశ్రమలు, పెట్టుబడుల ఆకర్షణలో భాగంగానే వినోద రంగాన్ని కూడా ఏపీలో బలోపేతం చేసే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోంది. ఇందులో భాగంగానే లోకేశ్ బాలీవుడ్ ప్రముఖులను కలుస్తూ రాష్ట్రంలోని వనరులను, అవకాశాలను వారికి వివరిస్తున్నారు.

# వ్యవసాయ కూలీల బొలెరో బోల్తా

● ముగ్గురి పరిస్థితి విషమం ● 22 మందికి తీవ్రగాయాలు
● ఆదోని కర్నూలు ఆసుపత్రులలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులు

ఆస్పరి, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త: కర్నూలు జిల్లా ఆస్పరి మండలంలో మొక్కజొన్న కోతకు వెళుతున్న వ్యవసాయ కూలీల బొలెరో వాహనం బోల్తా పడడంతో 25 మంది కూలీలు గాయలపాలయ్యారు. శుక్రవారం మండల పరిధిలోని పుటకలమర్రి బస్‌స్టాప్ వద్ద జరిగిన ఈ సంఘటనలో బోయ చెన్నకేశవ, రాధమ్మ, అనిత పరిస్థితి విషమంగా ఉండటంతో కర్నూలు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. 22 మందిని ఆదోని ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. పుటకలమర్రి గ్రామానికి చెందిన 45 మంది వ్యవసాయ కూలీలు పత్తికొండ మండలం నలకదొడ్డి గ్రామంలో మొక్కజొన్న కోత కోసేందుకు ఉదయం ఆరు గంటలకే గ్రామం నుంచి బయలుదేరారు. గ్రామానికి సమీపాన ఉన్న కర్నూలు బళ్ళారి రోడ్డుకు డ్రైవర్ అతి వేగంతో మలుపు తిప్పగా దీంతో కంట్రోలు తప్పి బొలెరో బోల్తా పడింది. ఈ ప్రమాదంలో గాయపడిన 22 మందిలో చంద్ర, సువర్ణ, యువరాజ్, అశోక్, రాఘవేంద్ర, రంజిత్, నాగరాజు, ముని రంగమ్మ, అరవింద్, పవన్‌కుమర్, వీరేష్, వెంకట్రాముడు, లక్ష్మన్న, జయలక్ష్మి, లక్ష్మి, హానుమంతమ్మ, నారాయణ, చిన్న ముసళి, రామలక్ష్మి, లక్ష్మన్, లక్ష్మినారాయణ, రంగస్వామి, అశ్వినిలను నాలుగు అంబులెన్స్‌లలో ఆదోని ప్రభుత్వ వైద్యశాలకు తరలించినట్లు సి.ఐ.గంగాధర్ తెలిపారు. బాధితుడు వీరేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు.

# కొత్త సిఎస్‌గా జి. సాయిప్రసాద్

>> నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఆమేరకు శనివారం ఉ.11.33 గం.లకు ఎపి సచివాలయంలో సాయి ప్రసాద్ నూతన సిఎస్‌గా పదవీ బాధ్యతలు చేపడతారు. 1991 ఐఎఎస్ బ్యాచ్ ఎపి క్యాడర్‌కు చెందిన సాయి ప్రసాద్ ఎంటెక్ పట్టభద్రులు కాగా 1991 సెప్టెంబరు 15న ఐఏఎస్‌కు ఎంపికై 1992 జూన్ నుండి 1993 మే వరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో వరంగల్ అసిస్టెంట్ కలక్టర్‌గా పని చేశారు. అనంతరం 1993 సెప్టెంబరు నుండి 1995 ఏప్రిల్ వరకు పాడేరు అసిస్టెంట్ కలక్టర్‌గా, 1995 ఆగస్టు నుండి 1997 మార్చి వరకు గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్‌గా పని చేశారు. అనంతరం 1997 మే నుండి 1998 ఆగస్టు వరకు కడప జాయింట్ కలక్టర్‌గా, 2000 జూలై నుండి 2003 జూన్ వరకూ కర్నూల్ కలక్టర్‌గా, 2003 జూన్ నుండి 2003 అక్టోబరు వరకు చిత్తూరు జిల్లా కలక్టర్‌గా పనిచేశారు. 2003 అక్టోబరు నుండి 2004 ఆగస్టు వరకు ఎపి ట్రాన్స్కో జెఎండిగా, 2004 ఆగస్టు నుండి 2006 మే వరకు ఇపిడిపిసిఎల్ సిఎండగా, 2006 మే నుండి 2010 ఫిబ్రవరి వరకు ఎపి సిపిడిసిఎల్ సిఎండిగా పనిచేశారు. 2010 ఫిబ్రవరి నుండి 2011 అక్టోబరు వరకు ఎపి హౌసింగ్ బోర్డు వైస్ చైర్మన్‌గా పనిచేశారు. అనంతరం 2011 అక్టోబరు నుండి 2014 జూన్ వరకు కేంద్ర ప్రభుత్వ ఇంధన శాఖ సంయుక్త కార్యదర్శిగా పనిచేశారు. తదుపరి 2014 జూన్ నుండి 2016 ఫిబ్రవరి వరకు సియం కార్యదర్శిగా, 2016 ఫిబ్రవరి నుండి 2019 మే వరకు సిఎం ముఖ్య కార్యదర్శిగా పనిచేశారు. తదుపరి 2020 జనవరి నుండి 2022 ఫిబ్రవరి వరకు ఎపి సోలార్ పవర్ కార్పొరేషన్ ప్రవేట్ లిమిటెడ్‌కు సిఎండిగా మరియు ఇంధన శాఖ ఎక్స్ అఫిషియో ప్రిన్సిపల్ సెక్రటరీగాను పనిచేశారు. అనంతరం 2022 ఫిబ్రవరి నుండి 2024 జూన్ వరకు సిసిఎల్ఏగా పనిచేశారు. తదుపరి 2024 జూన్ నుండి 2025 జనవరి జలవరుల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా పనిచేస్తూ 2025 జనవరి నుండి అదే హోదాలో పనిచేస్తూ సిఎం ఎక్స్ అఫిషియో ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా పనిచేస్తున్న సాయి ప్రసాద్ శనవారం నూతన సిఎస్‌గా పదవీ బాధ్యతలు స్వీకరించనున్నారు.

# కేజ్రివాల్, కవితకు క్లీన్ చిట్

>> శర్మ, ప్రిన్స్ కుమార్, అరవింద్ కుమార్ సింగ్, చాన్‌ప్రీత్ సింగ్, కె కవిత, అరవింద్ కేజ్రీవాల్, దుర్గేష్ పాఠక్, అమిత్ అరోరా, వినోద్ చౌహాన్, ఆశిష్ చంద్ మాథుర్, శరత్ రెడ్డి. దర్యాప్తులో జరిగిన లోపాలకు సిబిఐని కోర్టు తీవ్రంగా విమర్శించింది. ఈ 'భారీ చార్జిషీట్'లో ఏ సాక్షి లేదా వాంగ్మూలం లేకుండా అనేక లోపాలు ఉన్నాయని కోర్టు పేర్కొంది. సిసోడియాపై ప్రాథమికంగా కేసును రూపొందించడంలో సిబిఐ విఫలమైందని కోర్టు పేర్కొంది. కేజ్రీవాల్‌ను ఎటువంటి ఆధారాలు లేకుండానే నిందితుడిగా చేర్చారని న్యాయమూర్తి తెలిపారు. తీర్పు ప్రకటిస్తూ, వేల పేజీల సిబిఐ చార్జిషీట్‌లో సాక్షుల వాంగ్మూలాలకు మద్దతు ఇవ్వని అంశాలు ఉన్నాయని కోర్టు పేర్కొంది. చార్జిషీట్‌లో తప్పుదారి పట్టించే వ్యాఖ్యలు ఉన్నాయని కూడా న్యాయమూర్తి అన్నారు. సాక్షులు లేదా ఆధారాలు లేని లోపాలు చార్జిషీట్‌లో ఉన్నాయని కోర్టు తెలిపింది. ప్రధాన నిందితుడు కుల్దీప్ సింగ్‌ను విడుదల చేస్తూ, అతనిపై ఎటువంటి ఆధారాలు లేనప్పుడు అతన్ని మొదటి నిందితుడిగా ఎందుకు ఇరికించడం ఆశ్చర్యకరమని న్యాయమూర్తి అన్నారు. మద్యం పాలసీని రూపొందించడం, అమలు చేయడంలో బాధ్యత వహించిన వ్యక్తిగా సిసోడియాపై, అతని ప్రమేయాన్ని చూపించే ఆధారాలు లేవని, ఎటువంటి రికవరీ కూడా లేదని కోర్టు పేర్కొంది. ఈ చార్జిషీట్‌లో అంతర్గత వైరుధ్యాలు ఉన్నాయని, కుట్ర సిద్ధాంతం మూలాలను తాకుతున్నాయని కోర్టు పేర్కొంది. కేజ్రీవాల్ గురించి, న్యాయమూర్తి ఎటువంటి స్పష్టమైన ఆధారాలు లేకుండా ఆయనను ఇరికించారని తేల్చారు, ముఖ్యంగా రాజ్యాంగ పదవిలో ఉన్న వ్యక్తికి సంబంధించినప్పుడు ఇది చట్ట నియమాలకు విరుద్ధంగా ఉంటుంది. ఏ విధమైన ప్రకటన లేదా ఆధారాలు లేకుండా ప్రాథమిక ఆధారాలు లేనందున, కుట్రలో కేజ్రీవాల్‌ను ఆరోపించడాన్ని నిలబెట్టలేమని న్యాయమూర్తి అన్నారు. సిబిఐ అధికారిపై శాఖాపరమైన విచారణకు కూడా కోర్టు ఆదేశించింది. సీనియర్ న్యాయవాది రెబెక్కా ఎం జాన్, న్యాయవాది వివేక్ జైన్‌తో కలిసి మనీష్ సిసోడియా తరపున హాజరయ్యారు. సీనియర్ న్యాయవాది ఎన్ హరిహరన్, న్యాయవాది ముదిత్ జైన్ కేజ్రీవాల్ తరపున హాజరయ్యారు. అభిషేక్ బోయిన్‌పల్లి తరపున న్యాయవాది సుమేర్ సింగ్ బొపరాయ్ హాజరయ్యారు.

ఇక ఢిల్లీ లిక్కర్ స్కామ్, మనీ లాండరింగ్ ఆరోపణలతో అరవింద్ కేజ్రీవాల్‌ను మార్చి 21, 2024న ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అరెస్ట్ చేసింది. ఈ కేసులో 9 సార్లు నోటీసులు ఇచ్చినప్పటికీ కేజ్రీవాల్ విచారణకు హాజరు కాకపోవడంతో నేరుగా ఆయన ఇంటికి వెళ్లిన ఈడీ అధికారులు ఆయన్ను అరెస్ట్ చేశారు. అనంతరం తీహార్ జైలుకు తరలించారు. అయితే ఆయన తీహార్ జైల్లో ఉండగానే అవినీతి ఆరోపణ కేసులో జూన్ 26, 2024న సీబీఐ కూడా కేజ్రీవాల్‌ను అరెస్ట్ చేసింది. ఈ కేసులపై కేజ్రీవాల్‌ను సుప్రీం కోర్టును ఆశ్రయించగా.. దీనిపై విచారణ జరిపిన ధర్మాసనం ఆయనకు 2024 సెప్టెంబర్‌లో బెయిల్ మంజూరు చేసింది. ఇప్పుడు తాజాగా ఈ కేసులో ఆయనకు ఎలాంటి సంబంధం లేదని రౌస్ అవెన్యూ కోర్టు క్లీన్ చిట్ ఇచ్చింది. సిసోడియా దాదాపు 530 రోజులు జైలులో ఉన్నారు. అరవింద్ కేజ్రీవాల్ రెండు కాలాల్లో దాదాపు 156 రోజులు జైలులో గడిపారు. సిబిఐ కేసులో సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు చేసిన తర్వాత, ఇడి కేసులో ఇప్పటికే తాత్కాలిక బెయిల్ పొందిన ఆయన చివరకు సెప్టెంబర్ 13, 2024న విడుదలయ్యారు.

ట్రయల్ కోర్టు తీర్పును హైకోర్టులో సవాలు చేసిన సిబిఐ మద్యం పాలసీ కుంభకోణానికి సంబంధించిన అవినీతి కేసులో ఆమ్ ఆద్మీ పార్టీ అధినేత అరవింద్ కేజ్రీవాల్, మనీష్ సిసోడియా, ఇతరులను విడుదల చేయడాన్ని సవాలు చేస్తూ సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (సిబిఐ) ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించింది. ట్రయల్ కోర్టు న్యాయమూర్తి ఈ ఉత్తర్వు జారీ చేసిన కొన్ని గంటల తర్వాత ఈ మేరకు రివ్యూ పిటిషన్ దాఖలు చేసింది. ట్రయల్ కోర్టు, దర్యాప్తులోని అనేక ముఖ్యమైన అంశాలను విస్మరించిందని, ఆ విషయాన్ని తగినంతగా పరిగణించలేదని కేంద్ర దర్యాప్తు సంస్థ పేర్కొంది.

### మోడీ, షాలు ఇప్పుడేం చెబుతారు: కేజ్రీవాల్

ఢిల్లీ మద్యం కేసులోతనను నిరపరాధిగా స్థానిక రౌస్ ఎవెన్యూ కోర్టు ప్రకటించడం పట్ల ఢిల్లీ మాజీ సిఎం, ఆయన కేబినెట్లోని మాజీ మంత్రులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కేసు నమోదైనప్పుడే.. తనకు ఎలాంటి సంబంధం లేదని, అసలు ఇది కేసే కాదని, ప్రభుత్వ విధాన పరమైన నిర్ణయమని దీనిలో ఎవరికీ మేలు జరిగేలా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని చెప్పానని కానీ, ఆనాడు తన మాటను ఎవరూ పట్టించుకోలేదని కేజ్రీవాల్ అన్నారు. అంతేకాదు. తనను అక్రమార్కుడిగా, అవినీతిపరుడిగా చిత్రీకరించిన ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ, హోం మంత్రి అమిత్‌షా, బిజెపి నాయకులు ఇప్పుడు ఏం సమాధానం చెబుతారని ప్రశ్నించారు. నిజం ఇప్పటికి బయటకు వచ్చింది. కానీ, జరగాల్సిన అన్యాయం మాత్రం జరిగిపోయింది. ఇప్పుడు ఎవరు మాకు సమాధానం చెబుతారు? ప్రజలు ఇప్పటికైనా నిజాలు తెలుసుకోవాలి అని కేజ్రీవాల్ అన్నారు. ఢిల్లీ కోర్టు ఉత్తర్వులు వెలువరించిన తర్వాత.. ఆమ్ ఆద్మీ పార్టీ నాయకులు ఊరేగింపుగా కేజ్రీవాల్‌ను తన నివాసానికి తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా కేజ్రీవాల్ మీడియా ముందు మాట్లాడుతూ కన్నీటి పర్యంతమయ్యారు. ఆమ్ ఆద్మీ పార్టీని లేకుండా చేసేందుకు కుట్రలు చేశారని వ్యాఖ్యానించారు. ప్రజల్లోనూ తమ పరువు పోయేలా వ్యవహరించారని తెలిపారు. తనతోపాటు ఐదుగురు మంత్రులను జైల్లో పెట్టి పైశాచిక ఆనందం పొందారని అన్నారు. కానీ, నిజాలు ఎప్పుడూ బయటకు వస్తాయని.. కాకపోతే తమ విషయంలో మరింత ఆలస్యమైందని అన్నారు. ఇప్పటికైనా కోర్టు తమను నిర్దోషులుగా పేర్కొనడం ఆనందంగా ఉందన్నారు. దర్యాప్తు సంస్థలకు తమకు నచ్చినట్టుగా, తమ ఇష్టానుసారంగా వినియోగించుకుంటున్నారని కేజ్రీవాల్ వ్యాఖ్యానించారు. సిబిఐ, ఇడిల పరువు ఇప్పుడు పోయిందని, ఇప్పటికైనా దర్యాప్తు సంస్థలు నిష్పక్షపాతంగా పనిచేయాలన్నారు. రాజకీయ వేధింపులకు సంస్థలను వినియోగించుకుంటున్న మోడీ, షాలు కళ్లు తెరవాలని, రాజకీయాలను రాజకీయంగానే ఎదుర్కొనాలని, దొడ్డిదారిలో కేసులు పెట్టడం సరికాదని అన్నారు.



# మాజీ మంత్రి బొత్స త్వరగా కోలుకోవాలి: పవన్ కళ్యాణ్

విజయవాడ, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త ప్రతినిధి: శాసన మండలి ప్రతిపక్ష నేత, మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తున్నానని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అన్నారు. ఈ మేరకు జనసేన కార్యాలయం నుంచి విడుదలైన ప్రకటనలో పవన్ కల్యాణ్ బొత్స సత్యనారాయణ అస్వస్థతకు గురయ్యారని తెలిసి బాధపడ్డానని పేర్కొన్నారు. ఆయనకు సంపూర్ణ ఆయురారోగ్యాలు అందించాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నానని తెలిపారు.

## వారం - వర్జ్యం

28-02-2026, శనివారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
ఫాల్గుణమాసం, ఉత్తరాయణం
శిశిర ఋతువు, శుక్లపక్షం, శతభిషం కార్తె
ద్వాదశి రా.8.45
పునర్వసు ఉ.9.35
వర్జ్యం : సా.5.15-6.47
దు.ఉ.6.27-8.02
రాహుకాలం - ఉ.9.00-10.30

## వార్తాఫలం

**మేషం:** మీరు చేపట్టే కార్యక్రమములకు చిన్నచిన్న ఆటంకములు ఎదురు అవుతాయి. మిత్రుల కలయిక.

**వృషభం:** మీ అభిప్రాయములను కొన్ని సలహాలను, ఉన్నతాధికారులు సైతం పాటించడం మీకు సంతృప్తిని కలిగిస్తుంది.

**మిథునం:** గతములో మీరు పోగొట్టుకున్న ఉద్యోగమును తిరిగి పొందగలుగుతారు. ఆహారము పట్ల తగిన జాగ్రత్తలను తీసుకోండి.

**కర్కాటకం:** విధానపరమైన ముఖ్య విషయములయందు మీ అభిప్రాయాలలో రాజీ ధోరణీ ఏర్పడుతుంది.

**సింహం:** ముఖ్య చర్చలు పురోగమిస్తాయి. వ్యవహారాలలో స్పష్టత లోపిస్తుంది. మాటమీద నిలబడే వ్యక్తిగా పేరును సంపాదిస్తారు.

**కన్య :** వ్యాపారంలో రొటేషన్స్ బాగున్నప్పటికీ లాభాలు మీరు ఆశించిన స్థాయిలో ఉండవు. చేతివృత్తి పనివారికి అనుకూలం.

**తుల :** ఒదిగి ఉంటేనే ప్రయోజనాలు చేతికి అందివస్తాయని భావిస్తారు. అదే విధంగా నడుచుకుంటారు. సోదరులను కలుస్తారు.

**వృశ్చికం:** ఇ-మెయిల్స్ ద్వారా లేక ఫోన్ సంభాషణ ద్వారా మీకు ఉపకరించే సమాచారం అందుకుంటారు. ఆరోగ్యం సాధారణంగా ఉంటుంది.

**ధనుస్సు:** రాజకీయ, పారిశ్రామిక వర్గాలవారికి అన్ని విధాల ప్రోత్సాహం లభిస్తుంది, తనఖా వస్తువులను విడిపిస్తారు.

**మకరం :** గృహం మార్పుచేయటం కానీ, మరమ్మత్తు చేయడం గానీ జరుగుతుంది. ఉద్యోగస్థులకు అనుకూలం.

**కుంభం:** పెండింగ్‌లో రిజిస్ట్రేషన్ పనిపైన దృష్టిని సారిస్తారు. విద్య, వారసత్వ వాణిజ్య రంగాలలో ప్రోత్సాహం లభిస్తుంది.

**మీనం:** జీవిత భాగస్వామితో సలహాలు సంప్రదింపులు సాగిస్తారు. మీ కష్ట సుఖాలను చర్చించుకుంటారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# ఉద్యాన హబ్‌గా 'సీమ'

>> పంటనష్టపోయిన రైతులకు పెట్టబడి రాయితీ, రూ.10,816 కోట్ల మేర 24 గంటల్లో ధాన్య కొనుగోళ్ల కోసం రైతులకు చెల్లించాం అన్నారు. గత పాలకులు రైతులకు చెల్లించాల్సిన రూ.1670 కోట్ల ధాన్యం బకాయిలు కూడా మేమే చెల్లించాం అన్నారు. రైతు ఆత్మహత్యలు కూడా గత ప్రభుత్వ హయాంలో జరిగాయి అన్నారు. ఇప్పుడు వాటిని నియంత్రించేలా ప్రతీ ఘటననూ ఆడిట్ చేయించేలా నిర్ణయం తీసుకున్నాం. వ్యవసాయ యాంత్రీకరణ పెద్ద ఎత్తున తీసుకురావటంతో పాటు ఏఐ ఆగ్రానమిస్టు సేవలు కూడా అందేలా చేస్తాం. 14,230 కోట్ల మేర ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో పెట్టుబడులు రాష్ట్రానికి వచ్చాయి అన్నారు. వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు, ఫుడ్ ప్రాసెసింగ్‌పై పెద్ద ఎత్తున దృష్టి పెట్టాం అన్నారు. 8,168 గ్రామాల్లో 15 లక్షల మంది రైతులు ప్రకృతి సేద్యం చేస్తున్నారు. త్వరలో 50 లక్షల ఎకరాల్లో ప్రకృతి సేద్యం చేసేలా ప్రోత్సాహం ఇస్తున్నాం అన్నారు. ప్రస్తుతం రాయలసీమలో ఉద్యాన పంటలు 400 మిలియన్ టన్నుల మేర సాగవుతున్నాయన్నారు. వెయ్యి మిలియన్ మెట్రిక్ టన్నుల మేర ఉత్పత్తి అయ్యేలా లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు క్లస్టర్ విధానం ద్వారా ప్రభుత్వం రూ.30 వేల కోట్లతో ఈ ప్రణాళికను సిద్ధం చేస్తున్నాం. ప్రైవేటు రంగంలో మరో 70 వేల కోట్లతో మొత్తం లక్ష కోట్ల మేర పెట్టుబడులతో రాయలసీమను ఉద్యాన హబ్‌గా తయారు చేస్తాం, ఏలూరు వద్ద ప్రపంచంలోనే అత్యంత కోకో సిటీ ఏర్పాటు, రూ.1.50కే యూనిట్ విద్యుత్ ఇచ్చి ఆక్వా రంగాన్ని కూడా పూర్తి స్థాయిలో ప్రోత్సహిస్తున్నామన్నారు. ఏపీ ఆక్వా కల్చర్ హబ్‌గా మారుస్తాం అన్నారు.

### ఉత్పత్తిలో దేశంలోనే తొలి స్థానంలో ఉన్నాం

సమర్థ నీటి నిర్వహణ వల్ల భూగర్భ జలాలు పెరుగుతున్నాయని సీఎం తెలిపారు. రైతులకు పూర్తిగా అండగా ఉంటామని సీఎం చంద్రబాబు తెలిపారు. రైతులు ముందే మాట్లాడుకుని భిన్నమైన పంటలు వేయాలన్నారు. ప్రత్యామ్నాయ పంటల ద్వారా మార్కెట్ పరిస్థితులను సానుకూలం చేసుకోవడంతో డిమాండ్ పెంచవచ్చు అన్నారు. ఈసారి కొంతమేర వర్షపాతం తగ్గే అవకాశం ఉందన్న అంచనాలు ఉన్నాయి అన్నారునీటి భద్రతపై పూర్తి స్థాయిలో దృష్టి పెట్టాం, అన్నమయ్య జిల్లాలో సమర్థ నీటి నిర్వహణ ద్వారా 6.67 మీటర్లకు భూగర్భ జలాలు పెరిగాయన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో సగటున 7.31 మీటర్ల మేర భూగర్భ జలాలు, భూగర్భ జలాలు పెరిగిన కారణంగా రూ.95 కోట్ల మేర విద్యుత్ ఆదా అయ్యింది. అన్నారు 20 వేల హెక్టార్లలో ఉద్యాన పంటలు కూడా పెరిగాయి. రూ.1634 కోట్ల మేర జీఎస్డీపీ కూడా పెరిగింది అన్నారు.

# స్థానిక ఎన్నికలపై కౌంటర్ దాఖలు చేయండి

>> ప్రతివాదులుగా ఉన్న రాష్ట్ర ప్రభుత్వం, రాష్ట్ర ఎన్నికల సంఘాన్ని ఆదేశించింది. ఈ మేరకు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్, జస్టిస్ ఆర్. రఘునందన రావుతో కూడిన ధర్మాసనం గురువారం ఉత్తర్వులు ఇచ్చింది. న్యాయవాది తాండవ యోగేష్ దాఖలు చేసిన ఈ ప్రజా ప్రయోజన వ్యాజ్యం విచారణకు రాగా పార్టీ ఇన్ పర్సన్‌గా ఆయనే స్వయంగా వాదనలు వినిపించారు. రాష్ట్రంలోని గ్రామ పంచాయతీలకు ఏప్రిల్ 2, పట్టణ స్థానిక సంస్థలకు మార్చి 17తో కాలపరిమితి ముగియనుంది. రాజ్యాంగంలోని అధికరణ 243ఇ (3), 243యు (3) ప్రకారం కాలపరిమితి ముగియడానికి ముందే ఎన్నికలు నిర్వహించాల్సి ఉంద్ది అని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం తరఫున అడ్వొకేట్ జనరల్ (ఏజీ) దమ్మాలపాటి శ్రీనివాస్ వాదనలు వినిపిస్తూ... సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు ముందు బీసీ జనాభా లెక్కింపునకు డెడికేటెడ్ కమిషన్ ఏర్పాటు చేయాల్సి ఉంది. 2023లో కమిషన్ ఏర్పాటైనప్పటికీ నివేదిక సమర్పించ లేదు. దీంతో రాష్ట్ర ప్రభుత్వం కమిషన్‌ను పునర్ వ్యవస్థీకరించింది. బీసీ జనాభా లెక్కింపు ప్రక్రియ పూర్తి చేసిన తరువాతే స్థానిక సంస్థలకు ఎన్నికల నిర్వహించేలా ఆదేశాలు ఇవ్వాలని కోరుతూ మరో పిల్ దాఖలైంది అని వివరించారు. వివరాలు జతచేసి కౌంటర్ వేసేందుకు సమయం ఇవ్వాలని కోరారు. అంగీకరించిన ధర్మాసనం విచారణను మూడువారాలకు వాయిదా వేసింది.

## గురుకులంలో డయేరియా

>> వైద్య చికిత్స అందించగా హారిక ప్రవళిక, శృతి దేవిలను కురుపాం సామాజిక ఆరోగ్య కేంద్రానికి చికిత్సనిమిత్తం తరలించి చికిత్స అందిస్తున్నారు. దీనికి కారణము హాస్టల్లో కలుషిత నీరు, ఆహార పరిశుభ్రతపై తీవ్రమైన ఆరోపణలు, అనుమానాలు వస్తున్నాయి. దీంతో తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. విద్యార్థుల ఆరోగ్యం పై నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గతంలో కూడా పచ్చకామెర్లతో పదుల సంఖ్యలో విద్యార్థులు అస్వస్థకు గురైన కొద్ది నెలలోనే మరలా ఇలా జరగడంపై అక్కడ ఉద్యోగుల నిర్లక్ష్యమే కారణమని సిపిఎం నాయకులు, తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. వెంటనే అప్రమత్తమై అధికారులు తగిన చర్యలు తీసుకుంటున్నారు.

## ప్రేమ పెళ్లి విషాదం

>> మండపేట మండలం ద్వారపూడి శివారు వేములపల్లిలో చోటుచేసుకుంది. మండపేట రూరల్ సీఐ దొరరాజు ఇందుకు సంబంధించిన వివరాలను మీడియాకు వెల్లడించారు. ద్వారపూడి వేములపల్లికి చెందిన పోలిపల్లి సూర్యప్రకాష్, సమీపంలో ఉన్న జడ్.మేడపాడకు చెందిన అయినవిల్లి సంధ్య క్లాస్మేట్స్ దాంతో గత కొన్ని సంవత్సరాల నుండి ప్రేమించుకుంటున్నారు. సంధ్య రాయవరం మండల రెవెన్యూ కార్యాలయంలో డిప్యూటీ తహసీలారిగా పనిచేస్తుంది. సూర్యప్రకాష్ ద్వారపూడిలోని షాపింగ్ కాంప్లెక్స్‌లో వస్త్ర వ్యాపారి. అయితే సంధ్య కుటుంబ సభ్యులకు వివాహం ఇష్టం లేదు. దాంతో గురువారం అన్నవరం వెళ్లి సత్యనారాయణ స్వామి సన్నిధిలో వివాహం చేసుకున్నారు. ఈ వివాహంపై అభ్యంతరం వ్యక్తం చేసిన సంధ్య సోదరులు. అయినవిల్లి చంద్రపాల్, గిరిబాబులు గురువారం రాత్రి పెళ్ళి కొడుకు ఇంటికి వెళ్లి రాళ్లతో దాడి చేయడంతో పోలిపల్లి సూర్యప్రకాశ్ తీవ్ర గాయాలకు గురై మృతి చెందాడు. ఈ గొడవను చూసి స్థానిక యువకులు కొంతమంది అడ్డు వెళ్లి చంద్రపాల్, గిరిబాబులను పట్టుకొని అక్కడే కట్టివేసి పోలీసులకు సమాచారం అందజేశారు. విషయం తెలుసుకున్న మండపేట రూరల్ ఎస్సై వి కిషోర్, సీఐ దొరరాజు సిబ్బందితో వెంటనే ద్వారపూడి ఘటనా స్థలంని చేరుకుని ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఈస్ట్ జోన్ డీఎస్పీ విద్య సంఘటనా స్థలాన్ని పరిశీలించినారు, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ చెప్పారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

28-02Pg3exHMNWJQEK.qxd:28-02Pg3exHMNWJQEK.qxd 1/1/02 9:24 AM Page 1



# మార్చినెలాఖరులోనే టిటిడి బడ్జెట్!

**- నేడు సాధారణ సమావేశంలోనే పలు కీలక నిర్ణయాలు**

**తిరుమల,ఫిబ్రవరి 27ప్రభాతవార్తప్రతినిధి:** టిటిడి 2026-27వార్షిక బడ్జెట్ రూపొందించే ప్రతిపాదనల సమావేశం వచ్చేనెల మార్చి నెలాఖరుతో జరిగే సూచనలు కనిపిస్తున్నాయి. సుమారుగా 5,300కోట్లరూపాయలుపైగా అంచనాలతో వార్షిక వద్దును తయారు చేసేందుకు శుక్రవారం సుదీర్ఘంగా టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు, ఇఒ ముద్దాడ రవిచంద్ర, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి ,జెఇఒలు డాక్టర్ శరత్, వీరబ్రహ్మం, ఇతర అధికారులతోసమీక్షించారు. కొన్ని సంస్థ పరంగా విధాన నిర్ణయాలు తీసుకుని బడ్జెట్ అంచనాలు రూపొందించేందుకు సమయం లేకపోవడంతో మార్చి నెలాఖరుకు వాయిదావేసుకున్నట్లు సమాచారం. శనివారం జరిగే బోర్డు సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకోనున్నారు. భక్తుల రద్దీకి అనుగుణంగా రోజుకు ఐదులక్షల వరకు లడ్డూలు నాణ్యతతో, రుచిగా తయారుచేసేందుకు పోటులో సూపర్‌వైజర్ల నియామకం, ఒక వర్గం అర్చకులకు, టిటిడి కాంట్రాక్టు డ్రైవర్లకు టైమ్‌స్కేల్ వేతనాలు అమలుచేసే దిశగా బోర్డులో ఆమోదం తెలియజేయనున్నారు.ఇక లడ్డూలకు కల్తీనెయ్యి సరఫరా విషయంలో ఏకసభ్యకమిటీ నియామకంపై కూడా చర్చించే సూచనలు ఉన్నాయి.రానున్న వేసవికాలం సెలవులు,భక్తుల రద్దీకి తగ్గట్లు ఏర్పాట్లు, ,దాతల సహకారంతో కాటేజీల పున:నిర్మాణం, దర్శనాలు వంటి అంశాలతోబాటు రానున్న మూడునెలలకు అవరమైన ముడిసరుకులు కొనుగోళ్ళు, విద్యుత్ బస్సుల వినియోగం, అలిపిరి వద్ద బేస్‌క్యాంప్ ఏర్పాటు వంటి అంశాలపై చర్చించి తుది నిర్ణయం తీసుకోనున్నారు.

## తిరుపతిలో కొత్తగా అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ నిర్మాణం ప్రతిపాదన ప్రభుత్వం వద్ద లేదు

**మున్సిపల్ మంత్రి నారాయణ**

**విజయవాడ,ఫిబ్రవరి 27,ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతిలో కొత్తగా అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ నిర్మాణం చేపట్టే ప్రతిపాదన ప్రభుత్వం వద్ద లేదని మున్సిపల్‌శాఖా మంత్రి పొంగూరు నారాయణ స్పష్టం చేసారు.అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ నిర్మాణంపై అసెంబ్లీ లో సమాధానం ఇచ్చిన మంత్రి నారాయణ. మాట్లాడుతూ తిరుపతి లో 4.5 లక్షల జనాభా ఉన్నారని వివరించారు.ప్రతిరోజూ 75,000 నుంచి లక్ష మంది తిరుపతికి వస్తుంటారన్నారు..ప్రతిరోజూ 54.5 లీలిడీ ల ద్రవ వ్యర్థాలు ఉత్పత్తి అవుతుంటాయి.మొత్తం 408.4 కిమీ ల పరిధిలో యూజీడీ అవసరం ఉంది.ప్రస్తుతం 284.3 కిమీ పరిధిలో నెట్వర్క్ ఉండగా...మరో 125 కిమీ చేయాల్సి ఉంది అన్నారు.పాత నెట్వర్క్ లో 60 కి.మీ పరిధిలో మార్చాల్సిన అవసరం ఉంది అన్నారు.పాత వాటిని మార్చడం తో పాటు కొత్తగా లైన్ వేయాలంటే 152.45 కోట్లు అవసరం అని అంచనా వేశారు.అన్నారు.పాత వాటిలో 7.5 కి.మీ లైన్ మార్చేందుకు మార్చిలో టెండర్లు పిలుస్తున్నాంఅన్నారు.మిగతా ప్రాంతంలో గీబిడీ కోసం నిధులపై కేంద్రం తో సంప్రదించి ముందుకెళ్తాం.అన్నారు..రాష్ట్రవ్యాప్తంగా21,170 కి.మీ మేర అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ నిర్మించాల్సి ఉంది అన్నారు.దీని కోసం 24,000 కోట్లు అవసరం అవుతుంది అన్నారు..ప్రస్తుతం 3,334 కి.మీ మేర యూజీడీ వ్యవస్థ ఉంది.అన్నారు.మరో 2,860 కి.మీ మేర పనులు జరుగుతున్నాయిఅన్నారు.స్వచ్ఛ ఆంధ్ర సాధించాలంటే అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ పూర్తి చేయాల్సి ఉంది.అన్నారు.

## జనసేన కేంద్ర కార్యాలయంలోకి చొరబడిన ఆగంతకుడు

**అదుపులోకి తీసుకున్న రోప్ పార్టీ సిబ్బంది**

**విజయవాడ,ఫిబ్రవరి 27,ప్రభాతవార్తప్రతినిధి :** జనసేన కేంద్ర కార్యాలయంలోకి చొరబడి ఓ వ్యక్తి హల్ చల్ చేశాడు. నేరుగా ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కార్యాలయంలోకి వెళ్లాడు. గమనించిన సెక్యూరిటీ సిబ్బంది ప్రశ్నించడంతో వాళ్లను పక్కకు నెట్టి అక్కడే ఉన్న కర్రతో పవన్ కల్యాణ్ వాహన శ్రేణిలోని కార్ల అద్దాలు ధ్వంసం చేశాడు. రోప్ పార్టీ సిబ్బంది అతనిని అదుపులోకి తీసుకుని మంగళగిరి పోలీసులకు అప్పగించారు.జనసేన కేంద్ర కార్యాలయంలోకి చొరబడిన వ్యక్తిని శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురానికి చెందిన నీలాద్రిగా పోలీసులు గుర్తించారు. ఇవాళ ఉదయం 9:30 గంటల సమయంలో కార్యాలయంలోకి చొరబడటమే కాకుండా అక్కడి ప్రాంగణంలో కార్ల అద్దాలు ధ్వంసం చేశాడు. విజయవాడ నుంచి ఆటోలో వచ్చి నీలాద్రి నేరుగా పవన్ కల్యాణ్ సీఎస్ ఓ గదిలోకి వెళ్లారు. అక్కడ సుమారు పావుగంట సేపు అటూ ఇటూ తిరిగారు. కాసేపటికి ఇద్దరు సెక్యూరిటీ సిబ్బంది ప్రశ్నించడంతో వాళ్లను పక్కకు తోసి అక్కడే ఉన్న కర్రతో ఉపముఖ్యమంత్రి వాహన శ్రేణిలోని కార్ల అద్దాలు ధ్వంసం చేశాడు.



మంత్రి మత్స్యకార సంఘాల సమాఖ్యలో వివిధ భాగాల నేతలకు ధృవీకరణ పత్రాలు అందజేస్తున్న మంత్రి కొల్లు రవీంద్ర

# మత్స్యకార వర్గాల అభివృద్ధి లక్ష్యంగా కలిసి పని చేద్దాం : మంత్రి కొల్లు రవీంద్ర

**- మత్స్యకారులు వేటకు మాత్రమే పరిమితమవుతున్నారు**

**విజయవాడ,ఫిబ్రవరి 27,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో ఉన్న మత్స్యకార వర్గాలన్నీ ఏకతాటిపైకి వచ్చి కలిసి పని చేసినపుడే అభివృద్ధి దిశగా అడుగులు వేయగలమని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. విజయవాడలోని బసవ పున్నయ్య మెమోరియల్ హాల్లో జరిగిన సంప్రదాయ మత్స్యకార సంఘాల సమాఖ్య రాష్ట్ర స్థాయి సమావేశంలో పాల్గొన్నారు. జిల్లాల వారీగా కార్యవర్గం ఏర్పాటు చేసుకోవడం ద్వారా సంఘాన్ని బలోపేతం చేసుకోవాలి. క్షేత్రస్థాయిలో వృత్తిదారులు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకుందాం. ఒక సామాన్య కుటుంబం నుండి వచ్చిన నడకుదిటి నరసింహారావు గారు మత్స్యకారులందరినీ ఏకం చేయడం లక్ష్యంగా 2017లో ఈ సంఘాన్ని ఏర్పాటు చేశారు. గతంలో నరసింహారావు గారు మంత్రిగా ఉన్న సమయంలోనే మత్స్యకారులకు డీజిల్ సబ్సిడీ, ప్రత్యేకంగా రెసిడెన్షియల్ స్కూల్స్, వేట నిషేధ సమయంలో భృతి అమలు చేశారు. అదే సమయంలో మత్స్యకారుల కోసం బందరు హార్బర్‌కు శంకుస్థాపన చేశారు. వారి కృషికి గౌరవంగా బందరు హార్బర్‌కు నడకుదిటి నరసింహారావు పేరు పెడుతూ ప్రభుత్వం ఉత్తర్వులు కూడా జారీ చేసింది. త్వరలోనే అక్కడ కాంస్య విగ్రహం కూడా ఏర్పాటు చేసుకుంటాం. మన లక్ష్యం మన వర్గాల అభివృద్ధి. జిల్లాల వారీగా మత్స్యకారుల వివరాలను సేకరించి, వారి సమస్యలను తెలుసుకుని బలోపేతానికి చర్యలు తీసుకోవాలి. అవసరమైతే సంఘం తరఫున సభ్యత్వం ఇచ్చి, కష్టాల్లో ఉన్నవారికి అండగా నిలుద్దాం. ఏం జరిగినా మేమున్నాం అనే నమ్మకం కలిగిద్దాం. మత్స్యకార వర్గాల జనాభా ఇంత భారీగా ఉన్నప్పటికీ.. ఉద్యోగాలు, రాజకీయాల్లో మన స్థానం ఎం? మన పిల్లలకు ఉచితంగా శిక్షణ అందించే ఏర్పాటు చేద్దాం. పరిశ్రమలు ఏర్పాటు చేసుకోవాలనే కోరిక ఉన్న వారికి ప్రభుత్వం నుండి అందే తోడ్పాటుకు దారి చూపిద్దాం. కేంద్ర ప్రభుత్వం అనేక పథకాలు అమలు చేస్తున్నప్పటికీ..

మనం వినియోగించుకోలేక పోతున్నాం. ఫిష్ సీడ్ తయారీలో మత్స్యకార వర్గాల వారిలో ఎంత మంది ఉన్నారు? ఫిష్ ప్రాసెసింగ్ రంగంలో ఎంత మంది స్థిరపడ్డారు? మనకు అపారమైన అవకాశాలు ఉన్నప్పటికీ మనం సద్వినియోగం చేసుకోలేకపోతున్నాం. ప్రభుత్వ పథకాల గురించి ప్రతి ఒక్కరికీ వివరిద్దాం. సబ్సిడీలు అందేలా సహకారం అందిద్దాం. అప్పుడే అందరం ఎదుగుతామని మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు.

# మార్చి 17 నుండి కోదండరాముని బ్రహ్మోత్సవాలు



**తిరుమల,ఫిబ్రవరి 27ప్రభాతవార్తప్రతినిధి:** టిటిడికి అనుబంధంగా ఉన్న తిరుపతిలోని కోదండరామస్వామి ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలు మార్చి 17 నుండి 25వ తేదీ వరకు జరుగనున్నాయి.ఇందులో భాగంగా ఆలయంలో మార్చి 13న కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం, మార్చి 16న బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ నిర్వహిస్తారు. ప్రతిరోజు ఉదయం 8 గంటల నుండి 9.30 గంటల వరకు, రాత్రి 7 నుండి 8:30 గంటల వరకు వాహన సేవలు నిర్వహిస్తారు. వార్షికబ్రహ్మోత్సవాల్లో మార్చి 17న ఉదయం 8గంటలకు మేషలగ్నంలో ధ్వజారోహణం , రాత్రి పెద్దశేష వాహనం,18న ఉదయం చిన్నశేష వాహనం, రాత్రి హంస వాహనం,19న ఉదయం సింహ వాహనం,మధ్యాహ్నం 3 గంటలనుండి 4 గంటల వరకు ఆలయంలో ఉగాది ఆస్థానం చేపడతారు.ఆ రోజు రాత్రి ముత్యపుపందిరి వాహనం,20వతేదీ ఉదయం కల్పవృక్ష వాహనం,రాత్రికిసర్వభూపాల వాహనం,21న ఉదయం పల్లకీ ఉత్సవం, రాత్రి గరుడ వాహనం ఉంటుంది. 22న ఉదయం హనుమంత వాహనం, మధ్యాహ్నం 3గంటలకు వసంతోత్సవం రాత్రి గజ వాహనం, 23న ఉదయం సూర్యప్రభ వాహనం, రాత్రి చంద్రప్రభ వాహనం,24న ఉదయం కోదండరాముని రథోత్సవం ,రాత్రి చివరగా అశ్వవాహనం జరుగుతాయి. మార్చి25న ఉదయం 10గంటలకు చక్రస్నానం ,రాత్రి ధ్వజావరోహణంతో బ్రహ్మోత్సవాలు ముగుస్తాయి.

దక్షిణ మధ్య రైల్వే
Follow us on X @SCRailwayindia
మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.in పై ద.మ. రైల్వే యొక్క టెండరు ప్రకటన వివరాలను చూడవచ్చును.

బహిరంగ ఇ-టెండర్ ప్రకటన నం. DRM/Works/BZA/08/2026
తేది : 25.02.2026
PUB/2025

భారత రాష్ట్రపతి తరపున క్రింది సంతకందారు ఈ క్రింది పనులకు ప్రతిదాని ముందు పేర్కొన్న తేదీ 15-00 గంటల వరకు ఇ-టెండర్లను ఆహ్వానిస్తున్నారు.

క్ర. సం. 1, టెండర్ సం.: E-09-North-BZA-2026, పని వివరాలు: పని పేరు: గోదావరి పుష్కరాలు 2027: కొవ్వూరు, గోదావరి మరియు రాజమండ్రి స్టేషన్లలో హోల్డింగ్ ప్రాంతాలు, టాయిలెట్లు, నీటి పారుదల ఏర్పాట్ల కోసం శాశ్వత & తాత్కాలిక ఏర్పాట్లు. (అంబ్రెల్లా వర్క్ ప్రాజెక్ట్ ID: 11.06.53.25.3.55.017) యొక్క 2025-26 – కొవ్వూరు, గోదావరి మరియు రాజమండ్రి స్టేషన్లలో రోడ్డు పనుల ఏర్పాటు., పూర్తిచేయు కాలం: 09 (తొమ్మిది నెలలు), టెండర్ విలువ (రూ): 4,78,66,496.00, బయానా (రూ): 3,89,300.00, ముగింపు తేదీ: 20.03.2026.

క్ర. సం. 2, టెండర్ సం.: E-10-North-BZA-2026, పని వివరాలు: పని పేరు: గోదావరి పుష్కరాలు 2027: కొవ్వూరు, గోదావరి మరియు రాజమండ్రి స్టేషన్లలో హోల్డింగ్ ప్రాంతాలు, టాయిలెట్లు, నీటి పారుదల ఏర్పాట్ల కోసం శాశ్వత & తాత్కాలిక ఏర్పాట్లు. (అంబ్రెల్లా వర్క్ ప్రాజెక్ట్ ID: 11.06.53.25.3.55.017 ఆఫ్ 2025-26) – కొవ్వూరు, గోదావరి మరియు రాజమండ్రి స్టేషన్లలో COP షెల్టర్ల ఏర్పాటు, పూర్తిచేయు కాలం: 09 (తొమ్మిది నెలలు), టెండర్ విలువ (రూ): 2,61,92,998.00, బయానా (రూ): 2,81,000.00, ముగింపు తేదీ: 20.03.2026.

1. టెండర్ నిబంధనలు/ఇతర వివరాలు పని పేరు యొక్క పూర్తి వివరాలు, పై పనుల యొక్క అటువంటి స్వభావం కలిగి ఉండటం, అర్హతా ప్రమాణాల వగైరాలు వెబ్‌సైట్ వద్ద www.ireps.gov.in పై ప్రచురింపబడిన టెండర్ డాక్యుమెంట్స్‌లో అందుబాటులో ఉన్నాయి.
2. టెండర్ ముగింపు తేదీకి ముందుగానే కాగోరు టెండర్‌దార్లు టెండర్‌కు ఏవైనా మార్పులు/సవరణలు గమనించడానికి వెబ్‌సైట్ www.ireps.gov.in వీక్షించవలసినదిగా సూచించడమైనది.
3. టెండర్ ప్రకటన డివిజనల్ రైల్వే మేనేజర్ (వర్క్స్) S.C. రైల్వే విజయవాడ మరియు ADEN సబ్-డివిజనల్ ఆఫీసులు విజయవాడ డివిజన్ కార్యాలయంలో ఉన్న నోటీస్ బోర్డ్‌పై కూడా టెండర్ ప్రకటన చూడదానికి వీలుగా ప్రదర్శించడమైనది.
4. రైల్వే వారు దానికి ఏ కారణం చెప్పనక్కర్లే కుండానే టెండర్ రద్దుకు హక్కు వారికి రిజర్వ్ అయి ఉన్నది.

డివిజనల్ రైల్వే మేనేజర్ (పనులు), విజయవాడ
A2571

తదుపరి టెండరు నిబంధనలు/వివరములు మరియు టెండరు డాక్యుమెంట్ల డౌన్‌లోడింగ్‌కు, దయచేసి వెబ్‌సైట్లు https://ww.ireps.gov.in లేదా www.scr.indianrailways.gov.in చూడవచ్చును.

# తిరుపతి లడ్డూకు ప్రపంచ ఖ్యాతి:లొల్లితో అపఖ్యాతి

## ప్రాంతీయ పార్టీలతో సంక్షోభంలో సంక్షేమం

**మాజీ మంత్రి డాక్టర్ చింతా మోహన్**



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ చింతామోహన్

**శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 27 ప్రభాతవార్త** తిరుపతి లడ్డు అంటే ప్రపంచ వ్యాప్తంగా ఉన్న భక్తుల్లో ఎంతో భక్తి భావం ఉందని నేడు నిత్యం లొల్లితో అపఖ్యాతి వస్తుందని భక్తుల మనోభావాలను దెబ్బతీసిన వారౌతారని మాజీ కేంద్ర మంత్రి డాక్టర్ చింతామోహన్ అభిప్రాయపడ్డారు. శుక్రవారం ఆయన శ్రీకాళహస్తిలో పర్యటించారు.ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ తిరుమలేశుని పవిత్రతను కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.ప్రాంతీయ పార్టీలతో ప్రజల సంక్షేమం సంక్షభంలో పడిందని చింతామోహన్ అభిప్రాయపడ్డారు.కేంద్రంలో కూటమి ప్రభుత్వం అమెరికాతో ఒప్పందాలు భారత దేశానికి తీరని నష్టం కల్గిస్తుందని ధ్వజమెత్తారు. నరేంద్రమోదీ పాలన అంతా విదేశీ పర్యటనలకే సరిపోతుందని ఎద్దేవా చేసారు. భెల్ ప్రాజెక్టుకు దిక్కులేదు:నడికుడి రైల్వేలైన్ కేటాయింపులకే పరిమితం శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో తాము అధికారంలో ఉన్నపుడు ఈ ప్రాంత ప్రజల కు ఉద్యోగవకాశాల కోసం మన్నవరం వద్ద 6వేల కోట్లుతో భెల్,ఎన్‌టిపిసి ప్రాజెక్టును తెచ్చి పనులు ప్రారంభించామని కానీ 17 సంవత్సరాలు దాటిని అతీగతీ లేదని కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత ఈ ప్రాజెక్టును కేంద్రం అటకెక్కించిందని దానిని గురించి రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం ఎందుకు ప్రశ్నించటం లేదని చింతామోహన్ ప్రశ్నించారు. ఇక్కడ పాలకులు పరిశ్రమను కేంద్రం మెడలు వంచి సాధించాల్సింది మాని ఇక్కడ పరిశ్రమకు కేటాయించిన భూములను వెనక్కి తీసుకుంటామని ఇతర పరిశ్రమలు ఏర్పాటు చేస్తామని చెప్పటం విడ్డూరం అన్నారు.ఈ పరిశ్రమ ఇప్పటకే కేంద్రంలోని ప్రభుత్వం ఇతర రాష్ట్రాలకు ధారాదత్తం చేసిందన్నారు. మరి ఈ జిల్లాకు చెందిన ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు ఎందుకు దీనిని గురించి పట్టించుకోవటం లేదని చింతామోహన్ ప్రశ్నించారు. ఇక ఇక్కడ గెలిచిన కూటమి ఎంఎల్‌ఏ ఎన్నో సార్లు డిల్లికి వెళుతున్నారు. ఆయన ఎందుకు దీనిని గురించి కేంద్రంలో నిలదీయలేదని ప్రశ్నించారు. ఇక శ్రీకాళహస్తి-నడికుడి రైల్వే లైన్‌కు ప్రతి ఏడాది కూటమి ప్రభుత్వం వందలకోట్లు కేటాయిస్తున్నారని కానీ పనులు ఇంచి కూడా జరగటం లేదని ం ఆవేదన వ్యక్తం చేసారు. దేశంలోని ప్రాంతీయ పార్టీల పాలనలో సంక్షేమం సంక్షోభంగా మారిందని చింతామోహన్ ఆవేదన వ్యక్తం చేసారు.కాంగ్రెస్ పార్టీ నాయకురాలు ఇందిరాగాంధీ హాయంలో ఏర్పాటు చేసిన ఎస్ సి కార్పొరేషన్, బిసి కార్పొరేషన్ ఎస్‌టి కార్పొరేషన్, ఓబిసి కార్పొరేషన్‌లు మూత దిశగా పయనింపజేస్తున్నారని ధ్వజమెత్తారు. నిరుపేదలకు ఆర్థిక సహాయం ప్రశ్నార్థకంగా మారిందన్నారు. నిరుపేదలకు ఉన్నత చదువులు అరచేతిలో స్వర్గంగా మారిందన్నారు. పేదలకు గుండెజబ్బు వస్తే చనిపోవాల్సిందే. ఆరోగ్యశ్రీకి అనారోగ్యం చేసిందన్నారు.నేడు ప్రతి ఇంటిలో నిరుద్యోగం రాజ్యమేలుతుందన్నారు.

## మార్చి 4న స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఉద్యోగ మేళా

**తిరుపతి,ఫిబ్రవరి 27ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతిలోని ఆంధ్రప్రదేశ్ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ (ఎస్పిడిసిఎల్) కార్పొరేట్ కార్యాలయంలో మార్చి 4వ తేదీ ఉద్యోగ మేళా నిర్వహించనున్నట్లు ఆ సంస్థ సిఎండి శివశంకర్ లోతేటి శుక్రవారం తెలిపారు.ఎస్పిడిసిఎల్ లో పొరుగుసేవల కింద ఉద్యోగాల కోసం అభ్యర్థులు ప్రజా ప్రతినిధులు, అధికారుల ద్వారా ఒత్తిడి తీసుకు వస్తున్నారని తెలిపారు. ఎస్పిడిసిఎల్ లో ఉద్యోగ నియామకాలకు అవకాశం లేదని స్పష్టంగా తెలియజేస్తున్న ప్పటికీ అభ్యర్థులు ప్రజాప్రతినిధులతో ఒత్తిడి తెస్తున్నారని వివరించారు. ఈ నేపథ్యంలో వివిధ ప్రైవేటు సంస్థల్లో ఉద్యోగ నియామకాల కోసం ఆంధ్రప్రదేశ్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ (ఏపిఎస్ఎస్ డిసి)ను సంప్రదించా ామని తెలియజేశారు.. ప్రైవేటు సంస్థల ద్వారా ఉద్యోగ నియామక ప్రక్రియను చేపట్టేందుకు ఏపిఎస్ఎస్‌డిసి ముందుకు వచ్చిన నేపథ్యంలో వివిధ ప్రైవేటు సంస్థల ప్రతినిధులు మార్చి 4వ తేదీ తిరుపతిలోని ఎస్పీడిసిఎల్ కార్పొరేట్ కార్యాలయంలో జరిగే ఉద్యోగ మేళాకు హాజరై అభ్యర్థులకు ముఖాముఖి నిర్వహిస్తారన్నారు. అర్హులైన అభ్యర్థులను వివిధ ఉద్యోగాలకు ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. పదవతరగతి, ఐటిఐ, ఇంటర్మీడియట్, డిగ్రీ/బి.టెక్ ఉత్తీర్ణులైన అభ్యర్థులు ఈ ముఖాముఖికి హాజరై ప్రైవేటు కంపెనీలైన డిక్సన్ టెక్నాలజీస్, హీరో మోటాకార్ప్, అమరరాజా గ్రూప్, గ్రీన్ టెక్ ఇండస్ట్రీస్, ఎనర్జీ హార్వెస్ట్, అపోలో ఫార్మసీ, టివిఎస్ సుందరం ఫాస్నర్స్, ఇండో ఎంఐఎమ్, డైకిన్, జెఎస్‌డబ్ల్యు సిమెంట్స్, రామ్ కో సిమెంట్స్ తదితర సంస్థల్లో ఉద్యోగ అవకాశాలను పొందవచ్చని ఆయన తెలిపారు.

FINKURVE FINANCIAL SERVICES LIMITED
Corporate Office : Trade World, D-Wing, 2nd Floor, 202/A, Kamala Mill Compound, Lower Parel (W), Mumbai, Maharashtra - 400013
PUBLIC NOTICE
ఫిన్‌కుర్వే ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ ద్వారా తాకట్టు పెట్టిన బంగారు ఆభరణాల వేలం 05.03.2026 న 10:00 గంటలకు Finkurve Financial Services Limited లోనిర్వహించబడుతుందని ప్రజలకు తెలియజేయడం # D. No. 4-4-6, Beside Vijaya Ganpati Temple , Near Income Tax Office, Palakonda Road, Srikakulam - 532001. వద్ద జరుగుతుంది అని ఇందుమూలంగా ప్రజలకు తెలియజేయచున్నము. వివిధ ఖాతాదారులు తమ బకాయిలు చెల్లించడంలో. విఫలమైన కారణముగా వేలం జరుగుచున్నది. వేలం పాటు నోటీసులు ఈ రుణగ్రహీతలకు కూడా జారీ చేయబడ్డాయి. గడువు తీరిన మరియు మార్జిన్ తక్కువ ఖాతల వివరాలు బ్రాంచ్ వారిగా క్రింద ఇవ్వబడినది.
Srikakulam Vizag Arovg Branch : SRIK-76978.
For More Details, Contact: VEERA BHADRARAO, Mob.: 8106610946
(Reserves the right to alter the number of accounts to be auctioned & / postpone / cancel the auction without any prior notice)

VIJAYAWADA MUNICIPAL CORPORATION
'E'Procurement Notice N0.49/VMC/CDB/2025-26,Dt.27-02-2026
Roads,Drain,Culvert,Water supply,repairs,maintenance works, summer action plan works (Total 132works)-Est.Amount Rs.1946.58 Lakhs.
All rights are reserved to the Commissioner to Cancel or Reject the tenders without assigning any reasons there of
Further details and any corrigendum can be seen @www.tender.apeprocurement.gov.in.
S/d
For COMMISSIONER

# పారిశ్రామిక అభివృద్ధిలో ఏపి ముందంజలో ఉంది : మంత్రి టిజి భరత్




విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి టి.జి.భరత్

**సచివాలయం,ఫిబ్రవరి 27,ప్రభాతవార్త :** పారిశ్రామిక అభివృద్ధిలో ఆంధ్రప్రదేశ్ ముందంజలో ఉందని రాష్ట్ర పరిశ్రమల శాఖమంత్రి టిజి భరత్ అన్నారు.శుక్రవారం అసెంబ్లీ మీడియా పాయింట్ లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ డిసెంబర్ 11న ఆర్‌బిఐ విడుదల చేసిన హ్యాండ్‌బుక్ ఆఫ్ స్టాటిస్టిక్స్ ఆన్ ఇండియన్ స్టేట్స్,రిపోర్టుపై వైసీపి సభ్యులు ఈ రిపోర్టును సరిగ్గా హోంవర్క్ చేయకుండా తమకు అనుకూలంగా ఉందని భావించి ప్రస్తావించారని కానీ,వాస్తవాలు పూర్తిగా భిన్నంగా ఉన్నాయని మంత్రి తెలిపారు.450పేజీల రిపోర్టును వివరించగా అధ్యాయనం చేసిన తర్వాత కీలక వాస్తవాలు బయటపడ్డాయని టిజి భరత్ వెల్లడించారు.2019-20లో ఆంధ్రప్రదేశ్‌లో 16,924పరిశ్రమలు ఉండగా,2023-24నాటికి కేవలం 16,011కు తగ్గిపోయాయని అంటే వైఎస్ జగన్మోహనరెడ్డి ప్రభుత్వ హాయాంలో 913కంపెనీలు వెళ్ళిపోయాయని ఆయన చెప్పారు.ఇతర రాష్ట్రాలన్నీ పారిశ్రామిక వృద్ధిని సాధించగా ఏపి మాత్రం క్షీణత చూడడం బాధాకరమని మంత్రి అన్నారు.వైసీపీ సభ్యులు 2019-24కాలం ఫాంటాస్టిక్ అని చెప్పడం సెల్ఫ్‌గోల్ వేసుకోవడమేనని ఆయన వ్యంగ్యంగా అన్నారు.2024లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పరిస్థితి పూర్తిగా మారిందని మంత్రి తెలిపారు.ఎన్నికల ముందు వాగ్దానం చేసిన 20లక్షల ఉద్యోగాలను సృష్టించడానికి ముఖ్యమంత్రి నారా లోకేష్ నేతృత్వంలో ప్రత్యేక జీవో ఏర్పాటు చేశామని,పార్టనర్‌షిప్ సమ్మిట్ మరియు క్యాబినెట్ క్లియరెన్స్ పొందిన ప్రాజెక్టులతో సహా రూ.20లక్షల కోట్లు పెట్టుబడులు రాబోతున్నాయని ఆయన వెల్లడించారు. ఫోర్బ్స్ డేటా ప్రకారం ఏప్రిల్ 2025నుండి డిసెంబర్ 2025 వరకు 9నెలల్లో రూ.ఒక కోటి పైబడిన పెట్టుబడల ఆకర్షణలో ఏపి 25.3శాతంతో అగ్రస్థానంలో నిలిచిందని టిజి భరత్ గర్వంగా తెలిపారు. ఆర్సెల్లార్ మిట్టల్ ప్రాజెక్టు పునాది వేడుకను వచ్చే నెలలో నిర్వహించనున్నామని భారత్ పెట్రోలియం ప్రాజెక్టు 2024లోనే ఖరారైందని,పిసిబిఎల్ కంపెనీ 2019-24కాలంలో కర్నాటకకు వెళ్ళిపోయి ఇప్పుడు చంద్రబాబు తిరిగి రావడంతో ఏపికి తిరిగి వస్తున్నారని,ప్రీమియర్ ఇంజనీరింగ్ కంపెనీ రూ.50,000కోట్లు మార్కెట్ క్యాప్‌తో తెలంగాణ నుంచి ఆంధ్రప్రదేశ్‌కు మారిందని మంత్రి వెల్లడించారు. ఇవన్నీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వం వల్ల సాధ్యమైందని,యువత ఎన్‌డిఏ కూటమిపై అపారమైన నమ్మకం ఉందని మంత్రి అన్నారు.అర్‌బిఐ రిపోర్టు కాపీలను సమర్పిస్తున్నామని,వాస్తవాలు రుజువులతో సహా అందుబాటులో ఉన్నాయని,వైసీపీ ని ప్రజలు ఎప్పటికీ నమ్మవద్దని చెప్పారు.

# ఆయేషామీరా అవశేషాలన్ను తల్లిదండ్రులకు అప్పగించిన సిబిఐ

## తెనాలిలో ఆయేషా శరీర అవశేషాలకు ఇస్లాం పద్ధతిలో అంత్యక్రియలు

**భారీగా పాల్గొన్న ప్రజలు, షేమ్ షేమ్ సిబిఐ అంటూ నినాదాలు**



**గుంటూరు ఫిబ్రవరి 27 ప్రభాతవార్త ప్రతినిధి :** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సంచలనం సృష్టించిన బి ఫార్మసీ విద్యార్థిని ఆయేషా మీరా హత్య కేసు విచారణ ఆమె శరీర అవశేషాల అంత్యక్రియలతో ముగిసింది. 19 ఏళ్ల సుదీర్ఘ విచారణ తర్వాత విజయవాడలోని సీబీఐ కోర్టు నిందితులను గుర్తించడానికి తగిన ఆధారాలు లేవని కేసును మూసివేసింది.గతంలో రీ పోస్టుమార్టం సమయంలో సేకరించి భద్రపరిచిన ఆయేషా మీరా శరీర అవశేషాలను ఆమె తల్లిదండ్రులకు అప్పగించాలని కోర్టు ఆదేశించింది. ఈ క్రమంలో శుక్రవారం అయేషా శరీర అవశేషాలను తల్లిదండ్రులు సయ్యద్ ఇక్బాల్ బాషా, షంషాద్ బేగంలకు విజయవాడలోని సిబిఐ ప్రత్యేక కోర్టు అందజేసింది. ఆయేషా శరీర అవశేషాలను అందుకున్న ఆమె తల్లిదండ్రులు తీవ్ర భావోద్వేగానికి గురై విలపించారు. అవశేషాలను విజయవాడ నుండి ప్రత్యేక వాహనంలో స్వస్థలం తెనాలికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా పట్టణంలోని వీఎస్ఆర్ కాలేజీ వద్ద నుండి చెంచుపేట ముస్లిం ఖబరస్తాన్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఆయేషా మీరాకు అంతిమ యాత్రలో ప్రజా సంఘాలు , భారీ ఎత్తున ముస్లిం మత పెద్దలు , ప్రజలు పాల్గొన్నారు.

## కర్నూలుప్రభుత్వ నర్సింగ్ కళాశాలలో కాశ్మీర్ విద్యార్థినులకు వేధింపులు

**- సిఎం చంద్రబాబుకు కాశ్మీర్ స్టూడెంట్స్ అసోసియేషన్ లేఖ - రంజాన్ ఏర్పాట్లు, హిజాబ్‌పై ఆంక్షలు విధించారని ఆరోపణ**

**విజయవాడ,ఫి బ్రవరి 27,ప్రభాతవార్తప్రతినిధి:** కర్నూలులోని ప్రభుత్వ నర్సింగ్ కళాశాలలో చదువుతున్న కశ్మీరీ విద్యార్థినులపై వేధింపులు జరుగుతున్నాయని, ఈ విషయంలో తక్షణమే జోక్యం చేసుకోవాలని జమ్మూ కశ్మీర్ స్టూడెంట్స్ అసోసియేషన్ (జేకేఎస్ఏ) ఏపీ సీఎం చంద్రబాబు కోరింది. రంజాన్ మాసంలో ప్రత్యేక ఏర్పాట్లు నిరాకరించడం, హిజాబ్ ధరించవద్దని ఒత్తిడి చేయడం, మాటలతో దూషించడం వంటివి చేస్తున్నారని ఆరోపిస్తూ ఇవాళ సీఎంకు లేఖ రాసింది. జేకేఎస్ఏ జాతీయ కన్వీనర్ నాసిర్ ఖుహెమీ తెలిపిన వివరాల ప్రకారం... కర్నూలు ప్రభుత్వ నర్సింగ్ కళాశాలలో బీఎస్సీ నర్సింగ్ చదువుతున్న దాదాపు 24 మంది కశ్మీరీ విద్యార్థినులు ఈ ఫిర్యాదులు చేశారు. వీరిలో చాలామంది ప్రధానమంత్రి స్కాలర్‌షిప్ స్కీమ్ (పీఎంఎస్ఎస్) కింద చదువుతున్న యువతులే. రంజాన్ మాసంలో సెహ్రీ, ఇఫ్తార్ కోసం ఏర్పాట్లు చేయమని కోరగా, "మతపరమైన ఆచారాలు పాటించాలనుకుంటే కాలేజీలో ఎందుకు చేరారు?"

FINKURVE FINANCIAL SERVICES LIMITED
Corporate Office : Trade World, D-Wing, 2nd Floor, 202/A, Kamala Mill Compound, Lower Parel (W), Mumbai, Maharashtra - 400013
PUBLIC NOTICE
ఫిన్‌కుర్వే ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ ద్వారా తాకట్టు పెట్టిన బంగారు ఆభరణాల వేలం 05.03.2026 న 10:00 గంటలకు Finkurve Financial Services Limited లోనిర్వహించబడుతుందని ప్రజలకు తెలియజేయడం Door No. 24-29, Opp. Masid, above Jio Office Narasannapeta, Village Post Mandalam, Dist. Srikakulam - 532421 AP. వద్ద జరుగుతుంది అని ఇందుమూలంగా ప్రజలకు తెలియజేయచున్నము. వివిధ ఖాతాదారులు తమ బకాయిలు చెల్లించడంలో. విఫలమైన కారణముగా వేలం జరుగుచున్నది. వేలం పాటు నోటీసులు ఈ రుణగ్రహీతలకు కూడా జారీ చేయబడ్డాయి. గడువు తీరిన మరియు మార్జిన్ తక్కువ ఖాతల వివరాలు బ్రాంచ్ వారిగా క్రింద ఇవ్వబడినది.
Narasannapeta Vizag Arvog Branch : NARA-06295.
For More Details, Call : Veera Bhadrarao, Mob.: 8106610946
(Reserves the right to alter the number of accounts to be auctioned & / postpone / cancel the auction without any prior notice)

జాతీయ హైవేలు మరియు మౌళిక సదుపాయాల అభివృద్ధి కార్పొరేషన్ లిమిటెడ్
(భారత ప్రభుత్వ, రహదారి రవాణా మరియు హైవేల మంత్రిత్వ శాఖ)
HQ : 1వ & 2వ అంతస్తు, టవర్-A, వరల్డ్ ట్రేడ్ సెంటర్, నౌరోజీ నగర్, న్యూఢిల్లీ-110029
వెబ్‌సైట్: www.nhidcl.com ఇ-మెయిల్: direct.necruitment@nhidcl.com
BHARATMALA

నియామక ప్రకటన నం. 02/2026

NHIDCL, ఫైనాన్స్ మరియు అకౌంట్స్ కేడర్‌లో E2 గ్రేడ్ (IDA పాటరన్) వద్ద ప్రత్యక్ష నియామక ప్రాతిపదికపై క్రింది ఉద్యోగాలకు అర్హులైన అభ్యర్థుల నుండి ఆన్‌లైన్ దరఖాస్తులు కోరుతోంది.

| క్ర. సం. | ఉద్యోగం (కేడర్) | ఉద్యోగాల యొక్క సంఖ్య | IDA పే స్కేల్ | అప్పర్ వయో పరిమితి | ఆవశ్యక విద్యార్హత మరియు అర్హతా ప్రమాణం |
|---|---|---|---|---|---|
| 1 | డిప్యూటీ మేనేజర్ (ఫైనాన్స్ & అకౌంట్స్) | 15 ఉద్యోగాలు (UR-08, SC-02, ST-01, OBC-03, EWS-01) 15 ఉద్యోగాలలో ఒక (01) ఉద్యోగం PWBD- కొరకు హారిజాన్‌టల్లీ రిజర్వ్‌డు క్రింది విధంగా: అంధత్వం మరియు దృష్టి దోషం - 01 cat (a) | రూ 50,000–3%–1,60,000 | 34 సంవత్సరాలకు మించకుండా | CA/CMA/ M.Com/ MBA (ఫైనాన్స్) లేదా సమానం |

A) ఎంపిక విధానం: NHIDCL వెబ్‌సైట్‌పై అందుబాటులో ఉన్న సవివర నియామక ప్రకటన నం. 02 / 2026 లో వివరింపబడిన విధంగా ఒక టు స్టేజ్ విధానం ద్వారా NHIDCLచే నామినేటెడ్ ఒక ఏజెన్సీ/ఏజెన్సీలు లేదా NHIDCLచే నిర్వర్తింపబడిన పరీక్షలపై ఎంపిక ఆధారపడి ఉంటుంది.
ముఖ్యమైన తేదీలు
- ఆన్‌లైన్ దరఖాస్తు తెరచు తేది: 28.02.2026 (ఉ.10.00 గం.)
- ఆన్‌లైన్ దరఖాస్తు ముగింపు తేది: 27.03.2026 (సా.05.00 గం.)
- వయస్సు యొక్క నిర్ధారణకు కీలకమైన తేదీ, ఆన్‌లైన్ దరఖాస్తు యొక్క స్వీకరణ కొరకు నిర్దేశించబడిన ముగింపు తేదీ అవుతుంది.
- అభ్యర్థులు అప్‌డేట్స్,/చేర్పులు/తగ్గింపులు/సవరణలు/ప్రకటనలు వగైరాల కొరకు NHIDCL వెబ్‌సైట్‌ను క్రమం తప్పకుండా చెక్ చేసుకోవలసినదిగా సూచించడమైనది.

దరఖాస్తు ఎలా పెట్టాలి: ఆసక్తిగల అభ్యర్థులు ఆన్‌లైన్ దరఖాస్తు దాఖలుకు కంపెనీ వెబ్‌సైట్ www.nhidcl.com (రిక్రూట్‌మెంట్ పోర్టల్) వద్ద వీక్షించవలసినదిగా కోరడమైనది.
సవివర అర్హతా ప్రమాణం, రిజర్వేషన్‌లు, వయస్సు మినహాయింపు, ఉద్యోగ బాధ్యతలు, ఎంపిక పరీక్షలకు సిలబస్, సాధారణ సూచనలు, మరియు ఇతర సంబంధిత వివరాలు వగైరాలకు www.nhidcl.com వీక్షించండి. లేదా 28వ ఫిబ్రవరి, 2026 తేదీ ఎంప్లాయిమెంట్ న్యూస్‌లో ప్రచురితమయ్యే సంపూర్ణ మరియు సవివర ప్రకటన రిఫర్ చేయండి.
CBC 37112/12/0013/2526 GM (రిక్రూట్‌మెంట్)
(మౌళిక సదుపాయాల రూపకల్పన, జాతి నిర్మాణం చేయడమే)

28-2P g7exHMNWJQE.qxd:28-2P g7exHMNWJQE.qxd 1/1/02 9:09 AM Page 1





## విషాదం నింపిన ఈత సరదా

### కాలువలో పడి 16 ఏళ్ల బాలుడు మృతి

పులివెందుల, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త: పులివెందుల పట్టణంలో ఈత సరదా విషాదంగా మారింది. రింగ్ రోడ్డు అంబకపల్లె రోడ్డు సమీపంలోని కాలువలో పడి 16 ఏళ్ల బాలుడు మృతి చెందిన సంఘటన శుక్రవారం చోటుచేసుకుంది. వివరాల మేరకు పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని చిన్న రంగాపురం గ్రామానికి చెందిన బుక్కాపురం మహేంద్ర (16) అనే బాలుడు స్నేహితులు శివసాయి చరణ్, సిద్దార్థలతో కలిసి కాలువ వద్దకు ఈతకు వెళ్లారు. ఈ సందర్భంగా కాలువలోకి దిగిన అతడు ప్రమాదవశాత్తు మునిగిపోయాడు. స్థానికులు గమనించి వెంటనే ఫైర్ సిబ్బందికి సమాచారం అందించారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక శాఖ అధికారులు సంఘటనా స్థలానికి చేరుకుని శ్రమించి బాలుడి మృతదేహాన్ని వెలికి తీశారు. అనంతరం సీతారాం రెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు మృతదేహాన్ని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి అవసరమైన చట్టపరమైన చర్యలు చేపట్టారు. బాలుడి ఆకస్మిక మృతి కుటుంబ సభ్యులను, గ్రామస్తులను తీవ్ర విషాదంలో ముంచెత్తింది. తల్లిదండ్రులు శోకసంద్రంలో మునిగిపోయారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. కాలువలు, చెరువుల వద్ద జాగ్రత్తలు పాటించాలని పోలీసులు ప్రజలకు సూచించారు.

# అంగన్వాడీల బలోపేతమే ప్రభుత్వ ధ్యేయం

● సుపోషణ్ అభియాన్‌లో ఎపి అగ్రగామి ● మంత్రి గుమ్మిడి సంధ్యారాణి



విజయవాడ, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త ప్రతినిధి: రాష్ట్రంలో మహిళా శిశు సంక్షేమ శాఖ సరికొత్త రికార్డులను సృష్టిస్తోందని రాష్ట్ర స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యా రాణి ప్రకటించారు. దేశవ్యాప్తంగా నిర్వహించిన సుపోషణ్ అభియాన్‌లో ఆంధ్రప్రదేశ్ దేశంలోనే అగ్రగామిగా నిలిచిందని, ఇది అంగన్వాడీ కార్యకర్తలు ఆయాల కృషి వల్లే సాధ్యమైందని ఆమె కొనియాడారు. కేంద్ర ప్రభుత్వం నిర్వహించిన సుపోషణ్ అభియాన్ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ దేశంలోనే ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకుంది. రాష్ట్రంలోని 20 జిల్లాల నుంచి మొత్తం 76 గ్రామ పంచాయతీలు జాతీయ స్థాయి అవార్డులకు ఎంపికయ్యాయి. అత్యధిక అవార్డులు తూర్పుగోదావరి జిల్లా (11 పంచాయతీలు), అత్యల్ప అవార్డులు ఎన్టీఆర్ మరియు తిరుపతి జిల్లాలు (ఒక్కొక్కటి) ఎంపికైన ప్రతి పంచాయతీకి రూ.1 లక్ష నగదు బహుమతి అందజేయనున్నట్లు మంత్రి తెలిపారు. ఈ నిధులను అంగన్వాడీ పోషణ కార్యక్రమాలకు 50 వేలు, అంగన్వాడీ ఆయాలకు 25 వేలు, కమ్యూనిటీ ఆర్గనైజేషన్‌కు 25 వేలు వినియోగిస్తారని తెలిపారు. గతంలో అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లల హాజరు 70 శాతం ఉండగా, ప్రస్తుత ప్రభుత్వ కృషితో అది 96 శాతం కి చేరిందని మంత్రి తెలిపారు. ఈ విషయంలో కూడా ఏపీ జాతీయ స్థాయిలో నెంబర్ వన్ స్థానంలో ఉందని ఆమె పేర్కొన్నారు. అంగన్వాడీ కార్యకర్తలు కోరిన 10 ప్రధాన డిమాండ్లలో 9 డిమాండ్లను ప్రభుత్వం ఇప్పటికే అమలు చేసిందని మంత్రి స్పష్టం చేశారు. గతంలో చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు మూడు సార్లు జీతాలు పెంచారని, ఒకేసారి 7 వేలు పెంచిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబుకి దక్కుతుందన్నారు. గత ప్రభుత్వం కేవలం 1,000 పెంచి మోసం చేసిందని ఆరోపించారు. గత ప్రభుత్వ హయాంలో అంగన్వాడీలు 40 రోజులు ధర్నా చేసిన కనీసం పట్టించుకున్న నాధుడే లేరని గుర్తు చేశారు. ప్రస్తుతం అంగన్వాడీ టీచర్ల జీతం 11,500గా ఉందన్నారు.

రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 55,745 అంగన్వాడీ కేంద్రాల టీచర్లు, సూపర్‌వైజర్లకు రూ.75 కోట్లతో 5జీ మొబైల్ ఫోన్లు పంపిణీ చేస్తున్నామన్నారు. 15యాప్‌ల గందరగోళాన్ని తొలగించి, 'సింగిల్ యాప్' విధానాన్ని అమలులోకి తీసుకురావడం జరిగిందన్నారు. కొత్త యూనిఫార్ములు, ప్లే మెటీరియల్, టీవీలు, టాయిలెట్లు, ఆర్‌ఓ ప్లాంట్లు, వంట కోసం అధునాతన స్టవ్‌లు, పాత్రలను ప్రభుత్వం సరఫరా చేస్తోందన్నారు. సిబ్బందికి 15 రోజుల వేసవి సెలవులు ఇస్తున్నామని, దానిని 30 రోజులకు పెంచే అంశాన్ని పరిశీలిస్తున్నామని తెలిపారు. రిటైర్మెంట్ గ్రాట్యుటీని టీచర్లకు 1.8 లక్షల నుంచి 2 లక్షల వరకు, ఆయాలకు 1.1 లక్షల నుంచి 1.3 లక్షల వరకు పెంచినట్లు వెల్లడించారు.

ప్రస్తుతం జీతాల పెంపు కోసం ఆందోళన చేస్తున్న అంగన్వాడీ సిబ్బంది రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని దృష్టిలో ఉంచుకోవాలని మంత్రి కోరారు. ఒక సోదరిగా మీకు చెబుతున్నాను మీరు ఆందోళన విరమించండి అంతా మంచే జరుగుతుంది. 'అంగన్వాడీ కార్యకర్తలు పిల్లలకు తల్లి తర్వాత తల్లి లాంటివారు. మీ సమస్యలను ఇప్పటికే ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లాం. కూటమి ప్రభుత్వం అంగన్వాడీ వ్యవస్థను బలోపేతం చేయడానికి పూర్తి అండగా ఉంటుంది" అని మంత్రి భరోసా ఇచ్చారు. ఈ మైలురాయిని పురస్కరించుకుని, ఏప్రిల్ 2 న్యూఢిల్లీలోని ప్రతిష్టాత్మక భారత్ మండపంలో జరిగే జాతీయ సుపోషిత్ గ్రామ పంచాయతీ అభియాన్ సత్కార వేడుకలో ఈ విజేత పంచాయతీల ప్రతినిధులను సత్కరించనున్నారు. రాష్ట్రం తరపున అంగన్వాడీ వర్కర్లు, గ్రామ పంచాయతీ సర్పంచ్‌లు, అత్యుత్తమ పనితీరు కనబరిచిన చైల్డ్ డెవలప్మెంట్ ప్రాజెక్ట్ అధికారిణి పాల్గొంటారన్నారు.

## రాష్ట్ర సంస్కృతి ప్రతిబింబించేలా నంది నాటకోత్సవాలు

● క్రియేటివ్ ఎకానమీ ద్వారా ఆర్థికాభివృద్ధికి బాటలు వేయాలి
● రాజమహేంద్రవరంలో నేషనల్ స్కూల్ ఆఫ్ డ్రామా ఏర్పాటుకు కసరత్తు
● ఎఫ్‌డిసిపై సమీక్షా సమావేశంలో సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్



విజయవాడ, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త ప్రతినిధి: ముఖ్యమంత్రి చంద్రబాబు ఆలోచనలకు అనుగుణంగా రాష్ట్రంలో క్రియేటివ్ ఎకానమీని ప్రోత్సహించేలా పర్యాటక, చలనచిత్ర అభివృద్ధి సంస్థ, డిజిటల్ కార్పొరేషన్లు సమన్వయంతో పనిచేయాలని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ ఆదేశించారు. శుక్రవారం సచివాలయంలోని తన ఛాంబర్‌లో ఎఫ్.డి.సి మేనేజింగ్ డైరెక్టర్ విశ్వనాథన్, అధికారులతో మంత్రి దుర్గేష్ సుదీర్ఘ సమీక్షా నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రతిష్టను చాటి చెప్పే నంది అవార్డులు, నంది నాటకోత్సవాలు, టీవీ, థియేటర్ అవార్డులు మరియు కందుకూరి పురస్కారాలను త్వరలోనే నిర్వహించేందుకు సన్నద్ధం కావాలని అధికారులను ఆదేశించారు. దీనికి సంబంధించి జ్యూరీ ఏర్పాటు, వేదికలు, తేదీలపై ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుతో చర్చించి తదుపరి సమావేశంలో తుది నిర్ణయం తీసుకోనున్నట్లు తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో సినిమా షూటింగ్‌లను ప్రోత్సహించేలా నూతన ఫిల్మ్ పాలసీని తీసుకురావాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. రాష్ట్రంలో షూటింగ్ జరుపుకునే చిత్రాలలో ఆయా పర్యాటక ప్రాంతాల పేర్లను తెరపై ప్రదర్శించేలా చర్యలు తీసుకోవాలన్నారు. సినిమా స్టూడియోలు, డబ్బింగ్ థియేటర్లు, రీరికార్డింగ్ స్టూడియోల ఏర్పాటుకు ముందుకు వచ్చే వారికి ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని మంత్రి కందుల దుర్గేష్ స్పష్టం చేశారు. స్థానిక కళాకారులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ఒక ప్రత్యేక డేటా బ్యాంక్ రూపొందించాలని అధికారులను ఆదేశించారు. అలాగే రాజమహేంద్రవరంలో నేషనల్ స్కూల్ ఆఫ్ డ్రామా ఏర్పాటు విషయమై ఇప్పటికే పలు దఫాలు కేంద్ర మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్‌తో చర్చించగా వారు సానుకూలంగా స్పందించారని మంత్రి దుర్గేష్ అధికారులకు వెల్లడించారు. యానిమేషన్, డిజిటల్ మీడియా, ఓటీటీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, వర్చువల్ రియాలిటీ వంటి ఆధునిక సాంకేతికతలను ఉపయోగించుకుని రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి మార్గాలను అన్వేషించాలని సూచించారు. ఇందుకోసం త్వరలోనే రాష్ట్ర స్థాయిలో ఒక భారీ వర్క్‌షాప్ నిర్వహించేలా చర్యలు చేపట్టాలన్నారు. పర్యాటక రంగానికి విస్తృత ప్రచారం కల్పించేందుకు ఎఫ్డిసి ద్వారా ఫిల్మ్స్ రూపొందించాలని అధికారులను మంత్రి దుర్గేష్ ఆదేశించారు.

ఈ సమావేశంలో ఎఫ్ డిసి జనరల్ మేనేజర్ శ్రీనివాస్ నాయక్, మేనేజర్ చల్లా శ్రీనివాస్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

### చిన్నారులపై అసభ్యకరంగా ప్రవర్తన

## వృద్ధుడిపై పోక్సో కేసు



కావలి (నెల్లూరు), ఫిబ్రవరి 27 ప్రభాతవార్త: అభం, శుభం తెలియని చిన్నారులపై ఓ వృద్ధుడు అసభ్యకరంగా ప్రవర్తించిన ఘటన పట్టణంలో కలకలం రేపింది. మిక్చర్ న్యూడల్స్ అమ్ముతూ మాయ మాటలు చెప్పి ఇంటికి తీసుకెళ్ళి అసభ్యకరంగా ప్రవర్తించిన వ్యక్తిని అరెస్టు చేసినట్లు డిఎస్‌పి శ్రీధర్ తెలిపారు. శుక్రవారం రెండవ పట్టణ సిఐ గిరిబాబుతో కలసి డిఎస్‌పి ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. పట్టణంలోని మున్సిపల్ పాఠశాలలో 5వ తరగతి చదువుతున్న ఇద్దరు చిన్నారులను చుండూరు జ్ఞానానంద ప్రసాద్(57) అనే అతను మిక్చర్, న్యూడుల్స్ ఉచితంగా ఇస్తానని ఆశచూపి ఇంటికి తీసుకొని వెళ్ళడం జరిగిందన్నారు. అక్కడ చిన్నారులపై అసభ్యంగా ప్రవర్తించాడని జరిగిన విషయాన్ని చిన్నారులు వారి తల్లిదండ్రులకు తెలియజేయడంతో వారు వెంటనే రెండో పట్టణ పోలీసులను ఆశ్రయించారు. బాధితుల ఫిర్యాదు మేరకు వెంటనే స్పందించిన పోలీసులు నిందితున్ని అదుపులోకి తీసుకొన్నారు. అతనిని విచారించి నిందితునిపై పోక్సో కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో టూటౌన్ ఎస్ఐ వెంకటేశ్వర్లు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# సంస్థాగతంగా బిజెపిని బలోపేతం చేద్దాం

### - బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పివిఎస్ మాధవ్



జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న బిజెపి రాష్ట్ర అధ్యక్షులు మాధవ్



కార్యక్రమానికి హాజరైన బిజెపి శ్రేణులు

అనంతపురం, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త బ్యూరో: క్షేత్రస్థాయి నుంచి సంస్థాగతంగా బిజెపిని బలోపేతం చేద్దాం అని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పివిఎస్ మాధవ్ పిలుపునిచ్చారు. నగరంలోని ప్రైవేట్ హోటల్‌లో నిర్వహించిన ప్రశిక్షణ మహాభియాన్ కార్యక్రమానికి బిజెపి రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 944 మండలాల్లో ప్రశిక్షణ మండల మహాభియాన్ కార్యక్రమాల్లో భాగంగా శిక్షణ కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతోందన్నారు. సంస్థాగత శిక్షణతోపాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో చేపడుతున్న కార్యక్రమాలను శిక్షణలో వివరించి క్షేత్రస్థాయికి వాటిని తీసుకెళ్లే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరుగుతోందన్నారు.

అదేవిధంగా ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మాంకీబాత్ కార్యక్రమాలను వీక్షించేందుకు ఏర్పాటు చేయడమే కాకుండా వాటిపై విద్యార్థులకు పోటీలను ఏర్పాటు చేయడం జరుగుతోందన్నారు. దీంతో పాటు జనవారధి వేదికగా ప్రజా సమస్యలను పరిష్క రించేందుకు బిజెపి కృషి చేస్తోందన్నారు. ప్రతి కార్యకర్త ప్రశిక్షణ శిక్షణ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకుని బిజెపిని సంస్థాగతంగా బలో పేతం చేయాలని ఆయన దిశనిర్దేశం చేశారు. రాబోవు రోజుల్లో బిజెపి కార్యకర్తలు క్షేత్రస్థాయిలో పార్టీని తిరుగులేని శక్తిగా తీర్చి దిద్దడమే శిక్షణ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమని ఆయన పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్, ప్రధాన కార్యదర్శి అశోక్‌రెడ్డి, రాష్ట్ర సెల్స్ కన్వీనర్ చిరంజీవిరెడ్డి, రాష్ట్ర నేతలు విష్ణువర్ధన్‌రెడ్డి, కాపురామచంద్రా రెడ్డి, సందిరెడ్డి శ్రీనివాసులు, గుడిసె దేవానంద్, మహ్మద్ రఫీ, జిల్లా మీడియా ఇన్‌చార్జ్ సోమయ్య తదితరులు పాల్గొన్నారు.



విలేఖరులతో మాట్లాడుతున్న వరప్రసాద్ యాదవ్, ఓబిసి సంఘం నేతలు

## మార్చి 16న ఓబిసిల చలో పార్లమెంట్

విజయవాడ, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త: ఓబిసి డిమాండ్ల సాధనకై మార్చి 16న పార్లమెంట్ ముట్టడిస్తామని ఓబిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు వరప్రసాద్ యాదవ్ తెలిపారు. శుక్రవారం ఏలూరు రోడ్‌లోని ఓబిసి సంక్షేమ సంఘం కార్యాలయంలో విలేఖరులతో ఆయన మాట్లాడుతూ దేశంలో 52 శాతానికి పైగా జనాభా కలిగి ఉన్న ఓబిసిలకు కేంద్రంలో ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు, ఓబిసి రిజర్వేషన్ల బిల్లు మార్చిలో జరిగే పార్లమెంట్ సమావేశాల్లో ప్రవేశ పెట్టాలని డిమాండ్ చేశారు. గత 5 దశాబ్దాలుగా ఓబిసిలను సామాజికంగా, రాజకీయంగా అణిచివేసిన కాంగ్రెస్ పార్టీ, భారత్ జోడో యాత్ర ద్వారా ఓబిసి జనగణన, చట్టసభలలో రిజర్వేషన్ల అమలు, ఓబిసి మంత్రిత్వ శాఖపై గళమెత్తే కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ పార్లమెంట్‌లో ఎందుకు ఓబిసి అంశాల పై నోరు విప్పడం లేదని ప్రశ్నించారు. ఓబిసిల పట్ల రాహుల్ గాంధీ తీరుకు నిరసనగా మార్చి 17న ఎఐసిసి కార్యాలయం ముట్టడిస్తామని వరప్రసాద్ యాదవ్ హెచ్చరించారు. మార్చి 18న ఓబిసిల జాతీయ సదస్సు ఢిల్లీ కాన్స్యూషన్ క్లబ్‌లో జరుగుతుందని వరప్రసాద్ తెలిపారు. ఈ సదస్సులో వివిధ పార్టీల జాతీయ నేతలు పాల్గొంటారని తెలిపారు. ఈ సమావేశంలో ఎపి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చాటపర్తి పోసిబాబు, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఉన్న సుబ్బారావు, ఓబిసి మహిళా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేవరకొండ రమాదేవి, రాష్ట్ర కార్యదర్శి యు.పేరయ్య, ఎన్టీఆర్ జిల్లా ప్రధాన కార్యదర్ శిఎం.శివన్నారాయణ, పాల్గొన్నారు. విజయవాడ నగర ఓబిసి మహిళ సంఘం అధ్యక్షురాలు మల్లెడ రూప, నందిగామ నియోజక వర్గ కన్వీనర్‌గా కె.నవీన్, ఎన్టీఆర్ జిల్లా కో ఆర్డినేటర్‌గా ఎం. మల్లిఖార్జునరావు, జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎం.శివన్నారాయణ చందర్లపాడు, నందిగామ, వీరులపాడు, కంచికచర్ల మండల ఓబిసి సంఘం అధ్యక్షులుగా గోపీకృష్ణ, పి.నాగరాజు, వై.శ్రీనివాస్, బి.రామకృష్ణలను నియమిస్తూ జాతీయ అధ్యక్షులు వరప్రసాద్ యాదవ్ నియామక పత్రాలు అందజేశారు.

# శ్రీ కనకదుర్గమ్మ మహాకుంభాభిషేకానికి కంచి పీఠాధిపతులకు ఆహ్వానం



శ్రీ కాంచీ పీఠాధిపతులకు మహాకుంభాభిషేక ఆహ్వానమందిస్తున్న దృశ్యం

ఇంద్రకీలాద్రి, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త: ఇంద్రకీలాద్రిపై కొలువై ఉన్న జగన్మాత శ్రీ కనకదుర్గమ్మ దేవస్థానంలో త్వరలో నిర్వహించ తలపెట్టిన అత్యంత పవిత్రమైన మహాకుంభాభిషేక మహోత్సవానికి కంచి కామకోటి పీఠాధిపతులను ఆలయ ఇఒ వికె శీనా నాయక్, చైర్మన్ బొర్రా రాధాకృష్ణలు ఆహ్వానం శుక్రవారం అందించారు. ఈ సందర్భంగా కంచి మహాస్వామి జగద్గురు శ్రీ శంకర విజయేంద్ర సరస్వతీ స్వామి వారికి పాదాభివందనం చేసి మహాకుంభాభిషేక ఆహ్వాన పత్రికను అందజేశారు. శ్రీఅమ్మవారి ఆశీస్సులతో జరగనున్న ఈ మహాక్రతువుకు విచ్చేసి భక్తులను అనుగ్రహించాలని వారు మహాస్వామి వారిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో ఆలయ మర్యాదలతో మహాస్వామి వారికి అమ్మవారి శేషవస్త్రం, ప్రసాదాలను అందజేశారు.

**దుర్గమ్మవారి సేవలో మల్లు భట్టి విక్రమార్క:** ఇంద్రకీలాద్రిపై శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వార్లను తెలంగాణ ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క దర్శించుకున్నారు. ఆశీర్వచన మండపంలో వేద పండితులు వేదాశీర్వచనం అందజేశారు. అసిస్టెంట్ కమిషనర్ రంగారావు శ్రీ అమ్మవారి ప్రసాదం, శేష వస్త్రం, అమ్మవారి చిత్రపటాన్ని అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గిడుగు రుద్రరాజు వున్నారు.





తెలంగాణ ఉపముఖ్యమంత్రికి దుర్గమ్మవారి చిత్రపటం అందిస్తున్న దృశ్యం

**దుర్గమ్మకు కూచిపూడి నృత్య నీరాజనం:** ధర్మపథం సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా శుక్రవారం కూచిపూడి నృత్య నీరాజనాన్ని కూచిపూడి కళాకారిణి కోట సరిత నేతృత్వంలో వారి శిష్య బృందం అమ్మవారి సన్నిధిలో అద్భుతమైన ప్రదర్శనను ఇచ్చారు. అంభా పరాకు, వినాయక కౌత్వంతో ప్రారంభించి నమః శివాయతే, నర్తన గణపతిం, శివ స్తుతి, జయ జయ దుర్గే, రామదాసు కీర్తన, లలిత హారతి, ప్రభు శివాష్టకం వంటి ప్రసిద్ధ కీర్తనలకు అత్యంత కష్టతరమైన తరంగం ప్రదర్శించి భక్తుల మెప్పు పొందారు.



సిఎం చంద్రబాబు పర్యటన ఏర్పాట్లు పరిశీలిస్తున్న జిల్లా అధికారులు

## నేడు చీపురుపల్లిలో సిఎం పర్యటన

● పింఛన్ల పంపిణీ ● ఏర్పాట్లు పూర్తి చేసిన యంత్రాంగం

చీపురుపల్లి (విజయనగరం జిల్లా), ఫిబ్రవరి 27 ప్రభాతవార్త: రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు శనివారం చీపురుపల్లిలో పర్యటించనున్నారు. ముఖ్యమంత్రి పర్యటన కోసం చీపురుపల్లి మండలం రావివలస, పైలపేట గ్రామంలో అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి ఆధ్వర్యంలో గత మూడు రోజులుగా క్షేత్ర స్థాయి లో అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.సీఎం తన పర్యటనలో భాగంగా ఉదయం 11.10 గంటలకు రావివలస గ్రామంలో ఏర్పాటు చేసిన హెలీప్యాడ్‌కు చేరుకుంటారు. అక్కడి నుండి చీపురుపల్లి సి.హెచ్.సికు చేరుకొని హెచ్.పి.వి వాక్సిన్ కార్యక్రమంలో పాల్గొంటారు.

ప్రజావేదిక వద్దకు 12 గంటలకు చేరుకొని, 1 గంట వరకు ప్రధాని మోడీ హెచ్.పి.వి వాక్సిన్ ప్రారంభోత్సవంపై నిర్వహిస్తున్న వీడియో కాన్ఫరెన్స్‌కు హాజరవుతారు. ఆ తర్వాత ప్రజావేదిక సమావేశంలో పాల్గొంటారు. అనంతరం పైలపేట శివారు గ్రామంలోని లబ్ధిదారుల ఇళ్లకు నేరుగా వెళ్లి ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లను అందజేస్తూ, వారి సమస్యలను అడిగి తెలుసుకుంటారు. జిల్లాలో రూ. 114.83 కోట్ల పింఛన్ల పంపిణీజిల్లాలో ఎన్టీఆర్ భరోసా పథకం కింద ఫిబ్రవరి 28న మొత్తం 2,69,748 మందికి సుమారు రూ. 114.83 కోట్లు పంపిణీ చేయనున్నారు. ఈ పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని రావివలస గ్రామ సచివాలయ పరిధిలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శనివారం ప్రారంభించనున్నారు. ఇందులో భాగంగా చీపురుపల్లి నియోజకవర్గంలోని మొత్తం 36,903మందికి రూ.15.80 కోట్లు, అలాగే చీపురుపల్లి మండలంలోని 8,431మందికి రూ.3.56 కోట్లు పంపిణీ చేయనున్నారు. కేవలం రావివలస స్వర్ణ గ్రామం పరిధిలోనే 387 మందికి రూ.16 లక్షలను అందజేస్తారు.



### అనంత ఎమ్మెల్యే అనుచరుల దౌర్జన్యాలపై

## కలెక్టరేట్ ముట్టడిస్తాం: సిపిఐ

అనంతపురం, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త బ్యూరో: అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే మరియు ఆయన అనుచరులపై భూదందాలు, భూఅక్రమాలు, అవినీతి ఆరోపణల నేపథ్యంలో బాధితులతో కలిసి మార్చి చివరిలో కలెక్టరేట్ ముట్టడి చేపట్టనున్నట్లు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు డి.జగదీష్ ప్రకటించారు. అధికార పార్టీ నాయకుల అండదండలతో నగరంలో భూములు, ఇళ్ల స్థలాలు కబ్జా చేస్తున్నారని తీవ్రంగా ఆరోపించారు. సామాన్య ప్రజలు తమ భూములు, ప్లాట్లు అక్రమంగా ఆక్రమించబడుతున్నాయని, డబ్బులు వసూలు చేయడానికి బెదిరింపులు ఎదుర్కొంటున్నారని పలువురు బాధితులు సిపిఐని ఆశ్రయిస్తున్నారని తెలిపారు. నగరంలో టౌన్ ప్లానింగ్, మున్సిపల్ కార్యాలయం, పోలీస్, మైనింగ్ తదితర ప్రభుత్వ శాఖల్లో ఎమ్మెల్యే పేరు చెప్పుకొని నెలవారీ మామూళ్లు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. ఈ పరిస్థితిని ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లి బాధితులకు న్యాయం చేయాలని డిమాండు చేస్తామని పేర్కొన్నారు. విలేకరుల సమావేశంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సి.జాఫర్, జిల్లా కార్యదర్శి పాళ్యం నారాయణస్వామి, జిల్లా సహాయ కార్యదర్శులు చిరుతల మల్లికార్జున, జె.రాజారెడ్డి పాల్గొన్నారు.

# అభివృద్ధి చెందిన రాష్ట్రాలే... దేశాన్ని బలోపేతం చేస్తాయి

● అమరావతే భవిష్యత్తు.. దేశానికి గర్వకారణం ● పవన్ నాకు జీవితాంతం పెద్దన్నే
● ముంబైలో ఐడియాస్ ఆఫ్ ఇండియా సదస్సులో మంత్రి నారా లోకేష్




విజయవాడ, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త ప్రతినిధి: అభివృద్ధి చెందిన రాష్ట్రాలే దేశాన్ని బలోపేతం చేస్తాయని రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ స్పష్టం చేశారు. 2047 నాటికి ఆంధ్రప్రదేశ్‌ను 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చి దిద్దడమే తమ లక్ష్యమని తెలిపారు.ముంబైలో ఒక న్యూస్ నెట్‌వర్క్ ఆధ్వర్యంలో జరిగిన ఐడియాస్ ఆఫ్ ఇండియా 2026 సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జర్నలిస్ట్ మేఘా ప్రసాద్‌తో జరిగిన ఫైర్ సైడ్ చాట్‌లో ఆయన ఏపీ అభివృద్ధి ప్రణాళికలు, రాజకీయ అంశాలపై తన అభిప్రాయాలను పంచుకున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఒక మాట ఇస్తే అది జరిగి తీరుతుందని, ఆయన నిర్దేశించిన లక్ష్యాన్ని అధిగమించడమే తన ముందున్న కర్తవ్యమని లోకేశ్ అన్నారు. తమపై ఎలాంటి ఒత్తిడి లేదని, సవాళ్లను ఇష్టంగా స్వీకరిస్తామని తెలిపారు. కష్టకాలంలో అండగా నిలిచిన పవన్ కళ్యాణ్ తనకు బిగ్ బ్రదర్ అని, జీవితాంతం తనకు పెద్దన్నేనని ఆయన వ్యాఖ్యానించారు. మేము కేవలం ఒక నగరాన్ని మాత్రమే నిర్మించడం లేదు. ఒకే రాష్ట్రం, ఒకే రాజధాని, అభివృద్ధి వికేంద్రీకరణ అనే నినాదాన్ని బలంగా నమ్ముతాం. విశాఖపట్నం, అమరావతి, తిరుపతిలను ఆర్థిక రీజియన్లుగా అభివృద్ధి చేస్తూ, వాటి పరిధిలో పారిశ్రామిక క్లస్టర్లను ఏర్పాటు చేస్తున్నాం," అని లోకేశ్ వివరించారు. క్లస్టర్ విధానాన్ని వివరిస్తూ, "ఉదాహరణకు ఎలక్ట్రానిక్స్ తయారీ రంగంలో ఫాక్స్‌కాన్ లాంటి ఒక కంపెనీని తీసుకురావడమే కాకుండా, ఐఫోన్ అసెంబుల్‌కు అవసరమైన అన్ని విడిభాగాల తయారీదారులను ఒకేచోటకు తీసుకురావడమే మా వ్యూహం. దీని ద్వారా అభివృద్ధిని రాష్ట్రవ్యాప్తంగా వికేంద్రీకరించడం సుసాధ్యమవుతుంది" అని తెలిపారు.ఫార్చ్యూన్ 500 కంపెనీలను ఆకర్షించేందుకు ఎకరా భూమిని 99 పైసలకే ఇస్తున్నామని, తాము ఇచ్చే భూమి విలువ కన్నా ఆ కంపెనీల రాకతో ఏర్పడే ఆర్థిక కార్యకలాపాలు, ఉద్యోగ కల్పన ఎన్నో రెట్లు అధికమని లోకేశ్ తెలిపారు. కాగ్నిజెంట్ కంపెనీని ఉదాహరణగా చూపుతూ, "విశాఖలో ఆ కంపెనీ ఏర్పాటుతో 25,000 ఉద్యోగాలు వస్తాయి. ఏటా రూ.1500 కోట్ల ఆర్థిక కార్యకలాపాలు జరుగుతాయి. భూమి విలువ కన్నా రాష్ట్రానికి వచ్చే ఈ ప్రయోజనం ఎంతో పెద్దది" అని స్పష్టం చేశారు.

**నమో సర్కార్‌తో పెట్టుబడుల వెల్లువ:** ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులు పెట్టేందుకు మూడు ప్రధాన కారణాలు ఉన్నాయని లోకేష్ పేర్కొన్నారు. "ఒకటి, అద్భుతమైన ట్రాక్ రికార్డు ఉన్న అనుభవజ్ఞుడైన ముఖ్యమంత్రి చంద్రబాబు... రెండవది, స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్. కేవలం 17 నెలల్లోనే దేశంలోనే అతిపెద్దదైన ఆర్సెలర్ మిట్టల్ స్టీల్ ప్లాంట్‌కు అన్ని అనుమతులు ఇచ్చాం. మార్చి మూడోవారంలో దానికి శంకుస్థాపన చేయబోతున్నాం. మూడవది, డబుల్ ఇంజన్ బుల్లెట్ ట్రైన్ సర్కార్. ఢిల్లీలో ప్రధాని మోదీ, ఏపీలో సీఎం నాయుడు కలయికను నేను "నమో (నాయుడుమోదీ) అని పిలుస్తాను. ఈ నాయకత్వం వల్లే భారతదేశానికి వచ్చిన మొత్తం పెట్టుబడుల్లో 25.3 శాతం ఏపీకి వచ్చాయి" అని ఆయన గణాంకాలతో వివరించారు.

**అమరావతే భవిష్యత్తు.. దేశానికి గర్వకారణం:** అమరావతి నిర్మాణం శరవేగంగా సాగుతోందని, ఇది భవిష్యత్తుకు చిరునామా అని లోకేశ్ అన్నారు. "పారిశ్రామికవేత్తలు ఇప్పుడు ఏపీకి రాకపోతే, భవిష్యత్తులో ఎందుకు రాలేకపోయామని బాధపడతారు. ప్రతి వంద రోజులకు ఒకసారి అమరావతికి వచ్చి చూడండి. అక్కడ పనులు ఎంత వేగంగా జరుగుతున్నాయో మీకే తెలుస్తుంది. భారతదేశం గర్వించేలా రాజధానిని నిర్మిస్తున్నాం" అని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమష్టి కృషితో విశాఖ స్టీల్ ప్లాంట్‌ను కాపాడామని, ప్రస్తుతం అది లాభాల బాటలో పయనిస్తోందని తెలిపారు. తాము సమిష్టి సమాఖ్య స్ఫూర్తిని విశ్వసిస్తామని, డేటా సెంటర్ పాలసీ రూపకల్పనలో కేంద్రంతో కలిసి పనిచేసి దేశవ్యాప్తంగా ప్రయోజనం చేకూర్చే ఫ్రేమ్‌వర్క్‌ను రూపొందించామని లోకేశ్ పేర్కొన్నారు

28-2Pg5.qxd:28-2Pg5.qxd 1/1/02 8:35 AM Page 1



# సోషల్‌మీడియాపై నియంత్రణా, నిషేధమా?

## అత్యధికశాతం నియంత్రణే మేలంటున్న నిపుణులు




**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 27:** 16 సంవత్సరాల లోపు పిల్లలకు సోషల్ మీడియాను నిషేధించే అంశంపై దేశంలోని కొన్ని రాష్ట్రాలు ఆలోచిస్తున్నట్టు వస్తున్న వార్తలు పెద్ద చర్చకు దారితీశాయి. చిన్నపిల్లల మానసిక ఆరోగ్యంపై సోషల్ మీడియా చూపిస్తున్న తీవ్రమైన ప్రభావమే ఈ చర్చకు ప్రధాన కారణం. సోషల్ మీడియా వాడకంపై నిషేధం విధించాలా లేక నియంత్రణ సరిపోతుందా అనే అంశంపై నిపుణులు భిన్నాభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. ఇప్పటికే ఆస్ట్రేలియా ప్రభుత్వం ఇలాంటి ఒక చట్టాన్ని అమలు చేస్తోంది. యువతను హానికరమైన కంటెంట్ నుంచి, అధిక స్క్రీన్ టైమ్ బారిన పడకుండా రక్షించడం ఈ చట్టం యొక్క ముఖ్య ఉద్దేశం. అక్కడ ఈ చట్టాన్ని తీసుకురావడానికి ముందు ప్రభుత్వం పిల్లలు, వారి తల్లిదండ్రులతో విస్తృతంగా చర్చలు జరిపింది. ఈ అంశంపై ట్రస్ట్ అండ్ సేఫ్టీ నిపుణుడు, జర్నలిస్ట్ జతిన్ గాంధీ స్పందిస్తూ ఇది కచ్చితంగా సరైన దిశలో వేస్తున్న ముందడుగు. ఇన్నాళ్లూ సోషల్ మీడియాకు అడ్డూ అదుపూ లేకుండా పోయి, మన సమాజంలో గందరగోళం సృష్టించింది. మొదట నిషేధించి, ఆ తర్వాత నియంత్రించి, ఆపై నిబంధనలను సడలించడం సరైన పద్ధతని గట్టిగా వాదించారు. సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లు లాభాలకే ప్రాధాన్యత ఇస్తూ నాణ్యతను ఎలా తగ్గిస్తున్నాయో ఆయన వివరించారు. గతంలో మనం కంటెంట్ కోసం వెతికేవాళ్లం, కానీ ఇప్పుడు కంటెంటే మన అభిరుచులను గుర్తించి మనల్ని వెతుక్కుంటూ వస్తోంది అని ఆయన హెచ్చరించారు. సంపూర్ణ నిషేధం ఆచరణ సాధ్యం కాదని మరికొందరు నిపుణులు అభిప్రాయపడుతున్నారు. పుణేలోని ఎంఐటీ ఆర్ట్, డిజైన్ అండ్ టెక్నాలజీ యూనివర్సిటీకి చెందిన సంబిత్ పాల్ మాట్లాడుతూ నేటి ఆధునిక ప్రపంచంలో పిల్లలను స్మార్ట్‌ఫోన్లకు, సోషల్ మీడియాకు పూర్తిగా దూరం చేయడం వాస్తవికం కాదు. దీనికి బదులుగా, తల్లిదండ్రుల పర్యవేక్షణ, సరైన అవగాహన కల్పించడం ద్వారా దాని దుష్ప్రభావాలను తగ్గించవచ్చని సూచించారు. ఈత రాకుండానే పిల్లలను అంతులేని కంటెంట్ సముద్రంలోకి తోసేయడం ప్రమాదకరం. పెద్దలే అందులో తేలడానికి ఇబ్బంది పడుతుంటే, పిల్లలు ఒంటరిగా ఈదగలరని ఎలా ఆశించగలమని ఆయన ప్రశ్నించారు. ఫ్యాక్ట్ చెకింగ్ నిపుణుడు జాయ్‌దీప్ దాస్‌గుప్తా కూడా ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. సోషల్ మీడియా వాడకం వల్ల పిల్లలు సైబర్‌బుల్లీయింగ్, ఆన్‌లైన్ వేధింపులు, అనారోగ్యకరమైన పోలికల బారిన పడే ప్రమాదం ఉంది. తల్లిదండ్రులు స్క్రీన్ టైమ్‌పై పరిమితులు విధించాలని తెలిపారు. మొత్తం మీద, నిషేధమా లేక నియంత్రణనా అనే దానిపై భిన్నాభిప్రాయాలు ఉన్నప్పటికీ, పిల్లలను సోషల్ మీడియా దుష్ప్రభావాల నుంచి కాపాడాలన్న విషయంలో మాత్రం అందరూ ఏకాభిప్రాయంతో ఉన్నారు. తల్లిదండ్రుల పర్యవేక్షణతో పాటు సోషల్ మీడియా సంస్థలు కూడా కఠినమైన వయోపరిమితి నిర్ధారణ వ్యవస్థలను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని నిపుణులు స్పష్టం చేస్తున్నారు.



# అఫ్ఘాన్ నగరాలపై పాక్ వైమానిక దాడులు

## ఉభయ దేశాల మధ్య పెరిగిన ఉద్రిక్తతలు

**ఇస్లామాబాద్, ఫిబ్రవరి 27:** పాకిస్థాన్‌-అఫ్ఘానిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు తీవ్రమయ్యాయి. సరిహద్దులో ఇరుదేశాల మధ్య భీకర దాడులు కొనసాగుతున్నాయి. ఈ క్రమంలో పాక్ కీలక ప్రకటన చేసింది. అఫ్ఘాన్‌పై బహిరంగ యుద్ధం ప్రారంభించినట్లు తెలిపింది. ఈ మేరకు పాక్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ 'ఎక్స్' వేదికగా పోస్టు పెట్టారు. 'మా సహనం నశించింది. ఇప్పుడు మాకు.. మీకు మధ్య బహిరంగ యుద్ధమే' అని అఫ్ఘానిస్థాన్‌ను ఉద్దేశించి పేర్కొన్నారు. ఆపరేషన్ గజబ్‌లిల్ హక్.. గురువారం రాత్రి అఫ్ఘాన్ దాడులకు బదులుగా పాక్ వైమానిక దాడులు ప్రారంభించింది. దీనికి 'ఆపరేషన్ గజబ్ లిల్ హక్'గా పేర్కొంది. కాబుల్‌లో మూడుసార్లు పేలుడు శబ్దాలు వినిపించాయని తాలిబన్ అధికారులు పేర్కొన్నారు. కాబుల్, కాందహార్, పక్తియా ప్రావిన్స్‌లలో వైమానిక దాడులు జరిగాయని అఫ్ఘాన్ ప్రభుత్వ అధికార ప్రతినిధి జబీహుల్లా తెలిపారు. అయితే, ఎలాంటి ప్రాణనష్టం సంభవించలేదని వెల్లడించారు. పాక్‌పై చేపట్టిన దాడుల్లో 55 మంది ఆ దేశ సైనికులు చనిపోయారని అఫ్ఘాన్ ప్రకటించింది. అయితే, ఇస్లామాబాద్ దీన్ని తోసిపుచ్చింది. ఘర్షణల్లో ఇద్దరు పాక్ సైనికులు మరణించారని, మరో ముగ్గురు గాయపడ్డారని పేర్కొంది.

ఇస్లామాబాద్ సైనికుల నిర్బంధంపై అఫ్ఘాన్ చేసిన ప్రకటనను పాక్ ప్రభుత్వ ప్రతినిధి మోషరఫ్ అలీ జైదీ ఖండించారు. అఫ్ఘాన్ సైనికులే 133 మంది మరణించారని.. 200 మందికిపైగా గాయపడ్డారన్నారు. తొమ్మిది మంది సైనికులను నిర్బంధించినట్లు తెలిపారు. ఇటీవల తమపై జరిగిన వైమానిక దాడులకు ప్రతీకారంగా పాక్‌పై అఫ్ఘాన్ విరుచుకుపడింది. ఇది ఇరు దేశాల మధ్య తాజా ఉద్రిక్తతలకు దారి తీసింది.



## సింగపూర్‌లో పోలీసునని నమ్మించి మహిళపై అత్యాచారం..

### భారత సంతతి వ్యక్తికి 12 యేళ్ల జైలుశిక్ష, 12 కొరడా దెబ్బలు

**సింగపూర్, ఫిబ్రవరి 27:** భారత సంతతికి చెందిన ఓ వ్యక్తి.. తనను తాను పోలీసుగా చెప్పుకొని, ఓ మహిళకు సాయం చేస్తానంటూ నమ్మించి మోసం చేశాడు. ముఖ్యంగా సింగపూర్‌లో ఆమెపై అత్యాచారానికి పాల్పడ్డాడు. అయితే నేరం రుజువు కావడంతో.. సింగపూర్ కోర్టు అతడికి కఠిన శిక్ష విధించింది. ముఖ్యంగా 12 యేళ్ల జైలుశిక్షతో పాటు 12 కొరడా దెబ్బల శిక్షను ఖరారు చేసింది. అసలేం జరిగిందంటే..? 2022 జూలై 11న రాత్రి 8 గంటల సమయంలో ఈ దారుణం జరిగింది. ఇండోనేసియాకు చెందిన 35 యేళ్ల మహిళ తన స్నేహితులతో కలిసి సింగపూర్‌లోని లిటిల్ ఇండియా మెట్రో స్టేషన్ సమీపంలో వేచి చూస్తోంది. అప్పుడే అక్కడకు భారత సంతతికి చెందిన మలేసియా వ్యక్తి షర్వీన్ శెట్టి (48) వెళ్లి.. తనను తాను ఓ పోలీసు అధికారిగా పరిచయం చేసుకున్నాడు. అతడి మాటలు నమ్మిన ఆమె.. తన వద్ద ఏదో తనిఖీ చేయాలని నాటకమాడాడు. అలా ఆమెను తన స్నేహితులకు దూరంగా.. మెట్రోస్టేషన్ ఎగ్జిట్ ఎఫ్ సమీపంలోని నిర్మానుష్య ప్రాంతానికి తీసు కెళ్లాడు. ఆపై అక్కడే ఉన్న పొదల్లో ఆమెపై అమానుషంగా అత్యాచారానికి పాల్పడ్డాడు. దీంతో బాధితురాలు పోలీసులను ఆశ్రయించింది. సదరు వ్యక్తిపై ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. షర్వీన్ శెట్టిని అరెస్టు చేసి ఈ నెల 3న హైకోర్టులో హాజరుపరిచారు. అయితే మొదట్లో తాను నేరం చేయలేదని బుకాయించిన షర్వీన్‌శెట్టి.. విచారణ రెండో రోజున తన తప్పును అంగీకరించాడు. బాధితురాలు విదేశీ యువతి కావడం, ఆమెకు స్థానిక అధికారుల పట్ల పూర్తి అవగాహన ఉండదని ఈ అత్యాచార దాడికి పాల్పడటం తీవ్రమైన నేరమన్నారు.

# డిఎంకెలో చేరిన మాజీ సిఎం పన్నీర్‌సెల్వం



**చెన్నై, ఫిబ్రవరి 27:** తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలకు సమయం దగ్గరపడుతున్న వేళ, రాష్ట్ర రాజకీయాల్లో కనీవినీ ఎరుగని భారీ మార్పు చోటుచేసుకుంది. దివంగత ముఖ్యమంత్రి జయలలితకు అత్యంత నమ్మకస్తుడు, మూడు సార్లు ముఖ్యమంత్రిగా పనిచేసిన ఏఐఏడీఎంకే మాజీ నేత పన్నీర్‌సెల్వం అధికార ద్రవిడ మున్నేట్ర కజగం (డిఎంకె)లో చేరారు. ముఖ్యమంత్రి ఎం.కె. స్టాలిన్ సమక్షంలో ఆయన పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ ఉదయం చెన్నైలోని డీఎంకే ప్రధాన కార్యాలయం అన్న అరివాలయం ఒక్కసారిగా సందడిగా మారింది. కొన్ని రోజులుగా జరుగుతున్న ఊహాగానాలకు బలం చేకూరుస్తూ, పనీర్ సెల్వంతోపాటు ఆయన కుమారుడు, మాజీ ఎంపీ రవీంద్ర నాథ్, ఎమ్మెల్యే అయ్యప్పన్, ఇతర కీలక నేతలు కూడా డీఎంకేలో చేరారు. స్వయంగా సీఎం స్టాలిన్ ఆయనకు ఆహ్వానం పలికారు. పార్టీ కండువా కప్పి డీఎంకేలోకి సాదరంగా ఆహ్వానించారు. డీఎంకేలో చేరిన అనంతరం పన్నీర్ సెల్వం భావోద్వేగంగా మాట్లాడారు. డీఎంకేను తల్లిలాంటి పార్టీగా అభివర్ణించారు. అరిగ్నర్ అన్నా, కలైంజ్ఞర్ కరుణానిధి నిర్దేశించిన మార్గంలో పయనిస్తూ స్టాలిన్ అద్భుతమైన పాలన అందిస్తున్నారు. గత ఐదేళ్లలో ఆయన అందించిన అభివృద్ధిని చూసి దేశమంతా ఆశ్చర్యపోతోంది. అందుకే వారి నాయకత్వంలో పనిచేయాలని నిర్ణయించుకున్నానని ఆయన పేర్కొన్నారు. మరోవైపు, జయలలితకు అత్యంత నమ్మకస్తుడిగా ముద్రపడ్డ నేత, దశాబ్దాల రాజకీయ ప్రత్యర్థి పార్టీలో చేరడం ఏఐఏడీఎంకే శ్రేణులకు పెద్ద షాక్ అనే చెప్పాలి. ఇది ఎన్నికల ఫలితాలపై ఎలాంటి ప్రభావం చూపుతుందో వేచి చూడాలి. పళని స్వామి, పన్నీర్‌సెల్వంలమధ్య కొనసాగిన విభేదాలు చివరకు పనీర్ సెల్వంను బహిష్కరించే వరకు వెళ్లింది. బహిష్కరణ అనంతరం పనీర్ తిరిగి ఏఐఏడీఎంకేలోకి చేరాలని భావించినా పళనిస్వామి సానుకూలంగా స్పందించలేదు. దీంతో తప్పనిసరి పరిస్థితుల్లో పనీర్ సెల్వం తన కుమారుడు, తన అనుకూల నేతలతో కలిసి డీఎంకేలో చేరారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో పనీర్ సెల్వం డీఎంకే తరఫున తన సొంత నియోజకవర్గమైన బోడి మెట్టు నుంచి పోటీ చేయనున్నారు. పనీర్ చేరికతో దక్షిణ తమిళనాడులో డీఎంకేకు ప్రయోజనం ఉంటుందని ఆ పార్టీ భావిస్తోంది. అక్కడ తేవార్ల ఆధిపత్యం ఎక్కువ. దీంతో తేవార్లకు చెందిన పనీర్ సెల్వం ఓటు బ్యాంకు కలిసొస్తుందని పార్టీ విశ్వాసం. డీఎంకేలో చేరిన సందర్భంగా పనీర్ మాట్లాడుతూ పళనిస్వామి వైఖరితో ఏఐఏడీఎంకే రాబోయే ఎన్నికల్లో గెలిచే అవకాశం లేదన్నారు. అతడి అహంకారం, అధికార దుర్వినియోగం కారణంగా పార్టీ ఎన్నికల్లో గెలిచే పరిస్తితి లేదని పనీర్ అన్నారు.

# ఇకపై సిమ్ ఉంటేనే వాట్సాప్

## కేంద్రం కీలక నోటిఫికేషన్




**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 27:** మెసేజింగ్ యాప్ వాట్సాప్‌పై కేంద్రం నిబంధనలు వెల్లడించింది. ఈ నెల 28వ తేదీ తర్వాత సిమ్ లేకుండా వాట్సాప్ పనిచేయదు. వాట్సాప్ వాడాలంటే సిమ్ తప్పనిసరిగా ఉండాలంటూ జారీచేసిన సిమ్ అనివార్యం నిబంధనకు ఈనెల 28 డెడ్‌లైన్‌గా కేంద్రం గతంలో ప్రకటించింది. ఈ డెడ్‌లైన్‌ను పొడిగించబోమని కేంద్రం స్పష్టంచేసింది. జాతీయ భద్రతకు, సైబర్ నేరగాళ్ల నుంచి యూజర్లను కాపాడేందుకే వీటిని అమలులోకి తెస్తున్నట్టు కేంద్ర కమ్యూనికేషన్స్ శాఖ మంత్రి జ్యోతిరాదిత్య సింధియా తెలిపారు. కొత్త నిబంధనల ప్రకారం వాట్సాప్, టెలిగ్రామ్, సిగ్నల్, స్నాప్‌చాట్, షేర్‌చాట్, జియోచాట్, అరాటై, జోష్ లాంటి సామాజిక మాధ్యమాల వినియోగానికి మొబైల్ ఫోన్‌లో తప్పనిసరిగా సిమ్ ఉండాల్సిందే. అలాగే కంప్యూటర్‌లో లాగిన్ చేసిన వాట్సాప్ కూడా ఆరు గంటల తర్వాత ఆటోమేటిక్‌గా లాగౌట్ అయిపోతుంది. సైబర్ నేరగాళ్లను పట్టుకోవడానికి ఈ విధానం ఉపయోగపడుతుందని కేంద్ర ప్రభుత్వం తెలిపింది. మార్చి 1వ తేదీ నుంచి వాట్సాప్ నిబంధనలు కూడా మారిపోతున్నాయి. గతంలో మొబైల్ నుంచి సిమ్ తొలగించినా వాట్సాప్ యాప్ యథావిధిగా పనిచేసేది. మార్చి 1 నుంచి రిజిస్టరైన సిమ్ తప్పనిసరిగా మొబైల్‌లో ఉండాలి. పైగా అది క్రియాశీలకంగా (అంటే రీచార్జి చేసి) ఉండాలి. అలాగే గతంలో పర్సనల్ కంప్యూటర్లలో వాట్సాప్‌ను లాగిన్ చేస్తే అది ఎన్ని రోజులైనా క్రియాశీలకంగా ఉండేది. కొత్త నిబంధన ప్రకారం ఆరు గంటల తర్వాత అది ఆటోమేటిక్‌గా లాగౌట్ అయిపోతుంది. గతంలో ఎక్కడి నుంచైనా ఓటీపీని ఉపయోగించి వాట్సాప్‌కు లాగిన్ అయ్యే వారు. ఇప్పుడు సిమ్ లేకపోతే వాట్సాప్ పనిచేయదు.

# విడాకులు కోరుతూ విజయ్‌భార్య కోర్టులో పిటిషన్



**చెన్నై, ఫిబ్రవరి 27:** తమిళనాడులో అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ టీవీకే పార్టీ అధినేత, నటుడు విజయ్‌కు భారీ షాక్ తగిలింది. విజయ్ నుంచి విడాకులు కావాలని కోరుతూ ఆయన భార్య సంగీత చెంగల్పట్టు కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఒక సినీ నటితో విజయ్‌కు వివాహేతర సంబంధమే కారణమని విడాకుల పిటిషన్‌లో సంగీత పేర్కొన్నారు. ఈ పిటిషన్‌పై విచారణకు అంగీకరించిన కోర్టు ఏప్రిల్ 20న కోర్టుకు రావాలని విజయ్‌కు నోటీసులు జారీ చేసింది. నటుడు విజయ్, సంగీత వివాహం 1999లో జరిగింది. విజయ్ ఒక సినీ నటితో వివాహేతర సంబంధం పెట్టుకున్నారని ఆరోపిస్తూ, ఈ కారణంగానే అతడి నుంచి విడాకులు కోరుతున్నట్లు సంగీత తన పిటిషన్‌లో వివరించారు. రెండేళ్లక్రితం విజయ్ రాజకీయాల్లోకి అడుగుపెట్టిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో అతడిపై ఇటీవల బీజేపీ నేత తీవ్ర ఆరోపణలు చేశారు. బీజేపీ తమిళనాడు అధ్యక్షుడు నాయనార్ నాగేంద్రన్ మాట్లాడుతూ త్రిష ఇంటి నుంచి విజయ్ బయటికి రావాలన్నారు. తన వ్యక్తిగత జీవితాన్ని రాజకీయాలకు వాడుతున్నారని విజయ్ విమర్శించాడు. ఈ అంశంపై త్రిష కూడా స్పందించింది. తన వ్యక్తిగత జీవితాన్ని రాజకీయాల కోసం వాడుకోకూడదని సూచించింది. దీంతో నాగేంద్రన్ తర్వాత క్షమాపణ చెప్పాడు. దీంతో నెమ్మదిగా ఈ అంశం కనుమరుగైనట్లు అనిపించినా తాజాగా విజయ్ భార్య విడాకుల పిటిషన్‌తో ఈ ఎపిసోడ్ మళ్లీ చర్చనీయాంశంగా మారింది. నిజానికి విజయ్ త్రిష మధ్య బంధం గురించి చాలా కాలం నుంచి ప్రచారం జరుగుతోంది. ఇటీవల నాగేంద్రన్ వ్యాఖ్యలు, విడాకుల పిటిషన్ అంశం వీటికి బలం చేకూరుస్తోంది. త్వరలో అసెంబ్లీ ఎన్నికల్లో విజయ్ పార్టీ టీవీకే పోటీ చేయనున్న నేపథ్యంలో ఈ అంశం అతడి రాజకీయ భవిష్యత్‌పై ప్రభావం చూపే అవకాశం కనిపిస్తోంది.

## సంక్షిప్తంగా..

### జీవితఖైదు వేసారని జడ్జిని బెదరించిన నిందితులు

**లక్నో, ఫిబ్రవరి 27:** కారుతో ఢీకొట్టి ఒక వ్యక్తిని హత్య చేసిన కేసులో ఇద్దరు నిందితులకు న్యాయమూర్తి శిక్ష విధించగా, వారు బెదిరింపులకు పాల్పడిన సంఘటన ఉత్తరప్రదేశ్‌లోని బిజ్‌నోర్‌లో జరిగింది. మీ ఇల్లు ఎక్కడో తెలుసునని, విడిచిపెట్టేది లేదని ఇద్దరు నిందితులు బెదిరించగా, ప్రభుత్వం జడ్జికి అదనపు భద్రత కల్పించింది. 2024లో ఒక వ్యక్తిని కారుతో ఢీకొట్టి హత్య చేసిన కేసుపై బిజ్‌నోర్ అదనపు జిల్లా, సెషన్స్ జడ్జి జస్టిస్ నిజేంద్ర కుమార్ విచారణ జరిపారు. నిందితులుగా తేలిన జైదీప్, పింటూ చౌహాన్‌లకు ఆయన జీవిత ఖైదు శిక్షను విధిస్తున్నట్లు తీర్పు వెలువరించారు. జీవిత ఖైదు విధిస్తూ న్యాయమూర్తి ప్రకటన చేయగానే నిందితులు ఇద్దరు ఆగ్రహంతో ఊగిపోయారు. మీ ఇల్లు ఎక్కడో తెలుసంటూ బెదిరింపులకు గురి చేసే ప్రయత్నం చేశారు. నిందితులు బెదిరించిన నేపథ్యంలో న్యాయమూర్తికి అదనపు భద్రత కల్పించినట్లు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సంగ్రామ్ సింగ్ వెల్లడించారు.

### 'కేరళ స్టోరీ'పై నిషేధం ఎత్తివేత



**తిరువనంతపురం, ఫిబ్రవరి 27:** ది కేరళ స్టోరీ 2 సినిమా విడుదల కాకుండా కేరళ హైకోర్టు సింగిల్ బెంచ్ ఇచ్చిన స్టేను డివిజన్ బెంచ్ ఎత్తివేసింది. దీంతో ఈ చిత్రం విడుదలకు మార్గం సుగమమైంది. ఈ చిత్రం విడుదల కాకుండా హైకోర్టు సింగిల్ బెంచ్ ఇటీవల స్టే ఇచ్చింది. సీబీఎఫ్‌సీ తీరును తప్పుబడుతూ సినిమాను పునఃపరిశీలించాల్సిందిగా ఆదేశించింది. 15 రోజుల పాటు సినిమాపై స్టే విధించింది. సింగిల్ బెంచ్ తీర్పును చిత్ర నిర్మాత కేరళ హైకోర్టు డివిజన్ బెంచ్‌లో సవాల్ చేశారు. ఈరోజు సాయంత్రం వరకు ఇరువర్గాల తరఫున సుదీర్ఘ వాదనలు విన్న జస్టిస్ సుశ్రుత్ అరవింద్ ధర్మాధికారి, జస్టిస్ పీవీబాలకృష్ణన్‌లతో కూడిన డివిజన్ బెంచ్ సింగిల్ బెంచ్ ఇచ్చిన స్టేను ఎత్తివేసింది. 2023లో విడుదలైన ది కేరళ స్టోరీ చిత్రానికి సీక్వెల్ ది కేరళ స్టోరీ 2 రూపొందింది.

### కోర్టు తీర్పును శిరసావహించాల్సిందే: అన్నాహాజారే



**ముంబై, ఫిబ్రవరి 27:** లిక్కర్ పాలసీపై ఢిల్లీ కోర్టు ఇచ్చిన తీర్పును అంగీకరించాలని సామాజిక కార్యకర్త అన్నా హజారే అన్నారు. అరవింద్ కేజ్రీవాల్‌కు కోర్టు క్లీన్ చిట్ ఇవ్వడంపై ఆయన స్పందించారు. న్యాయ వ్యవస్థ దేశానికి వెన్నెముక లాంటిదని, దాని నిర్ణయాలను గౌరవించాలని స్పష్టం చేశారు. ఢిల్లీ లిక్కర్ పాలసీ కేసులో మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్, మాజీ మంత్రి సిసోడియాతో పాటు 23 మందిని నిర్దోషులుగా రౌస్ అవెన్యూ కోర్టు శుక్రవారం ప్రకటించింది. మద్యం విధానాన్ని రూపొందించే క్రమంలో అవినీతి జరిగినట్లు వచ్చిన ఆరోపణల్లో వాస్తవం లేదని పేర్కొంది. కాగా, అరవింద్ కేజ్రీవాల్ రాజకీయ ఎదుగుదలకు ముఖ్యులైన అన్నా హజారే దీనిపై స్పందించారు. న్యాయ, భద్రతా వ్యవస్థల బలం మీద మన దేశం నడుస్తుందని తెలిపారు.

### జెఎన్‌యులో నిరసనలు హింసాత్మకం!




**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 27:** రాజధానిలోని జవహర్‌లాల్ నెహ్రూ యూనివర్సిటీ (జేఎన్‌యూ)కి చెందిన స్టూడెంట్ యూనియన్ (జేఎన్‌యూఎస్‌యూ) విద్యార్థులు చేపట్టిన ర్యాలీ హింసాత్మకంగా మారింది. ముందురోజు సాయంత్రం చేపట్టిన నిరసన ర్యాలీ హింసాత్మకంగా మారడంతో పోలీసులు విద్యార్థి నేతలను అరెస్టు చేశారు. జేఎన్‌యూఎస్‌యూకు చెందిన 14 మంది అగ్రనేతలు సహా మొత్తం 51 మందిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. జేఎన్‌యూఎస్‌యూ ప్రెసిడెంట్ అదితి మిశ్రా, మాజీ ప్రెసిడెంట్ నితీష్ కుమార్, వైస్ ప్రెసిడెంట్ గోపికా బాబు, జాయింట్ సెక్రెటరీ డానిష్ అలీసహా ఇతర నేతలను అరెస్టు చేసినట్లు ఢిల్లీ పోలీసులు తెలిపారు. నిందితులపై వసంత్ కుంజ్ నార్త్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది.

# స్కూలుబస్సులో ఒంటరిగా ఏడుగంటలు.. అల్లాడిపోయిన చిన్నారి బాలుడు



**గురుగ్రామ్, ఫిబ్రవరి 27:** నోయిడాలో ఆసక్తికర ఘటన జరిగింది. స్కూల్ బస్సులో నిద్రపోయిన ఒక చిన్నారి బాలుడు ఏడు గంటలు అందులోనే ఉండిపోయాడు. బస్సులోంచి బయటికి ఎలా రావాలో తెలియక ఒంటరిగా అల్లాడిపోయాడు. నోయిడాలో ఒక ప్రైవేటు స్కూలుకు చెందిన ఐదేళ్ల బాలుడిని అతడి తల్లి గురువారం ఉదయం స్కూల్ బస్సు ఎక్కించింది. తర్వాత కొంతసేపటికి బస్సు స్కూల్‌కు చేరుకుంది. అందరు విద్యార్థులు బస్సు దిగి స్కూల్‌కు వెళ్లిపోయారు. కానీ, ఈ బాలుడు మాత్రం వెనకాల ఒక సీట్లో పడుకుని అలాగే ఉండిపోయాడు. బస్సు సిబ్బంది, స్కూల్ సిబ్బంది కూడా గమనించలేదు. అనంతరం బస్సును చాలా దూరంగా పార్కింగ్ ప్లేసులో నిలిపి డ్రైవర్ వెళ్లిపోయాడు. ఆ పార్కింగ్ ప్లేసులో వాహనాలు తప్ప ఎవరూ లేరు. మధ్యాహ్నం ఆ చిన్నారి బాలుడి కోసం తల్లి స్కూల్‌కు వచ్చింది. బాలుడు స్కూల్‌కు రాలేదని యాజమాన్యం చెప్పింది. తానే స్కూల్ బస్సు ఎక్కించానని తల్లి చెప్పింది. దీంతో స్కూల్ బస్సు అటెండెన్స్ చెక్ చేయగా బాలుడు అందులోకి ఎక్కినట్లు ఉంది. బాలుడు ఎలా మిస్సయ్యాడో తెలియక తల్లి, స్కూల్ సిబ్బంది, బస్సు సిబ్బంది తలలు పట్టుకున్నారు. భయాందోళనకు గురై బాలుడి గురించి వెతకడం ప్రారంభించారు. చివరకు చాలా సేపటి తర్వాత బాలుడిని పార్కింగ్ చేసిన బస్సులో గుర్తించారు. బాలుడిని గుర్తించేందుకు ఏడు గంటలు పట్టింది. అంటే ఏడు గంటలపాటు బాలుడు బస్సులోనే ఉండిపోయాడు. ఒంటరిగా సాయం కోసం అర్థించినా, అక్కడ చిన్నారిని పట్టించుకునే వాళ్లెవరూ లేరు. ఏడుస్తూ గంటలపాటు ఎదురు చూశాడు. చివరకు బాలుడిని గుర్తించిన సిబ్బంది తల్లికి అప్పగించారు. ఈ ఘటనలో బస్సు సిబ్బంది, స్కూల్ యాజమాన్యం నిర్లక్ష్యంపై తల్లితండ్రులు ఆగ్రహం వ్యక్తం చేశారు. చివరి నిమిషంలో బస్సుల్ని మార్చడం వల్ల ఈ పొరపాటు జరిగిందని, చిన్నారి బాలుడిని తల్లికి అప్పగించామని యాజమాన్యం తెలిపింది.

## ఇరాన్ క్షిపణులపై ట్రంప్ వ్యాఖ్యలు తిరస్కరించిన ఇరాన్



**టెహ్రాన్, ఫిబ్రవరి 27:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్టేట్ ఆఫ్ ది యూనియన్ స్పీచ్‌లో ఇరాన్ క్షిపణి సామర్థ్యంపై చేసిన వ్యాఖ్యలు అంతర్జాతీయ స్థాయిలో పెద్ద చర్చకు దారితీశాయి. ఇరాన్ అభివృద్ధి చేస్తున్న అత్యాధునిక క్షిపణులు త్వరలోనే అమెరికా గడ్డను తాకే ప్రమాదం ఉందని కాంగ్రెస్ ను ట్రంప్ హెచ్చరించారు. ఈ విషయంలో అధ్యక్షుడి మాటలను అమెరికా సొంత నిఘా సంస్థలే తోసిపుచ్చాయి. ఇరాన్ కు అంత సామర్థ్యంలేదని, ఇప్పట్లో అది సాధ్యం కాదని చెప్పాయి. దీంతో వైట్ హౌస్ లో భేదాభిప్రాయాలు ముదిరాయి. డిఫెన్స్ ఇంటెలిజెన్స్ ఏజెన్సీ (డీఐఏ) నివేదికల ప్రకారం ఒక పూర్తిస్థాయి ఖండాంతర క్షిపణిని తయారు చేయడానికి ఇరాన్ కు 2035 వరకు సమయం పడుతుంది. ఒకవేళ చైనా లేదా ఉత్తర కొరియా వంటి దేశాలు సాంకేతిక సాయం అందించినా సరే కనీసం ఎనిమిదేళ్ల వరకు ఇరాన్ అమెరికాను తాకగలిగే క్షిపణిని సిద్ధం చేయలేదని మూడు ఇంటెలిజెన్స్ వర్గాలు ధ్రువీకరించాయి. ట్రంప్ తన వాదనను అతిశయోక్తిగా చెబుతున్నారని రక్షణ రంగ నిపుణులు విశ్లేషిస్తున్నారు. అమెరికా అధ్యక్షుడు ఆరోపణలను ఇరాన్ మంత్రి కొట్టిపారేశారు.

# ముంబైలో విదేశీ యువతికి చేదు అనుభవం

**ముంబయి, ఫిబ్రవరి 27:** ముంబైలో పర్యటిస్తున్న ఓ విదేశీ యువతికి వేధింపులు ఎదురయ్యాయి. తనకు ఎదురైన ఈ చేదు అనుభవాన్ని బాధితురాలే స్వయంగా వీడియో తీసి తన సోషల్ మీడియా ఖాతాలో పోస్ట్ చేయడంతో ఈ ఘటన వెలుగులోకి వచ్చింది. ఈ సంఘటనపై ముంబై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. రెండు నెలలుగా తాను భారతదేశంలో పర్యటిస్తున్నానని, ఇక్కడి ప్రజలు ఎంతో దయతో, ఆప్యాయంగా పలకరించారని, అయితే ఈ ఒక్కరోజు మాత్రం అందుకు భిన్నంగా జరిగిందని బాధితురాలు తన పోస్ట్‌లో పేర్కొన్నారు. మేము వద్దని చాలాసార్లు చెప్పినా, ఇద్దరు వ్యక్తులు మమ్మల్ని 15 నిమిషాలకు పైగా వెంబడించారు. ఫొటోలు కావాలంటూ తీవ్రంగా ఒత్తిడి చేశారు. దీంతో నాకు చాలా అసౌకర్యంగా అనిపించింది. ఒకానొక దశలో వారిని పక్కకు నెట్టేయాల్సి వచ్చింది. నో అంటే కాదని అర్థం చేసుకోవాలి. మన భద్రత, సౌకర్యమే అన్నింటికంటే ముఖ్యమని ఆమె రాసుకొచ్చారు. ఈ వీడియో వైరల్ కావడంతో ముంబై పోలీసులు స్పందించారు. అగ్రిపాడు పోలీస్ స్టేషన్‌లో ఇద్దరు గుర్తుతెలియని నిందితులపై భారతీయ న్యాయ సంహిత (బీఎన్‌ఎస్)లోని సెక్షన్ 78(1), 3(5) కింద కేసు (ఎఫ్ఐఆర్ నెం. 97/26) నమోదు చేశారు. నిందితులను గుర్తించి, అరెస్ట్ చేసేందుకు దర్యాప్తు కొనసాగుతోందని అధికారులు తెలిపారు. విదేశీ పర్యాటకుల పట్ల ఇలాంటి ఘటనలు జరగడం ఇదే మొదటిసారి కాదు. గత ఏడాది డిసెంబర్ 10న గౌహతిలో జరిగిన ఓ సంగీత కచేరీలో తనను అసభ్యంగా తాకారన్నారు.

# విశాఖలో 30 ఏళ్లుగా రోడ్ల విస్తరణ లేదు

## భోగాపురం విమానాశ్రయం మొదలైతే ట్రాఫిక్ నరకం: భీమిలి ఎమ్మెల్యే గంటా

విజయవాడ, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త ప్రతినిధి: విశాఖపట్నంలో 30 ఏళ్లుగా రోడ్ల విస్తరణ జరగలేదని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు తెలిపారు. అప్పటికీ, ఇప్పటికీ జనాభా, వాహనాలు భారీగా పెరిగాయని, ఈ ఏడాది జూన్‌లో భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం ఆరంభమైతే నగర ట్రాఫిక్ నరకాన్ని తలపిస్తుందని శాసనసభలో గురువారం ఆయన శూన్యగంటలో విశాఖలో ట్రాఫిక్ సమస్యపై మాట్లాడారు. విశాఖకు గూగుల్, ఇతర ఐటీ కంపెనీలు వస్తున్నాయని, వచ్చే నాలుగైదేళ్లలో కనీసం లక్ష మంది ఉద్యోగులు వస్తారని, వారి వాహనాలతో ట్రాఫిక్ మరింత దారుణంగా మారుతుందని తెలిపారు. ఈ సమస్యపైనా వివిధ శాఖల అధికారులతో సీఎం సమీక్షించి తగిన పరిష్కారం చూపాలని గంటా శ్రీనివాసరావు కోరారు.

# మహిళలు, చిన్నారుల భద్రతకు ప్రాధాన్యం

- గంజాయి సాగును పూర్తిగా అరికట్టాం
- డ్రగ్స్ నియంత్రణకు పటిష్ట చర్యలు
- డోర్ డెలివరీ చేసిన వారి కుటుంబ సభ్యులపైనా దృష్టి పెట్టాం
- అసెంబ్లీలో హోంమంత్రి వంగలపూడి అనిత

విజయవాడ, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త ప్రతినిధి: మహిళలు, చిన్నారుల భద్రతకు కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని హోంమంత్రి వంగలపూడి అనిత ప్రకటించారు. ఎవరైనా ఆడపిల్లల జోలికొస్తే అదే వారికి చివరి రోజు అనే సందేశం ప్రజల్లోకి పంపామని గుర్తుచేశారు. గత రెండేళ్లుగా రాష్ట్రంలో నేరాలు పెరిగాయన్న వైసీపీ ఎమ్మెల్సీ వరుదు కల్యాణి ఆరోపణలను..శాసనమండలిలో మంత్రి అనిత తిప్పికొట్టారు. గంజాయి సాగును పూర్తిగా అరికట్టామని, డ్రగ్స్ నియంత్రణకు పటిష్ట చర్యలు చేపట్టామని అనిత తెలిపారు. ఈ సంవత్సరం మహిళపై అత్యాచారాలు, హత్యలు నాలుగు శాతం తగ్గాయని చెప్పడానికి నేను చాలా గర్వంగా ఫీల్ అవుతున్నానని అన్నారు. ఎన్‌డిఏ ప్రభుత్వం గంజాయి, డ్రగ్స్ పై ఉక్కుపాదం మోపిందన్నారు. గంజాయి నిర్మూలనకు ఈగల్ అనే ఒక ప్రత్యేకమైన టాస్కోఫోర్స్ ఏర్పాటు చేశామని చెప్పారు. గంజాయి సాగును జీరో చేశామని అన్నారు. మదనపల్లి ఘటన చాలా బాధాకరమన్నారు. కానీ దారుణానికి ఒడిగట్టిన నేరస్థుడిపై ప్రభుత్వం వైపు నుంచి ఒత్తిడి పెరగడంతోనే ఆత్మహత్యకు పాల్పడ్డాడని, నేరాలు చేసే ఎవరికైనా ఇదే గతి పడుతుందని హెచ్చరించారు. మహిళా రక్షణ, చిన్నారుల రక్షణకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నామని అన్నారు. పోక్సో కేసుల్లో శిక్షలు 15 శాతం పెంచగలిగామన్నారు. 506 మందికి శిక్షలు పడితే.. అందులో 9 మందికి మరణ శిక్షలు పడ్డాయని, 169 మందికి జీవితఖైదు పడిందని చెప్పారు. నేరస్థులకు బెయిల్ రాకముందే శిక్షలు వేయించిన ఘనత కూటమి ప్రభుత్వానిదన్నారు. ఎన్‌డిఏ ప్రభుత్వం వచ్చేసరికి స్కూల్ పిల్లల బ్యాగుల్లోకి గంజాయి వెళ్ళిందని, ఇప్పుడు అదే స్కూల్ పిల్లలు రోడ్డు మీదకు వచ్చి గంజాయి వద్దు బ్రో డ్రగ్స్



వద్దు బ్రో అంటూ ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారని అన్నారు. ఒకానొక సందర్భంలో ఆంధ్రప్రదేశ్ డ్రగ్స్,గంజాయి కు హబ్ అని, ఈరోజు గంజాయిని ఎలా అరికట్టాలో ఆంధ్రప్రదేశ్ ను చూసి నేర్చుకునే పరిస్థితి అని చెప్పారు. అందరినీ వెతుకుతున్నాం, ఆఖరికి డోర్ డెలివరీ చేసిన వారి కుటుంబ సభ్యులకు పై కూడా దృష్టి పెట్టామన్నారు. 24 గంటల నుండి 48 గంటల లోపు ఏ నిందితునైన పట్టుకొని అరెస్టు చేస్తున్నామని హోం మంత్రి అనిత అన్నారు.

# ఆ బంధానికి అడ్డొస్తున్నాడని భర్త దారుణ హత్య

## ప్రియుడితో కలిసి భార్య ఘాతుకం
## తూర్పుగోదావరి జిల్లా దొడ్డిగుంటలో దారుణం

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త: తూర్పుగోదావరి జిల్లా రంగంపేట మండలం దొడ్డిగుంట గ్రామంలో వివాహేతర సంబంధం ఒక నిండు ప్రాణాన్ని బలితీసుకుంది. తన భార్యతో అక్రమ సంబంధం పెట్టుకున్నాడన్న కోపంతో నిలదీసిన భర్తను, ప్రియుడు దారుణంగా హత మార్చిన ఘటన స్థానికంగా కలకలం రేపింది. పోలీసుల కథనం ప్రకారం.. దొడ్డిగుంటకు చెందిన నాగేంద్ర భార్యతో అదే గ్రామానికి చెందిన శివ అనే వ్యక్తి కొంతకాలంగా వివాహేతర సంబంధం కొనసాగిస్తున్నాడు. ఈ విషయమై నాగేంద్ర దంపతుల మధ్య తరచూ గొడవలు జరుగుతుండేవి. ఈ క్రమంలో గురువారం రాత్రి తన భార్యతో కలిసి శివ ఉండటాన్ని నాగేంద్ర కళ్లారా చూశాడు. దీంతో ఆగ్రహానికి గురైన నాగేంద్ర శివను నిలదీయడంతో ఇరువురి మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. మాట మాట పెరిగి అది పెనుగులాటకు దారితీయడంతో, శివ తన వద్ద ఉన్న బలమైన ఆయుధంతో నాగేంద్రపై దాడి చేశాడు. ఈ దాడిలో తీవ్రంగా గాయపడిన నాగేంద్ర అక్కడికక్కడే ప్రాణాలు విడిచాడు.హత్య అనంతరం కొద్దిపాటి గాయాలైన శివ కూడా పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. ప్రస్తుతం అతను అనపర్తి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. కాగా నాగేంద్ర మరణం వెనుక నాగేంద్ర భార్య హస్తం కూడా ఉందని మృతుడి బంధువులు ఆరోపిస్తున్నారు. సమాచారం అందుకున్న అనపర్తి సీఐ సుమంత్ ఘటనా స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేశారు. ఈ హత్యపై లోతుగా దర్యాప్తు చేస్తున్నామని, మృతుడి భార్య పాత్రపై వస్తున్న ఆరోపణలను విచారిస్తున్నామని సీఐ తెలిపారు. నిందితులపై కఠిన చర్యలు తీసుకుని, వారికి తగిన శిక్ష పడేలా చేస్తామని ఆయన స్పష్టం చేశారు.

# ఈ యేడాది చివరికి 10లక్షల ఇళ్ళకు పైగా గృహా ప్రవేశాలు

సచివాలయం, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త: ప్రతి పేదవానికి సొంతింటి కలను సాకారం చేయడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ఇప్పటికే సుమారు 3లక్షల ఇళ్ళకు గృహ ప్రవేశాలు చేపట్టామని, మొత్తంగా ఈ ఏడాది చివరి నాటికి 10లక్షల ఇళ్ళకుపైగా గృహ ప్రవేశాలు చేయిస్తామని ముఖ్యమంత్రి ప్రకటించారు. ఇళ్ళులేని పేదలు దరఖాస్తు చేసుకోవాలని కోరుతున్నామని చెప్పారు. అసెంబ్లీలో హౌసింగ్, వ్యవసాయ వాఖ పద్దులపై ముఖ్యమంత్రి ప్రసంగించారు. ఆయా శాఖల్లో ప్రభుత్వం చేపడుతున్న వివిధ కార్యక్రమాలను సభ్యుల దృష్టికి తీసుకొచ్చారు. 2029లోగా పేదలందరికీ ఇళ్ళు కట్టించడంతోపాటు ఉచితంగా ఇంటిస్థలాలు కూడా ఇస్తాం అని సీఎం భరోసా ఇచ్చారు. అగ్రిటెక్‌తోపాటు నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటలు, ఫుడ్ ప్రాసెసింగ్, మార్కెటింగ్ ప్రభుత్వ మద్దతు అనే 5సూత్రాలతో వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేస్తున్నాం. జాతీయ స్థూలఉత్పత్తిలో 10 శాతం మేర వ్యవసాయం నుంచి ఏపి కంట్రిబ్యూట్ చేస్తుంది. రాష్ట్రంలో 22.5లక్షల వ్యవసాయ పంపుసెట్లు ఉన్నాయి. ఈ ఏడాది 69వేల కొత్త కనెక్షన్లు ఇచ్చాం. 2025-26లో ఉచిత విద్యుత్ కోసం రూ.13,722 కోట్లు కేటాయించాం. ప్రతి రైతుకు 3 విడతల్లో రూ.20,000 ఆర్థిక సాయాన్ని ఇస్తామని ఎన్నికల ముందు చెప్పాం. ఇప్పుడు రాష్ట్ర వాటాగా రూ.14,000. కేంద్రం ఇచ్చే రూ.6 వేలతో కలుపుకొని రూ.20వేలు ఇస్తున్నాం. 47 లక్షల మందికీ రూ.6,309 కోట్లు రైతులకు అందించాం. వ్యవసాయ యాంత్రీకరణతోపాటు ఏఐ ఆధారిత సేవలు అందుబాటులోకి తీసుకొస్తాం అని సీఎం వెల్లడించారు.

# నేతన్నల ఇళ్ళల్లో వెలుగులు

## - బిసి సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత



సచివాలయం, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త: గత ప్రభుత్వ హయాంలో సంక్షోభంలో కూరుకు పోయిన చేనేత రంగాన్ని గట్టేక్కించి, నేతన్నల అభ్యున్నతికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత అసెంబ్లీ వేదికగా ప్రకటించారు. బడ్జెట్ సమావేశాల్లో మండపేట ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానమిస్తూ, గత 5ఏళ్ళ పాలనలో చేనేత రంగానికి జరిగిన అన్యాయాన్ని ఎండగట్టారు. చేనేత సహకార సంస్థ (ఆప్కో)ను గత ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోలేదని మంత్రి వివరించారు. "కేంద్రం నుంచి ఆప్కో అభివృద్ధి కోసం వచ్చిన రూ.120 కోట్లు ఏమయ్యాయో సమాధానం లేదు. ఆ నిధులను జగన్ అనే గద్ద ఎత్తుకెళ్ళి పోయింది" అంటూ ఘాటుగా విమర్శించారు. 2019-24మధ్య కాలంలో త్రిఫ్ట్ ఫండ్, పావలావడ్డీ, నూలు సబ్సిడీ వంటి కీలక పథకాలను నిలిపివేసి నేతన్నల పొట్టకొట్టారని మండిపడ్డారు.

చేనేత సహకార సంఘాలకు గత ప్రభుత్వం పెట్టిన బకాయిలను తాము అధికారంలోకి రాగానే క్లియర్ చేస్తున్నామని, ఇప్పటికే రూ.7కోట్లు చెల్లించామని తెలిపారు. వచ్చే ఉగాది నాటికి మరో విడత బకాయిలను విడుదల చేస్తామని నేతన్నలకు తీపి కబురు అందించారు. 50ఏళ్ళు నిండిన 93వేల మంది కార్మికులకు రూ.4000 చొప్పున పెన్షన్ అందిస్తున్నట్లు వెల్లడించారు. ఏప్రిల్ 1నుంచి అమల్లోకి వచ్చేలా మగ్గం నేతన్నలకు 200యూనిట్లు, మరమగ్గాల వారికి 500 యూనిట్లు ఉచిత విద్యుత్ అందిస్తున్నామన్నారు. నూలు కొనుగోలుపై 15శాతం సబ్సిడీనీ పునరుద్ధరించినట్లు తెలిపారు. ముద్ర పథకం ద్వారా 2640 మందికి రూ.24.43 కోట్ల రుణాలు అందించామని, 109 సంఘాలకు రూ.78.73 కోట్ల నగదు పరపతి కల్పించామని పేర్కొన్నారు. చిన్న క్లస్టర్ల అభివృద్ధి పథకం కింద 10 క్లస్టర్లను మంజూరు చేశామన్నారు.

చేనేత వస్త్రాల అమ్మకాలను పెంచేందుకు రాష్ట్రవ్యాప్తంగా ప్రదర్శనలు ఏర్పాటు చేస్తున్నామని మంత్రి తెలిపారు. కార్మికుల నైపుణ్యాన్ని పెంచేందుకు శిక్షణా కార్యక్రమాలతో పాటు, రాష్ట్రంలో భారీ ఎత్తున టెక్స్‌టైల్ పార్కుల ఏర్పాటుకు కసరత్తు చేస్తున్నామని సభకు వివరించారు.

# ఆప్కోలో డిజిటిలైజేషన్ 'స్కోచ్' అవార్డు

విజయవాడ, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త ప్రతినిధి: రాష్ట్రంలో చేనేత రంగ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు సత్ఫలితాలిస్తున్నాయి. తాజా మరో కేంద్ర ప్రభుత్వ అవార్డు ఆప్కో సొంతమైంది. ఆప్కోలో చేపట్టిన డిజిటిలైజేషన్‌ను అభినందిస్తూ స్కోచ్ అవార్డునే కేంద్ర ప్రభుత్వం ప్రకటించిందని రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. ఈ మేరకు ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రాష్ట్రంలో చేనేత రంగ అభివృద్ధికి పెద్దపీట వేస్తూ వస్తోందన్నారు. నేతన్నలకు వ్యక్తిగతంలో ఆర్థిక భరోసా కలిగించేలా సంక్షేమ పథకాలు అమలుచేయడంతో పాటు వారికి 365 రోజుల ఈ కామర్స్ సంస్థల ద్వారా వినియోగదారుల ఇళ్లకు నేరుగా ఆప్కో ద్వారా డోర్ డెలివరీ చేస్తున్నామన్నారు. ఆప్కో చేపట్టిన సంస్కరణలతో చేనేత అమ్మకాలు పెరిగాయన్నారు. ఈ నేపథ్యంలో ఆప్కో చేపట్టిన డిజిటిలైజేషన్‌కు కేంద్ర ప్రభుత్వం స్కోచ్ అవార్డు ప్రకటించిందన్నారు చేనేత పాటు ఉపాధి కల్పించాలన్న లక్ష్యంతో అభివృద్ధి కార్యక్రమాలతో పాటు పలు ఒప్పందాలు సైతం చేసుకుంటున్నామన్నారు. ముఖ్యంగా చేనేత ఉత్పత్తుల అమ్మకాలు పెంచే లక్ష్యంతో ఆప్కోను బలోపేతం చేస్తున్నామన్నారు. ఆప్కోలో డిజిటిలైజేషన్ చేపట్టామన్నారు. స్కోచ్ అవార్డు ప్రకటించిన కేంద్రానికి మంత్రి సవిత ధన్యవాదాలు తెలియజేశారు. గతేడాది రాష్ట్రంలో చేనేత, హస్తకళల ఉత్పత్తులకు ఏడు ఓడీ ఓపీ అవార్డులు వచ్చిన విషయాన్ని మంత్రి గుర్తుచేశారు. ఇదే ఉత్సాహంతో చేనేత ఉత్పత్తుల అమ్మకాలు పెంచడంతో పాటు ఆప్కో షో రూమ్‌ల మరింత బలోపేతానికి కృషి చేస్తామని మంత్రి సవిత తెలిపారు.

**అసెంబ్లీలో అమ్మకాలు అదుర్స్:** బడ్జెట్ సమావేశాల సందర్భంగా అసెంబ్లీలో ఏర్పాటు చేసిన చేనేత స్టాళ్లకు విశేష స్పందన లభించిందని మంత్రి సవిత తెలిపారు. ఈ నెల 19వ తేదీన అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడి చేతుల మీదుగా రాష్ట్రంలో వివిధ ప్రాంతాలకు చెందిన ప్రఖ్యాతగాంచిన పొందూరు షర్ట్‌లు, పంచెలు, కండువాలు, మాధవవరం, వెంకటగిరి, ధర్మవరం, రాజమండ్రి, ఉప్పాడ, బందరు, మానపల్లి పట్టు, సాధారణ చీరలతో పాటు రెడీమేడ్ దుస్తులను ఈ స్టాళ్లలో అమ్మకానికి పెట్టారు వాటితో పాటు లుంగీలు, టవళ్లు, దుప్పట్లు, ఇతర చేనేత వస్త్రాలను అందుబాటులో ఉంచామన్నారు. వీటిని భారీగా కొనుగోలు చేసారన్నారు.

# గరుడ వారధిపై ప్రమాదం: యువకుడు మృతి

తిరుపతి, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త ప్రతినిధి: తిరుపతి నగరంలో యాత్రికుల సౌలభ్యం కోసం నిర్మితమైన గరుడవారధి ప్రమాదాలకు నిలయంగా మారింది. వారధిపై ద్విచక్రవాహనదారులు అతివేగంగా వాహనాలను నడిపి ప్రాణాలు కోల్పోతున్నారు. ఇప్పటికే గరుడవారధిపై ఎనిమిది మంది ప్రాణాలు కోల్పోగా తాజాగా శుక్రవారం ఉదయం గరుధవారధిపై రామానుజ కూడలి సమీపంలో ద్విచక్ర వాహనం అదుపుతప్పి ఓ యువకుడు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. ద్విచక్రవాహనం కింద పడటంతో తిరుపతి తాతయ్య గుంటకు చెందిన ఆదం ద్వారక(23) క్రిందపడ్డాడు. అతనిమీదుగా గుర్తుతెలియని వాహనం వెళ్ళడంతో ప్రాణాలు కోల్పోయాడు. మృతుడు అతని స్నేహితుడు గౌతమ్‌తో కలసి తిరుచానూరులో ఓ వివాహానికి హాజరై తిరిగి వస్తుండగా ఈ ఘటన చోటుచేసుకుంది. బైక్ నడుపుతున్న గౌతమ్ స్వల్ప గాయాలతో బయటపడ్డాడు. సమాచారం అందుకున్న తిరుపతి తూర్పు పోలీసులు సంఘటనాస్థలికి చేరుకున్నారు. మృతదేహాన్ని వైద్యకళాశాలకు తరలించారు. కేసు నమోదు చేసుకుని, ఈస్ట్ ఎస్ఐ హేమాద్రి విచారణ చేస్తున్నారు.

# రౌడీషీటర్లపై ప్రత్యేక నిఘా

## - పెండింగ్ కేసులపై వేగవంతమైన దర్యాప్తు
## - తిరుపతి జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు



తిరుపతి, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త ప్రతినిధి: ప్రశాంతతకు మారుపేరైన తిరుపతి జిల్లాలో రౌడీ షీటర్లను కేవలం పిలిచి కౌన్సెలింగ్ ఇచ్చి పంపకుండా, వారి కదలికలపై ఖచ్చితమైన మానిటరింగ్ ఉండాలని తిరుపతి జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు ఆదేశాలిచ్చారు. బీట్ కానిస్టేబుల్ వ్యవస్థ బలోపేతం చేయాలని, రాత్రి బీట్ విధులపై పర్యవేక్షణ పెంచాలని స్పష్టమైన సూచనలు చేశారు. జిల్లాలోని పోలీస్ స్టేషన్ల పరిధిలో ఉన్న సిసి కెమెరాలను సమర్థవంతంగా వినియోగించుకోవాలని తెలిపారు. శుక్రవారం తిరుపతి జిల్లా స్థాయి పోలీసు అధికారులతో సమగ్ర నేర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ లంకెల సుబ్బ రాయుడు అనేక అంశాలపై స్పష్టమైన ఆదేశాలిచ్చారు. తిరుపతి జిల్లా వ్యాప్తం గా నమోదైన వివిధ నేరాలపై సవివరంగా సమీక్షి ంచి, దర్యాప్తు వేగవంతం చేయాలని స్పష్టమైన ఆదేశాలిచ్చారు. పెండింగ్ కేసులను నిర్దిష్ట గడువులోపు పూర్తి చేసి, న్యాయస్థానాలలో సమయానికి చార్జ్‌షీట్లు దాఖలు చేయాలని, బాధితులకు త్వరితగతిన న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని నిర్దేశిం చారు. ముఖ్యంగా మహిళలు, బాలికలు బాలలపై జరిగే నేరాలపై ఎటువంటి అలసత్వం ప్రదర్శించరాదని, బాధితుల పట్ల సానుభూతితో వ్యవహరించాలని స్పష్టం చేశారు. మిస్సింగ్ కేసుల విషయంలో ఫిర్యాదు చేసేందుకు వచ్చిన తల్లిదండ్రులను ఇబ్బంది పెట్టకుండా, వెంటనే కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించాలన్నారు. బాలికల మిస్సింగ్ కేసులలో వయస్సు వంటి అనవ సర ప్రశ్నలు అడగకుండా, ముందుగా కేసు నమోదు చేయాలని, పాత నాన్‌ట్రేసబుల్ కేసులను డిఎస్పీలు ప్రత్యేక దృష్టితో ట్రేస్ చేయాలని ఆదేశించారు. మాదకద్రవ్యాల నేరాలు, సంఘవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షి ంచేది లేదని, యువత జీవితాలను నాశనం చేసే ఈ తరహా నేరాలపై జిల్లా పోలీస్ శాఖ అత్యంత కఠినంగా వ్యవహరిస్తుందనీ అన్నారు. సైబర్ నేరాల నియంత్రణలో సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవం తంగా వినియోగించుకోవాలని తెలిపారు. గ్రామ స్థాయి వరకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. గంజాయి నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించి 'జీరో టోలరెన్స్' విధానాన్ని అమలు చేయాలని, నేరాల శాతాన్ని తగ్గించేలా చర్యలు చేపట్టాలని ఎస్పీ సుబ్బరాయుడు నిర్దేశించారు.



# యర్రగుంట్లలో రూ.2.52 కోట్ల నగదు సీజ్

యర్రగుంట్ల, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త: సరైన పత్రాలు లేకుండా కారులో తరలిస్తున్న రూ.2.52 కోట్ల నగదును యర్రగుంట్ల పోలీసులు గురువారం రాత్రి స్వాధీనం చేసుకున్నారు. ఇద్దరు వ్యక్తులు కారులో భారీగా నగదును తరలిస్తుండడంతో పట్టుకున్నట్టు యర్రగుంట్ల సీఐ విశ్వనాథ్ రెడ్డి తెలిపారు. ఆయన తెలిపిన వివరాల మేరకు. ముద్దునూరు రోడ్డు నందు వాహనాలు తనిఖీ చేస్తున్న సమయంలో అనుమానాస్పదంగా ఉన్న కారు ఆపి తనిఖీ చేశారు. బ్యాగు తెరచి చూడగా రూ.2.52 కోట్ల నగదు లభ్యమయ్యింది. వాహనంలో ఇద్దరినీ ప్రశ్నించగా. తమది ప్రొద్దుటూరు మండలం గోపవరం గ్రామం అని తాము ప్రొద్దుటూరుకు చెందిన బంగారు వ్యాపారి మీరావలి వద్దా గుమాస్తాలుగా పనిచేస్తున్నామని గుంతకల్లులోని శంకర్ నారాయణ అనే వ్యక్తికి బంగారు నగలు ఇచ్చి డబ్బులు తీసుకెళ్తున్నామని చెప్పారు. అయితే వాటికి సంబంధించి సరైన పత్రాలు లేకపోవడంతో నగదును సీజ్ చేసి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ విశ్వనాథ్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ నాగమురళి పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# తిరుపతి లడ్డూ పై చర్చకు ప్రభుత్వం భయపడుతోంది

## ఎమ్మెల్సీ మొండితోక అరుణ్ కుమార్

విజయవాడ, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త ప్రతినిధి: శాసనమండలిలో తిరుపతి లడ్డూపై చర్చకు ప్రభుత్వం భయపడుతుందని వైసిపి ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ అన్నారు. అసెంబ్లీ వద్ద వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేల ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా అరుణ్ మాట్లాడుతూ మండలిలో లడ్డూ ప్రసాదం అంశంపై చర్చించాలని డిమాండ్ చేసారు. దీనిపై వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ వాయిదా తీర్మానం ఇచ్చిందని తెలిపారు. హెరిటేజ్ డెయిరీ, ఇందాపూర్‌ల మధ్య సంబంధాలు బయటపడతాయని కూటమి ప్రభుత్వం చర్చ జరపకుండా అడ్డుకుంటుందని ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్‌కుమార్ ఆరోపించారు.

కల్తీ నెయ్యి సరఫరాలో హెరిటేజ్ పాత్రపై అనుమానాలు ఉన్నాయి. నెయ్యి సరఫరాపై వివరాలు బయటపెట్టాలని డిమాండ్ చేస్తున్నాం. హెరిటేజ్ సంస్థపై సమగ్ర దర్యాప్తు జరగాలి. చంద్రబాబు తన స్వార్థ ప్రయోజనాల కోసం తిరుపతి లడ్డూపై తప్పుడు ప్రచారాలు చేశారు. శాసనమండలిలో చర్చకు రాకుండా కూటమి నేతలు భయపడుతున్నారని విమర్శలు గుప్పించారు.

# ఆవు నెయ్యి రూ.329 అంటూ వైసిపి డ్రామాలు

## వాళ్లను దేవుడు క్షమించడు: ఎమ్మెల్సీ సోము వీర్రాజు



విజయవాడ ఫిబ్రవరి 27 ప్రభాత వార్త ప్రతినిధి: ఇంట్లో వాడే నాణ్యమైన నెయ్యి రూ.2 వేలు ఉంటే రూ.329కి నెయ్యి వస్తుందా? దీనికి మాజీ సీఎం సమాధానం చెప్పాలి అని శాసనమండలి భారతీయ జనతాపార్టీ పక్ష నేత సోము వీర్రాజు ప్రశ్నించారు. అసెంబ్లీ ఆవరణలో మీడియా పాయింట్‌లో ఆయన మాట్లాడారు. కలియుగ దైవం వేంకటేశ్వరస్వామికి తక్కువ రేటుకు నెయ్యి కొని భక్తుల మనోభావాలు దెబ్బతియ్యాలనే ప్రయత్నం జరుగుతోంది. నిన్న చిట్‌చాట్‌లో గతంలో రూ.329 నెయ్యి కొంటే ఇప్పుడు రూ.658కి కొంటారా అని కామెంట్ చేసిన వారికి సరైన అవగాహన లేదు. తక్కువకు కొంటే అది నెయ్యి అవుతుందా? దీన్ని జగన్ గుర్తించాలి. రూ.359కి ఆవు నెయ్యి కొనాలంటూ డ్రామాలు ఆడితే వైకాపా వారిని దేవుడు క్షమించడు. దేవాలయాల్లో వాడే నెయ్యి, లడ్డూ విషయాల్లో భక్తుల మనోభావాలు దెబ్బతినకుండా చర్యలు తీసుకోవాలి. దీనిపై చర్చ జరగాలి అని వ్యాఖ్యానించారు.

ఇప్పటికే ఐదు రోజులు సభ సరిగ్గా జరగలేదు. బడ్జెట్‌పై చర్చ జరగలేదు. సమస్యలను సీరియస్‌గా తీసుకోకుండా వాయిదా వేస్తున్నారు.

సభ సజావుగా జరగడంలేదనే ఆవేదనతో ఛైర్మన్‌కు రిక్వెస్ట్ చేద్దామని వెళ్లాను. ప్రశ్నలు వాయిదా వేయవద్దని అడిగానని నామీదకు దాడికి ఉసిగొల్పుతున్నారు. సభ్యులు అడిగిన ప్రశ్నలకు అధికారులు శ్రమకోర్చి సమాధానాలు తయారుచేస్తే దాన్ని ఆషామాషీగా తీసుకోకూడ దని ఛైర్మన్‌కు నమస్కారం పెట్టి మరీ చెప్పడానికి ప్రయత్నిస్తే సోము వీర్రాజు అస్తమానూ ఎందుకు వస్తున్నాడని ప్రతిపక్షం వారు అడుగుతున్నారు. రూ.1.70 లక్షల జీతం తీసుకుంటున్నాం. ప్రశ్నించే అవకాశం రాకపోతే బాధనిపిస్తోంది. సభ్యులంతా అలా హుందాగా ప్రవర్తించాలనే ఉద్దేశంతో వెళ్లిన నాపై దాడి చేయడం ఎంతవరకు సబబు? అని సోము వీర్రాజు ప్రశ్నించారు.

ఈ రోజు సభలో తొలి ప్రశ్నకు ప్రతిపక్షానికి 20 నిమిషాలు మాట్లాడడానికి అవకాశం ఇవ్వడం ఏమిటి? ఇది ప్రశ్న కాదు. ప్రసంగంలా ఉంది. మంత్రికి మాత్రం ఏడు నిమిషాలు సమయం ఇవ్వారు అని సోము వీర్రాజు అన్నారు.

# టిటిడి భవనాలను రుయాకు కేటాయించాలి




తిరుపతి, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త ప్రతినిధి: రాయలసీమ జిల్లాలకే తలమానికంగా ఉన్న తిరుపతిలోని ప్రభుత్వ రుయా ఆస్పత్రిలో పేదలకు మెరుగైన వైద్యసదుపాయాలు, సౌకర్యాలు కల్పించేందుకు ధార్మికసంస్థ తిరుమల తిరుపతి దేవస్థానం సహకారం అందించాలని మాజీ కేంద్ర మంత్రి, మాజీ ఎంపి డాక్టర్ చింతామోహన్ కోరారు. వైద్యో నారాయణ హరి అనే నినాదంతో వైద్యసేవలను కూడా విస్తృతంగా అందిస్తున్న టిటిడి సంస్థకు చెందిన అలిపిరి వద్ద ఖాళీగా ఉన్న భవనాలను రుయా ఆస్పత్రికి అప్పగించడం వల్ల పేదరోగులకు మరింతగా అసవరమైన వైద్యసేవలు అందుబాటులోకి వస్తాయన్నారు. శనివారం తిరుమలలో జరిగే టిటిడి బోర్డు సమావేశంలో ఆ దిశగా నిర్ణయాలు తీసుకుని వెల్లడించాలని సూచించారు. అలిపిరి వద్ద టిటిడి భవనాలను రుయాకు కేటాయించాలని డిమాండ్ చేస్తూ చింతామోహన్ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రవి, రావణ్, శాంతి యాదవ్, తేజోవతి తదితరులు పాల్గొన్నారు.



# యువత రాజకీయాల్లోకి రావాలి: స్పీకర్

విజయవాడ, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త ప్రతినిధి: చదువు, ఉద్యోగం, కుటుంబం అనే పరిధిలను దాటి సమాజానికి మరింత మెరుగైన సేవలు అందించేందుకు యువత రాజకీయాల్లోకి అడుగుపెట్టాలని శాసనసభ సభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు పిలుపునిచ్చారు. చట్టసభల పనితీరును ప్రత్యక్షంగా వీక్షించేందుకు వస్తున్న విద్యార్థులతో శుక్రవారం సభా విరామ సమయంలో ఆయన ఆత్మీయంగా ముచ్చటించారు. ఈ సందర్భంగా విద్యార్థులు అడిగిన పలు ఆసక్తికరమైన సందేహాలను ఆయన నివృత్తి చేశారు. అసెంబ్లీని సందర్శించిన ఈ విద్యార్థులందరికీ త్వరలోనే రాష్ట్ర జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టును కూడా చూసే అవకాశం కల్పిస్తామని స్పీకర్ ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ప్రజాస్వామ్య విలువలపై విద్యార్థుల్లో అవగాహన పెంపొందించే దిశగా ప్రభుత్వం చేపట్టిన ఏపీ అసెంబ్లీ విజ్ఞాన యాత్ర గత పది రోజులుగా అత్యంత ఉత్సాహంగా కొనసాగుతోంది. ఇందులో భాగంగా గురువారం ఒక్కరోజే 558 మంది విద్యార్థులు శాసనసభను సందర్శించారు. ఈ కార్యక్రమం ద్వారా ఇప్పటివరకు మొత్తం 124 పాఠశాలలకు చెందిన 4276మంది విద్యార్థులు అసెంబ్లీ సమావేశాలను ప్రత్యక్షంగా వీక్షించారు. చిన్నవయసులోనే అసెంబ్లీ కార్యకలాపాలను, సభా కార్యక్రమాలను దగ్గరుండి చూసే అరుదైన అవకాశం దక్కడం పట్ల విద్యార్థులు అమితానందం వ్యక్తం చేస్తున్నారు. స్పీకర్ అయ్యన్న, శాసనసభ్యులు కామినేని శ్రీనివాస్, బోడె ప్రసాద్, బొండ ఉమ విద్యార్థులతో గ్రూప్ ఫొటోలు దిగారు.

# ఉద్యోగులపై క్రమశిక్షణ చర్యలు... పెండింగ్ కేసులు పరిష్కరించండి

## సిఎస్‌కు హైకోర్టు ఆదేశం




విజయవాడ, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త ప్రతినిధి: ప్రభుత్వ ఉద్యోగులపై క్రమశిక్షణ చర్యలకు సంబంధించిన కేసులు వివిధ శాఖల వద్ద ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉండటంపై హైకోర్టు ఆందోళన వ్యక్తం చేసింది. ఈ 5,424 కేసులన్నీ పరిష్కారమయ్యే వరకు నిరంతరం పర్యవేక్షణ (కంటిన్యూస్ మాండమస్) చేస్తామంటూ కీలక ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్ర ప్రభుత్వం గతంలో జారీచేసిన జీవోలకు అనుగుణంగా సాధారణ కేసులలో మూడు నెలలు, క్లిష్టమైన కేసుల విచారణను ఆరు నెలల్లో ముగించాల్సి ఉందని గుర్తుచేసింది. అవి అమలు కావడం లేదని పేర్కొంది. ఈ జీవోలకు అనుగుణంగా కేసుల విచారణ పురోగతిపై నాలుగు నెలకోసారి అఫిడవిట్లు దాఖలు చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్)ని ఆదేశించింది. తదుపరి విచారణను జూన్ 19కి వాయిదా వేసింది. న్యాయమూర్తి జస్టిస్ ఎన్.విజయ్ ఇటీవల ఈమేరకు కీలక తీర్పు ఇచ్చారు.

**జాప్యానికి కారణాలను తెలపాలన్న హైకోర్టు:** తనపై ప్రారంభించిన క్రమశిక్షణ చర్యల (ప్రొసీడింగ్స్) విచారణలో జాప్యం జరగడాన్ని సవాలు చేస్తూ విజయవాడ ఈఎస్ఐ ఆసుపత్రిలో ప్రత్యేక గ్రేడ్ సివిల్ సర్జన్‌గా పనిచేస్తున్న జి.రవికుమార్ గతేడాది హైకోర్టులో పిటిషన్ వేశారు. ఈ వ్యాజ్యంపై విచారణ జరిపిన న్యాయమూర్తి వివిధ శాఖలలో విచారణలు పెండింగ్‌లో ఉన్న కేసుల వివరాలను సమర్పించాలని, జాప్యానికి గల కారణాలను చెప్పాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి(సిఎస్)ని ఆదేశించారు. సిఎస్ సంబంధిత వివరాలను కోర్టు ముందు ఉంచుతూ కొత్త నియామకాలు, బదిలీలు, పదోన్నతులు, పదవీ విరమణ, డేటా లభ్యం కాకపోవడం, ఫైళ్ల వివిధ కార్యాలయాల్లో ఉండటం తదితర కారణాలతో క్రమశిక్షణ చర్యల విచారణల్లో జాప్యం జరుగుతోందని అన్నారు. గతేడాది డిసెంబర్ 15 నాటికి పలువురు ఉద్యోగులపై 5,424 క్రమశిక్షణ విచారణలు పెండింగ్‌లో ఉన్నాయని వెల్లడించారు. అత్యధికంగా హోంశాఖలో 1,558, రెవెన్యూశాఖలో 854, రవాణా, రోడ్లు, భవనాలశాఖలో 384, పురపాలక, పట్టణాభివృద్ధిశాఖలో 366, పంచాయతీ, గ్రామీణాభివృద్ధి శాఖలో 301, తదితర శాఖలలో వివిధ కేసులు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. ఈ వివరాలను పరిగణంలోకి తీసుకున్న న్యాయమూర్తి ప్రభుత్వ శాఖలలో క్రమశిక్షణ చర్యల కేసులు పెండింగ్‌లో ఉండటం కారణంగా న్యాయస్థానాలపై పని భారం పడుతోందని న్యాయమూర్తి పేర్కొన్నారు. ఏళ్ల తరబడి విచారణలు తేలకపోవడంతో ఉద్యోగులు హక్కుల సాధన కోసం హైకోర్టును ఆశ్రయిస్తున్నారని తెలిపారు. ఛార్జి మెమోలతో సంబంధం లేకుండా పదోన్నతులు కల్పించాలని, సీనియార్టీని పునరుద్ధరించాలని, శాఖాపరమైన విచారణల్లో తీవ్ర జాప్యం కారణంగా విచారణ ప్రక్రియలను రద్దు చేయాలని వివరించారు.

**ఉద్యోగులకు మానసిక వేదన:** వీటితో పాటు పదవీ విరమణ ప్రయోజనాలను ఇప్పించాలని, తదితర అభ్యర్థనలతో హైకోర్టులో దాఖలయ్యే కేసుల సంఖ్య పెరిగిపోతున్నాయని తెలియజేశారు. క్రమశిక్షణ చర్యల విచారణ సుదీర్ఘ కాలం పెండింగ్‌లో ఉన్న కారణంగా ఉద్యోగుల మానసిక వేదనకు గురవుతున్నారన్నారు. విచారణలు వేగంగా ముగించుకోవడం ఉద్యోగికి హక్కు మాత్రమే కాకుండా ఆయాశాఖల హక్కని పేర్కొన్నారు. విచారణలు సత్వరం పూర్తి చేయడం వల్ల తప్పుచేసిన వారికి శిక్షపడటంతో పాటు నిజాయతీగా పనిచేసే ఉద్యోగులకు నైతిక ధైర్యం పెరుగుతుందని హితవు పలికారు. న్యాయస్థానం తీర్పులిచ్చి వదిలేస్తే ఆశించిన ఫలితాలు రావని, ఈ నేపథ్యంలో సాధారణ పద్ధతికి భిన్నంగా కంటిన్యూయింగ్ మాండమస్ విధానాన్ని అనుసరించడానికి నిర్ణయించామని పేర్కొన్నారు.

# 'జగన్ కపటనాటకాలు ప్రజలు నమ్మరు'

తిరుపతి, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త ప్రతినిధి: వైసిపి అధినేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి వైఖరి చూస్తే 'కొత్తగా భక్తుడైన వాడికి బొట్లు ఎక్కువ' అనే సామెత గుర్తుకొస్తుందని జనసేన పార్టీ తిరుపతి ఇన్‌ఛార్జి కిరణ్ రాయల్ ఎద్దేవా చేశారు. వైఎస్ఆర్ కడప జిల్లాలో ఓ నందీశ్వర ఆలయంలో చేపట్టిన హోమంలో ఆయన పాల్గొనడం, ముందస్తు పథకం ప్రకారం ఏర్పాట్లు చేసుకొని, కార్యక్రమాన్ని నిర్వహించుకోవాలని సూచించారేమోనని విమర్శించారు. హిందూ దేవాలయాలల్లో నిబంధనలకు విరుద్ధంగా, శిలువ గుర్తు కలిగిన కార్లను గుడి లోపలి వరకు తీసుకెళ్లడం సంప్రదాయ విరుద్ధమని ఖండించారు. దేవాలయాల్లో ఇలాంటి పనులు చేస్తూ హిందువులకు, సమాజానికి మీరు ఎటువంటి సంకేతాలు ఇస్తున్నారని కిరణ్ ప్రశ్నించారు. నుదుటిన పెద్ద పెద్ద బొట్లు పెట్టుకోవడం వంటివి కేవలం ప్రజలను నమ్మించడానికి జగన్ చేసే నాటకాలని కిరణ్ రాయల్ విమర్శించారు.

# ఆత్మవిశ్వాసాన్ని పెంచే ఊదారంగు

ఫ్యాషన్ ఫ్యాషన్





అమ్మాయిలకు ఇష్టమైన కలర్ అనగానే పింక్ అని చెప్పేస్తారు. కానీ ఆర్థిక, సామాజిక, రాజకీయ, సాంస్కృతిక రంగాల్లో మహిళలు సాధించిన విజయాలకు సంకేతంగా ముచ్చటగా మూడు రంగుల్ని ఎంపికచేసింది ఐక్యరాజ్యసమితి. స్త్రీల స్వచ్ఛమైన మనసుకు తెలుపు రంగునీ, ఆశావాద దృక్పథానికి ఆకుపచ్చనీ, స్త్రీల వ్యక్తిత్వాన్నీ గౌరవాన్నీ పోరాటాన్నీ ప్రతిబింబించేలా ఊదానీ ఎంపిక చేశారట.





# ఆమె సేవలకు గ్లోబల్ టీచర్ ప్రైజ్



చాలా మంది తమ జీవితాల్లోనే సంతోషం వెతుక్కుంటారు. కానీ తోటి వారి ఎదుగుదలలో సంతోషం వెతుక్కునే వారు కనిపిస్తారు. రూబల్ నాగీ ఇదే కోవకు చెందుతారు. 'అన్ని దానాల్లోకెల్లా విద్యా దానం గొప్పది' అని నమ్మిన ఆమె.. చదువుకు నోచుకోని చిన్నారులందరినో విద్యావంతుల్ని చేస్తోంది. వారికి విద్యాబుద్ధులు నేర్పుతూ వారి బంగారు భవితకు బాటలు వేస్తున్నారు. ఈ సమాజ సేవే తాజాగా ఆమెకు 'గ్లోబల్ టీచర్' ప్రైజ్ తెచ్చిపెట్టింది. టీచింగ్ నోబెల్ ఈ పురస్కారంతో పాటు దాదాపు రూ.9 కోట్ల ప్రైజ్ మానీనీ అందుకుదామె. ఈ డబ్బుతో మరింత మంది విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమంటోన్న రూబల్ స్ఫూర్తి ! సమాజ సేవకే కొందరు తమ జీవితాన్ని అంకితం చేస్తారు. ఇందులోనే తమ సంతోషాన్ని వెతుక్కుంటారు. నాగిది కూడా ఇలాంటి నిస్వార్థమైన మనస్తత్వమే 1980లో జమ్మూ కశ్మీర్‌లో పుట్టిన ఆమె.. పొలిటికల్ సైన్స్ డిగ్రీ చేశారు. లలిత కళలపై మక్కువతో లండన్‌లోని స్లేడ్ స్కూల్‌లో ఈ కోర్సు చేశారు. ఆపై అక్కడే యూరోపియన్ ఆర్ట్ కూడా నేర్చుకున్నారు.



**ఆర్ట్‌తో పాఠాలు !**...చిన్నతనం నుంచి సామాజిక స్పృహ ఎక్కువగా ఉన్న నాగి.. ఈ మక్కువతోనే చదువు పూర్తయ్యాక రెండు స్వచ్ఛంద సంస్థల్ని నెలకొల్పారు. 'రూబల్ నాగీ ఆర్ట్ ఫౌండేషన్', రూబల్ నాగీ డిజైన్ స్టూడియో.. పేరుతో తాను ప్రారంభించిన ఈ ఎన్జీవోల ద్వారా పేద చిన్నారులకు ఉచిత విద్య అందించాలన్న లక్ష్యం పెట్టుకున్నారు. ఇందులో భాగంగానే గ్రామీణ ప్రాంతాల్లో, మురికి వాడల్లో.. స్కూలుకు వెళ్లలేని, చదువుకు నోచుకోని చిన్నారుల కోసం దాదాపు 800 మందికి పైగా విద్యా కేంద్రాల్ని నెలకొల్పారు. వీటి ద్వారా పిల్లలకు విద్యాబుద్ధులు నేర్పడమే కాదు.. ఆ ప్రాంతాలను బ్లాక్‌బోర్డులుగా మార్చి.. వాటిపై మ్యూరల్ ఆర్ట్ పెయింటింగ్స్ వేస్తున్నారు. మ్యాథ్స్, పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణ.. ఇలా ఎన్నో అంశాలని పెయింటింగ్స్ రూపంలో రూపొందించిన చిన్నారుల్లో ఆయా అంశాలపై అవగాహన పెంచుతున్నారు. ఇలా తన ఆర్ట్‌లో ఓవైపు చిన్నారుల భవితకు బంగారు బాటలు వేస్తూనే.. మరోవైపు మురికి వాడలు, గ్రామీణ ప్రాంతాలను పరిశుభ్రంగా మార్చేస్తున్నారు నాగి. చిన్నారుల్లో ఆయా అంశాల పై అవగాహన పెంచుతున్నారు. ఇలా తన ఆర్ట్‌లో ఓవైపు చిన్నారుల భవితకు బంగారు బాటలు వేస్తూనే.. మరోవైపు మురికి వాడలు, గ్రామీణ ప్రాంతాలను పరిశుభ్రంగా మార్చే స్తున్నారు నాగి. ఇలా తన నైపుణ్యా లను 2017లో 'రాష్ట్రపతి భవన్ మ్యూజియం'లో ప్రదర్శించారు నాగి. ఈ అవకాశం అందుకున్న తొలి ఆర్టిస్ట్‌గా ఘనత సాధించారు. టీచింగ్ నోబెల్ ఈ అవార్డుతో పాటు రూ.9 కోట్ల నగదు బహుమతీ ఆమె సొంతమైంది. 'గ్లోబల్ టీచర్ ప్రైజ్ అందుకోవడం గర్వంగా అనిపిస్తోంది. ఇది నాతో పాటు దేశానికీ దక్కిన గౌరవం. 24 ఏళ్ల క్రితం 30 మంది చిన్నారు లతో కలిసి ఈ ప్రయాణాన్ని ప్రారంభించా. ఇప్పుడు లక్షల మంది ఇందులో భాగమయ్యారు. చిన్నారులకు విద్యాబుద్ధులు నేర్పించేందుకు నేను చేసిన ప్రతి ప్రయత్నం, ప్రారంబించిన ప్రతి కార్యక్రమం మరింత ముందుకెళ్లేందుకు నాకు స్ఫూర్తినిచ్చింది.. ◻

## దైవాన్ని చేరాలంటే..

సాధకులు సదా ప్రశాంతంగా ఉండేందుకు ప్రయత్నిస్తారు. ఇతరులు ఏవైనా ఇబ్బంది కలిగించినా సహనం చూపి ఔదార్యాన్నీ, ఔన్నత్యాన్నీ చాటుకుంటారు. ముఖ్యంగా ఈర్ష్య, ద్వేషాలు మనిషినిదిగజారుస్తాయి. ఉద్వేగ స్థితిలో మనసు మాట విన్నామంటే పిల్లవాడు చెప్పిన సలహా పండితుడు పాటించినట్లుంటుంది. 18 క్షణాలు పాటు ఆలోచనారహిత స్థితని సాధిస్తే ఆత్మజ్ఞానం సిద్ధించినట్లే అన్నాడో ఆధ్యాత్మికవేత్త. అదంత సులభం కాదు మరి. అందుకెంతో సాధన అవసరం.



కోపతాపాలు శరీరంతోపాటు మనసునూ ప్రభావితం చేస్తాయి. కోపం, కామం విశ్వామిత్రుణ్ణి సైతం సాధనలో ఆటంకపరిచాయి. వందల సంవత్సరాల కఠోర తపస్సు నిరుపయోగ మైంది. బ్రహ్మ ప్రత్యక్షమై నబ్రహ్మర్షిత్వం ఇచ్చినా వశిష్ఠుడే చెప్పాలని పట్టుపట్టాడు. అంటే అక్కడ తనస్సు నిరుపయోగ మైంది. బ్రహ్మ ప్రత్యక్షమై బ్రహ్మర్షిత్వం ఇచ్చినా వశిష్ఠుడే చెప్పాలని పట్టు పట్టాడు. అంటే అక్కడ అహం అంగీకరించలేదు. తీవ్ర తపస్సు వల్ల లోకానికి ముప్పు వాటిల్లుతుందని వశిష్ఠుడు వచ్చి చెబితే అప్పుడు తపస్సు విరమించాడు. విజయ గర్వితుడయ్యాడు. తర్వాత నిజానిజాలు గ్రహించి తనకున్నా అతడే గొప్పవాడని తెలుసుకున్నారు. ఎదుటివారి సంపద, పదవి, గౌరవాలు చూస్తే ఈర్ష్య కలుగుతుంటుంది. రాజసూయ యాగంతో పాండవులకు లభించిన సంపద, గౌరవాలు చూసి అసూయ చెందిన దుర్యోధనుడు వైరానికి దిగడంతో కురుక్షేత్రసంగ్రామం సంభవించింది. వినాశనానికి దారితీసే అసూయను తృప్తితో, అశాంతి కలిగించే ద్వేషాన్ని ప్రేమతో జయించాలి. ప్రేమ శత్రువులను కూడా మిత్రులుగా మారుస్తుంది. సుఖాలకు ఆనందం, దుఃఖాలకు విచారం సాధకుడికి కూడదు. అవి ద్వితీత స్థితి వస్తేనే సాధకుడి ప్రయాణం గాడిలో పడినట్లవుతుంది. అలాగే పుట్టుకను మరణం వెంటాడుతుందనే ఆలోచన భయాన్ని కలిగిస్తుంది.

## కొవ్వును కరిగించాలా?



శొంఠి పొడి వేసి టీ కాస్తే.. ఆ రుచి భలే పసందుగా ఉంటుంది. జలుబు, దగ్గు నుంచి ఉపశమనం కూడా. ఇవే కాదు శొంఠితో మరిన్ని ప్రయోజనాలు కూడా ఉన్నాయండోయ్!

* రోజూ కాసింత శొంఠిపొడిని ఆహారంలో చేర్చుకుంటే నెలసరి సమయంలో అధిక రక్తస్రావంతో బాధపడే వాళ్లకి చక్కని ఉపశమనం దొరుకుతుంది. మొదటి మూడు రోజులు శొంఠిపొడి వేసిన అన్నం తింటే నొప్పి కూడా తగ్గుతుంది.
* కాలి పిక్కలు పట్టేయడం, కండరాల నొప్పులతో బాధపడటం వంటి సమస్యలుంటే ఇది మంచి ఔషధం.
* . కొవ్వుని కరిగించడంలో శొంఠి ముందుంటుంది. ట్రైగ్లిజరాయిడ్ సమస్యతో బాధపడేవారు. కొన్ని రోజులు శొంఠి టీ తాగితే చక్కని ఫలితం కనిపిస్తుందట.
* శరీరం లోపలి వాపులకి, కీళ్లదగ్గర పట్టేసిట్టుగా ఉన్నా ఇది మేలు చేస్తుంది. ◻

## పులుపు

ఆరోగ్య భాగ్యం

ఇదొక ఆమ్లరుచి. అధిక మొత్తంలో ఆమ్లం ఉండడం వల్ల పుల్లని రుచి వస్తుంది. దీనికి రుచి హైడ్రోజన్ అయాన్ సాంద్రత వల్ల వస్తుంది. పులుపు అనేది ఆహారాల్లో అధిక మొత్తంలో ఆమ్లం యొక్క ఫలితం నాలుక కిరువైపులా పులుపు రుచిని తెలిపే రుచి మొగ్గలుంటాయి. ఇదొక రసాయనిక లోపం. ఇది తరుచు ఆమ్లాలతో సంబంధం కల్గి ఉంటుంది. లాక్టిక్ ఆసిడ్, సిట్రిక్ ఆసిడ్ మాలిక్ ఆసిడ్, ఎసిటిక్ ఆసిడ్ వంటి ఆర్గానిక్ ఆసిడ్స్, హైడ్రోక్లోరిక్ ఆసిడ్, నైట్రిక్ ఆసిడ్, సల్ఫ్యూరిక్ ఆసిడ్ వంటి ఇన్‌ఆర్గినిక్ ఆసిడ్స్ వల్ల తెలుస్తుంది. ఇది ఆసిడ్ అనే లాటిన్ పసదం నుంచి వచ్చింది. దీని అర్థం సార్ (పులుపు)'. ఇది చాలా పోషకాలు, ఆంటి ఆక్సిడెంట్స్ అని పిలవబడే మొక్కల సమ్మేళనాల్లో సమృద్ధిగా ఉంటాయి. ఉదా: పండ్లు : గ్రీఅన్ ఆపిల్, ద్రాక్ష, స్ట్రాబెర్రీలు, చింతపండు, పచ్చిమామిడి, జామ, జసనీ ఆప్రికరాట్‌నసై, గూస్బెర్రీస్, కాన్బెర్రీస్, చీనీ, బ్లూబెర్రీస్, అరెంజెస్, నిమ్మ, పైనాపిల్, రాసెబ్బర్రీన్, టూర్ట్ చెర్రీస్. డైరీ ప్రొడక్ట్స్ : వెన్న, మీగడ, సార్‌క్రీమ్, పెరుగు, కూరగాయలు : ఊరగాయలు, టమోటాలు

**లక్షణాలు** : ఇది వేడిచేసి జఠరాగ్నిని వృద్ధి పరుస్తుంది. ఆహారానికి రుచిని కల్గిస్తుంది. ఇది శరీరానికి జ్ఞానేంద్రియల పుష్టిని, ధృఢత్వాన్ని, జీర్ణశక్తిని పెంపొందిస్తుంది. మూత్రాన్ని ఎక్కువ చేస్తుంది. గ్యాస్ బైటికి పోవడానికి, శరీరంలో కణాల పోషణకి, శరీరంలోని స్రావాల్ని, ముఖ్యంగా లాలాజలాపికప ఎక్కువ ,చేస్తుంది. జీర్ణకోశ ఎంజైమ్‌ని ఉత్పత్తి చేసి మెటజాన్ని స్టిములేట్ చేస్తుంది. లివర్ ఫంక్షన్స్‌కి, పైత్యాన్ని సిగా ఫ్లో అయ్యేలా చేస్తుంది ఇది. గుండెకి, గొంతు నోరుకి మంచిది. లాలాజలంలో ప్రధాన బఫరింగ్ ఏజెంట్ అయిన మైకార్బనేట్స్ స్రావాల్ని పెంచుతుంది ఇది. కణాల్ని దెబ్బ తినకుండా రక్షిస్తుంది. ఇది ఆసిడ్ బేస్‌ల సాంద్రతను శబ్ధతని కదిలిస్తుంది. శక్తినిస్తుంది. పిత్త ప్రవాహాన్ని ప్రోత్సహిస్తుంది. ఇది కాలేయం పని తీరుని మెరుగుపరుస్తుంది. **కారణాలు:** క్రమ తప్పకుండా బ్రష్ చేయక పోయినా దంత పరిశుభ్రత పాటించకపోయిన పుల్లని రుచివస్తుంది. డీ హైడ్రేషన్, నోరు పొడారిపోవడం, ఆసిడ్ రిఫ్లెక్స్ వల్ల జలుబు, సైనస్ ఇన్ఫెక్షన్ వంటి అంటువ్యాధులు స్మోకింగ్, ఆల్కహాల్ త్రాగడం వల్ల గర్భధారణ, బహిష్టు సమయంలో, మెనోపాజ్‌లో హార్మోన్ల మార్పుల వల్ల న్యూరాలాజికల్ డిస్ ఆర్డర్స్ ఉన్న వరాలు దెబ్బతినడం వల్ల కరోనా-19, అనారోగ్యాలు వల్ల వస్తుంది. ఒరల్ థ్రష్ గొంతు, ముక్కు వ్యాధులు, పోషకాహార లోపం, జింక్ లోపం, కేన్సర్ వ్యాధులు రేడియేషన్ వల్ల బి.పి. ఆంటి సైకోటిక్ మందుల వల్ల, ఒత్తిడి, భావోద్వేగాలు, ఆందోళన, స్ట్రెస్ వంటి మానసిక కారణాలు వల్ల, పర్యావరణ కారకాలు, హానికరమైన రసాయనాలు, టాక్సిన్స్‌కు గురికావడంవల్ల పుల్లని ఆహారాన్ని కోరుకుంటారు. లాలాజలం స్టిములెంట్ వల్ల, బైకార్బనేట్ లెవల్స్ అధికంగా ఉండడం వల్ల ముఖకండరాల ఆకృతిలో తేడా రావడాన్ని సార్ ఫేస్ అంటరు. ◻



డాక్టర్ కె.ఉమాదేవి
తిరుపతి



# విక్టరీ వెంకటేష్, నందమూరి కళ్యాణ్ రామ్, హిట్ మెషిన్ అనిల్

బ్లాక్ బస్టర్ హిట్ మెషిన్ అనిల్ రావిపూడి తన మచ్ ఎవైటెడ్ నెక్స్ట్ మూవీ అనౌన్స్‌మెంట్ తో మరోసారి అందరిలో ఆసక్తిని పెంచారు. వరుసగా తొమ్మిది బాక్సాఫీస్ విజయాలతో అదరగొట్టిన అనిల్ రావిపూడి.. ఈ సంక్రాంతికి వచ్చిన భిమన శంకరవరప్రసాద్ గారుభితో ఆల్ టైమ్ రీజినల్ ఇండస్ట్రీ హిట్ అందిస్తూ బిగ్గెస్ట్ సక్సెస్ ని నమోదు చేశారు. ఇప్పుడు ఆయన కొత్త ప్రాజెక్ట్‌లో విక్టరీ వెంకటేష్, నందమూరి కళ్యాణ్ రామ్ హీరోలుగా నటించనున్నారు. నీ2, నీ3, సంక్రాంతికి వస్తున్నం వంటి బ్లాక్‌బస్టర్ ఎంటర్‌టైనర్‌ల తర్వాత ఇది అనిల్ రావిపూడి వెంకటేష్‌తో కలిసి చేస్తున్న ఐదవ చిత్రం కావడం విశేషం. ఇటివలే లీలీబిలో అతిధి పాత్రలో అదరగొట్టారు వెంకటేష్. అలాగే సంచలనాత్మక బ్లాక్‌బస్టర్ పటాస్ తర్వాత కళ్యాణ్ రామ్‌తో ఇది అనిల్ రావిపూడి రెండవ చిత్రం. దర్శకుడు అనిల్ రావిపూడి దగ్గుబాటి, నందమూరి కుటుంబాల నుంచి వచ్చిన స్టార్స్‌ని కలిపి ఈ కొత్త చిత్రాన్ని ఒక క్లీన్, టిపికల్ అనిల్ ఎంటర్‌టైనర్‌గా అందరికీ కనెక్ట్ అయ్యే కథాంశంతో రూపొందిస్తున్నారు. ఈ సినిమా అన్ని వర్గాల ప్రేక్షకులతో కనెక్ట్ అయ్యే కంప్లీట్ ఎంటర్టైనర్ గా ఉండబోతుంది. అనిల్ రావిపూడి ట్రేడ్‌మార్క్ స్టయిల్, హ్యూమర్, ఎమోషన్స్, ఎంటర్టైమెంట్ తో సంక్రాంతికి ఫెస్టివ్ ట్రీట్‌గా నిలవనుంది. ఈ చిత్రం ప్రస్తుతం ప్రీప్రొడక్షన్ దశలో ఉంది, ప్రాజెక్ట్ చుట్టూ ఉన్న భారీ అంచనాలను తగ్గట్టుగా దర్శకుడు స్క్రిప్ట్‌ను జాగ్రత్తగా మెరుగుపరుస్తున్నాడు. సాంకేతిక బృందం గురించి వివరాలు, ఇతర నటీనటుల వివరాలు త్వరలో తెలియజేస్తారు.

# సంచలనం సృష్టిస్తోన్న 'ఉస్తాద్ భగత్ సింగ్' కొత్త పోస్టర్.. త్వరలోనే ప్రత్యేక గ్లింప్స్ తో అభిమానులకు విందు



పవర్‌స్టార్ పవన్ కళ్యాణ్ కథానాయకుడిగా కల్ట్ కెప్టెన్ హారీశ్ శంకర్ దర్శకత్వంలో రూపొందుతోన్న 'ఉస్తాద్ భగత్ సింగ్' చిత్రంపై అంచనాలు భారీస్థాయిలో ఉన్నాయి. ఇప్పుడు ఆ అంచనాలను మరో స్థాయికి తీసుకెళ్ళేలా కొత్త పోస్టర్ విడుదలైంది. పవన్ కళ్యాణ్ హ్యాట్ ధరించి స్టైలిష్ గా కనిపిస్తున్న పోస్టర్, సోషల్ మీడియాలో సంచలనం సృష్టిస్తోంది. విడుదలైన తక్షణమే పోస్టర్ వైరల్‌గా మారింది. అభిమానులు, సినీ ప్రియులు పవన్ కళ్యాణ్ అద్భుతమైన లుక్ కి ఫిదా అవుతున్నారు. ఈ భారీ స్పందన మరోసారి ఈ చిత్రంపై ఉన్న అపారమైన క్రేజ్‌ను నిరూపించింది. ప్రారంభం నుంచే 'ఉస్తాద్ భగత్ సింగ్' నుంచి విడుదలైన ప్రతి కంటెంట్‌కు అద్భుతమైన స్పందన లభిస్తోంది. ప్రచార చిత్రాలు సంచలనంగా మారి, అన్ని సామాజిక మాధ్యమాల్లో ట్రెండ్ అవుతూ భారీ బజ్ సృష్టించాయి.

# 'విష్ణు విన్యాసం' ఫ్యామిలీ అంతా హాయిగా నవ్వుకోవచ్చు: శ్రీ విష్ణు

కింగ్ ఆఫ్ ఎంటర్‌టైన్‌మెంట్ శ్రీ విష్ణు హిలేరియస్ జాయ్‌రైడ్ 'విష్ణు విన్యాసం'తో అలరించ బోతున్నారు. యదునాథ్ మారుతీ రావు దర్శకత్వంలో, శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర సినిమాస్ బ్యానర్‌పై సుమంత్ నాయుడు జి నిర్మించిన ఈ చిత్రంలో శ్రీ విష్ణు సరసన నయన్ సారిక హీరోయిన్ గా నటిస్తోంది.



**మీరు గ్రహాలని, జాతకాలని నమ్ముతారా?**

అన్ని ఫాలో అవ్వను, కానీ మనం చిన్నప్పటి నుంచి అందరితోపాటు అలవాటు చేసుకున్న కొన్నిటిని ఫాలో అవుతాను. పర్సనల్ గా నాకైతే ఫలానా టైము ఫలానా నెంబర్లు అనే నమ్మకాలు లేవు.

**విష్ణు విన్యాసం ప్రాజెక్టు ఎలా మొదలైంది?**

డైరెక్టర్ మారుతి కథ చెప్పారు. నాకు చాలా నచ్చింది. అందరూ రిలేట్ అయ్యే కథ, చాలా మంచి క్యారెక్టర్.

**ఇందులో హీరోయిన్ క్యారెక్టర్ చాలా డామినేటింగ్ గా ఉంది కదా?**

ఆ క్యారెక్టరైజేషన్ ని ప్రేక్షకులు చాలా బాగా ఎంజాయ్ చేస్తారు.నయన్ సారిక రెండు మూడు పేజీలు సీన్ కూడా సింగిల్ టేక్ లో చేసింది. తన పెర్ఫార్మన్స్ ఈ సినిమాలో చాలా ప్రత్యేకంగా ఉంటుంది. ఫస్ట్ హాఫ్ యూత్ కి సెకండ్ హాఫ్ యూత్‌తో పాటు ఫ్యామిలీ కూడా కనెక్ట్ అవుతుంది.

**ఇందులో మీ క్యారెక్టర్ ఎలాంటి ఎక్సైట్మెంట్ ని క్రియేట్ చేసింది?**

ఇలాంటి క్యారెక్టర్ చేయడం నాకు కొత్త. ఈ క్యారెక్టర్ కి కొన్ని రూల్స్ ఉంటాయి. చాలా నమ్మకాలుని ఫాలో అవుతుంటాడు. చాలా ఇంట్రెస్టింగ్‌గా ఉంటుంది డైరెక్టర్ మారుతి సినిమాని చాలా బాగా హ్యాండిల్ చేశాడు. చాలా క్లారిటీ ఉన్న డైరెక్టర్.

**మ్యూజిక్ గురించి?**

రథన్ చాలా మంచి మ్యూజిక్ ఇచ్చారు. అన్ని కూడా కథ నుంచి వచ్చిన పాటలే. నాలుగు పాటల్లో కూడా మంచి ఫన్ ఉంటుంది.మేము షూటింగ్ కి వెళ్ళకముందే పాటలన్నీ చేయించుకున్నాం. మీ మార్క్ డైలాగ్స్ ఇందులో ఉంటాయాఅన్నీ ఉంటాయి. కథ, క్యారెక్టర్ చాలా ఇంట్రెస్టింగ్‌గా సరదాగా అనిపిస్తాయి.

**నిర్మాతల సపోర్టు గురించి ?**

సుబ్రమణ్యం గారు, సుమంత్ గారు 100 సపోర్ట్ చేశారు. సినిమా విషయంలో వాళ్ళు చాలా హ్యాపీగా ఉన్నారు. మాకు చాలా ఫ్రీడమ్ ఇచ్చారు. మేము అనుకున్న బడ్జెట్లో ఒక పది, పదిహేను శాతం తక్కువ లోనే పూర్తి చేశాం.

# 'ఓ మాట అనుకుందామా!' ఫస్ట్ లుక్ పోస్టర్,



మాస్టర్ కనిష్క మహాబలాహ సమర్పణలో శ్రీ శుభకర క్రియేషన్స్ బ్యానర్‌పై రూపుదిద్దుకుంటోన్న లవ్ అండ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ చిత్రం'ఓ మాట అనుకుందామా!. సుహాసిని , వినోద్ కుమార్, ఇంద్రజ కీ రోల్ ప్లే చేస్తున్నారు. శ్రీనివాస్ అనంతనేని, మోనికా మిశ్రా హీరోహీరోయిన్లు కాగా, శుభలేఖ సుధాకర్, కార్తికేయ దేవ్, అజీజ్ ఖాన్, అన్నపూర్ణమ్మ మిగతా పాత్రలు పోషిస్తున్నారు. భీమ్‌జీ కథ, దర్శకత్వం వహిస్తోన్న ఈ చిత్రానికి పెంటి నాగరాజు, పెంటి నీరజ్ సందీప్ నిర్మాతలు. తాజాగా ఈ చిత్ర ఫస్ట్ లుక్ పోస్టర్, టైటిల్ లుక్ గ్లింప్స్‌ని సుహాసిని మణిరత్నం, వినోద్ కుమార్ చేతుల మీదుగా మేకర్స్ విడుదల చేశారు. ఈ సందర్భగా దర్శకుడు భీమ్‌జీ మాట్లాడుతూ.. ముందుగా ఫస్ట్ లుక్ పోస్టర్, గ్లింప్స్ విడుదల చేసిన సీనియర్ నటీనటులు సుహాసిని మేడమ్‌కు, వినోద్ కుమార్ సార్‌కు ధన్యవాదాలు.

## తెర

# 'పెద్ది' సెకండ్ సింగిల్ 'రై రై రా రా' మార్చి 2న రిలీజ్



మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ ప్రతిష్టాత్మక పాన్ ఇండియా ప్రాజెక్ట్ 'పెద్ది' సినిమా వేసవిలో గ్రాండ్‌గా విడుదల కానున్న నేపథ్యంలో బజ్ నెక్స్ట్ లెవల్‌కి చేసుకుంది. బుచ్చి బాబు సానా దర్శకత్వం వహించిన ఈ చిత్రం ఏప్రిల్ 30న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదలకు సిద్ధమవుతోంది. ఇది భారీ హాలిడే సీజన్ షోడౌన్‌కు వేదికగా నిలుస్తోంది. వృద్ధి సినిమాస్ బ్యానర్ పై వెంకట సతీష్ కిలారు నిర్మించిన పెద్దిలో జాన్వీ కపూర్ కథానాయికగా నటించింది. ఈ సినిమా ప్రమోషన్స్ లో ఇప్పటికే సంచలనం సృష్టించింది. ఆస్కార్ అవార్డు గ్రహీత సంగీత దర్శకుడు ఎ.ఆర్. రెహమాన్ స్వరపరిచిన ఫస్ట్ షాట్స్ గ్లింప్స్, బ్లాక్ బస్టర్ ఎక్స్‌యిట్మెంట్ ని మరింతగ్ధ్యా పెంచుతూ మార్చి 2న రెండవ సింగిల్ 'రై రై రా రా' విడుదలతో బజ్ నెక్స్ట్‌కి వెళ్ళబోతోంది. AR రెహమాన్ పవర్ ఫుల్ సంగీతం ఇప్పటికే సంచలనం సృష్టించింది. పెద్ది ఈ సంవత్సరం అత్యంత ఎదురుచూస్తున్న మాస్ స్పెషాలిటీలలో ఒకటిగా రాబోతోంది.

# నాని 'ది ప్యారడైజ్' ఆయా షేర్ సాంగ్



నేచురల్ స్టార్ నాని మోస్ట్ ఎవైటెడ్ ప్రాజెక్ట్ ది పారడైస్ ఫస్ట్ సింగిల్ ఆయా షేర్ వరల్డ్ వైడ్ సంచలనం సృష్టించింది. శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో, ఎస్ఎల్‌వీ సినిమాస్ బ్యానర్‌పై సుధాకర్ చెరుకూరి నిర్మిస్తున్న ఈ చిత్రానికి రాక్‌స్టార్ అనిరుధ్ రవిచందర్ సంగీతం అందించారు. విడుదలైన కొద్దిసేపటికే ఆయా షేర్ ప్రపంచవ్యాప్తంగా ట్రెండ్ అవుతూ భారీ రెస్పాన్స్ అందుకుంది. ఈ పాట యూట్యూబ్ గ్లోబల్ చార్ట్స్‌లో 9 దేశాల్లో ట్రెండింగ్‌లో నిలిచింది. భారత్, యూఏఈలో నంబర్ 1 స్థానాన్ని దక్కించుకోగా, యూకే, ఆస్ట్రేలియా, సింగపూర్, కెనడా, సౌదీ అరేబియా, అమెరికా, న్యూజిలాండ్ వంటి దేశాల్లో కూడా అద్భుతమైన ర్యాంకులు సాధించింది. ఒక తెలుగు పాటకు ఈ స్థాయి అంతర్జాతీయ ఆదరణ రావడం విశేషం. ఈ సాంగ్ లో రా ఎనర్జీ, నాని స్క్రీన్ ప్రెజెన్స్ అదిరిపోయింది. ఆయన చేసిన ఐకానిక్ హుక్ స్టెప్ ప్రేక్షకులను అద్భుతంగా ఆకట్టుకుంది. ఫ్లోర్ మూవ్ ఇప్పుడు ఇన్‌స్టాగ్రామ్ రీల్స్, యూట్యూబ్ షార్ట్‌లలో ట్రెండ్ అవుతూ ప్రపంచవ్యాప్తంగా అభిమానులను అలరిస్తోంది.


పాకిస్థాన్ ఓడితే కివీస్‌కు సెమీస్ అవకాశం

# కివీస్‌పై ఇంగ్లండ్ విజయం

**కొలంబో:** టీ20 ప్రపంచకప్ 2026లో ఇప్పటికే సెమీస్‌కు దూసుకెళ్లిన ఇంగ్లాండ్ మరో విజయం సాధించింది. బౌలర్లు ఆధిపత్యం ప్రదర్శించిన ఈ మ్యాచ్‌లో న్యూజిలాండ్‌తో జరిగిన చివరి సూపర్8 పోరులో 4 వికెట్ల తేడాతో విజయం సాధించింది. ఇంగ్లాండ్ ఆడిన మూడు మ్యాచ్‌ల్లోనూ గెలుపొంది సూపర్8 గ్రూప్-2లో టాప్ పొజిషన్ పొందింది.

తొలుత బ్యాటింగ్ చేసిన న్యూజిలాండ్ 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 159 పరుగులు చేసింది. కివీస్ జట్టులో గ్లేన్ ఫిలిప్స్(39), టిమ్ సీఫెర్ట్(35) రాణించారు. అదిల్ రషీద్, విల్ జాక్స్, రేహాన్ అహ్మద్ రెండేసి వికెట్లు తీసి న్యూజిలాండ్‌ను కట్టడిచేశారు. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన ఇంగ్లాండ్ 19.3 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని పూర్తి చేసింది. టామ్ బాటన్ (33), విల్ జాక్స్ (32), సామ్‌కరన్ (24), హ్యారీ బ్రూక్ (26), బేతెల్ (21) కీలక ఇన్నింగ్స్ ఆడారు. రచిన్ రవీంద్ర మూడు వికెట్లు తీశాడు. న్యూజిలాండ్ ఓటమితో పాకిస్థాన్‌కు సెమీస్ ఆశలు నిలిచాయి. చివరి మ్యాచ్‌లో పాక్ భారీ విజయం సాధిస్తే సెమీస్ చేరే ఛాన్స్ ఉంటుంది.

# రెండో వన్డేలోనూ అమ్మాయిలకు ఓటమి



**హోబర్ట్:** ఆస్ట్రేలియా గడ్డపై టీ20 సిరీస్‌ను నెగ్గిన భారత మహిళా జట్టుకు వన్డే సిరీస్‌లో షాక్ ఎదురైంది. వరుసగా రెండో మ్యాచ్‌లోనూ ఓడి మూడు వన్డేల సిరీస్‌ను కోల్పోయింది. హోబర్ట్ వేదికగా జరిగిన మ్యాచ్‌లో భారత్‌పై 5 వికెట్ల తేడాతో ఆసీస్ గెలుపొందింది. భారత్ నిర్దేశించిన 252 పరుగుల లక్ష్యాన్ని 36.1 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి అందుకుంది. ఆసీస్ బ్యాటర్ జార్జియా వోల్ (82 బంతుల్లో 13 ఫోర్లు, ఒక సిక్స్) సెంచరీతో ఆసీస్ విజయంలో కీ రోల్ పోషించింది. ఓపెనర్ అలీస్సా హీలీ సింగిల్ డిజిట్‌కే అవుటైనా.. మరో ఓపెనర్‌ఫోయిబ్ లిట్చ్‌ఫీల్డ్ (62 బంతుల్లో 11 ఫోర్లు, ఒక సిక్స్‌తో 80 రన్స్) జతగా రెండో వికెట్‌కు 120 రన్స్ జోడించిన వోల్... మూడో వికెట్‌కు బెత్ మూనీ(36)తో కలిసి 82 రన్స్ భాగస్వామ్యం నడిపింది. సెంచరీ చేసి అవుటైనా మిగతా పనిని గ్రాడ్‌నర్(19) పూర్తి చేశాడు. భారత బౌలర్లలో కాష్వీ గౌతమ్ 2, దీప్తి శర్మ 2, క్రాంతి గౌడ్ ఒక వికెట్ తీశారు.

అంతకుముందు టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న భారత్ విమెన్స్ నిర్ణీత 50 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 251 రన్స్ చేసింది. ఓపెనర్ ప్రతీకా రావల్ (52), కెప్టెన్ హర్మన్ ప్రీత్ కౌర్ (54) హాఫ్ సెంచరీలు సాధించారు. స్మృతి మంధాన (31), రిచా ఘోష్ (22), కాష్వీ గౌతమ్ (25), క్రాంతి(19) ఫర్వాలేదనిపించారు. ఆసీస్ బౌలర్లలో ఆష్లే గార్డెనర్, అన్నాబెల్. అలానా కింగ్ తలా రెండేసి వికెట్లు పడగట్టారు. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా జార్జియా వోల్ నిలిచింది. నామమాత్రమైన మూడో వన్డే మార్చి1న హోబర్ట్ వేదికగా జరగనుంది.

# విండీస్‌ను దాటితేనే!


ఆట

## తక్కువగా అంచనా వేయొద్దు: సన్నీ

కరేబియన్లను తక్కువగా అంచనా వేయొద్దని సూర్య సేనను లిటిల్ మాస్టర్ సునీల్ గవాస్కర్ హెచ్చరించాడు. విండీస్‌తో సవాల్ భిన్నమైందని పేర్కొన్నాడు. విండీస్ బ్యాట్స్‌మెన్ మంచి ఫామ్‌లో ఉన్నారు... బౌలర్లూ రిథమ్‌తో బౌలింగ్ చేస్తున్నారు. ఏదైనా పొరపాట్లు చేస్తే శిక్షించేందుకు సిద్ధంగా ఉంటారని వార్నింగ్ ఇచ్చాడు. విండీస్ ను కట్టడి చేయాలంటే టీమిండియాకు సరైన ప్లాన్ అవసరమని, ముఖ్యంగా ఆ జట్టు బ్యాటింగ్‌పై దృష్టి పెట్టాలని సూచించాడు.

## వరుణ్‌ను ఆపడం విండీస్‌కు కష్టం: ఇర్ఫాన్

కోల్‌కతాలో టాప్ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తిని ఆపడం విండీస్‌కు చాలా కష్టమని మాజీ ప్లేయర్ ఇర్ఫాన్ పఠాన్ వ్యాఖ్యానించాడు. ఈడెన్ గార్డెన్స్‌లో వరుణ్ వికెట్ల పంట పండిస్తాడని జోస్యం చెప్పాడు. ఈడెన్ పిచ్ వరుణ్‌కు బాగా అలవాటు... ఒక్కసారి లెంగ్త్‌ను అడ్జస్ట్ చేసుకుంటే చాలు. స్టంప్స్‌కు కాస్త దగ్గరగా బంతులేస్తే అతడిని ఆపడం ఎవరి వల్లా కాదు. ఇక ఆరంభంలోనే వికెట్ తీశాడంటే.. అత్యంత ప్రమాదకరంగా మారిపోతాడని ఇర్ఫాన్ పఠాన్ విశ్లేషించాడు.

## ఇదే రిథమ్ కొనసాగించాలి: సచిన్

జింబాబ్వేపై టీమిండియా ప్రదర్శనకు బ్యాటింగ్ మాస్ట్రో సచిన్ తెండూల్కర్ కితాబిచ్చాడు. సూర్యసేన ఇదే రిథమ్‌ను విండీస్‌పై కొనసాగించాలన్నారు. కచ్చితంగా నెగ్గాల్సిన మ్యాచ్‌లో టీమ్‌ఇండియా పాజిటివ్ గేమ్ ఆడాలని సూచించాడు. అభిషేక్ కూడా పరుగుల గాడిలో పడడం శుభసూచకమన్నారు. విండీస్ బ్యాటింగ్‌ను భారత బౌలర్లు కట్టడి చేయగలిగితే ఎదురుండదని పేర్కొన్నాడు. బుమ్రా కీలకమవుతాడని, సౌతాఫ్రికా తరహాలో విండీస్‌ను కట్టడిచేయాలన్నారు.

**కోల్‌కతా:** టీ20 ప్రపంచకప్‌లో సూపర్8 మ్యాచ్‌లు ఉత్కంఠ రేపుతున్నాయి. నాలుగు సెమీస్ బెర్త్‌ల్లో రెండుస్థానాలు ఖరారయ్యాయి. ఇంగ్లాండ్, సౌతాఫ్రికా సెమీస్ స్థానాలు పక్కా చేసుకున్నాయి. ఇంకా మిగిలినవి రెండు బెర్త్‌లు. అవి ఏ జట్టను వరిస్తాయన్న ఆసక్తి నెలకొంది. ముఖ్యంగా అతిథ్య టీమిండియా సెమీస్ చేరుతుందా అన్నది హాట్ టాపిక్‌గా మారింది.

### సెమీస్‌లో సఫారీలు

సూపర్8 గ్రూప్-1లో భారత్‌తో పాటు సౌతాఫ్రికా, వెస్టిండీస్, జింబాబ్వే జట్లు ఉన్నాయి. సౌతాఫ్రికా ఆడిన రెండు మ్యాచ్‌ల్లోనూ గెలుపొంది నాలుగు పాయింట్లతో టాప్ ప్లేస్‌లో ఉంది. నెట్ రన్‌రేట్(2.89) కూడా మెరుగ్గా ఉండడంతో సెమీస్ బెర్త్‌కు ఢోకా లేదు. జింబాబ్వేతో తలపడాల్సి ఉంది. ఈ మ్యాచ్‌లో జింబాబ్వే ఓడినా, గెలిచినా పెద్దగా సౌతాఫ్రికాకు నష్టం ఉండదు. ఇప్పటికే రెండు మ్యాచ్‌లు ఓడి జింబాబ్వే సెమీస్‌కు దూరమైంది.

### సెకండ్ బెర్త్ ఫైట్

ఇక రెండో బెర్త్ కోసం భారత్,వెస్టిండీస్ మధ్య ఆసక్తికర పోరు నెలకొంది. ఇరు జట్లు ఆదివారం కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్ వేదికగా తలపడతాయి. వెస్టిండీస్, భారత్ ఒక మ్యాచ్ నెగ్గి మరో మ్యాచ్‌లో ఓడి రెండు పాయింట్లతో సమవుజ్జీగా ఉన్నాయి. అయితే నెట్ రన్‌రేట్ పరంగా టీమిండియా(-0.100)కంటే వెస్టిండీస్ (1.791)తో పైచేయిగా ఉంది. దీంతో ఈ మ్యాచ్ సూర్యకుమార్ సేనకు డూ ఆర్ డైగా మారింది. జింబాబ్వేపై గెలిచి నిలిచిన మెన్ ఇన్ బ్లూ.. కరేబియన్లపై గెలిస్తే రెండో సెమీస్ బెర్త్ దక్కుతుంది. లేదంటే నిష్క్రమణే.

ఒకవేళ మ్యాచ్‌కు అకాల వర్షం అడ్డంకిగా నిలిస్తే టిమిండియా సెమీస్ ఆశలు గల్లంతవుతాయి. మెరుగైన నెట్ రన్‌రేట్‌తో విండీస్ సెమీస్‌లోకి దూసుకెళ్తుంది. అయితే భారత అభిమానులు దిగులు చెందాల్సిన వాతావరణం కోల్‌కతాలో లేదు. ఎలాంటి వర్ష సూచన లేదని ఐఎండీ తెలిపింది. ఉష్ణోగ్రత 23 డిగ్రీల మధ్య ఉండే అవకాశం ఉంది.

గ్రూప్ స్టేజ్ నుంచి అజేయంగా సూపర్8లో ప్రవేశించిన టీమిండియా.. తొలి మ్యాచ్‌లోనే సఫారీల చేతిలో చిత్తు చిత్తుగా ఓడి విమర్శల పాలైంది. అయితే జింబాబ్వేతో జరిగిన రెండో మ్యాచ్‌లో సూర్యసేన గెలిచి నిలిచారు. జింబాబ్వేపై విజయంతో టీమిండియా మంచి జోష్ మీదుంది. ఇదే జోష్‌ను విండీస్ మ్యాచ్‌లోనూ కొనసాగిస్తే భారత్‌కు సెమీస్ బెర్త్ ఖాయం.

# రింకూ సింగ్ కుటుంబంలో విషాదం

**న్యూఢిల్లీ:** టీమ్‌ఇండియా క్రికెటర్ రింకుసింగ్ కుటుంబంలో విషాదం నెలకొంది. అతని తండ్రి ఖాన్‌చంద్ సింగ్ శుక్రవారం కన్నుమూశారు. కొంతకాలంగా లివర్ క్యాన్సర్‌తో బాధ పడుతన్న ఖాన్‌చంద్‌ను నోయిడాలోని ఓ ఆసుపత్రిలో చేర్చి చికిత్స అందిస్తున్నారు. పరిస్థితి విషమించడంతో తుది శ్వాస విడిచారు. రింకు సింగ్ క్రికెటర్‌గా ఎదగడంలో ఆయన కీలకమైన పాత్ర పోషించారు. ఉత్తరప్రదేశ్‌లోని అలీఘడ్‌లో ఎల్‌పీజీ గ్యాస్ డెలివరీ విభాగంలో పనిచేసేవారు. తండ్రి మరణంతో రింకూ విషాదంలో మునిగారు. అతనికి టీమిండియా ఆటగాళ్లు ధైర్యం చెప్పారు. ఖాన్ చంద్ మృతిపట్ల పలువురు మాజీ క్రికెటర్లు సంతాపం తెలిపారు.

# జర్మన్ ఓపెన్‌లో ముగిసిన భారత్ షట్లర్ల పోరు

**బెర్లిన్:** జర్మన్ ఓపెన్ వరల్డ్ టూర్ సూపర్-300 బ్యాడ్మింటన్ టోర్నీలో భారత షట్లర్ల పోరు ముగిసింది. పురుషుల సింగిల్స్ ప్రిక్వార్టర్ ఫైనల్లో కిడాంబి శ్రీకాంత్ 14-21, 9-21తో లిన్ చున్(చైనీస్ తైపీ) చేతిలో పరాజయం పొందాడు. తొలి గేమ్‌లో 9-2తో ఆధిక్యంలో ఉన్నప్పటికీ దానిని సద్వినియోగం చేసుకోలేకపోయాడు. రెండో గేమ్‌లో మాత్రం ఆరంభం నుంచే చైనీస్ తైపీ ప్లేయర్ ఆధిపత్యం చలాయించాడు. మహిళల సింగిల్స్‌లో భారత ప్లేయర్లు ఆకర్షి కశ్యప్, మాళవిక, తస్నిమ్, రక్షి తశ్రీ, తన్వీ శర్మ, ఇషారాణి తొలి రౌండ్‌లోనే వెనుదిరిగారు.

# రెజ్లర్ సుజీత్ కల్కాల్‌కు స్వర్ణం

**టిరానా:** అల్బేనియాలో జరిగిన వరల్డ్ ర్యాంకింగ్ సిరీస్ రెజ్లింగ్ టోర్నమెంట్‌లో భారత రెజ్లర్ సుజీత్ కల్కాల్... పసిడి పతకం సాధించాడు. పురుషుల ఫ్రీస్టయిల్ 65 కేజీల విభాగంలో సుజీత్ విజేతగా నిలిచాడు. ఫైనల్లో సుజీత్ టెక్నికల్ సుపీరియారిటీపద్ధతిలో అజర్‌బైజాన్ రెజ్లర్ రషీద్ బాబాజాదెను చిత్తుగా ఓడించాడు. బౌట్ మొదలైన 77 సెకన్లకే సుజీత్ 10-0తో ఆధిక్యంలోకి వెళ్లి స్వర్ణాన్ని ఖాయం చేసుకున్నాడు. సెమీస్‌లో 11-0తో జోసెఫ్ క్రిస్టోఫర్ (అమెరికా) పై, క్వార్టర్ ఫైనల్లో 10-0తో నికా జకాష్విలి (జార్జియా)పై నెగ్గాడు.

# జమ్మూ కశ్మీర్‌కు భారీ ఆధిక్యం



**హుబ్లీ:** తొలిసారి రంజీ ఫైనల్ చేరిన జమ్మూ కశ్మీర్ అదే జోరు కొనసాగిస్తోంది. కర్ణాటకతో జరుగుతున్న ఫైనల్లో భారీ ఆధిక్యం సాధించింది. ఫైనల్‌కు చేరుకున్న తొలిసారే ప్రతిష్టాత్మక రంజీ ట్రోఫీ అందుకునే దిశగా కొనసాగుతోంది.

కర్ణాటక తొలి ఇన్నింగ్స్‌ను 293 పరుగులకు తెరదించిన జమ్మూకశ్మీర్..నాలుగో రోజు ఆటముగిసే సమయానికి 4 వికెట్లు కోల్పోయి 186 పరుగులు చేసింది. ఓపెనర్ యావర్ హసన్, తొలి ఇన్నింగ్స్ సెంచరీ హీరో శుభమ్ పండిర్(4) నిరాశపరిచినా...మరో ఓపెనర్ కమ్రాన్ ఇక్బాల్ సూపర్ బ్యాటింగ్‌తో ఆదుకున్నాడు. మిగతా వారిలో అబ్దుల్ సమద్ 32 రన్స్ చేశాడు. నాలుగో రోజు ఆటముగిసేసరికి కమ్రాన్ ఇక్బాల్ (94), సాహిల్ లోత్రా(16) క్రీజ్‌లో ఉన్నారు. కర్ణాటక బౌలర్లలో ప్రిసిద్ధ్ కృష్ణ రెండు వికెట్లు పడగొట్టాడు. తొలి ఇన్నింగ్స్ ఆధిక్యం 291 రన్స్ కలుపుకుని జమ్మూ కశ్మీర్ మొత్తం లీడ్ 477 పరుగులకు చేరుకుంది. మరో రోజు ఆట మాత్రమే మిగిలిఉండడంతో ఛాంపియన్ కానుంది.

అంతకుముందు ఓవర్ నైట్ స్కోరు 220/5తో 5వ రోజు ఆట కొనసాగించిన కర్ణాటక తొలి ఇనింగ్స్‌లో 293 రన్స్‌కు ఆలౌటైంది. 73 పరుగులే జోడించి మిగతా 5 వికెట్లు కోల్పోయింది. మయాంక్ అగర్వాల్ 160 రన్స్‌కు అవుట్ కాగా, ఆ తర్వాత వేగంగా వికెట్లు కోల్పోయింది. కృతిక్ కృష్ణ 36 రన్స్‌తో రాణించాడు. జమ్మూకశ్మీర్ బౌలర్లలో అఖిబ్ నబీదార్ 5 వికెట్లతో మెరుగైన ప్రదర్శన చేశాడు. సునీల్ కుమార్, యుధ్వీర్‌సింగ్ చరక్ తలో 2 వికెట్లు పడగొట్టారు.



# మూడోత్రైమాసికంలో భారత్ జిడిపి వృద్ధిరేటు 7.8%

వాణిజ్యం

**న్యూఢిల్లీ ఫిబ్రవరి 27:** భారత్ ఆర్థికవృద్ధి అక్టోబరు డిసెంబరు మధ్యకాలంలో 7.8శాతంగా ఉందని కేంద్రం ప్రకటించింది. ఆర్థిక నిపుణుల అంచనాలనుసైతం జిడిపి వృద్ధి బ్రేక్‌చేసింది. నిపుణుల అంచనాలు 7.6శాతం మాత్రమే ఉన్నాయి. వివిధ దేశాలమధ్య నెలకొన్న వాణిజ్య ఆంక్షలు ఉన్నప్పటికీ భౌగోళిక ఉద్రిక్తతలు కొనసాగుతున్నా భారత్ ఆర్థికవృద్ధి కొనసాగుతోందని చెపుతున్నారు. ప్రభుత్వం జిడిపి బేస్ ఇయర్‌ను 2011-12 నుంచి 2022-23కు మార్చేసింది. ఆర్థికవ్యవస్థపరిధిలనే ఉత్పత్తిరంగ డిమాండ్‌ల శ్రేణి మారుతుండటంతో బేస్ ఇయర్‌ను కూడా మార్చింది. సవరించిన మందస్తు అంచనాలప్రకారం 2026 ఆర్థికసంవత్సరంలో జిడిపి వృద్ధి 7.6శాతంగా ఉంటుంది. అంతకుముందు 7.4శాతంగా మాత్రమే ఉంది. ఆర్థికసర్వేలో భారత్ ఆర్థికవృద్ధి 2027లో పైపైకి వెళుతుందని 7 నుంచి 7.4శాతంగా ఉంటుందని వెల్లడించింది. పాత సిరీస్‌లో 6.8 నుంచి 7.2శాతంగా మాత్రమే ఉందని ప్రధాన ఆర్థికసలహాదారు వి అనంతనాగేశ్వరన్ మీడియాకు తెలిపారు. రెండో త్రైమాసికంలో ఆర్థికవృద్ధి 8.2శాతంగా ఉంది. అమెరికా ట్యారిఫ్‌లు 50శాతం సుంకాలు విధించినా ఆర్థికవృద్ధి పెరిగిందని భారత్ చెపుతోంది. 2026-27కల్లా భారత్ జిడిపి నాలుగు లక్షలకోట్ల డాలర్ల మార్కును దాటుతుందని అనంతనాగేశ్వరన్ తెలిపారు. అలాగే ద్రవ్యోల్బణం దిగువస్థాయిలోనే ఉంది. నామినల్ జిడిపి వృద్ధి డిసెంబరు త్రైమాసికంలో 8.9శాతంగా ఉంది.

# సెబీ పేరిట మార్కెట్‌లో డీప్‌ఫేక్ నోటీసులు!

**ముంబయి, ఫిబ్రవరి 27:** మార్కెట్లలో పెట్టుబడులు పెట్టే ఇన్వెస్టర్లను క్యాపిటల్ మార్కెట్స్ రెగ్యులేటర్ సెబీ అప్రమత్తం చేసింది. నకిలీ సెక్యూరిటీస్ ట్రాన్సాక్షన్ ట్యాక్స్ (ఎస్టీటీ) నోటీసులు, గ్యారంటీ లాభాల పేరుతో మోసపూరిత అకౌంట్ హ్యాండ్లింగ్ సేవల మోసాలు పెరిగిపోతున్నాయని హెచ్చరించింది. కొంతమంది మోసగాళ్లు సెబీ పేరు, లోగో, సీల్‌తో నకిలీ లెటర్‌హెడ్‌లు సృష్టించి, ఎస్టీటీ బకాయిలు చెల్లించాలంటూ ఇన్వెస్టర్లకు ఫేక్ నోటీసులు పంపుతున్నట్లు సెబీ గుర్తించింది. 2004 ఫైనాన్స్ చట్టం ప్రకారం ఎస్టీటీని ప్రతి లావాదేవీ సమయంలో బ్రోకర్లే ఆటోమేటిక్‌గా వసూలు చేస్తారని, తాము ఎలాంటి డిమాండ్ నోటీసులు జారీ చేయమని సెబీ స్పష్టం చేసింది. సెబీ అధికారులుగా నటిస్తూ ఈ మోసాలకు పాల్పడుతున్నారని తెలిపింది. ఎలాంటి నష్టం లేకుండా గ్యారంటీగా లాభాలు అందిస్తామని చెబుతూ పీఎంఎస్ సర్వీస్ ప్రొవైడర్లు లేదా ఫండ్ మేనేజర్లుగా చెప్పుకునే వారి పట్ల కూడా జాగ్రత్తగా ఉండాలని సెబీ సూచించింది. ఇతర ఇన్వెస్టర్ల ఖాతాలలో తాము భారీ లాభాలు సంపాదించి పెట్టామని నమ్మించి, పెట్టుబడిదారుల డీమ్యాట్ లేదా ట్రేడింగ్ ఖాతాలను తమ చేతుల్లోకి తీసుకుని మోసం చేస్తున్నారని వివరించింది. సెబీ నుంచి వచ్చే అధికారిక ఈమెయిల్స్ అన్నీసెబిడాట్‌జివోవిడాట్‌ఇన్ డొమైన్‌తోనే ముగుస్తాయని, ఇన్వెస్టర్లు గమనించాలని సూచించింది. ఏదైనా ఉత్తర్వులకు సంబంధించిన ఆన్‌లైన్ చెల్లింపులు చేయాల్సి వస్తే, సెబీ అధికారిక పేమెంట్ గేట్‌వే ద్వారా మాత్రమే చేయాలని స్పష్టం చేసింది. మధ్యవర్తుల ప్రామాణికతను నిర్ధారించుకునేందుకు ఇటీవల సెబీ చెక్ అనే కొత్త విధానాన్ని కూడా అందుబాటులోకి తెచ్చింది. దీని ద్వారా యూపీఐ ఐడీ లేదా బ్యాంకు ఖాతా వివరాలు ఎంటర్ చేసి, సదరు మధ్యవర్తి సెబీ రిజిస్టర్డ్ అవునో కాదో తెలుసుకోవచ్చు. ఇన్వెస్టర్లు ఎల్లప్పుడూ తమ గుర్తింపు పొందిన మధ్యవర్తులతోనే లావాదేవీలు జరపాలని సెబీ స్పష్టం చేసింది.

# లాకర్ ఛార్జీలు పెంచిన హెచ్‌డిఎఫ్‌సి

**ముంబయి, ఫిబ్రవరి 27:** బ్యాంకుల్లో దొంగతనాలు పెరుగుతున్న నేపథ్యంలో హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ కీలక నిర్ణయం తీసుకుంది. తమ బ్యాంకుల్లో లాకర్ యాక్సెస్ రూల్స్ కఠినతరం చేసినట్లు తెలిపింది. యాక్సెస్ మంజూరు చేసే ముందే అన్ని లాకర్ హోల్డర్లకు ఆధార్ బయోమెట్రిక్ ఆథెంటికేషన్ తప్పనిసరి చేసినట్లు తెలిపింది. అలాగే ప్రతి లాకర్ సరిగ్గా సురక్షితంగా ఉందని నిర్ధారించుకునేందుకు ఇకపై బ్యాంకు ప్రతినిధిని లాకర్ గది బయటే ఉంచుతారని హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ సీనియర్ ఎగ్జిక్యూటివ్ తెలిపారు. లాకర్ ప్రాంగణంలో ఎండ్‌టుఎండ్ పర్యవేక్షణ ఉండేలా ఈ మేరకు చర్యలు తీసుకునట్లు వెల్లడించారు. కార్యకలాపాలను క్రమబద్ధీకరించేందుకు మా డిజిటల్ విధానంలో మార్పులు చేస్తున్నాం. ఇందులో భాగంగా లాకర్ యాక్సెస్ కోసం కాగిత రహిత ప్రయాణంలోకి మారుతున్నామని హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు ప్రకటించింది. కస్టమర్లు ఇప్పుడు ఆధార్ అనుసంధాన బయోమెట్రిక్




ఆథెంటికేషన్ ద్వారా మాత్రమే తమ లాకర్లను యాక్సెస్ చేసేందుకు వీలు కలుగుతుంది. లాకర్ సదుపాయాన్ని మరింత సురక్షితంగా, సమర్థవంతంగా చేస్తుందని బ్యాంక్ తెలిపింది. మెట్రో, అర్బన్, సెమీ అర్బన్, గ్రామీణ ప్రాంతాల్లో వార్షిక లాకర్ ఫీజులు గణనీయంగా పెంచినట్లు హెచ్‌డీఎఫ్‌సి బ్యాంక్ తెలిపింది. పెంచిన ఛార్జీలు ఏప్రిల్ 1 నుంచే అమలులోకి వస్తాయి. మెట్రో నగరంలో చిన్న లాకర్‌కు వార్షిక ఫీజు రూ. 5,000గా నిర్ణయించింది. ఇది ప్రస్తుత రూ. 2,250గా ఉండదా దానినిరెట్టింపుచేసింది. పెద్ద లాకర్ ఛార్జీలు రూ. 10,000 నుంచి రూ. 15,000కి పెంచారు. ప్రస్తుత మార్కెట్ రేట్లకు అనుగుణంగా దశాబ్దం తర్వాత లాకర్ రేట్లను సవరించినట్లు బ్యాంకు తెలిపింది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కొత్త మార్గదర్శకాల ప్రకారం లాకర్ ఛార్జీలను పెంచినట్లు సోషల్ మీడియా వేదికగా హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ ప్రకటించింది. కొత్త పెంచిన ఛార్జీలు అధిక భద్రతా ప్రమాణాలు, భీమా, సాంకేతిక నవీకరణల కోసం ఖర్చులను కవర్ చేస్తాయని పేర్కొంది. హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ దేశంలోని అతిపెద్ద ప్రైవేట్ బ్యాంకుగా కొనసాగుతోంది. ప్రపంచ వ్యాప్తంగా చూసుకుంటే 10వ స్థానంలో ఉంది. దేశ్యాప్తంగా 9 వేలకు పైగా బ్రాంచీలు ఉన్నాయి.



# మళ్లీ పెరిగిన గోల్డ్, సిల్వర్ ఫ్యూచర్స్

**ముంబయి, ఫిబ్రవరి 27:** బంగారం వెండిధరలు శుక్రవారం మళ్లీపెరిగాయి. అమెరికా ఇరాన్‌లమధ్య నెలకొన్న ఉద్రిక్తతలు, అమెరికా డాలర్ స్వల్పంగా క్షీణించడం వంటి వాటితో బంగారంధరలు మళ్లీపెరిగాయి. ఎంసిఎక్స్‌లో పసిడి ఏప్రిల్ ఫూచర్‌ట్రేడ్స్ 0.43శాంపెరిగి పదిగ్రాములు రూ.1,60,399కి చేరింది. ఇంట్రడే బేసిస్‌లో ఈ ధరలునమోదయ్యాయి. ఎంసిఎక్స్‌లో వెండి మార్చి ఫ్యూచర్లు కూడా 3.05శాతం లాభపడి కిలోకు రూ.2,67,600నమోదయ్యాయి. అమెరికా ఇరాన్‌లమధ్య జరిగిన అణు చర్చలు కొలిక్కిరాకుండానేముగిసాయి. ఎలాంటి ప్రగతి కనిపించలేదు. దీనితో భౌగోళిక ఉద్రిక్తతలు మళ్లీపెరిగాయి. అమెరికా దళాలు చుట్టుముడితే రెండుదేశాలు ఒకరిపై ఒకరు హెచ్చరికలు చేసుకోవడంతో ఈప్రభావం అటు బులియన్, ఇటు ఈక్విటీ మార్కెట్లపై పడింది. అమెరికా ఆర్థికవ్యవస్థ పటిష్టతకు కొంతమేర రేట్ కట్ ఉంటుందన్న అంచనాలతో అమెరికా ఆర్థికవ్యవస్థ పెరిగింది. సెబీ ఇటీవలే మొత్తంమూచువల్‌ఫండ్స్ ట్రేడింగ్ వ్యవస్థలను మార్చింది. గోల్డ్‌సిల్వర్ ఇటిఎఫ్‌లలో సమూలమార్పులు తెచ్చింది. ఎంసిఎక్స్‌లో పసిడి ఫ్యూచర్లు రూ.1,55 వేలనుంచి రూ.1.65 వేలకు పెరిగాయి. ఒకదశలో రూ.1.80 లక్షలనుంచి రూ.1.81 లక్షలవరక వెళ్లినవి తర్వాత క్రమంలో సర్దుబాటయ్యాయి. ఎంసిఎక్స్‌లో వెండి కూడా కిలోకు రూ.2.25 లక్షలు నుంచి రూ.2.35 లక్షలుగా నడిచింది. ఒకదశలో రూ.3 లక్షలనుంచి రూ.3.25 లక్షలవరకూ చేరుతుందన్న అంచనాలున్నాయి. అయితే హైదరాబాద్‌లో 24 క్యారెట్ల బంగారంధర రూ.1,61,830కాగా 22 కేరట్ల ధర రూ.1,48,350గా ఉంది. ముంబయిలో 24 క్యారెట్లు రూ.1,61,830గాను 22 క్యారెట్లు రూ.1,48,350గాను నమోదయింది. ఇవేధరలు బెంగళూరులో కూడా కొనసాగితే చెన్నైలో మాత్రం 24 క్యారెట్ల బంగారం రూ.1,63,130గాను, 22 క్యారెట్ల బంగారం సుమారు రూ.1,49,600గాను ఉంది.

# మార్చి ఒకటో తేదీ నుంచి వచ్చే మార్పులు ఇవే!

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 27:** ఏడాదిలో ప్రతి నెల ముగుస్తున్న తరుణంలో కొత్తనిబంధనలు అమలులోకి వస్తుంటాయి. వచ్చే మార్చి 1 నుంచికూడా కొత్త రూల్స్ అమల్లోకి రానున్నాయి. వంట గ్యాస్, ఆర్థిక విషయాల్లో మార్పులు చోటుచేసుకోనున్నాయి. సాధారణ ప్రజల దినచర్య, బడ్జెట్‌ను ప్రత్యక్షంగా ప్రభావితం చేసే అవకాశం ఉంటుంది. మార్చి 1 నుండి కొత్త రూల్స్ వంట గ్యాస్ ధరలు, రైలు ప్రయాణం, మొబైల్ ఫోన్ వినియోగ నిబంధనలను ప్రభావితం చేస్తాయి. మార్చి 1 నుండి అత్యంత ముఖ్యమైన మార్పు వంట గ్యాస్ సిలిండర్ల ధరలకు సంబంధించినది. చమురు మార్కెటింగ్ కంపెనీలు ప్రతి నెల మొదటి తేదీన గృహ, వాణిజ్య ఎల్పీజీ సిలిండర్లకు కొత్త ధరలను విడుదల చేస్తాయి. కొత్త రేట్లు మార్చి 1 ఉదయం ప్రకటిస్తారు. గ్యాస్ ధరలు పెరగొచ్చు లేదా తగ్గొచ్చు లేదా స్థిరంగా ఉండే అవకాశం ఉంటుంది. అంతర్జాతీయంగా ముడి చమురు ధరలు పెరిగితే లేదా సబ్సిడీలు మారితే, గ్యాస్ సిలిండర్లు మరింత ఖరీదైనవిగా మారవచ్చు, ఇది గృహాల నెలవారీ బడ్జెట్‌లపై ప్రభావం చూపుతుంది. ధర తగ్గడం వినియోగదారులకు ఉపశమనం కలిగించవచ్చు. రైల్వే ప్రయాణికులకు మరో ప్రధాన మార్పు. మార్చి 1 నుండి, భారతీయ రైల్వేలు పాత యుటిఎస్ యాప్‌ను నిలిపివేసి, కొత్త రైల్‌వన్ యాప్‌కు ప్రాధాన్యత ఇస్తోంది. అన్‌రిజర్వ్, జనరల్, ప్లాట్‌ఫామ్ టిక్కెట్ల బుకింగ్‌లు ఇప్పుడు కొత్త యాప్ ద్వారా చేయబడతాయి. దీని వలన ప్రయాణీకులు కొత్త వ్యవస్థకు అనుగుణంగా మారవలసి ఉంటుంది. ప్రారంభంలో సాంకేతిక ఇబ్బందులు తలెత్తవచ్చు, కానీ కొత్త వ్యవస్థ వేగంగా, సురక్షితంగా, మరింత యూజర్ ఫ్రెండ్లీగా ఉంటుందని రైల్వేలు చెబుతున్నాయి.

# స్టాక్ మార్కెట్లలో అమ్మకాల సునామీ! - నష్టాల్లో ముగిసినసెన్సెక్స్ నిఫ్టీలు

**ముంబయి, ఫిబ్రవరి 27:** దేశీయ స్టాక్ మార్కెట్లు శుక్రవారం భారీ నష్టాలను చవిచూశాయి. విదేశీ సంస్థాగత పెట్టుబడిదారులు భారీగా అమ్మకాలకు పాల్పడటం, అంతర్జాతీయంగా బలహీన సంకేతాలు వెలువడటంతో సూచీలు కుప్పకూలాయి. ఇన్వెస్టర్లు అమ్మకాలకు మొగ్గ చూపడంతో రోజంతా మార్కెట్లలో ఒత్తిడి కొనసాగింది. ట్రేడింగ్ ముగిసే సమయానికి, బీఎస్ఈ సెన్సెక్స్ 961 పాయింట్లు నష్టపోయి 81,287 వద్ద స్థిరపడింది. అదేవిధంగా, ఎన్ఎస్ఈ నిఫ్టీ 317.90 పాయింట్లు క్షీణించి 25,178 వద్ద ముగిసింది. మిడ్‌క్యాప్ 100, స్మాల్‌క్యాప్ 100 సూచీలు కూడా దాదాపు 1.10 శాతం చొప్పున నష్టపోయాయి. మార్కెట్ మొత్తం మీద 1,515 షేర్లు లాభపడగా, 2,300 షేర్లు నష్టాల్లో ముగియడం అమ్మకాల తీవ్రతను సూచిస్తోంది. రంగాల వారీగా చూస్తే ఐటీ, మీడియా, కన్స్యూమర్ డ్యూరబుల్స్ మినహా మిగిలినవన్నీ నష్టాల్లోనే ట్రేడయ్యాయి. నిఫ్టీ రియల్టీ అత్యధికంగా 2.26 శాతం పతనం కాగా, ఆటో, మెటల్, ఎఫ్ఎంసీజీ రంగాలు కూడా 1.69 శాతం వరకు నష్టపోయాయి. బ్యాంక్ నిఫ్టీ సైతం 1.08 శాతం క్షీణించింది. అమెరికాఇరాన్ అణు చర్చల్లో పురోగతి లేకపోవడంతో మధ్యప్రాచ్యంలో ఉద్రిక్తతలు పెరుగుతాయనే ఆందోళనలు మార్కెట్ సెంటిమెంట్‌ను దెబ్బతీశాయని విశ్లేషకులు చెబుతున్నారు. నిఫ్టీ కీలకమైన 25,350 మద్దతు స్థాయిని కోల్పోవడం సమీప భవిష్యత్తులో మార్కెట్ ధోరణి మారబోతోందనడానికి సంకేతమని వారు పేర్కొన్నారు. మొత్తం మీద, అంతర్జాతీయ పరిణామాలు, విదేశీ నిధుల ప్రవాహంపై ఇన్వెస్టర్లు ఆచితూచి వ్యవహరిస్తున్నారు. డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకం విలువ స్వల్పంగా క్షీణించి 90.06 వద్ద ముగిసింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.

# గోవింద నామస్మరణతో మారుమ్రోగిన ఉపమాక వెంకన్న ఆలయం..

**వేలాదిగా తరలివచ్చిన భక్తులు.. క్యూలైన్లో స్వామివారిని దర్శించుకున్న భక్తులు.. సేవా కార్యక్రమాల్లో ముందుకొచ్చిన సంస్థలు.! పటిష్టమైన భద్రత.. స్వామివారిని దర్శించుకున్న రాష్ట్ర హోంమంత్రి "అనిత" కన్నుల వైభవంగా ధ్వజారోహణం..**


10లో

# నేవీ టీంకి మరో ఐఎన్ఎస్ అంజదిప్


10లో

# ఉత్తరాంధ్రకు మరో భారీ ఔషధ తయారీ కంపెనీ

**అనకాపల్లి జిల్లా రాంబిల్లి సెజ్‌లో బ్లూ జెట్ హెల్త్ కేర్ లిమిటెడ్ పరిశ్రమ ఏర్పాటు -రేపు మంత్రి నారా లోకేష్ చేతుల మీదుగా బ్లూ జెట్ పరిశ్రమకు శంకుస్థాపన -రూ.2,300 కోట్ల పెట్టుబడి, 1,750 మందికి ఉద్యోగాల కల్పన**

విశాఖపట్నం - ప్రభాతవార్త

కూటమి ప్రభుత్వ పాలనలో ఉత్తరాంధ్ర శరవేగంగా అభివృద్ధి చెందుతోంది. అనేక ఐటీ, ఫార్మా కంపెనీల రాకతో ఈ ప్రాంత రూపురేఖలు పూర్తిగా మారిపోతున్నాయి. ఈ నేపథ్యంలో ఉత్తరాంధ్రకు మరో భారీ ఔషధ తయారీ కంపెనీ రానుంది. అనకాపల్లి జిల్లా రాంబిల్లి మండలంలోని ఇండస్ట్రియల్ పార్క్‌లో ప్రముఖ ఫార్మా సంస్థ బ్లూ జెట్ హెల్త్ కేర్ లిమిటెడ్ పరిశ్రమకు విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ రేపు శంకుస్థాపన చేయనున్నారు. రాంబిల్లి సెజ్ లో బ్లూ జెట్ పరిశ్రమ ఫార్మాస్యూటికల్, ఇంటర్మీడియట్, కాంట్రాక్ట్ డెవలప్ మెంట్ తయారీ యూనిట్ ను ఏర్పాటుచేస్తుంది. మహారాష్ట్రలో ప్రధాన కార్యాలయం కలిగి ఉన్న బ్లూ జెట్ హెల్త్ కేర్ లిమిటెడ్.. శాస్త్ర ఆధారిత ప్రత్యేక ఔషధ, ఆరోగ్య సంరక్షణ పదార్థాల రంగంలో ప్రఖ్యాత సంస్థగా పేరుగడించింది.

**రూ.2,300 కోట్ల పెట్టుబడి, 1,750 మందికి ఉద్యోగాల కల్పన**

జాతీయ స్థాయిలో గుర్తింపు ఉన్న బ్లూ జెట్ హెల్త్ కేర్ 10వ పేజీలో



# చదువుతోనే ఉన్నతమైన భవిష్యత్‌కు అవకాశాలు





విశాఖపట్నం, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ శాఖల వసతి గృహాల్లో చదువుతున్న విద్యార్థులకు మౌలిక సదుపాయాలు సరైన నిత్యవసర వస్తువులు కల్పించి వారి చదువుకి, సౌకర్యవంతంగా జీవించడానికి అనుకూలమైన వాతావరణం కల్పిస్తుంది. ఇందుకోసం పోషకాహారం అందించడం నాణ్యమైన విద్య స్కాలర్షిప్లు అందించడం ద్వారా వారి చక్కని చదువుకు ఉన్నతమైన భవిష్యత్తుకు అవకాశాలు కల్పిస్తుంది. ఇందులో భాగంగా సాంఘిక సంక్షేమ శాఖ ఇటీవల సరఫరా చేసిన టర్కీ టవల్స్ ని జిల్లా కలెక్టర్ ఎం ఎం హరేంద్ర ప్రసాద్ వారు సీతమ్మధారలో గల సాంఘిక సంక్షేమ బాలుర వసతిగృహం, కళాశాల బాలుర వాస్తు గృహం విద్యార్థులకు వాటిని అందజేశారు. జిల్లా కలెక్టర్ వసతి గృహంలో నివసిస్తున్న విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న నాణ్యమైన మెనూ అమలు జరిగింది లేనిది అదేవిధంగా సురక్షితమైన తాగునీరు ఆరోగ్యకరమైన వైద్య సేవలు ఇతర సదుపాయాలు ఎలా ఉన్నాయని 10వ పేజీలో

# వైభవంగా ఉపమాక వెంకటేశ్వర స్వామి వార్షిక కళ్యాణం

**ప్రభుత్వం తరపున స్వామికి పట్టు వస్త్రాలు సమర్పించిన మంత్రి 'అనిత"ఉత్తరాంధ్ర సంస్కృతి, సంప్రదాయాలు ప్రతిబింబించేలా కార్యక్రమాలు..**

(నక్కపల్లి, ప్రభాతవార్త)

మండలంలోని ఉత్తరాంధ్ర భక్తుల ఆరాధ్య దైవం ఉపమాక శ్రీ వెంకటేశ్వర స్వామి వార్షిక కళ్యాణం నేపథ్యంలో రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అధికారులు ఆలయ మర్యాదలతో మంత్రికి ఘన స్వాగతం పలికారు. ప్రభుత్వం తరపున స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా పండితులు 10వ పేజీలో



# ఏయూలో ఆర్ఎస్ఎస్ కార్యకలాపాలపై విద్యాశాఖ మంత్రి చర్యలు తీసుకోవాలి

**ప్రజా, విద్యార్థి, వామపక్ష, మహిళ సంఘాల నేతల డిమాండ్** 10లో

# జాతీయ పార్టీలోకి ఎం.వి.ఆర్ ఎంట్రీకి సిగ్నల్స్?

**రాజకీయాల్లో కొత్త అధ్యాయం? -ఎం.వి.ఆర్ నిర్ణయం... రాజకీయాల్లో మెగా ట్విస్ట్ -ఒక్క అడుగుతో ... మొత్తం సమీకరణాలు మారే పరిస్థితి -జాతీయ జెండా కింద ఎం వి ఆర్ కొత్త శకం ప్రారంభమా?**


10లో

# ఏయూ మాజీ వీసీ ప్రసాద్ రెడ్డిపై కఠినమైన చర్యలు తీసుకోవాలి


10లో

**ప్రసాద్ రెడ్డిపై చర్యలు ముమ్ముందు వీసీలు తప్పు చేయకుండా హెచ్చరికగా ఉండాలి -అసెంబ్లీలో ఏయూ సమస్యలపై గలమెత్తిన ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్**

# ఎయిర్ కార్గో ఎగుమతులను బలోపేతం చేయడమే లక్ష్యం


10లో

# నేడు 'గ్రేటర్' చివరి కౌన్సిల్

**ఈ పాలకవర్గానికి ఇదే ఆఖరు -మార్చి 18తో ముగియనున్న పాలకవర్గం గడువు** 10లో

# గీతంలో 'షోర' ఫెస్ట్ ప్రారంభం



10లో

# అచ్చుతాపురం మండలం ఎర్రవరం గ్రామంలో అభివృద్ధి కార్యక్రమం


10లో

# అనకాపల్లి జిల్లా విద్యా రంగంలో చారిత్రాత్మక ఘట్టం

**అనకాపల్లికి కేంద్రియ విద్యాలయం మంజూరు -అనకాపల్లి జిల్లా అభివృద్ధి పర్వం - పారిశ్రామిక రంగంలో దూకుడు -స్థానిక యువతకు ఉపాధి కల్పన లక్ష్యం -జిల్లాలో ఉన్న ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలలో కేంద్రీయ విద్యాలయాల స్థాపనకు కృషి**

విశాఖపట్నం-ప్రభాతవార్త

జిల్లా విద్య, వైద్యం పై ప్రత్యేక దృష్టి సారిస్తూ సమగ్ర అభివృద్ధి లక్ష్యం అని రైల్వే స్టాండింగ్ కమిటీ చైర్మన్ అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు డా.సి.ఎం రమేష్ పేర్కొన్నారు. అనకాపల్లి పార్లమెంట్ నియోజకవర్గానికి కేంద్ర స్థాయి ప్రతిష్టాత్మక విద్యాసంస్థగా కేంద్రియ విద్యాలయం మంజూరు కావడం చారిత్రాత్మక ఘట్టంగా నిలిచింది. 2026 - 2027 విద్యా సంవత్సరం నుంచే తరగతులు ప్రారంభం కానుండగా ప్రారంభ దశలో 1వ తరగతి నుండి 5వ తరగతి వరకు బోధన చేపట్టబడుతుంది.జాతీయ స్థాయి సీబీఎస్ఈ విధానంలో నాణ్యమైన విద్య అందించాలన్న ఎంపీ సి.ఎం రమేష్ పట్టుదల, కేంద్ర ప్రభుత్వంతో చేసిన సమన్వయం ఫలితంగా ఈ విద్యాసంస్థ అనకాపల్లికి లభించిడంతో కూటమి నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.భవిష్యత్తులో ఆధునిక సదుపాయాలతో శాశ్వత క్యాంపస్ నిర్మాణం చేపట్టబడనుందని భారత ప్రభుత్వం ఆధ్వర్యంలోని కేంద్రీయ విద్యాలయ సంఘటన్ అనకాపల్లిలో కొత్త కేంద్రీయ విద్యాలయం ప్రారంభానికి అధికారిక అనుమతి ఇచ్చింది. ఈ సందర్భంగా ఎంపీ సి.ఎం రమేష్ మాట్లాడుతూ జిల్లా యువతకు స్థిరమైన ఉపాధి కల్పించడం ప్రధాన 10వ పేజీలో



# సొంత నిధులతో చేలకు విద్యుత్ దీపాలు ఏర్పాటు చేసిన కర్రి సాయికృష్ణ

యలమంచిలి - ప్రభాతవార్త

యలమంచిలి నియోజకవర్గం పరిధి మునగపాక గ్రామీణ ప్రాంతాల్లో రైతులు, మహిళలు రాత్రివేళ చేలకు వెళ్లే సమయంలో ఎదుర్కొంటున్న ఇబ్బందులను తొలగించేందుకు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కర్రి సాయికృష్ణ ముందడుగు వేశారు. యలమంచిలి నియోజకవర్గం మునగపాక మండలంలోని మునగపాక మూల సంఘాల పరిధిలో సొంత నిధులతో విద్యుత్ దీపాల ఏర్పాటు కార్యక్రమాన్ని వేగవంతంగా కొనసాగిస్తున్నారు. కొన్ని నెలల క్రిందట జరిగిన రైతు సంఘం సమావేశంలో 12 మూల సంఘాల చేల్లో లైట్లు ఏర్పాటు చేస్తానని ఇచ్చిన హామీని ఆయన కార్యరూపంలోకి తీసుకువచ్చారు. ఇప్పటికే ములబందగోడి, పేటకట్టు, ముసిలితల్లి మూల సంఘం, తంపరముల ప్రాంతాల్లో దీపాల ఏర్పాటు పూర్తి అయి, రైతులకు 10వ పేజీలో



# వైభవంగా ఉపమాక వెంకటేశ్వర స్వామి వార్షిక కళ్యాణం






## సొంత నిధులతో చేలకు విద్యుత్ దీపాలు ..

9వ పేజీ తరువాయి ..

అందుబాటులోకి వచ్చాయి. తాజాగా మునగపాక– అరబుపాలెం రహదారి సమీపంలోని శ్రీ వీరాంజనేయ మూల సంఘం పరిధిలోని చేల్లో కూడా విద్యుత్ దీపాల ఏర్పాటు పనులు ప్రారంభమయ్యాయి. ఈ పనులను సాయికృష్ణ స్వయంగా పరిశీలిస్తూ ప్రత్యేక శ్రద్ధ చూపించారు. సాయంత్రానికల్లా అన్ని స్థంబాలపై లైట్లు అమర్చి, రైతుల సమక్షంలో స్విచ్ ఆన్ చేయనున్నట్లు తెలిపారు. ఈ చర్యతో రాత్రి వేళల్లో చీకటి సమస్య తొలగిపోనుందని రైతులు, మహిళలు హర్షం వ్యక్తం చేస్తూ సాయికృష్ణకు కృతజ్ఞతలు తెలిపారు. ఇంకా మిగిలిన మూల సంఘాల పరిధిలో కూడా త్వరలోనే దీపాల ఏర్పాటు పూర్తి చేస్తామని సాయికృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమం పూర్తయిన తర్వాత మునగపాక మండలంలో చీకటి సమస్య పూర్తిగా తొలగిపోతుందని ఆయన స్పష్టం చేశారు. భీసెట్టి గోవింద్, ఆడారి కన్నారావు, శ్రీ వీరాంజనేయ మూల సంఘం రైతులు పాల్గొన్నారు.

## అనకాపల్లి జిల్లా విద్యా రంగంలో చారిత్రాత్మక ఘట్టం

9వ పేజీ తరువాయి ..

సంకల్పమని కొత్త పరిశ్రమలు, కేంద్ర సంస్థల మంజూరులు,పెట్టుబడుల ఆహ్వానం ఇవి అన్నీ స్థానిక యువత భవిష్యత్తుకు బలమైన భరోసా కల్పిస్తాయని తెలిపారు. ఉపాధితో పాటు విద్య, వైద్య రంగాలపై కూడా సమాన ప్రాధాన్యత ఇస్తూ సమగ్ర అభివృద్ధి దిశగా అడుగులు వేస్తున్నమని తెలిపారు.ఇప్పటికే ఆరోగ్య రంగంలో కోట్ల రూపాయల అభివృద్ధి పనులు ప్రారంభమయ్యాయి అని అదేవిధంగా ఇప్పుడు కేంద్రియ విద్యాలయం మంజూరుతో విద్యా రంగంలోనూ స్పష్టమైన మార్పు కనిపిస్తోంది అని తెలిపారు.ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి ఒక కేంద్రీయ విద్యాలయం స్థాపన కొరకు కృషి చేస్తామని తెలిపారు.ప్రజలకు మెరుగైన విద్యా,వైద్య సదుపాయాలు అందించడం ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.అనకాపల్లి ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని కచ్చితంగా నెరవేర్చుతాం అని ఉపాధి, విద్య, వైద్యం ఈ మూడు రంగాల్లో అనకాపల్లిని రాష్ట్రంలోనే కాక దేశంలోనూ ఆదర్శంగా నిలబెట్టడం మా లక్ష్యం అని తెలిపారు. అనకాపల్లి జిల్లా అభివృద్ధి నూతన దశలోకి ప్రవేశించిందని,ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో అభివృద్ధి, ఉపాధి,విద్య రంగాల్లో జిల్లా దేశానికి మార్గదర్శకంగా ఎదుగుతోందని వెల్లడించారు.

## అచ్చుతాపురం మండలం ఎర్రవరం గ్రామంలో..

9వ పేజీ తరువాయి ..

కూటమి ప్రభుత్వం, ఎలమంచిలి నియోజవర్గం శాసనసభ్యులు సుందరపు విజయ్ కుమార్ జెడ్పీ నిధుల సహకారంతో సుమారు రూ.15 లక్షల వ్యయంతో చేపట్టిన ఇంటింటికీ కుళాయిల ఏర్పాటు చేశారు. జనసేన పార్టీ ఉత్తరాంధ్ర రాజకీయ వ్యవహారాల ముఖ్య ప్రతినిధి సుందరపు సతీష్ కుమార్ పాల్గొన్నారు. సతీష్ కుమార్ ఈ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసి పనులను అధికారికంగా ప్రారంభించారు. గ్రామ ప్రజలు ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఈ పథకం ద్వారా గ్రామంలోని ప్రతి ఇంటికీ సురక్షితమైన మంచినీటి సౌకర్యం అందుబాటులోకి రానుంది. ఈ కార్యక్రమం స్థానిక ప్రజల మంచినీటి కష్టాలను తీర్చే దిశగా ఒక మంచి ముందడుగు. ఈ కార్యక్రమంలో ఎర్రవరం కోటమి నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఏయూ మాజీ వీసీ ప్రసాద్ రెడ్డిపై కఠినమైన చర్యలు తీసుకోవాలి

విశాఖపట్నం ఫిబ్రవరి 27, ప్రభాతవార్త :

అసెంబ్లీ సమావేశాల్లో గురువారం దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ ఏయూ సమస్యలపై తన గళం వినిపించారు. గత ప్రభుత్వంలో ఆంధ్ర విశ్వవిద్యాలయాన్ని ఒక వైసిపి కార్యాలయం గా తయారు చేసుకుని బీసీ ప్రసాద్ రెడ్డి అనేది వ్యక్తి చాలా దారుణంగా పరిపాలించడం జరిగిందని అసెంబ్లీ దృష్టికి తీసుకుని వెళ్లారు. విసి నిర్ణయాలతో నష్టపోయిన ఉద్యోగులు చాలామంది ఉన్నారు. ప్రసాద్ రెడ్డి కక్ష సాధింపులుగా ఉద్యోగస్తులకు చాలా ఇబ్బందులు గురి చేశారు, ఇదే విషయాన్ని గతంలో విద్యాశాఖ మంత్రి లోకేష్ గారి దృష్టికి తీసుకుని వెళ్ళామని వివరించారు. ప్రసాద్ రెడ్డి ఆగడాలపై కఠినంగా చర్యలు తీసుకొని మళ్లీ ఎవరు అలా చేయకూడదని లోకేష్ గారిని కోరడం జరిగిందని తెలిపారు. ఏయూలో ప్రధానంగా ఉద్యోగస్తులు వారి సమస్య కోసం ధర్నా చేస్తుంటే గత ప్రభుత్వం వెళ్లి మరి హామీ ఇచ్చి పట్టించుకోలేదన్నారు. ఏయూలో ముఖ్యంగా డైలీ వేజ్ వర్కర్లు 28 రోజులుగా, 28 రోజుల వారిని టైం స్కేల్ కాంట్రాక్ట్ ఉద్యోగులుగా, టైం స్కేల్ కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని వారి డిమాండ్. విద్యాశాఖ మంత్రిగా లోకేష్ ఉన్నారు మంచి మనసుతో ఈ సమస్యను పరిష్కరిస్తే వారు జీవిత కాలం గుర్తుపెట్టుకుంటారన్నారు. కూటమి ప్రభుత్వం ఈ సమస్యను పరిష్కరిస్తుందని నమ్మకంతో వారంతా ఎదురుచూస్తున్నారని తెలిపారు. వారి మేజర్ సమస్య ఇది తీరితే చాలా సంతోషంగా ఉంటుంది, గత వైసిపి ప్రభుత్వం చేయలేని పని మన ప్రభుత్వం చేసి చూపించాలని ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ స్పీకర్ ద్వారా కోరారు.

## ఉత్తరాంధ్రకు మరో భారీ ఔషధ తయారీ కంపెనీ

9వ పేజీ తరువాయి ..

లిమిటెడ్ పరిశ్రమ ఏర్పాటుకోసం కూటమి ప్రభుత్వం అనకాపల్లి జిల్లా రాంబిల్లి మండలం, జడ్.చింతువ రెవెన్యూ పరిధి సీతపాలెం వద్ద సెజ్ లో రెండో విడతగా సేకరించిన భూముల్లో 102.48 ఎకరాలను కేటాయించింది. ఎకరా రూ.40 లక్షలకు కేటాయించడంతో పాటు అదనపు ప్రోత్సాహకాలు మంజూరు చేసింది. రూ.2,300 కోట్ల పెట్టుబడితో ఇల్లు జెట్ హెల్త్ కేర్ పరిశ్రమను దశల వారీగా అభివృద్ధి చేయనున్నారు. 2028–29 ఆర్థిక సంవత్సరానికి సంస్థ తన కార్యకలాపాలను ప్రారంభించనుంది. ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్ట్ ద్వారా 1,750 మందికి ప్రత్యక్ష ఉద్యోగాలు రానున్నాయి. ఈ పెట్టుబడి స్థానిక పారిశ్రామిక పర్యావరణ వ్యవస్థను బలోపేతం చేయడంతో పాటు అనుబంధ పరిశ్రమలను ప్రోత్సహించి, రాష్ట్రాన్ని అధునాతన ఫార్మాస్యూటికల్ తయారీకి కీలక గమ్యస్థానంగా మార్చడంలో దోహదపడనుంది.

## జాతీయ పార్టీలోకి ఎం.వి.ఆర్ ఎంట్రీకి సిగ్నల్స్?

అనకాపల్లి, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త

నిత్యం సేవా కార్యక్రమాలతో తనదైన ముద్ర వేసుకున్న ప్రజా నాయకుడు ప్రముఖ పారిశ్రామికవేత్త అనకాపల్లికి చెందిన ముల్పూరు వెంకటేశ్వరరావు (ఎం.వి.ఆర్) ఇప్పుడు జాతీయ రాజకీయాల వైపు అడుగులు వేయబోతున్నారనే వార్తలు హాట్ టాపిక్‌గా మారాయి. జాతీయ స్థాయి పార్టీ వైపు నుంచి సానుకూల సంకేతాలు రావడంతో, ఆయన తదుపరి నిర్ణయం కోసం రాజకీయ వర్గాలు ఆసక్తిగా ఎదురుచూస్తున్నాయి. ప్రజల మధ్య బలమైన స్థానం ఏర్పరచుకున్న ఎం.వి.ఆర్, తన రాజకీయ ప్రయాణంలో కీలక మలుపు తిప్పే ఆలోచనలో ఉన్నట్లు సమాచారం? ఈ నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా తన అనుచరగణం, అభిమానులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి వారి అభిప్రాయాలను తెలుసుకుని... తుది నిర్ణయం తీసుకోవాలని భావిస్తున్నట్లు ఆయన ఆత్మీయులు చెబుతున్నారు. "ప్రజల ఆశయాలే నాకు దిక్సూచి" అనే భావనతో ముందుకు సాగే ఎం.వి.ఆర్, కేవలం పదవుల కోసం కాదు... అభివృద్ధి, ప్రాంతీయ ప్రగతి కోసం పెద్ద వేదిక అవసరమని భావిస్తున్నట్లు తెలుస్తోంది. జాతీయ పార్టీతో చేతులు కలిపితే మన ప్రాంతానికి మరింత అభివృద్ధి చేయొచ్చనే ధోరణిలో ఎంవిఆర్ ఉన్నట్లు రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఈ పరిణామంతో స్థానిక రాజకీయాల్లో కొత్త సమీకరణాలు ఏర్పడే అవకాశముందని తెలుస్తోంది. ఎం.వి.ఆర్ తీసుకునే నిర్ణయం రాబోయే ఎన్నికల సమీకరణాలపై ప్రభావం చూపే అవకాశం ఉందని పరిశీలకులు భావిస్తున్నారు. ఇదే జరిగితే స్థానిక రాజకీయాల్లో భారీ మార్పులు ఖాయం అన్న మాట వినిపిస్తోంది.ప్రస్తుతం రాజకీయ వర్గాల్లో ఒక్కటే చర్చ --ఎం.వి.ఆర్ నిర్ణయం ఎటు? జాతీయ జెండా కింద కొత్త అధ్యాయం ప్రారంభమవుతుందా? లేదా మరో వ్యూహం అమలు చేస్తారా? ఎం.వి.ఆర్ అడుగు ఇప్పుడు జిల్లా, రాష్ట్ర రాజకీయాల్లో కొత్త సమీకరణాలకు నాంది పలికే అవకాశముందని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు.

## గోవింద నామస్మరణతో మారుమ్రోగిన ఉపమాక వెంకన్న ఆలయం..

(నక్కపల్లి , ప్రభాతవార్త)

ఉత్తరాంధ్ర భక్తుల ఆరాధ్య దైవం శ్రీ ఉపమాక వెంకటేశ్వర స్వామి వార్షిక కల్యాణోత్సవాల్లో భాగంగా శుక్రవారం ఉదయం అత్యంత వైభవంగా వేలాదిమంది భక్తులు నడుమ గోవింద నామస్మరణతో ఆలయ ప్రాంగణం మారు మ్రోగింది. శుక్రవారం తెల్లవారు జాము నుంచి భక్తులు స్వామివారిని దర్శించుకోవడానికి రాక మొదలైంది శుక్రవారం ఉదయం కన్నుల పండువగా ధ్వజారోహణ కార్యక్రమం ప్రధానార్చకులు గొట్టుముక్కుల ప్రసాద్ ఆచార్యులు ప్రత్యేక పూజ కార్యక్రమం అనంతరం నిర్వహించారు. ముందుగా పెద్ద పల్లకిలో శ్రీదేవి ,భూదేవి సమేతుడైన వెంకటేశ్వర స్వామి అలంకరించి ఊరేగింపు నిర్వహించారు. మాడ వీధుల్లో స్వామివారు ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చారు. కళ్యాణోత్సవంలో భాగంగా స్వామివారికి రాష్ట్ర ప్రభుత్వం తరఫున రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత కుటుంబ సమేతంగా ఆలయానికి చేరుకొని పూజా కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం పట్టు వస్త్రాలను సమర్పించారు. ఈ మేరకు క్యూలైన్లో భక్తులు కొండపైనున్న స్వామిని కిందనున్న వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. వేలాది మంది భక్తులు స్వామివారిని దర్శించుకోవడానికి రావడంతో దారులన్నీ ఉపమాక వైపే కనిపించాయి. టిటిడి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమాలతో భాగంగా రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత ప్రత్యేక శ్రద్ధతో ఉత్సవాలను అత్యంత ఘనంగా నిర్వహించేందుకు ముందుకు రావడంతో ఊహించిన విధంగా భక్తులు స్వామివారి దర్శించుకోవడానికి తరలివచ్చారు. ఎక్కడా ఎటువంటి అవాంఛనీయమైన సంఘటనలు జరగకుండా ఎస్పీ ఆధ్వర్యంలో డీఎస్పీ పోలిరెడ్డి శ్రీనివాస్, సిఐ మురళి తో పాటు సిబ్బంది ఎప్పటికప్పుడు ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు పరిశీలిస్తూ భక్తులకు ఎక్కడ ఇబ్బంది కలక్కుండా చర్యలు చేపట్టారు. ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా భక్తులను ఆకట్టుకున్నాయి. టీటీడీ నుంచి భక్తుల కోరిక మేరకు తీసుకొచ్చిన 15వేల తిరుపతి లడ్డూలను రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత చేతుల మీదుగా భక్తులకు అందిస్తూ భక్తుల కోరిక మేరకు పంపిణీ చేశారు. కళ్యాణోత్సవాలకు ఊహించిన విధంగా భక్తులు తరలివస్తారని అంచనాతో సుమారు 40000 మందికి సరిపడే విధంగా హెటిరో సంస్థ కు చెందిన ఉద్యోగులు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత 20వేల మజ్జిగ ప్యాకెట్లను భక్తులకు నేరుగా ఆమె చేతుల మీదుగా అందజేశారు. నక్కపల్లి ఫుఢ్ మండలి నక్కపల్లి కి చెందిన వారు మజ్జిగ పంపిణీ చేయగా తుని ప్రాంతానికి చెందిన కొంతమంది దాతలు భక్తులకు పులిహోర పంపిణీ చేశారు. ఈ విధంగా అనేకమైన సేవా కార్యక్రమాలతో పలు సంస్థలు కళ్యాణ ఉత్సవాలకు వచ్చిన భక్తులకు సేవా కార్యక్రమాల అందించేందుకు నిమగ్నమయ్యారు. వేలాదిగా తరలివచ్చిన భక్తులకు ఎటువంటి అవాంఛనీయమైన సంఘటనలు జరగకుండా డీఎస్పీ పోలిరెడ్డి శ్రీనివాస్, పర్యవేక్షణలో సిఐ మురళి ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూనే చర్యలు చేపట్టారు. పాయకరావుపేట నియోజకవర్గం చెందిన పలువురు ప్రముఖులు స్వామివారిని దర్శించుకున్నారు.

## వైభవంగా ఉపమాక వెంకటేశ్వర స్వామి వార్షిక కళ్యాణం

9వ పేజీ తరువాయి ..

వేద ఆశీర్వచనం చేసి తీర్థప్రసాదాలు అందజేశారు. స్వామివారి చిత్రపటాన్ని అర్చకులు మంత్రికి బహుకరించారు. ఉత్తరాంధ్ర సంస్కృతి, సంప్రదాయాలు ప్రతిబింబించేలా కళ్యాణ వేదిక వద్ద కోలాటం, భరతనాట్యం, కూచిపూడి నృత్య ప్రదర్శనలు నిర్వహించారు. పశ్చిమగోదావరి జిల్లాకు చెందిన చిన్నారి వెంకట సాయి గాయత్రి చేసిన కూచిపూడి నృత్యం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. వివిధ నృత్య కళాకారులను మంత్రి అభినందించి సత్కరించారు. మహిళల మధ్య కూర్చొని ప్రదర్శనలు తిలకిస్తూ, చిన్నారులతో ముచ్చటించారు. తిరుమల తిరుపతి దేవస్థానం వారి లడ్డు ప్రసాదాన్ని భక్తులకు పంపిణీ చేశారు. మంత్రి అనిత ఆర్థిక సహాయంతో మజ్జిగ పంపిణీ కార్యక్రమం ఏర్పాటు చేసి, మంత్రి క్యూ లైన్ లోకి వెళ్లి స్వయంగా ఆమె మజ్జిగ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, ప్రజాప్రతినిధులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గీతంలో 'షోర' ఫెస్ట్ ప్రారంభం

విశాఖపట్నం, ప్రభాతవార్త

యువతలో ప్రతిభను వెలికితీయడానికి గాను గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ఏటా నిర్వహించే తీరప్రాంత ఉత్సవం "షోర్‌ఫెస్ట"ను శుక్రవారం బాలయోగి కళాప్రాంగణంలో గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్ డీన్ ప్రొఫెసర్ రాజా ఫణి పప్పు ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థుల ప్రతిభను ప్రోత్సహిస్తూ, విద్యతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు వ్యక్తిత్వ వికాశానికి దోహదపడతాయన్నారు. స్టార్టప్ ఆలోచనలపై విద్యార్థులు నిర్వహించిన ప్రదర్శన అందరి దృష్టి ఆకర్షించింది. కార్యక్రమంలో వివిధ కళాశాలలో విద్యార్థులను ఆహ్వానిస్తూ సంప్రదాయ గీతాలు, నృత్యాలతో పాటు లఘుచిత్రప్రదర్శన సాంకేతిక పోటీలు, వకృతత్వ, వ్యాసరచన, క్రీడా పోటీలను ఈ తీర ప్రాంత ఉత్సవంలో భాగంగా నిర్వహించనున్నట్లు గీతం కేంపస్ లైఫ్ సహాయ డీన్ అరుణ్‌కార్తిక్ తెలిపారు. కార్యక్రమంలో గీతం కేంపస్ సెక్యూరిటి డైరక్టర్ కె.మధు, వివిధ కళాశాలల డీన్‌లు, డైరక్టర్‌లు, విభాగాధిపతులు పాల్గొన్నారు. మార్చి 1వరకు మూడు రోజుల పాటు జరిగే ఈ వేడుల్లో రాష్ట్రంలోని వివిధ కళాశాలల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ ఉత్సవాలలో మొదిటి రోజైన శుక్రవారంనాడు వివిధ రాష్ట్రాలకు చెందిన విద్యార్థులు సాంప్రదాయ దుస్తులతో హాజరయ్యారు. గీతంలోని వివిధ వేధికలపై సంగీత, నృత్య కార్యక్రమాలలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## ఎయిర్ కార్గో ఎగుమతులను బలోపేతం చేయడమే లక్ష్యం

విశాఖపట్నం, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్, ఎఐఐసిఎల్ఎస్ సమన్వయంతో విశాఖపట్నం అంతర్జాతీయ విమానాశ్రయంలో ఎయిర్ కార్గో ఎగుమతులను బలోపేతం చేయడానికి భాగస్వామ్య శాఖల సమావేశాన్ని నిర్వహించింది. ఈ సమావేశానికి డా. శేఖర్ బాబు గెడ్డం, ఐఎఫ్ఎస్ వైస్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్, ఏపిటిపిసి అధ్యక్షత వహించగా, వి. హనుమ నాయక్, జనరల్ మేనేజర్, ఏపిటిపిసి ఇళయరాజా, మేనేజర్, ఎఐఐసిఎల్ఎస్ పాల్గొన్నారు. విశాఖపట్నాన్ని ప్రముఖ ఎయిర్ కార్గో కేంద్రంగా అభివృద్ధి చేయడానికి భాగస్వామ్య సమన్వయం అవసరమని వారు పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఏపిఈడిఎ, ఎంపిఈడిఎ, ఎగుమతి దారులు, లాజిస్టిక్స్ భాగస్వాములు, కస్టమ్స్ అధికారులు, వ్యాపార ప్రతినిధులు పాల్గొన్నారు. కార్గో సౌకర్యాల మెరుగుదల, కోల్డ్ చెయిన్ మౌలిక సదుపాయాలు, డాక్యుమెంటేషన్ సరళీకరణ, ఎయిర్‌లైన్ కనెక్టివిటీ పెంపు వంటి అంశాలపై పాల్గొన్న వారు తమ సూచనలు తెలియజేశారు. సమావేశంలో అందిన సూచనలను ఎఐఐసిఎల్ఎస్, సంబంధిత శాఖలతో సమన్వయం చేస్తూ అమలు పరచి, ఎయిర్ కార్గో కార్యకలాపాలను మరింత సరళీకరించి రాష్ట్రం నుంచి ఎగుమతులను పెంచేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏపిటిపిసి ద్వారా కట్టుబడి ఉందని వెల్లడించింది.

## చదువుతోనే ఉన్నతమైన భవిష్యత్‌కు అవకాశాలు

9వ పేజీ తరువాయి ..

ఆరా తీశారు. వసతి గృహాలలోని విద్యార్థులతో ముచ్చటిస్తూ విద్యార్థి దశలో కష్టపడి చదివిన విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు చేరుకుంటారని సంక్షేమ వస్త్ర గృహాల్లో ఉన్న విద్యార్థులు చక్కగా చదువుకొని ఉన్నత స్థానానికి చేరుకోవడం ద్వారా వారి తల్లిదండ్రులకు దేశానికి మంచి సేవలు చేయాలని ఉపదేశించారు. జిల్లా కలెక్టర్‌తో పాటు సాంఘిక సంక్షేమ శాఖ ఉపసంచాలకులు కే రామారావు, సర్వ శిక్ష సర్వ శిక్ష అభియాన్ నరసింహారావు పాల్గొన్నారు.

## నేవీ టీంకి మరో ఐఎన్ఎస్ అంజదిప్

విశాఖపట్నం, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త

భారత రక్షణాదళం టీంకి మరో ఆయుధం ఐఎన్ఎస్ అంజదిప్ శుక్రవారం చేరింది. చెన్నైలో ఐఎంఎస్ అంజదిప్ ను ప్రారంభించడం యాంటీ–సబ్‌మెరైన్ వార్‌ఫేర్ షాలో వాటర్ క్రాఫ్ట్ ప్రాజెక్ట్‌లోని నాల్గవ నౌక అయిన ఐఎన్ఎస్ అంజదిప్, చెన్నై పోర్టులో జరిగిన అధికారిక కార్యక్రమంలో భారత నావికాదళంలోకి అధికారికంగా ప్రవేశపెట్టబడింది. ఈ కార్యక్రమానికి సిఎన్ఎస్ అడ్మినిస్ట్రేషన్ కార్యక్రమాన్ని తూర్పు నావికాదళ కమాండ్ ఫ్లాగ్ ఆఫీసర్ కమాండింగ్–ఇన్–చీఫ్ వి ఎ డి ఎం సంజయ్ భల్లా నిర్వహించారు సీనియర్ నావికాదళ అధికారులు, పూర్వ అంజనదిప్ మాజీ కమాండింగ్ అధికారులు, గార్డెన్ ప్రతినిధులు కోల్‌కతాలోని షిప్‌బిల్డర్స్ ఇంజనీర్స్ ని చేరుకోండి లార్సెన్ టూబ్రో షిప్‌బిల్డింగ్, కట్టుపల్లి, ఇతర ప్రముఖ పౌర ప్రముఖులతో పాటు హాజరయ్యారు.

## ట్రాఫిక్ సోల్జర్లకు 'ఇరాజ్' భరోసా.. ఉచిత ఆరోగ్య బీమా

గాజువాక,ఫిబ్రవరి 27,ప్రభాతవార్త



నగరంలో ట్రాఫిక్ నియంత్రణలో పోలీసులకు సహకరిస్తున్న 30 మంది 'గాజువాక ట్రాఫిక్ సోల్జర్స్'కు స్థానిక ఇరాజ్ ఆస్పత్రి ఉచిత హెల్త్ ఇన్సూరెన్స్ ప్రకటించింది. సీపీ డాక్టర్ శంఖబ్రత బాగ్చి స్ఫూర్తితో, ట్రాఫిక్ ఇన్స్‌పెక్టర్ షేక్ హుస్సేన్ చొరవతో ఈ కార్యక్రమం చేపట్టినట్లు వెల్లడించారు. శుక్రవారం సాయంత్రం గాజువాక లోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో జరిగిన సమావేశంలో ఇరాజ్ ఆస్పత్రి ఎండి డాక్టర్ శ్రీధర్, డాక్టర్ రావు బాబు, రమేష్ నాయుడు తదితరులు పాల్గొని సోల్జర్లకు బీమా పత్రాలను అందించేందుకు ముందుకు వచ్చారు. ఈ ప్రక్రియలో ఎస్‌బీఐ అసిస్టెంట్ మేనేజర్ నరసింహమూర్తి, బిజినెస్ మేనేజర్ పవన్ రాత్ సహకారం అందించారు. గతేడాది డిసెంబర్ నుంచి పోలీసులతో కలిసి రోడ్లపై విధులు నిర్వహిస్తున్న వీరికి, ఆపద సమయంలో ఈ బీమా అండగా నిలుస్తుందని గాజువాక ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ షేక్ హుస్సేన్ తెలిపారు.

## నేడు 'గ్రేటర్' చివరి కౌన్సిల్

(ప్రభాతవార్త – విశాఖపట్నం)

జీవీఎంసీ కౌన్సిల్ సమావేశం శనివారం జరగనుంది. మేయర్ పీలా శ్రీనివాసరావు అధ్యక్షతన జరగనున్న ఈ కౌన్సిల్ 37 అజెండా అంశాలపై చర్చించనున్నారు. వివిధ అభివృద్ధి పనులకు, కొందరు ఉద్యోగుల సర్వీస్ సంబంధించిన అంశాలను అజెండాలో చేర్చారు. అయితే ఈ పాలకవర్గానికి ఇదే ఆఖరి కౌన్సిల్ సమావేశం అని తెలుస్తుంది. వచ్చేనెల మార్చి 18వ తేదీకి పాలకవర్గం గడువు ముగియనుంది. కార్పొరేటర్ అంతా మాజీలు కాబోతున్నారు. రాష్ట్రవ్యాప్తంగా మార్చి 9న స్థానిక సంస్థలకు జరిగే ఎన్నికల్లో జీవీఎంసీ కి ఎన్నికలు ఉంటాయా లేక విలీన ప్రతిపాదనలతో వాయిదా వేస్తారు అన్నది వేచి చూడాల్సిందే. దీంతో గడిచిన ఐదేళ్లు పాలకవర్గం లో 4 ఏళ్లు వైసిపి అధికారపక్షంగా ఉండగా, ఈ ఏడాది పాటు కూటమి పార్టీల సభ్యులు అధికారపక్షంగా ఉన్నారు. ఒక డిప్యూటీ మేయర్ పదమని జనసేన కు ఇవ్వగా మరో డిప్యూటీ మేయర్ అవిశ్వాస తీర్మానానికి కూటమి పార్టీలు సాహసం చేయలేదు. దీంతో వైసిపి నుంచి డిప్యూటీ మేయర్ కట్టమూరు సతీష్ ఐదేళ్లు దిగ్విజంగా కొనసాగారనీ చెప్పవచ్చు. అయితే ఈ కౌన్సిల్లో ఎలాంటి వివాదాలు, రగడ , లేకుండా ఐదేళ్ల పాలకవర్గ సభ్యుల పనితీరుపై పొగడ్తలతోనే ముగిస్తారని తెలుస్తోంది.

## ఏయూలో ఆర్ఎస్ఎస్ కార్యకలాపాలపై విద్యాశాఖ మంత్రి చర్యలు తీసుకోవాలి

విశాఖపట్నం, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త



ప్రశాంత విద్య నిలయమైన ఆంధ్ర యూనివర్సిటీలో మత విద్వేషాలు సృష్టించే ఆర్ఎస్ఎస్ అరాచకాలపై రాష్ట్ర విద్యా శాఖ మంత్రి చర్యలు తీసుకోవా లని ప్రజా, విద్యార్థి, వామపక్ష, మహిళ సంఘాల నేతలు డిమాండ్ చేశారు. ఏయూలో ఆర్ఎస్ఎస్ చేపడుతున్న అరాచకాలకు నిరసనగా ప్రజా, వామపక్ష, మహిళ, విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా నేతలు మీడియాతో మాట్లాడుతూ ఏయూ ప్రశాంత వాతావరణం భగ్నం చేస్తున్న ఆర్ఎస్ఎస్ పట్ల వీసీ అనుకూల వైఖరిని వదిలేయాలని కోరారు. ఏయూ విద్యార్థినీలపై అసభ్యకర పోస్టులు ట్రోల్ చేసిన ఆర్ఎస్ఎస్, బిజెపి దుశ్చర్యలను తాము తీవ్రంగా ఖండిస్తున్నామని స్పష్టం చేశారు. ఆంధ్ర యూనివర్సిటీలో యూజీసీ 2026 నిబంధనలు అమలుచేయాలన్నారు. విద్యార్థి సమస్యలపై పనిచేస్తూ, సమానత్వం కోసం కృషి చేస్తున్న ఎస్.ఎఫ్.ఐ, ఏఐఎస్ఎఫ్ నాయకులపై దాడులు చేసిన ఏబీవీపీ, ఆర్ఎస్ఎస్ మూకలను అరెస్టు చేసి, వారిపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. తక్షణమే ముఖ్యమంత్రి, విద్యాశాఖ మంత్రి కలుగజేసుకుని ఆంధ్ర యూనివర్సిటీ ప్రతిష్టను కాపాడాలని కోరారు. యూనివర్సిటీలో మత రాజకీయాలు నశించేలా చేసి, ఏయూలో ప్రశాంత వాతావరణాన్ని తీసుకురావాలని డిమాండ్ చేశారు. నిరసనలో సిపిఎం జిల్లా కార్యదర్శి ఎం.జగ్గు నాయుడు, కార్యవర్గ సభ్యులు ఆర్కెఎస్.వి. కుమార్, మహిళా నేతలు పి.మణి, బి. రమణి, కె. కుమారి, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె.రెహమాన్, కార్యవర్గ సభ్యులు ఎం. మన్మధరావు, జి.రాంబాబు, సి.ఎన్. క్షేత్రపాల్ రెడ్డి, వనజాక్షి, సిపిఐఎంఎల్ (న్యూడెమోక్రసీ) రాష్ట్ర కార్యదర్శి ఎం. వెంకటేశ్వర్లు, సభ్యులు కె.నిర్మల, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మంత్రి నారా లోకేష్‌కి విశాఖలో ఘన స్వాగతం

(ప్రభాతవార్త–విశాఖపట్నం)



మంత్రి నారా లోకేష్ కి శుక్రవారం రాత్రి విశాఖ విమానాశ్రయంలో ఘన స్వాగతం లభించింది. లోకేష్ కు స్వాగతం పలికిన పార్టీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్, ఎమ్మెల్యేలు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున వున్నారు. విమానాశ్రయంలో మంత్రి లోకేష్ ను కలవడానికి వచ్చిన కార్యకర్తలు, ప్రజల నుండి అర్జీలు స్వీకరించి, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు.

## త్రాగునీటి వినియోగంలో జాగ్రత్తలు పాటించండి : జీవీఎంసీ కమీషనర్ కేతన్ గార్గ్

(ప్రభాతవార్త–విశాఖపట్నం)



జీవీఎంసీ పరిధిలోని 98 వార్డులకు గోదావరి, రైవాడ, గోస్తని, తాటిపూడి, మేఘాద్రి గెడ్డ తదితర వనరుల నుండి నీటిని శుద్ధి చేసి విశాఖ నగర ప్రజలకు మున్సిపల్ కొళాయిల ద్వారా నిత్యం సరఫరా చేయడం జరుగుతోందని త్రాగు నీటి వినియోగంలో విశాఖ నగర ప్రజలు జాగ్రత్తలు పాటించాలని జీవీఎంసీ కమీషనర్ కేతన్ గార్గ్ శుక్రవారం పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు. ఈ సందర్భంగా కమీషనర్ వివరిస్తూ జివిఎంసి నిత్యం మున్సిపల్ కొళాయిల ద్వారా సరఫరా అయ్యే నీరు కలుషితం (కాలుష్యం చెందిన) అయితే ప్రజల ఆరోగ్యానికి తీవ్రమైన హానికరం. విరేచనాలు, వాంతులు, జ్వరం వచ్చే అవకాశము ఉన్నదని, కాబట్టి నగర ప్రజలు క్రింది జాగ్రత్తలను తప్పనిసరిగా పాటించవలసిందిగా విజ్ఞప్తి చేసారు.

## ఘనంగా ఎదురు సన్నాహ మహోత్సవం

(నక్కపల్లి, ప్రభాత వార్త)



మండలంలోని ఉపమాక వెంకటేశ్వర స్వామి కళ్యాణ ఉత్సవాల్లో భాగంగా సింహాద్రి ఆచార్యులు ఇంటి వద్ద జరిగిన ఎదురు సన్నాహ మహోత్సవం (కన్యావరుణ సంవాదం) ఘనంగా నిర్వహించారు. శ్రీదేవి, భూదేవి సమేత శ్రీనివాసుని కళ్యాణ మహోత్సవ సందర్భంగా (పెండ్లి మాటల తంతు)ను ప్రముఖ తెలుగు పండితురాలు డాక్టర్ గొట్టుముక్కల గాయత్రిదేవి కళ్ల కు కట్టినట్లుగా వివరించారు. అనంతరం తిరువీధిలో రథోత్సవం, ఆలయ కల్యాణ వేదిక వద్ద అంగరంగ వైభవంగా స్వామి కల్యాణమహోత్సవము జరుగుతుంది. ముందుగా జరిగిన ఎదురు సన్నాహ మహోత్సవ వేడుకలో రాష్ట్ర హోమ్ మంత్రి వంగలపూడి అనిత, అనకాపల్లి జిల్లా కలెక్టర్ విజయకృష్ణ, జాయింట్ కలెక్టర్ సౌర్యమన్ పటేల్ తో కలిసి వేడుకల్లో పాల్గొన్నారు.

# విశాఖలో భారీ రికవరీ మేళా

**45 కేసుల ఛేదన- 76 మంది అరెస్టు -రూ.1.02 కోట్లు చోరీ సొత్తు స్వాధీనం -మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించిన సీపీ శంఖబ్రత బాగ్చి**



(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

విశాఖ నగరంలో జనవరి నెలలో నమోదైన ఆస్తి సంబంధిత నేరాలపై పోలీసులు ప్రత్యేక దృష్టి సారించి గణనీయమైన ఫలితాలు సాధించారు. విశాఖ సిటీ పోలీస్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి వివరాలు వెల్లడించారు. జనవరి-2026లో నగరంలో మొత్తం 69 ఆస్తి నేరాలు నమోదయ్యాయని తెలిపారు. కమిషనర్ ఆదేశాల మేరకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి, సాంకేతిక ఆధారాలతో అన్ని కోణాల్లో దర్యాప్తు చేపట్టినట్లు చెప్పారు. ఈ క్రమంలో 45 కేసులను ఛేదించి, 76 మందిని అరెస్టు చేసినట్లు వెల్లడించారు. ఈ కేసుల్లో రూ.39,79,845 విలువైన చోరీ సొత్తును స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. అదనంగా, 420 మిస్సింగ్ మొబైల్ ఫోన్లు (రూ.63 లక్షల విలువ)ను కూడా గుర్తించి యజమానులకు అప్పగించినట్లు చెప్పారు. మొత్తం రూ.1,02,79,845 విలువైన ఆస్తి రికవరీ అయినట్లు వెల్లడించారు.

### ఛేదించిన కేసుల వివరాలు

ఛేదించిన 45 కేసుల్లో 2 దోపిడీ కేసులు, 4 పగటిపూట ఇల్లు దోపిడీలు, 5 రాత్రి ఇల్లు దోపిడీలు, 4 స్నాచింగ్, 2 మోటార్ సైకిల్ దొంగతనాలు, 3 వైర్ దొంగతనాలు, 1 జేబుదొంగతనం, 24 సాధారణ దొంగతనాలు ఉన్నాయి.

### చోరీ సొత్తు రికవరీ

378 గ్రాముల బంగారం, 1.08 కిలోల వెండి, రూ.21.37 లక్షల నగదు, 2 మోటార్ సైకిళ్లు, 423 మొబైల్ ఫోన్లు (వాటిలో 420 మిస్సింగ్ ఫోన్లు), సోనీ కెమెరా, 25 దేశీ కోళ్లు, 7 బ్యాలెట్ బాక్సులు స్వాధీనం చేసినట్లు తెలిపారు.

### నేరాల నియంత్రణ చర్యలు

నేరాల నివారణకు భాగంగా జనవరి నెలలో 364 క్రైమ్ అవగాహన సమావేశాలు నిర్వహించామని కమిషనర్ తెలిపారు. సీసీ కెమెరాల ఏర్పాటు ప్రాధాన్యతపై ప్రజలకు అవగాహన కల్పించామని చెప్పారు. పగలు, రాత్రి ప్రత్యేక గస్తీ నిర్వహిస్తున్నామని, సున్నిత ప్రాంతాల్లో డ్రోన్ పహారా కొనసాగుతోందని పేర్కొన్నారు. మొబైల్ రికవరీలో ముందంజఈ నెలలో 420 మొబైల్ ఫోన్లు రికవరీ చేయగా, ఇప్పటివరకు మొత్తం 9,295 మొబైల్ ఫోన్లు (రూ.13.94 కోట్లు విలువ) తిరిగి అందజేసినట్లు తెలిపారు. పోయిన లేదా దొంగిలించబడిన మొబైల్ ఫోన్ల కోసం ప్రజలు సీఈఐఆర్ పోర్టల్ ద్వారా ఫిర్యాదు చేయాలని సూచించారు.పోలీసు బృందాల కృషి, నిరంతర పహారా వల్లే ఈ ఫలితాలు సాధ్యమయ్యాయని కమిషనర్ శంఖబ్రత బాగ్చి పేర్కొన్నారు. ఈ సమావేశంలో క్రైమ్ సిటీ లతా మాధురి, ద్వారక ఏసిపి అన్నెపు నరసింహమూర్తి, క్రైమ్ విభాగ అధికారులు పాల్గొన్నారు

# గీతంలో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం




విశాఖపట్నం - ప్రభాతవార్త

జాతీయ సైన్స్ దినోత్సవాన్ని గీతం డీమ్డ్ విశ్వవిద్యాల యం స్కూల్ ఆఫ్ సైన్స్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటైన కార్యక్రమంలో బాబా అణుశక్తి పరిశోధన కేంద్రం (బార్క్) శాస్త్ర వేత్త ప్రొఫెసర్ ఎస్.సంతోష్ కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొని సర్ సివిరామన్ విగ్రహం వద్ద పుష్పగుచ్ఛాలు ఉంచి నివాళులర్పించారు. అనంతరం జరిగిన సభలో ఆయన కేన్సర్ రేడియో థెరిపి అనే అంశంపై ప్రసంగించారు. సైన్స్ కోర్సులకు ప్రాధాన్యత పెరుగుతోందని విద్యార్థులు నూతన సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. శాస్త్ర విజ్ఞానం కొత్త పుంతలు తొక్కుతున్న ప్రస్తుత కాలంలో వివిధ విభాగాల మధ్య సంయుక్త అధ్యయనాలు అవసరం అన్నారు. నూతన ఆవిష్కరణలను ప్రపంచానికి పరిచయం చేయడంలో వెనకడుగు వేయరాదన్నారు. పరిశోధన, అభివృద్ధి, ఫలితాలను సమాజానికి బదలాయించడంలో మరింత శక్తివంతంగా కృషి చేయాలని సూచించారు. గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ డీన్, శాంతి స్వరూప్ భట్నాగర్ అవార్డు గ్రహీత ప్రొఫెసర్ ఎస్.అనంతరామకృష్ణ మాట్లాడుతూ గీతంలో సైన్స్ పరిశోధనలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని, దాదాపు రూ.100 కోట్లతో అధునాతన ప్రయోగశాలలు ఏర్పాటు చేశామని వెల్లడించారు. కార్యక్రమంలో గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ టెక్నాలజి కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ విభాగం డీన్ ప్రొఫెసర్ ఎస్.అరుణ్‌కుమార్ మాట్లాడుతూ పరిశోధనలు జరపడానికి పెద్దపెద్ద ప్రయోగశాలలు, నిధులు అవసరం లేదని సర్ సి.వి.రామన్ నిరూపించారని తెలిపారు. చుట్టూ ఉన్న సమాజం, ప్రకృతి, ప్రపంచంలోని ప్రతి అంశాన్ని పరిశోధన వస్తువు కింద తీసుకుని అన్వేషణ జరిపితే మంచి శాస్త్రవేత్తలుగా మారవచ్చునన్నారు. వివిధ విభాగా అధిపతులు, శాస్త్రవేత్తలు, సీనియర్ ప్రొఫెసర్‌లు, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# విబీజీ రాంజీ పథకం వల్ల ప్రజలకు బహుళ ప్రయోజనాలు

పద్మనాభం, ఫిబ్రవరి 27 ,ప్రభాతవార్త



కేంద్ర ప్రభుత్వం అమలు చేసిన విబీజీ రామ్ జీ పథకం వల్ల గ్రామీణ ప్రాంత ప్రజలకు బహుళ ప్రయోజనాలు కలగనున్నాయని ఎండిఓ కె నగేష్ అన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో పథకం పనితీరుపై ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు.జల సంరక్షణ పనులలో గ్రామాలకు నీటి కొరత లేకుండా చూడడం, గ్రామీణ మౌలిక వసతుల అభివృద్ధిలో భాగంగా గ్రామాలలో సౌకర్యాలు మెరుగుపరచడం, జీవనోపాధి కల్పించే పనులలో భాగంగా గ్రామ ప్రజలకు దర్ఘకాలిక ఆదాయం, ప్రకృతి వైపరీత్యాల నివారణ పనులలో భాగంగా విపత్తుల నుండి గ్రామాలను రక్షించడంలో అనేక ప్రణాళికలను రూపొందించినట్లు చెప్పారు. అలాగే ఈ పథకం నిధులు సుమారు ఏడు కోట్ల రూపాయలతో పలు గ్రామాలలో చేపట్టిన సి సి,బి టి రోడ్లును మార్చికి పూర్తి చేయాలని ఆయన నాయకులను కోరారు. ఈ కార్యక్రమంలో విబిజీ రామ్ జీ పి ఒ, సిబ్బంది పాల్గొన్నారు.

# మార్చి 9 నుండి తునివలస గ్రామ దేవత బంగారమ్మ తల్లి ఉత్సవాలు



పద్మనాభం, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త

మండలంలో తునివలస గ్రామంలో కొలువుదీరిన బంగారమ్మ తల్లి గ్రామదేవత ఉత్సవాలు మార్చి 9 నుండి 11 వరకు జరగనున్నట్లు గ్రామ పెద్దలు తెలిపారు. 9న తొలేళ్లు, పదిన రాత్రి అనుపోత్సవం జరగనున్నాయి. విజయనగరం, సింహాచలం రోడ్డ పక్కనే అమ్మవారి గుడి ఉండడం వల్ల మూడు జిల్లాల నుండి భక్తులు అధిక సంఖ్యలో రానున్న సందర్భంగా అన్ని ఏర్పాట్లు చేయడంలో ఉత్సవ కమిటీ సభ్యులు నిమగ్నమై ఉన్నారు. ప్రతి సంవత్సరం పాల్గున మాసపౌర్ణమి దగ్గరలో ఈ ఉత్సవం జరగడం ఇక్కడ ఆనవాయితీ. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చర్యలు చేపడుతున్నట్లు చెప్పారు. భక్తుల కోర్కెలు తీర్చే కల్పవల్లిగా అమ్మవారు పేరొందడంతో భక్తులు భారీగా తరలిరానున్నారు.

# 60వ వార్డులో 'ఫ్రైడే - డ్రైడే'..

గాజువాక,ఫిబ్రవరి 27,ప్రభాతవార్త




పరిసరాల పరిశుభ్రతతోనే డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులను తరిమికొట్టవచ్చని వెస్ట్ జోన్ మలేరియా ఇన్‌స్పెక్టర్ డి. రవికుమార్ అన్నారు. శుక్రవారం జీవీఎంసీ 60వ వార్డు శ్రీహరిపురంలో నిర్వహించిన 'ఫ్రైడే - డ్రైడే' కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా హెల్త్ సూపర్‌వైజర్ సూర్యనారాయణ, శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఉరుకూటి సతీష్ యాదవ్‌తో కలిసి ఆయన ఇంటింటికీ తిరుగుతూ అవగాహన కల్పించారు. నిల్వ నీటిలో దోమలు వృద్ధి చెందకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, ట్యాంకులు, కుండీలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని సూచించారు. డయేరియా పట్ల అప్రమత్తంగా ఉండాలని, పైపుల లీకేజీలు ఉంటే వెంటనే ఫిర్యాదు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మలేరియా సిబ్బంది, సచివాలయ సెక్రటరీలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# తక్షణ స్పందనతో ఒడిశా బాలుడు కుటుంబానికి అప్పగింత



(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

ఒడిశా లోని గంజాం జిల్లాకు చెందిన 12 ఏళ్ల బాలుడు ఇంటి నుండి వెళ్లిపోయిన ఘటనలో, పెందుర్తి పోలీస్ స్టేషన్ పోలీసులు అప్రమత్తంగా స్పందించి బాలుడిని రక్షించి కుటుంబ సభ్యులకు అప్పగించారు. ఫిబ్రవరి 26న ఉదయం ఆటకు వెళ్లిన బాలుడు తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు ఒడిశా పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఇదే సమయంలో పెందుర్తి పరిధిలో సంరక్షణ లేకుండా తిరుగుతున్న బాలుడిని గుర్తించిన పోలీసులు స్టేషన్‌కు తీసుకువచ్చి విచారించారు. ఒడిశాలో మిస్సింగ్ కేసు నమోదైన విషయం తెలుసుకుని సంబంధిత పోలీసులకు సమాచారం ఇచ్చారు.బంధువులు వచ్చి ధృవీకరించుకున్న అనంతరం బాలుడిని సురక్షితంగా అప్పగించారు. ఇంట్లో మందలించడంతో కోపంగా బయటకు వచ్చినట్లు విచారణలో తెలిసింది. పెందుర్తి పోలీసులు చూపిన చొరవ కారణంగా బాలుడు తల్లిదండ్రులు చెంతకు చేరడంతో పెందుర్తి పోలీసులకు ప్రశంసలు వెల్లువెత్తాయి..

# శ్రీవారి లడ్డూపై కల్తీ నీడ.. దోషులను నడిరోడ్డుపై నిలబెట్టాలి!

**-గాజువాక తెలుగు మహిళా నేతల ధ్వజం**



గాజువాక,ఫిబ్రవరి 27,ప్రభాతవార్త

కోట్లాది మంది హిందువుల ఆరాధ్య దైవం, తిరుమల వేంకటేశ్వర స్వామి పవిత్ర ప్రసాదాన్ని కల్తీ నెయ్యితో అపవిత్రం చేసిన మూర్ఖులను ప్రజాక్షేత్రంలో నిలబెట్టి బుద్ధి చెప్పాలని గాజువాక నియోజకవర్గ తెలుగు మహిళా అధ్యక్షురాలు కనక భవానీ డిమాండ్ చేశారు. పాత గాజువాకలోని టీడీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆమె వైకాపా తీరుపై నిప్పులు చెరిగారు. గత వైకాపా ప్రభుత్వ హయాంలో తిరుమల లడ్డూ తయారీలో వాడిన నెయ్యి కల్తీ జరిగిందని తేలడం అత్యంత ఘోరమని ఆమె మండిపడ్డారు. "భక్తుల సెంటిమెంట్‌తో ఆడుకున్న ఈ నీచమైన చర్య వెనుక ఆ పార్టీకి చెందిన బడా నేతల హస్తం ఉందన్నది జగమెరిగిన సత్యం" అని భవానీ ధ్వజమెత్తారు. స్వామివారి ప్రసాదాన్ని కూడా వ్యాపార వస్తువుగా మార్చేసిన వీరికి శిక్ష తప్పదని హెచ్చరించారు. ఈ కుంభకోణంలో ప్రమేయం ఉన్న ప్రతి ఒక్కరినీ గుర్తించి, వారిని సమాజం ముందు దోషులుగా నిలబెట్టాలని ఆమె డిమాండ్ చేశారు. ఆధ్యాత్మిక కేంద్రమైన తిరుమలను అవినీతి అడ్డాగా మార్చిన పాపంలో భాగస్వాములైన వారందరికీ తగిన శాస్తి జరగాల్సిందేనన్నారు. తెలుగు మహిళా ప్రధాన కార్యదర్శి లాక్కోజు దేవి, అధికార ప్రతినిధి నమ్మి పుష్పలత, ఉపాధ్యక్షురాలు గంతకోరు సత్యవతి, గుర్రాల రుక్మిణి, నాగోతు భార్గవి, సుంకర స్వాతి, సంతోషి కుమారి యాదవ్, సంజీవి, గుర్రం సుబ్బలక్ష్మి పాల్గొని తమ నిరసనను వ్యక్తం చేశారు.

# 24 గంటల్లో చోరీ మిస్టరీ ఛేదింపు

**దర్యాప్తులో దుమ్మురేపిన దువ్వాడ క్రైమ్ పోలీసులు -బెయిల్‌పై బయటికి... మళ్లీ చోరీకి పాల్పడ్డ నిందితుడు**

**-సీసీ ఆధారాలతో పాత నేరస్తుడి అరెస్ట్ -270 గ్రా. బంగారం, 250 గ్రా. వెండి స్వాధీనం**

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)




విశాఖ సిటీ పరిధిలో రాత్రి వేళ ఇంటి తాళాలు పగులగొట్టి భారీగా బంగారం, వెండి ఆభరణాలు దొంగిలించిన ఘటనను దువ్వాడ క్రైమ్ పోలీసులు కేవలం 24 గంటల్లోనే ఛేదించారు. సుందరయ్య కాలనీ, గాజువాకకు చెందిన మల్లారెడ్డి వెంకటేష్ అలియాస్ కళ్ల అలియాస్ మల్లారెడ్డి (34)ను అరెస్ట్ చేసి, అతని వద్ద నుంచి సుమారు 270 గ్రాముల బంగారం, 250 గ్రాముల వెండి ఆభరణాలు స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసు కు సంబంధించిన వివరాలను శుక్రవారం పోలీస్ సమావేశ మందిరంలో ఏర్పాటుచేసిన భారీ రికవరీ మేళా సమావేశంలో సీపీ శంఖబ్రత బాగ్చి తెలియజేశారు.

### యాత్ర నుంచి వచ్చేసరికి షాక్

ఫిర్యాదుదారుడు సుగన్ చంద్ర గుప్తా (65), విశాఖ స్టీల్ ప్లాంట్‌లో రిటైర్డ్ జనరల్ మేనేజర్. ఆయన భార్యతో కలిసి 15వ తేదీన బెనారస్ (కాశీ)కు తీర్థయాత్రకు వెళ్లి 24వ తేదీ ఉదయం ఇంటికి చేరుకున్నారు. ఇంటి ప్రధాన గేటు సక్రమంగా ఉన్నప్పటికీ, గ్రిల్ గేటు, ప్రధాన ద్వారం, బెడ్‌రూమ్ తలుపుల తాళాలు పగులగొట్టబడి ఉండటం గమనించారు. అల్మిరా తాళాలు విరగ్గొట్టి అందులోని బంగారం సుమారు 300 గ్రాములు, వెండి సుమారు 250 గ్రాములు (21 నాణేలు) దొంగిలించబడినట్లు గుర్తించారు. వెంటనే దువ్వాడ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

### ప్రత్యేక బృందాల దర్యాప్తు

దక్షిణ క్రైమ్ ఇన్స్పెక్టర్ కే. శ్రీనివాసరావు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. నగర పోలీస్ కమిషనర్ డా. శంఖబ్రత బాగ్చి, డీసీపీ (క్రైమ్స్) కె. లతామాధురి ఆదేశాల మేరకు ఏసీపీ ఎ. నరసింహమూర్తి పర్యవేక్షణలో ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేశారు. నేరస్థలం వద్ద సేకరించిన సాంకేతిక ఆధారాల ఆధారంగా పాత నేరస్తుడైన మల్లారెడ్డి వెంకటేష్‌ను గుర్తించారు.

### అరెస్ట్ - రికవరీ

26వ తేదీ సాయంత్రం అగనంపూడి వద్ద మనప్పురం ఫైనాన్స్ సమీపంలో నిందితుడిని అరెస్ట్ చేశారు. అతని వద్ద నుంచి చోరీకి సంబంధించిన 270 గ్రాముల బంగారం, 250 గ్రాముల వెండి ఆభరణాలు స్వాధీనం చేసుకున్నారు. గాజువాక పరిధిలో జరిగిన రెండు ద్విచక్ర వాహనాల దొంగతనాలను కూడా ఛేధించారు. నేరానికి ఉపయోగించిన పనిముట్లను కూడా పోలీసులు రికవరీ చేశారు.దొంగిలించిన బంగారంలో ఒక నెక్లెస్, ఒక నల్లపూసల గొలుసును మధురవాడలోని వ్యక్తికి ఇచ్చి తాకట్టు పెట్టమని చెప్పినట్లు విచారణలో తెలిసింది. వాటి రికవరీ కోసం చర్యలు కొనసాగుతున్నాయి.

### 40 కేసుల్లో నిందితుడు

నిందితుడిపై ఇప్పటికే సుమారు 40 కేసులు ఉన్నట్లు పోలీసులు తెలిపారు. గాజువాక పోలీస్ స్టేషన్‌లో సస్పెక్ట్ షీట్ కూడా ఉంది. 2024లో దువ్వాడ ప్రాంతంలో జరిగిన చోరీ కేసులో రిమాండ్‌కు వెళ్లి, ఇటీవల బెయిల్‌పై బయటికి వచ్చాడు. చెడు అలవాట్లు, వ్యసనాలకు బానిసై సులభంగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో మళ్లీ నేరాలకు పాల్పడినట్లు విచారణలో వెల్లడైంది.

### సీసీ కెమెరాలకు ఏర్పాటు చేసుకోండి : సీపీ శంఖబ్రత బాగ్చి

ఇళ్లకు బలమైన తాళాలు వేసుకోవాలనీ సీపీ శంఖబ్రత బాగ్చి ప్రజలకు సూచించారు. బంగారం, నగదు ఇళ్లలో నిల్వ చేయరాదన్నారంఅనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. ప్రయాణాల సమయంలో స్థానిక పోలీసులకు తెలియజేస్తే గస్తీ పెంచుతామని తెలిపారు. ఇళ్ల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకుంటే దొంగతనాలను నివారించవచ్చని సూచించారు.

# మందుబాబులకు 'ట్రాఫిక్' షాక్..

**ముగ్గురికి జైలు శిక్ష! -మద్యం తాగి వాహనం నడిపితే కటకటాలే**

**-గాజువాక ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ షేక్ హుస్సేన్**

గాజువాక,ఫిబ్రవరి 27,ప్రభాతవార్త




మద్యం మత్తులో వాహనాలు నడుపుతూ ప్రాణాలతో చెలగాటమాడుతున్న మందుబాబులకు కోర్టు గట్టి గుణపాఠం చెప్పింది. గాజువాక ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో పట్టుబడిన ఆరుగురిని శుక్రవారం విశాఖలోని ఆరో అదనపు ప్రత్యేక మేజిస్ట్రేట్ కోర్టు ముందు హాజరుపరిచారు. కేసును విచారించిన న్యాయమూర్తి కె. సత్య నాగ బాల వర ప్రసాద్ నిందితులకు జైలు శిక్షతో పాటు భారీ జరిమానా విధించారు. మద్యం సేవించడంతో పాటు డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్ వంటి సరైన పత్రాలు లేని ముగ్గురికి కోర్టు జైలు శిక్ష ఖరారు చేసింది. లంకిరెడ్డి గణేశ్ (ఆటో డ్రైవర్)కు 34 రోజుల సాధారణ జైలు శిక్ష, మరీదు సుబ్బారావు (లారీ డ్రైవర్)కు 20 రోజుల సాధారణ జైలు శిక్ష, బోయ చంద్ర శేఖర్ (లారీ డ్రైవర్)కు 10 రోజుల జైలు శిక్షతో పాటు రూ. 10 వేల జరిమానా విధించారు. పత్రాలు సవ్యంగా ఉన్నప్పటికీ, మద్యం తాగి వాహనం నడిపినందుకు గాను ద్విచక్ర వాహనదారులు వి.ఎస్. శ్రీనివాస్, పి. ఆదినారాయణ, టి.ఎన్. చిరంజీవిలకు తలా రూ.10 వేల చొప్పున జరిమానా విధించారు. మొత్తంగా ఆరుగురు నిందితుల నుంచి రూ. 40 వేల జరిమానా వసూలైంది. ఈ సందర్భంగా గాజువాక ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ షేక్ హుస్సేన్ మాట్లాడుతూ.. రోడ్డు నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మద్యం తాగి వాహనాలు నడపడం వల్ల తమ ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలను కూడా ప్రమాదంలో పడేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వాహనదారులు తప్పనిసరిగా సరైన పత్రాలు కలిగి ఉండాలని, ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని కోరారు.

# 58వ వార్డులో దోమల నివారణకు 'ఫాగింగ్'..




గాజువాక,ఫిబ్రవరి 27,ప్రభాతవార్త

సీజనల్ వ్యాధులు ప్రబలకుండా 58వ వార్డు శ్రీహరిపురంలో మలేరియా విభాగం ఆధ్వర్యంలో శుక్రవారం విస్తృతంగా ఫాగింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వార్డ్ కార్పొరేటర్ గులిగిందాల లావణ్య, మలేరియా ఇన్‌స్పెక్టర్ రవి స్వయంగా పాల్గొని పర్యవేక్షించారు. వార్డులోని ప్రతి గల్లీలోనూ దోమల నివారణ మందును పిచికారీ చేయించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. ప్రజలు తమ ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, దోమల వృద్ధిని అరికట్టడం ద్వారానే అనారోగ్యాల బారి నుండి తప్పించుకోవచ్చని సూచించారు. కార్యక్రమంలో మలేరియా సిబ్బంది మరియు వార్డు సచివాలయ ప్రతినిధులు పాల్గొన్నారు.

# గాయపడి చికిత్స పొందుతూ వృద్ధురాలు మృతి

ఆనందపురం, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త



మండలంలోని తర్లువాడ పంచాయితి పక్కుర్తివాని పాలెం గ్రామానికి చెందిన ఓ వృద్ధురాలు అగ్ని ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ మృతి చెందినట్టు సిఐ వాసు నాయుడు తెలిపారు. వివరాలిలా ఉన్నాయి. ఈ నెల 21న రోమాల నరసమ్మ (80) అనే వృద్ధురాలు ఇంట్లో వంట చేస్తుండగా చీరకు నిప్పంటుకొని తీవ్రంగా గాయపడింది. ఈ మేరకు ఆమెను చికిత్సకోసం కేజిహెచ్ కు తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందింది. శవాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం తరలించి సిఐ వాసునాయుడు ఆధ్వర్యంలో మహిళా హెడ్ కానిస్టేబుల్ గౌరమ్మ దర్యాప్తు చేస్తున్నారు.

# మెడీ కవర్‌లో విజయవంతంగా క్లిష్టమైన ముందస్తు శిశువు ప్రసవం



ఆరిలోవ, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త

మెడికవర్ హాస్పిటల్స్ విమెన్ చైల్డ్ ఆసుపత్రిలో ఆసుపత్రి వైద్యులు అరుదైన అత్యంత క్లిష్టమైన ముందస్తు ప్రసవ శిశువుకు ప్రసవం చేశారు. జన్యుపరమైన పూర్తి హార్ట్ బ్లాక్ కేసును విజయ వంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నియోనాటాలజిస్టు డా.సాయి సునీల్ కిషోర్ మాట్లాడుతూ 29 వారాల గర్భధారణలో పుట్టిన ముందస్తు శిశువుకు సంపూర్ణ జన్యుపరమైన హార్ట్ బ్లాక్ నిర్ధారణ జరిగిందన్నారు. ఇది గర్భంలోనే గుండె చప్పుళ్లను నియంత్రించే సంకేతాలు తీవ్రంగా దెబ్బతినే అరుదైన పరిస్థితిగా పేర్కొన్నారు.ఈ సమస్య తల్లి ఆటోఇమ్యూన్ వ్యాధి తో సంబంధం కలిగి ఉందని తెలిపారు.తద్వారా గుండె వైఫల్యం, హైడ్రోప్స్, ఆకస్మిక గుండె సమస్యలకు దారి తీసే ప్రమాదం ఉందన్నారు. శిశువు ఎల్ఎస్‌సీఎస్ ద్వారా ముందస్తుగా జన్మించి, వెంటనే ఎన్ఐసీయూకు తరలించబడిందని తెలిపారు. పుట్టిన తర్వాత బ్రాడీకార్డియా (తక్కువ గుండె స్పందన రేటు) కనిపించడంతో శిశువును ఎన్ఐసీయూలో నిరంతర పర్యవేక్షణలో ఉంచడం జరిగిందని తెలియజేసారు. నియోనాటాల జిస్టులు, పిల్లల హృదయ నిపుణులు అనుభవజ్ఞులైన నర్సింగ్ సిబ్బంది సమన్వయంతో శిశువు విజయవంతం గా ప్రసవం జరిగిందన్నారు. అనంతరం ఐసోప్రెనలైన్,ఇతర ఔషధాల సహాయంతో గుండె స్పందనను విజయవంతంగా స్థిరపరిచామన్నారు.ముందస్తు పుట్టుక, శ్వాసకోశ ఇబ్బందులు, తీవ్రమైన గుండె పనితీరు లోపం వంటి అనేక సవాళ్లను సమర్థవంతంగా నిర్వహించామని,శిశువు 14 రోజులు వెంటిలేటర్ సహాయంతో ఉండి, తరువాత ఒక వారం ఆక్సిజన్ మద్దతు పొందిందన్నారు. ప్రస్తుతం శిశువు ఆరోగ్యంగా ఉందని హార్ట్ బ్లాక్ నియంత్రణకు మెడిటేషన్ ఇచ్చి డిశ్చార్జ్ చేసినట్లు తెలియజేసారు.

# ఏకీకృత కుటుంబ సర్వేను త్వరితగతిన పూర్తి చేయాలి

**అధికారులకు మండల ఇంచార్జ్ ఆదేశం**

ఆనందపురం, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త:



ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చెపట్టిన ఏకీకృత కుటుంభం సర్వేను త్వరిత గతిన పూర్తి చేయాలని స్వర్ణ గ్రామాల జిల్లా ఇంచార్జి అధికారి ఉషారాణి ఆదేశిం చారు. ఆమె శుక్రవారం వేములవలస, ఆనందపురం, వెల్లంకి స్వర్ణ గ్రామాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. తనిఖీలో భాగంగా రికార్డు నిర్వహణ, బయోమెట్రిక్ హాజరు, ఏకీకృత కుటుంభ సర్వే, పి4 లబ్ధిదారులు, అక్షర ఆంధ్ర కార్యక్రమం పై సమీక్ష చేశారు. స్వర్ణ గ్రామ సిబ్బంది, పంచాయతీ అభివృద్ధి అధికారులు, మండల స్వర్ణ గ్రామ అధికారి జిఏవి శ్రీరామమూర్తి పాల్గొన్నారు.

# గాజువాక పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన సీపీ శంఖబ్రత బాగ్చి



**పరిశుభ్రత, పెండింగ్ కేసులపై కఠిన ఆదేశాలు**

విశాఖ క్రైమ్ - ప్రభాత వార్త

నగర పోలీసు కమిషనర్ శంఖబ్రత బాగ్చి శుక్రవారం గాజువాక పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా సందర్శించారు. స్టేషన్ పరిసరాలను నిశితంగా పరిశీలించిన ఆయన పరిశుభ్రత, కేసుల పరిష్కా రం, సిబ్బంది పనితీరుపై పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. స్టేషన్ ఆనుకుని ఉన్న ఖాళీ ప్రదేశాల్లో చెత్త పేరుకుపోకుండా వెంటనే శుభ్రపరచాలని, మరుగుదొడ్లు ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. స్టేషన్‌లో తగిన సిబ్బంది ఎప్పుడూ అందుబాటులో ఉండేలా చూడాలని ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న కేసులను త్వరితగతిన పరిష్కరించాలని, రిజిస్టర్లు సకాలంలో నవీకరించాలన్నారు. ఫిర్యాదుదారులతో మాట్లాడి, వారికి మర్యాద పూర్వకంగా స్పందించాలని సూచించారు. వారి సమస్యలను కూర్చోబెట్టి వినడం, పారదర్శకంగా విచారణ చేసి వేగంగా పరిష్కరించడం పోలీసుల బాధ్యత అని తెలిపారు. రౌడీషీటర్లు, అనుమానితుల కదలికలపై నిరంతర నిఘా ఉంచాలని, గంజాయి రవాణా, విక్రయాలపై కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. స్టేషన్ పరిధిలో ఒక్క గంజాయి విక్రేత కూడా ఉండకూడదని హెచ్చరించారు. విధుల్లో అధికార దుర్వినియోగం లేదా నిర్లక్ష్యం తలెత్తితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిక జారీ చేశారు.

# ఘనంగా పదవీ విరమణ సన్మానోత్సవం

గాజువాక,ఫిబ్రవరి 27,ప్రభాతవార్త



స్థానిక 68వ వార్డు రోజా ఫంక్షన్ హాల్‌లో శుక్రవారం పదవీ విరమణ పొందిన వివిధ శాఖల అధికారులకు ఆత్మీయ సన్మాన సభ నిర్వహించారు. గుడివాడ అప్పన్న మెమోరి యల్ ట్రస్ట్ చైర్మన్, వైకాపా రాష్ట్ర సీఈసీ సభ్యుడు గుడివాడ అప్పలరామ మూర్తి ఆధ్వర్యంలో ఈ వేడుక జరిగింది. జి.శ్యామలరావు (ఎస్ఐ), కె.సంజీవ రావు (స్టీల్ ప్లాంట్), కె.తేజభాస్కరరావు (జేఏఓ), ఇ. వెంకట శ్రీనివాస రావు (జీవీఎంసీ సూపరింటెండెంట్) దంపతులను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. అప్పలరామమూర్తి మాట్లాడుతూ.. ఉద్యోగ విరమణ కేవలం విధి నిర్వహణకు ముగింపు మాత్రమేనని, వారి అనుభవం సమాజానికి మార్గదర్శకమని పేర్కొన్నారు. కార్పొరేటర్ గుడివాడ అనూష, లతీష్ పాల్గొన్నారు.

# ఆధ్యాత్మిక వైభంతో అనంతపద్మనాభస్వామి కళ్యాణ వైభోగం

పద్మనాభం, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త



పద్మనాభం దివ్యక్షేత్రంలో వేంచేసియున్న అనంత పద్మనాభస్వామి తిరు వార్షిక కళ్యాణం మహోత్సవంను శుక్రవారం రాత్రి ఆలయ ఈఒపిఎల్ఎన్ రాజు ఆధ్వర్యంలో ఆధ్యాత్మిక వైభవంతో నిర్వహించారు. ప్రతి సంవత్సరం పాల్గుణ శుద్ధ ఏకాదశి నాడు స్వామి కళ్యాణం జరగడం ఆనవాయితీ.అయితే సీతారామాంజ నేయ స్వామి అర్చక బృందం స్వామివారిని,అమ్మవారిని సుప్రభాత సేవతో మేల్కొలిపి విశేష పూజలు చేసారు. రాత్రి ధ్వజస్తంభం వద్ద అర్చకులు ద్వజపటంను ఎగురవేసారు. గ్రామ బలిహరణ తరువాత స్వామివారిని, భూదేవి శ్రీదేవిలను వేర్వేరు పల్లకీలలో తీసుకెళ్లి గ్రామరాజ వీధిలో ఎదుర సన్నాహాలు నిర్వహించారు. అనంతరం ఇరువైపుల పెళ్లి పెద్దలు కట్నకానుకులు మాట్లాడుతూ స్వామివారికి వరకట్నంగా మూడు వేల ఎకరాల భూమిని ఇస్తానని చెప్పడంతో పెళ్లినిశ్చమైంది. దీంతో కుంతీమాధవస్వామి ఆలయంలో పూలమాలలు, అరటి చెట్లు, మామిడి తోరణాలతో అలంకరించిన పెళ్లిపందరిలో పట్టువస్త్రాలు,సుగంధ ద్రవ్యాలతో అలంరించిన స్వామివారిని భూదేవి,శ్రీదేవిలను వేంచేయించారు.అర్చకులు వేదమంత్రాలు, సన్నాయి, మేళాలతో కళ్యాణంను జరిపించారు. ఎంపీపీ రాంబాబు, ఎంపిటిసీ లక్ష్మి,నాయకలు లక్ష్మణరావు, తాలాడ పద్మనాభం,ఎర్రినాయుడు, బి.సత్యనారాయణ, బి సన్యాసినాయుడు,అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# స్వచ్ఛ సర్వేక్షణలో విశాఖ పరిశుభ్ర స్థాయి ప్రథమ స్థానానికి సినీతారల మద్దతు



**జీవీఎంసీ అదనపు కమీషనర్ పి.నల్లనయ్య**

విశాఖపట్నం ఫిబ్రవరి 27,ప్రభాతవార్త

విశాఖ నగరం దేశంలోనే పరిశుభ్ర నగర స్థాయిని ఎప్పుడు నిలబెట్టుకుంటుందని, స్వచ్ఛ సర్వేక్షన్ 2025-26 లో కూడా ప్రథమ స్థానం పొందేందుకు జివిఎంసి ప్రజల సహకారంతో నిత్యం కృషి చేస్తుందని, స్వచ్ఛ సర్వేక్షన్ 2025-26 లో విశాఖ నగరం ప్రథమ స్థానం పొందేందుకు సినీతారల మద్దతు పలకడం స్ఫూర్తిదాయకమని జీవీఎంసీ అదనపు కమీషనర్ పి.నల్లనయ్య శుక్రవారం తెలిపారు. ఆయన మాట్లాడుతూ ఫిబ్రవరి 28, మార్చ్ 1న విశాఖ నగరం ఎసిఎ-విడిసిఎ క్రికెట్ స్టేడియం లో సినితారల క్రికెట్ మ్యాచ్ జరుగుచున్న సందర్భంగా శుక్రవారం సినితారలు శ్రీకాంత్, తరుణ్, సుదీర్ బాబు, ఓంకార్ తదితరులు ఒక ప్రముఖ హోటల్ లో జరిగిన పత్రికా సమావేశం లో విశాఖ నగరం దేశంలోనే స్వచ్ఛ సర్వేక్షన్ లో పరిశుభ్ర నగర పోటీలలో ప్రథమ స్థానం పొందేందుకు "ఐ సపోర్ట్ వైజాగ్" అంటూ ప్లకార్డులను ప్రదర్శిస్తూ వారి మద్దతును తెలుపుతూ విశాఖ నగర ప్రజలందరూ కూడా పరిసరాల పరిశుభ్రత పాటించాలని, వ్యర్థాలను విభజించి జివిఎంసి వాహనాలకు అందించాలని విశాఖ నగరాన్ని మరింత సుందరంగా తీర్చి దిద్దేందుకు సహకరించాలని సందేశాన్ని ఇవ్వడం జివిఎంసి కి సహకరించడం అభినందనీయమని, స్ఫూర్తిదాయకమని అదనపు కమీషనర్ తెలిపారు. విశాఖ నగర ప్రజలు జరుగబోయే స్వచ్ఛ సర్వేక్షన్ 2025-26 కు సహకరిస్తూ విశాఖ నగర పరిశుభ్రత పై, వ్యర్థాల విభజన పై, తదితర వాటిపై తమ అమూల్యమైన అభిప్రాయాలను సర్వే బృందాలకు తెలిపి విశాఖ నగర అభివృద్ధి కి సహకరించాలని నగర ప్రజలకు అదనపు కమీషనర్ విజ్ఞప్తి చేసారు.

# జివిఎంసి టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్‌కు 15 వినతులు

**జీవీఎంసీ చీఫ్ సిటీ ప్లానరు ఎ.ప్రభాకారరావు**

విశాఖపట్నం, ఫిభ్రవరి 27, ప్రభాతవార్త



మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్ కార్యక్రమంలో 15 వినతులు స్వీకరించ డమైనదని జీవీఎంసీ చీఫ్ సిటీ ప్లానరు ఎ.ప్రభాకారరావు తెలిపారు. శుక్రవారం ఆయన జీవీఎంసీ ప్రధాన కార్యాలయం తన ఛాంబర్ లో సిపి లు, డీసీపీలు, ఏసీపీ లతో కలిసి ప్రత్యేకంగా టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్ కార్యక్రమానికి సంబంధించి 15 వినతులు స్వీకరించడం జరిగినదని, అందులో ముఖ్యంగా మధురవాడ జోన్ కు 01, ఈస్ట్ జోన్ కు 05, సౌత్ జోన్ కు 02, నార్త్ జోన్ కు 04, పెందుర్తి జోన్ కు 03 వినతులు వచ్చాయని తెలిపారు. స్వీకరించిన వినతులను /ఫిర్యాదులను నిర్ణీత సమయంలో టౌన్ ప్లానింగు అధికారులు వెంటనే స్పందించి పరిష్కరించాలని ఆదేశించడమైనదన్నారు.

## మోడల్ టెస్ట్ లో ప్రథమ స్థానంలో విద్యార్థిని కె ఖ్యాతిమణి

(ఎస్ రాయవరం ఫిబ్రవరి 27 ప్రభాత వార్త)



ఎస్.రాయవరం మండల స్థాయిలో నిర్వహించిన టీసీ మోడల్ టెస్ట్ లో వినయ్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ కు చెందిన ప్రతిభావంతమైన విద్యార్థిని కె. ఖ్యాతి మణి అత్యధిక మార్కులు సాధించి మండల స్థాయిలో ప్రథమ స్థానం నిలిచింది. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ బత్తుల శ్రీనివాస రావు మాట్లాడుతూ.. విద్యార్థిని కృషి, పట్టుదల మరియు ఉపాధ్యాయుల మార్గదర్శకత్వం వల్ల ఈ విజయాన్ని సాధించిందని తెలిపారు.అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ వెలగా అప్పారావు విద్యార్థినిని అభినందించారు.భవిష్యత్తులో మరింత ఉన్నత విజయాలు సాధించాలన్నారు. పాఠశాల విద్యార్థులు ప్రతి పోటీలోనూ ప్రతిభ కనబరుస్తున్నారని, ఇదే ఉత్సాహంతో ముందుకు సాగాలన్నారు. ఉపాధ్యాయులు మరియు సిబ్బంది విద్యార్థినికి అభినందనలు తెలిపారు.

## బకొప్పాక బ్రిడ్జి వద్ద గుర్తు తెలియని మృతదేహం లభ్యం

అనకాపల్లి ఫిబ్రవరి 27 :(ప్రభాత వార్త)

అనకాపల్లి, గాజువాక మార్గంలో కొప్పాక బ్రిడ్జి సమీపంలో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం శుక్రవారం వెలుగులోకి వచ్చింది. గ్రామ విఆర్ఓ యాదల అప్పారావు పట్టణ పోలీసులకు ఇచ్చిన సమాచారం మేరకు డి.ఎస్.పి ఎం శ్రావణి, పట్టణ సీఐ జి ప్రేమ కుమార్, ఎస్సై డి శ్రీనివాసరావు తమ సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించారు. సుమారుగా 45 నుంచి 50 సంవత్సరాలు ఉండవచ్చునని, మృతుడి యొక్క పోలికలు గుర్తించడానికి వీలు లేకుండా ఉండడంతో మృతుని వివరాలు తెలుసుకొనేందుకు తగిన ఆధారాలు దొరకకపోవడంతో జిల్లా క్లూస్ టీం సభ్యుల సహాయంతో మృతదేహాన్ని ఎన్టీఆర్ ఆసుపత్రికి తరలించి వైద్యుల పర్యవేక్షణ పోస్టుమార్టం నిర్వహించి మృతుని ఒంటిపై ఎటువంటి గాయాలు లేవని వైద్యులు నిర్ధారించినట్లు పోలీసులు తెలిపారు. అనుమానస్పద మృతుడిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు డి.ఎస్.పి ఎం శ్రావణి తెలిపారు. మృతుడు ధరించిన దుస్తులు ఆకుపచ్చ రంగు హాఫ్ హాండ్స్ నెక్ టీషర్టు, నలుపు రంగు కాటన్ షర్టు , మెడలో స్కై బ్లూ కలర్ పూసల దండ, బ్లాక్ కలర్ ప్లాస్టిక్ టైప్ రింగ్ కుడి చేతికి ధరించి ఉందన్నారు.

## చట్టాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి - తహసిల్దార్ లక్ష్మీ

బుచ్చయ్యపేట, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త



రాష్ట్రంలోని ఎస్సీ ఎస్టీ ల హక్కుల పరిరక్షణ, చట్టాలపై అవగాహన సమస్యల పరిష్కారం కొరకు ప్రతినెల చివరి రోజున మండల స్థాయిలో సివిల్స్ డే (పౌర హక్కుల దినం) నిర్వహించడంలో భాగంగా శుక్రవారం మండల కేంద్రం బుచ్చయ్యపేట గ్రామంలో మండల తాసిల్దార్ ఎం లక్ష్మీ అధ్యక్షతన సివిల్స్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామస్థాయిలో వివక్షత నిర్మూలన కొరకు ఎస్సీ ఎస్టీలు తెలుసుకోవలసిన చట్టాలు వారి హక్కులపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎంపీడీవో శివప్రసాద్ నారాయణ, గ్రామ సర్పంచ్ సుంకర లక్ష్మి, డిసిసిబి డైరెక్టర్ దొంకిన అప్పల నాయుడు, డీవీఎంసీ నెంబర్స్ అప్పారావు, జయశ్రీ తో పాటు గ్రామాభివృద్ధి అధికారి పాల్గొన్నారు.

## మిత్రుని కుటుంబానికి తోడుగా పూర్వపు పదవ తరగతి మిత్రులు

ఎలమంచిలి ఫిబ్రవరి 27 ప్రభాతవార్త

పట్టణంలోని అకాల మరణం చెందిన మాబు సుభాని కుటుంబ సభ్యులకు తోడుగా పూర్వపు పదవ తరగతి మిత్రులందరూ కలిసి మాబు కుమార్తె పేరిట మీద 30 వేల రూపాయలు ఫిక్స్డ్ డిపాజిట్ చేసి వాటి పత్రాలను వారి కుటుంబ సభ్యులు శుక్రవారం అందజేశారు. పూర్వపు పదవ తరగతి మిత్రులు తమ మిత్రుడైన మాబు అకాల మరణంతో వారి కుటుంబ సభ్యులకు కొంత మేరకు తోడుగా ఉండడానికే ఈ ఆర్థిక సహాయాన్ని అందజేశామని తెలిపారు. మిత్రుని కుటుంబానికి అండగా ఉండడం తో చుట్టుపక్క ప్రాంతం వారు హర్షం వ్యక్తం చేశారు.

## పదవ తరగతి విద్యార్థులు మంచి ఫలితాలు సాధించాలి

- జిల్లా ఉప విద్యాశాఖ అధికారి పి. అప్పారావు

(ఎస్ రాయవరం ఫిబ్రవరి 27 ప్రభాతవార్త )



మండల కేంద్రమైన ఎస్ రాయవరం జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ను శుక్రవారం జిల్లా ఉప విద్యాశాఖ అధికారి పొన్నాడ అప్పారావు ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..విద్యార్థులు పదవ తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించడానికి అనుగుణంగా విద్యార్థులు ప్రణాళిక బద్ధంగా చూసుకోవాలని విద్యార్థుల సామర్థ్యాన్ని అడిగి తెలుసుకున్నారు. వీరికి పలు సూచనలు సలహాలు సూచించారు. పాఠశాలప్రధానోపాధ్యాయుల వీసం ప్రసాద్ విద్యార్థులకు సాయంత్రం వేళల్లో విద్యార్థులకు స్నాక్స్ అందజేయడం అభినందనీయమన్నారు.ఎస్ఎఫ్ఐ వారి ఆధ్వ ర్యంలో మండల స్థాయిలో విద్యార్థులకు ప్రజ్ఞ వికాసం పరీక్ష పోటీల్లో పాఠశాల నుండి కే శశిశ్రీ రెండో స్థానంలో సంపాదించుకోవడం ఉపాధ్యాయులకు విద్యార్థులకు మంచి గుర్తింపువచ్చిందన్నారు. శశి శ్రీ విద్యార్థిని అభినందించారు.కార్యక్రమంలో ఉపాధ్యాయులు షాదిక్ విద్యార్థులు పాల్గొన్నారు.

## నేడు రాంబిల్లిలో నారా లోకేష్ పర్యటన

(రాంబిల్లి ఫిబ్రవరి 27 ప్రభాతవార్త)



రాంబిల్లి లో మెగా ఔషధ తయారీ పరిశ్రమకు భూమి పూజ నిర్వహించేందుకు ఏర్పాట్లు జోరుగా సాగుతున్నాయి, జాతీయస్థాయిలో గుర్తింపు ఉన్న బ్లూ జెట్ హెల్త్ కేర్ లిమిటెడ్ కు నాన్ సెజ్ లో రెండో విడతగా సేకరించిన భూముల్లో 102.48 ఎకరాలు ప్రభుత్వం కేటాయించిన సంగతి తెలిసిందే, రాంబిల్లి మండలం జడ్. చింతువా రెవెన్యూ పరిధిలో సీతపాలెం వద్ద నిర్మించనున్న ఔషధ పరిశ్రమ భూమి పూజ కార్యక్రమానికి నేడు ఐటీ మరియు విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ వస్తున్న సందర్భంగా పోలీసులు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేస్తున్నారు, భూమి పూజ నిర్వహించే ప్రాంతం, సభా ప్రాంగణాన్ని ఈరోజు అదనపు ఎస్పీ (అడ్మిన్) దేవప్రసాద్ మరియు పరవాడ డీఎస్పీ మోహన్ రావు స్థలాన్ని సందర్శించి బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించారు, పార్కింగ్ వ్యవస్థ, ట్రాఫిక్ నియంత్రణ, వివిఐపి మార్గాలు, వేదిక భద్రత, ప్రజా రాకపోకలు వంటి అంశాలపై నిర్వాహకులతో చర్చించారు, ప్రముఖులు హాజరయ్యే ఈ కార్యక్రమానికి ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పటిష్ట భద్రత చర్యలు తీసుకోవాలని సూచించారు, అవసరమైనచోట్ల బారికేడ్లు ఏర్పాటు చేసి ప్రత్యేక పోలీస్ సిబ్బందిని నియమించాలని ఆదేశించారు, ఈ కార్యక్రమం విజయవంతంగా జరిగేలా అన్ని విభాగాలు సమన్వయంతో పని చేయాలని ఉన్నతాధికారులు కు సృష్టం చేశారు. ఈ పరిశీలనలో స్థానిక సీఐ సిహెచ్ నర్సింగరావు, ఎస్సై బి. నాగేంద్ర మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## భక్తులకు మజ్జిగ పంపిణీ.!

(నక్కపల్లి రూరల్, ప్రభాతవార్త)



ఉపమాక వెంకటేశ్వర స్వామి కల్యాణోత్సవాలకు వచ్చిన భక్తులకు నక్కపల్లి భజన మండలి ఆధ్వ ర్యంలో శుక్రవారం ఉదయం ఆలయ ప్రాంగణంలో మజ్జిగ పంపిణీచేశారు. పలువురు రాజ కీయ ప్రముఖులు కార్యక్రమంలో నిమగ్నమయ్యారు.

## నూకాంబికా దేవాలయ నిర్మాణ పనులను పర్యవేక్షించిన రాంకీ

అనకాపల్లి,ఫిబ్రవరి27: (ప్రభాత వార్త)



ఉత్తరాంధ్ర ఇలవేల్పు శ్రీశ్రీశ్రీ నూకాంబిక అమ్మవారి దేవస్థానంలో నూతన దేవాలయ నిర్మాణ పనులను, అనకాపల్లి జనసేన జనసేన పార్టీ ఇంచార్జ్ భీమరశెట్టి రామ్కీ గురువారం పర్యవేక్షించారు. వచ్చే మార్చి 8 న పునః ప్రారంభం కానున్న సర్వాంగ సుందరంగా ముస్తాబవుతున్న శ్రీ అమ్మవారి దేవాలయం పను లను, అమ్మవారి నూతన దేవాలయ ప్రారం భోత్సవంకు చేపట్టాల్సిన పనులను త్వరలో నిర్వహించే అమ్మవారి జాతర మహోత్సవ ఏర్పాట్లను పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకుని తగు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ పీలా నాగ్ శ్రీను కార్యనిర్వాహణ అధికారి వై శ్రీధర్ , జీవీఎంసీ జోనల్ కమిషనర్ చక్రవర్తి, పట్టణ ట్రాఫిక్ సిఐ వెంకటనారాయణ,ధర్మకర్తలు, దేవస్థాన సిబ్బంది, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## విబి రాం జి పథకంతో శక్తివంతమైన నిరుద్యోగ భృతి

గొలుగొండ ఫిబ్రవరి 27, ప్రభాతవార్త

జాతీయ గ్రామీణ ఉపాధి పథకం ను విబి రాం జీ గా పేరు మార్పు చేసి ఉపాధిలో 125 రోజులు పని దినాలు కల్పిస్తున్నట్లు ఎంపీడీవో ఊబాల శ్రీనివాసరావు అన్నారు. ఉపాధి హామీ పథకం ను విబి రామ్ జీ మార్పి మరింత మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధం చేసిందని అన్నారు. ఈ పథకం ద్వారా 125 దినాలతోపాటు శక్తివంతమైన నిరుద్యోగ భృతి , గ్రామీణ మౌలిక ప్రణాళిక,కొత్త వారికి ఉపాధి అవకాశాలు శ్రమలు కల్పించే అవకాశం కూడా ఉందని స్పష్టం చేశారు. అలాగే పనిలో భద్రత, సామాజిక అంశాలను పరిగణలోకి తీసుకొని కొత్త పథకంగా అమల్లోకి వస్తుందన్నారు. నీటి భద్రత, సామాజిక మౌలిక వసతులు, మొదలగు అంశాలను తీసుకొని 125 రోజులు పని దినాలు ప్రతి ఒక్క శ్రామికుడికి కల్పిస్తుందని అన్నారు. ఏప్రిల్ 1 నుండి ఈ పథకం పూర్తిస్థాయిలో అమల్లోకి వస్తుందని శ్రమ శక్తి సంఘాలు ఇటు లబులు కోసం పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీవో సూర్యప్రభ, మండల పరిషత్ ఏవో మహేశ్వర రావు ఉపాధి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సీసీ కెమెరాలను పరిశీలించిన డీఎస్పీ శ్రీనివాస్.!

(నక్కపల్లి, ప్రభాత వార్త)



మండలంలోని ఉపమాక వెంకటేశ్వర స్వామి కళ్యాణోత్సవంలో భాగంగా ఎక్కడ ఇటువంటి సంఘటనలు ఎదురైన యుద్ధ ప్రాతిపదికన వాటిని తెలుసుకొని అప్రమత్తం అయ్యేందుకు ఆలయ ప్రాంగణంలో సీఐ జురెడ్డి మురళి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు డీఎస్పీ పోతిరెడ్డి శ్రీనివాస్ పరిశీలించారు. ఎప్పటికప్పుడు అన్ని దారులు పరిశీలిస్తూ సిబ్బందికి సూచనలు ఇస్తున్నారు. ఆయనతోపాటు సిఐలు రామకృష్ణ ,అప్పన్న ,ఎస్సై లు సన్నీ బాబు, సాహిబా అంజుమ్‌లు ఉన్నారు.

## ప్రధాన మార్గాల్లో జాతీయ జెండా రంగులో విద్యుత్ కాంతులు

అనకాపల్లి ఫిబ్రవరి 27 (ప్రభాతవార్త)



అనకాపల్లి పట్టణంతోపాటు జాతీయ రహదారిలో విద్యుత్ స్తంభాలకు ఏర్పాటుచేసిన జాతీయ జెండా మూడు రంగుల విద్యుత్ కాంతులు పట్టణ ప్రజలను ఆకట్టుకుంటున్నాయి. అనకాపల్లి పట్టణం సుందరీకరణ భాగంగా నేషనల్ హైవే బైపాస్ రింగ్ జంక్షన్ వద్ద నుంచి శారద నది వంతెన వరకు నేషనల్ హైవే పూడిమడక జంక్షన్ వద్ద నుంచి గుండాల జంక్షన్ వరకు సుమారు 265 రోడ్ సెంటర్ వీధి లైట్స్ కు మాజీ మంత్రి అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ ఆదేశాల మేరకు జీవీఎంసీ వారు ఎల్ఈడి రోప్ లైట్స్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా శుక్రవారం రాత్రి జనసేన పార్టీ అనకాపల్లి ఇంచార్జ్ భీమరశెట్టి రామ్కీ ఈ లైటింగ్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మాదంశెట్టి చిన్నతల్లి నీలి బాబు జీవీఎంసీ జోనల్ కమిషన్ చక్రవర్తి, పట్టణ ట్రాఫిక్ సిఐ వెంకటనారాయణ జీవీఎంసీ అధికారులు, వార్డ్ ఇన్చార్జిలు, కూటమి నాయకులు పాల్గొన్నారు

## మంత్రి పర్యటన గుంతలు పూడ్చివేత, దీపాలు పునరుద్ధరణ

(రాంబిల్లి ఫిబ్రవరి 27 ప్రభాతవార్త)

తెలుగుదేశం పార్టీ యువనేత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ రాంబిల్లి పర్యటన నేపథ్యంలో ఏపీఐఐసీ అధికారులు మేల్కొన్నారు, సెజ్ కంపెనీలకు వెళ్లే ప్రధాన మార్గంలో గుంతలను పూడ్చుతున్నారు, రహదారులపై ఏర్పాటుచేసిన వెలగని దీపాలను పునరుద్ధరిస్తున్నారు, జాతీయ, అంతర్జాతీయ కంపెనీలతో పాటుగా ఫార్మ, రసాయన పరిశ్రమలు 210 వరకు ఉన్నాయి, ఇవి కాకుండా రాంబిల్లి మండలం పరిధిలో 6 ప్రముఖ కంపెనీలు ఏర్పాటుకు భూములు కేటాయించారు, సీతపాలెం వద్ద బ్లూ జెట్ కంపెనీ భూమి పూజకు మంత్రి లోకేష్ వస్తుండడంతో సెజ్ ప్రధాన రహదారులపై గుంతలను శుక్రవారం పూడ్చే పనులు చేపట్టారు, అలాగే కొంతకాలంగా సెజ్ రహదారులపై వెలగని విద్యుత్ దీపాలను పునరుద్ధరిస్తున్నారు, మంత్రి పర్యటన నేపథ్యంలో రహదారులపై గుంతలు పూడ్చి, వెలగని దీపాలను పునరుద్ధరించడంతో కంపెనీల్లో పని చేసే కార్మికులు, నిర్వాసితులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## నేడు ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల పంపిణీ

- జిల్లాలో 2,53,987 మందికి రూ.107.67 కోట్లు విడుదల

అనకాపల్లి, ఫిబ్రవరి 27 (ప్రభాతవార్త)

వచ్చే నెల 1వ తేదీ ఆదివారం కావడంతో ప్రభుత్వ నిర్ణయానుసారం ఈ నెల 28వ తేదీననే శనివారం ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల పంపిణీ చేపట్టనున్నట్లు జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ తెలిపారు. మార్చి నెలకు సంబంధించి జిల్లాలో మొత్తం 2,53,987 మంది లబ్ధిదారులకు రూ.107,67,95,000 పంపిణీ చేయడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు పేర్కొన్నారు. అనకాపల్లి జోన్‌తో పాటు రెండు మున్సిపాలిటీలు 24 గ్రామీణ మండలాల్లో శనివారం ఉదయం 5 గంటల నుంచే పింఛన్ల పంపిణీ ప్రారంభించాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. సాధ్యమైనంతవరకు శనివారమే 100 శాతం పంపిణీ పూర్తిచేయాలని, ఏవైనా కారణాలతో ఆ రోజున అందుకోలేని లబ్ధిదారులకు మార్చి 2వ తేదీ సోమవారం పింఛన్ అందజేయాలని సూచించారు.

## హైస్కూల్లో విద్యాబోధనపై.. వర్తక సంఘం సభ్యులు ఆరా

గొలుగొండ ఫిబ్రవరి 27 ప్రభాతవార్త



ఏ ఎల్ పురం హైస్కూల్లో విద్యాబోధనపై స్థానిక వర్తక సంఘం సభ్యులు ఉపాధ్యాయులతో శుక్రవారం సమావేశం అయ్యారు. ప్రధాన ఉపాధ్యాయులు ఎంఈఓ 2 కృష్ణ ప్రసాద్ ద్వారా బోధన అంశాలపై ఆరా తీశారు. మెరుగైన విద్యాబాధన తోపాటు వెనుకబడిన విద్యార్థులను ప్రత్యేక శ్రద్ధతో విద్య అభివృద్ధికి కృషి చేయాలని ఈ సందర్భంగా సూచించారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యాబోధన వసతి సౌకర్యాలు తదితర అంశాలను ప్రతీది పరిశీలించి విద్యార్థుల పనితీరుపై ఎప్పటికప్పుడు నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వర్తక సంఘం సభ్యులు, పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## బాడీ బిల్డింగ్ ఛాంపియన్‌షిప్‌లో అనకాపల్లి పోలీస్‌కు రజతపదకం

అనకాపల్లి (కైలాసగిరి), ఫిబ్రవరి 27: (ప్రభాత వార్త)



ఇటీవల విశాఖపట్నంలోని గురజాడ కళాక్షేత్రంలో జరిగిన 9వ మిస్టర్ ఆంధ్ర బాడీ బిల్డింగ్ ఛాంపియన్‌షిప్ 2026లో అనకాపల్లి జిల్లాకు చెందిన పోలీస్ కానిస్టేబుల్ జి.శ్రీనివాసరావు రజత పతకం సాధించి జిల్లా పోలీస్ శాఖకు గర్వకారణంగా నిలిచారు. ఈ సందర్భంగా జిల్లా ఆర్మ్డ్ రిజర్వ్ పోలీస్ మైదానం వద్ద జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఐపీఎస్ ఆయనను ఘనంగా సత్కరించి, అభినందనలు తెలిపారు. ఫిబ్రవరి 23,2026న జరిగిన పోటీల్లో మాస్టర్స్ కేటగిరిలో శ్రీనివాసరావు రజత పతకాన్ని కైవసం చేసుకున్నారు.శ్రీనివాసరావు 2009 బ్యాచ్‌కు చెందిన కానిస్టేబుల్‌గా విధుల్లో చేరారు. ప్రస్తుతం ఆయన ఆర్మ్డ్ రిజర్వ్ కైలాసగిరి, విశాఖపట్నంలో విధులు నిర్వహిస్తూనే, జిల్లా పోలీస్ జిమ్ ట్రైనర్‌గా అధికారులు, సిబ్బందికి తర్ఫీదునిస్తున్నారు.

## ఉపమాక వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న హెటిరో ప్రతినిధులు.!

నక్కపల్లి, ప్రభాతవార్త



ఉత్తరాంధ్ర భక్తులకు కొంగు బంగారం శ్రీ ఉపమాక వెంకటేశ్వర స్వామి కల్యాణోత్సవ భాగంగా శుక్రవారం ఉదయం హెట్టిరో సంస్థకు చెందిన డైరెక్టర్ మోహన్‌రెడ్డితో పాటు ప్రతినిధులు కుల్లయ్య రెడ్డి, ఎం. సుబ్బారెడ్డి, ఎం. సత్యనారాయణ రెడ్డి, రాజారెడ్డి తదితరులు స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ అర్చ కులు వారికి స్వామివారి ప్రసాదాలను అందజేశారు.

## వి బి జి రామ్ జి చట్టం 2026 అవగాహన పోస్టర్ల ఆవిష్కరణ

(రాంబిల్లి ఫిబ్రవరి 27 ప్రభాతవార్త)



జాతీయ ఉపాధి హామీ పథకం స్థానంలో వచ్చిన వి. బి. జి రామ్ జి (వికసిత్ భారత్ రోజ్గార్ అండ్ ఆజీవిక మిషన్) చట్టం 2026 అమల్లోకి వచ్చే ఏప్రిల్ ఒకటో తేదీ నుంచి సామాజిక, వ్యక్తిగత, ఆస్తులు పెంచడంపై చర్యలు తీసుకుంటున్నామని ఎంపీడీవో ఎం. జయమాధవి చెప్పారు, కలెక్టర్ ఆదేశాలతో గ్రామాల్లో కొత్త చట్టంపై అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు, స్థానిక మండల పరిషత్తు కార్యాల యంలో దీనిపై శుక్రవారం అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో డివి. రమణరాజు, ఉపాధి పథకం ఏపీవో శ్రీనివాసరావు, సిబ్బంది పాల్గొన్నారు.

## స్వచ్ఛ రథం ప్రారంభించిన హోమ్ మంత్రి అనిత

(ఎస్ రాయవరం ఫిబ్రవరి 27 ప్రభాతవార్త)



ఎస్.రాయవరం మండలానికి సంబంధించిన స్వచ్ఛ రథం ను శుక్రవారంహోమ్ మంత్రి అనిత ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్రా సాధనలో భాగంగా మండల పరిషత్ ఆధ్వర్యంలో అమలు జరుగుతున్న ఈ స్వచ్ఛ రథం మండలంలోని ప్రతీ గ్రామంలో రోజుకి ఒక గ్రామం చొప్పున ప్రజలకు అందుబాటులో ఉంటుందని. ప్రజల వద్ద నుండి పొడి చెత్తను తీసుకుని వాటి విలువ ఆధారంగా వారికి నిత్యావసర సరుకులు అందించడం ద్వారా ఆరోగ్యకరమైన స్వచ్ఛ గ్రామాలను సాధించడం ముఖ్య లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మీనా కుమారి. డిప్యూటీ ఎంపీడీవో సత్యనారాయణ. ఏవో రమేష్ బాబు పాల్గొన్నారు.

## పీఎం జన్మన్ లబ్ధిదారులకు రూ.లక్ష జమ చేయాలి

- పెండింగ్ బకాయిలు విడుదల చేయాలి: యూనిట్ కాస్ట్ 10 లక్షలకు పెంచాలి
- ధర్నాలో సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు డిమాండ్

పాడేరు,ఫిబ్రవరి27, ప్రభాతవార్త



ఆదివాసి గిరిజన సంఘం అల్లూరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రం పాడేరు మోదకొండమ్మ తల్లి గుడి నుండి ఐటీడీఏ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించి, అనంతరం పాడేరుఐటీడీఏ ముందు మహాధర్నా నిర్వహించారు. ఆదివాసి గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు సాగిన ధర్మాన్నపడాల్ అధ్యక్షతన నిర్వహించిన ఈ మహాధర్నాలో సంఘీభావం తెలపడానికి వచ్చిన సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు మాట్లాడుతూ,పీఎం జన్మన్ స్కీమ్ 2023లో భారత ప్రభుత్వం అత్యంత వెనుకబడిన పి.టి.జి. తెగల జీవన ప్రమాణాలు మెరుగుపరచడానికి 24వేల కోట్ల రూపాయలతో పథకం ప్రారంభించిన మోడీ ప్రభుత్వం నేటి బడ్జెట్‌లో చిల్లి గవ్వ కూడా కేటాయించకపోవడం వల్లనే లబ్ధిదారుల గృహాలు మొండి గోడలే దర్శనం ఇస్తున్నాయని ఆయన విమర్శించారు. కార్పొరేట్ కంపెనీలకు కోట్ల రూపాయలు రాయితీ ఇచ్చి నిరుపేదలైన ఆదివాసులకు ఇల్లు బకాయి సొమ్ము చెల్లించడానికి జాప్యం చేయడం తగదని ఆరోపించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రెండు లక్షల 39 వేల రూపాయలు యూనిట్ కాస్ట్‌గా నిర్ణయించడం తగదని, పెరుగుతున్న ధరలకు అనుగుణంగా యూనిట్ ధర 10 లక్షలు పెంచాలని ఆయన కోరారు. ఆదివాసీల పోరాటం వల్ల అదనంగా ఒక్క లక్ష రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం పెంచినట్లు జీవో నెం.9 విడుదల చేసి సంవత్సర కాలం దాటినా ఏ ఒక్క లబ్ధిదారుడికి చిల్లి గవ్వ కూడా చెల్లించలేదని, మరోవైపు పెండింగ్ బకాయిలు చెల్లించకపోవడం చాలా బాధాకరమని, ఆదివాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. హైడ్రో పవర్ ప్రాజెక్టు, బాక్సైటు మైనింగ్ దోపిడీలో ఉన్న శ్రద్ధ... ఆదివాసుల సమస్యల పరిష్కారానికి శ్రద్ధ లేదని శ్రీనివాసరావు విమర్శించారు. ఆదివాసి నిరుద్యోగులు చాలా కాలం నుండి స్పెషల్ డీఎస్సీ సాధన కోసం ఉద్యమిస్తున్నారని, ఎన్నికల ముందు 100 రిజర్వేషన్ ఇస్తానని హామీ ఇచ్చిన చంద్రబాబు వాటిని విస్మరించి కాలయాపన చేస్తున్నారని, అల్లూరి జిల్లాలో మొత్తం 54 మందికి మాత్రమే మెగా డీఎస్సీలో ఆదివాసులు ఉద్యోగం పొందడం రాజ్యాంగ దిక్కారమన్నారు. 100 ఉద్యోగ ఉపాధ్యాయ రిజర్వేషన్ అమలుకు ఈ అసెంబ్లీ సమావేశంలో బిల్లు పెట్టాలని సిపిఎం పార్టీ డిమాండ్ చేస్తుందన్నారు. అసెంబ్లీలో ఆదివాసి సమస్యలు పరిష్కారం కోసం చర్చించడం మానేసి రాజకీయ రగడ కోసం కల్తీ లడ్డు పేరుతో ప్రజా సమస్యను దారిమళ్లిస్తున్నారని, అధికార ప్రతిపక్ష పార్టీలు కూడా ఇదే వైఖరి కలిగి ఉండడం అన్యాయమన్నారు. లడ్డు విషయంలో సిట్ నివేదిక బహిర్గతం చేయాలని, చిత్తశుద్ధి ఉంటే బాధ్యులను శిక్షించాలని ఆయన అన్నారు.ఈ మహాధర్నాలో సిపిఎం పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు కే. లోకనాథం సిపిఎం జిల్లా కార్యదర్శి పి. అప్పల నరసయ్య, ఆదివాసి గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిల్లో సురేంద్ర,జిల్లా ప్రధాన కార్యదర్శి పి. బాలదేవ్,జిల్లా సహాయ కార్యదర్శి బాలయ్య,సాగిన చిరంజీవి,, సత్యనారాయణ, సూర్యనారాయణ,, బుజ్జిబాబు,చినబాబు, సోమన్న,ఎస్. చిట్టిబాబు, నర్సయ్య బుజ్జిబాబు, సూరిబాబు, కృష్ణారావు , గంగాధరం తదితరులు మాట్లాడగా జిల్లె ఉన్న లబ్ధిదారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అమ్మవారి భక్తులకు అన్న ప్రసాదం ఏర్పాటు

పాడేరు, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త

గిరిజన ఆరాధ్య దైవం కోరికలు తీర్చే కొంగుబంగారం పాడేరు శ్రీశ్రీశ్రీ మోదకొండమ్మ వారి ఆలయంలో ఆలయ కమిటీ చైర్మన్,పాడేరు శాసనసభ్యులు మత్స్యరాస విశ్వేశ్వర రాజు ఆదేశాల మేరకు శుక్రవారం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ జిల్లా ప్రజా పరిషత్ చైర్పర్సన్ వంజంగి కాంతమ్మ, మాజీ జెడ్పిటిసి రొబ్బ ఉషారాణి,ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి కిల్లు కోటి బాబు నాయుడు, ఆలయ కమిటీ సభ్యులు చల్లా రామకృష్ణ, కిల్లు రాధాకృష్ణన్ నాయుడు, కొణతాల సతీష్ గూడెపు సూర్య ప్రకాష్, లకే రత్నబాయి, పలాసి రమణమ్మ, విశ్రాంత ఉద్యోగస్తులు కురస లక్ష్మయ్య, జంపరంగి సత్తిబాబు, గంట వెంకటేష్,మోద స్వరూప, తదితరులు పాల్గొన్నారు

## నేడు అక్షరాంధ్రపై సమన్వయ సమావేశం

రాజవొమ్మంగి, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త



రాజవొమ్మంగి మండల పరిషత్ కార్యాలయంలో శనివారం మధ్యాహ్నం రెండు గంటలకు అక్షరాంధ్ర కార్యక్రమంపై సమన్వయ సమావేశం జరుగుతుందని ఎంపిడిఓ లోకుల యాదగిరేశ్వరరావు తెలిపారు. వెలుగు ఏ.పి. యం, సీసీలు, ఉపాధిహామీ ఏ. పి. ఓ, ఫీల్డ్ అసిస్టెంట్స్, టి. ఏ లు, మండల విద్యాధికారులు, సి ఆర్పీలు తప్పనిసరిగా హాజరు కావాలని తెలియజేస్తున్నారు. మండల ప్రత్యేకాదికారి వై. మల్లేశ్వరరావు కార్యక్రమానికి వస్తున్నారని అన్నారు. రాజవొమ్మంగి మండలంలో 8 వేల మందికి నిరక్షరాస్యులకు ఉచితంగా 800 మంది వలంటీర్లు బోధన చేశారన్నారు. విద్యా ప్రగతిపై మార్చి 2, 4, 10 తేదీల్లో పరీక్షలు ఉంటాయని, 15 తేదీన చివరి పరీక్షలని ఎంపిడిఓ వెల్లడించారు.

## పార్టీలు మార్చే మీరు ప్రజాసంక్షేమం కోసం మాట్లాడే అర్హత ఉందా..

రాజవొమ్మంగి, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త



పార్టీలు మార్చే మీరు ప్రజాసంక్షేమం కోసం మాట్లాడే అర్హత వుందో లేదో ఒకసారి ఆత్మవిమర్శ చేసుకోవాలని ఊర్లకులపాడు గ్రామ మాజీ జడ్పీటీసీ కోసూరి బుజ్జి చిన్నాలమ్మకు మారేడుబాక సర్పంచ్ తొంటా ఆదిరాజు, వైస్సార్సీపీ నాయకులు మంప నరసింహం సూచిస్తున్నారు. శుక్రవారం పత్రికా ప్రకట్ననగత ప్రభుత్వంలో కిడ్నీ సమస్య వుందని చెప్పారు. మీరు అప్పుడు వైస్సార్సీపీ అధికారంలోకి వచ్చిన పది రోజులకే టిడిపిని వదిలి వైస్సార్సీపీ కండువా కప్పుకున్నారన్నారు. పార్టీ నెగ్గిన తర్వాత జెండాలు మార్చి జనాలను పక్కదారి పట్టించే సంస్కృతి మాలో లేదన్నారు. కనీసం గత ఎన్నికలలో పంచాయతీ సర్పంచ్‌గా కూడా మీకు ప్రజలు పట్టం కట్టలేదంటే మీ పరిస్థితి ఏమిటో ఒకసారి తెలుసుకోండని అన్నారు. మీరు జడ్పీటీసీగా వుండి ఆ గ్రామంలో ప్రభుత్వ పథకంలో ఇల్లు కట్టుకున్న గిరిజనులకు చివరి దశ బిల్లులు కూడా ఇప్పించుకోవలేకపోవడం మీ గొప్పతనమన్నారు. ఊర్లకుల పాడు గ్రామంలో పాఠశాల భవనాలు సీసీ రోడ్డులు త్రాగునీటి పథకాలు వైస్సార్సీపీ ప్రభుత్వంలో జరిగాయన్నారు. మీరు కరెక్టుగా వుండి ఎదుట వ్యక్తులను విమర్శించండని సూచిస్తున్నారు.

## జడ్డంగి శివాలయం వద్ద పర్యాటక పార్కు ఏర్పాటుకు కృషి..

- ఎమ్మెల్యే శిరీషదేవి భాస్కర్ హామీ

రాజవొమ్మంగి, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త





పోలవరం జిల్లా రంపచోడవరం నియోజకవర్గ రాజవొమ్మంగి మండలంలోని జడ్డంగి వద్ద సుమారు 400 సం. చరిత్ర కలిగిన కొండగుహల్లో స్వయంభుగా వెలసిన పురాతన భ్రమరాంబికా మల్లిఖార్జున స్వామి వారి ఆలయం సమీపంలో జలపాతం వద్ద 2 ఎకరాల ఖాళీ ప్రదేశంలో పర్యాటకపార్కు నిర్మించాలని, రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు, పర్యాటక మంత్రివర్యులుకు నివేదించి పర్యాటకపార్కు మంజూరు చేయించాలని కోరడం జరిగిందని ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి భాస్కర్ పేర్కొన్నారు. రూ.93 లక్షల వ్యయం అవుతుందని ప్రభుత్వ ఇంజనీర్లు రూపొందించిన ఎస్టిమేట్ కాపీలు, పరవళ్ళు తొక్కుతూ ఉరక జలపాతం వద్ద రమణీయ దృశ్యాలు ఫొటోలు తెలుగుదేశం పార్టీ నాయకులు గణజాల తాతారావ్ ఎమ్మెల్యే వారికి అందజేశారు. అదేవిధంగా రాజవొమ్మంగి మండలంలో చెరువుకొమ్ముపాలెం నుండి జడ్డంగి అన్నవరం వరకూ 7మీటర్ల వెడల్పు ఆర్ అండ్ బి రహదారి రూ.12 కోట్ల 95 లక్షల ఎస్టిమేషన్ వ్యయంతో నిర్మించాలని ,25లక్షల వ్యయంతో ఉర్లాకులపాడులోని బండకొండ రిజర్వాయర్ కూలిపోయిన స్లూయిజ్ పునః నిర్మాణం చెయ్యాలని ఎమ్మెల్యే కోరగా, సంబంధిత మంత్రివర్యులకు నివేదించి గ్రాంట్ మంజూరుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే మిరియాల శిరీషదేవిభాస్కర్ హామీ ఇచ్చారని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గణజాల తాతారావ్ తెలిపారు. అసెంబ్లీ సమావేశాల నిమిత్తం అమరావతిలో ఉన్న ఎమ్మెల్యే శిరీషభాస్కర్ అసెంబ్లీ సమావేశం అనంతరం తెలుగుదేశం సీనియర్ గణజాల తాతారావ్, మండల తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి వాసంశెట్టి గంగాధర్, జడ్డంగి గ్రామ పంచాయతీ పార్టీ అధ్యక్షుడు కంటపురెడ్డి వీరబాబు(శ్రీను), గణజాల మల్లిఖార్జున కలిసి పర్యాటకంగా మన ప్రాంత అభివృద్ధికి తోడ్పాటు నందించాలని కోరగా ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

## దుర్గాంబిక ఆలయంలో అన్న సమారాధన

(ఎస్ రాయవరం ఫిబ్రవరి 27 ప్రభాతవార్త)

మండల కేంద్రమైన ఎస్ రాయవరం కర్రి వీధిలో వేంచేసియున్న దుర్గంబిక ఆలయంలో శుక్రవారం అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ కర్రి ఈశ్వరరావు మాట్లాడుతూ.. కర్రి వెంకటేశ్వరరావు కుమారి దంపతుల ఆధ్వర్యంలో అన్న సమాధానం కార్యక్రమం నిర్వహించామని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.




## రాష్ట్రంలో ఉన్న అన్ని ప్రధాన దేవాలయాల్లో జీసీసీ స్టాల్స్ ఏర్పాటు

**- రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్**

**పాడేరు,ఫిబ్రవరి27, ప్రభాతవార్త**



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ప్రధాన హిందూ దేవాలయాల్లో గిరిజన కోఆపరేటివ్ కార్పొరేషన్ (జీసీసీ) ఆధ్వర్యంలో అరకు వ్యాలీ కాఫీ స్టాల్స్ ఏర్పాటు చేయడంతో పాటు అలయ అవసరాలకు ఆర్గానిక్ వసువు పొడి సరఫరా చేయాలని రాష్ట్ర గిరిజన సహకార సంస్థ (జీసీసీ) చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీకి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా అమరావతి సచివాలయంలో దేవాదాయ శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీని కలిసి ప్రతిపాదనలను వివరించి, జీసీసీ తరఫున గిఫ్ట్ ప్యాక్‌ను అందజేశారు. తిరుమల తిరుపతి దేవస్థానం పరిధిలో జీసీసీ స్టాల్స్ ఏర్పాటు ప్రక్రియకు సానుకూల స్పందన లభించిన నేపథ్యంలో, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రధాన దేవాలయాల్లో కూడా స్థలం కేటాయించి స్టాల్స్ ఏర్పాటు చేయడానికి అనుమతులు మంజూరు చేయాలని కోరారు. ఈ స్టాల్స్ ద్వారా భక్తులకు సహజ, ఆర్గానిక్ మరియు గిరిజనుల చేత తయారైన నాణ్యమైన ఉత్పత్తులు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. అదే విధంగా ఆలయాల్లో వినియోగించే పసుపు పొడిని స్థానిక మార్కెట్లో కాకుండా జీసీసీ ద్వారా కొనుగోలు చేయాలని విజ్ఞప్తి చేశారు. పాడేరు ప్రాంత గిరిజన రైతులు సంప్రదాయ మరియు సుస్థిర వ్యవసాయ పద్ధతుల్లో సాగు చేసిన పసుపు అధిక నాణ్యతతో పాటు రసాయన రహితంగా ఉండటం వల్ల ఆలయ వినియోగానికి అనుకూలమని వివరించారు. ఈ చర్యల ద్వారా గిరిజన రైతులకు ఉపాధి అవకాశాలు పెరగడంతో పాటు సహజ ఉత్పత్తులకు ప్రోత్సాహం లభిస్తుందని, రాష్ట్రంలోని గిరిజన ఆర్థికాభివృద్ధికి ఇది దోహదపడుతుందని జీసీసీ చైర్మన్ శ్రావణ్ పేర్కొన్నారు. ప్రభుత్వం ఈ ప్రతిపాదనలను త్వరితగతిన ఆమోదించి తగిన చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్‌తో పాటు రాష్ట్ర సాధు పరిషత్ గౌరవ అధ్యక్షులు అల్లూరి నారాయణరావు పాల్గొన్నారు.

## మానసిక ఒత్తిడి లేకుండా లక్ష్యంతో పరీక్షలను వ్రాయాలి: ఎస్.ఐ.

**రాజవొమ్మంగి, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త**



విద్యార్థినులు మానసిక ఒత్తిడి లేకుండా ఉన్నత చదువులు చదవాలనే లక్ష్యంతో పరీక్షలను వ్రాయాలని రాజవొమ్మంగి ఎస్.ఐ. శివకుమార్ గిరిజన విద్యార్థినులకు సూచించారు. శుక్రవారం రాజవొమ్మంగి గిరిజన సంక్షేమ గురుకుల బాలికోన్నత పాఠశాలలో ప్రిన్సిపాల్ ఎస్. సత్యవేణి అధ్యక్షతన పదోతరగతి విద్యార్థినులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఎస్. ఐ శివకుమార్ మాట్లాడుతూ పరీక్షలు అయ్యే వరకు ఇంటికి వెళ్ళాలనే ఆలోచన వద్దని అన్నారు. పరీక్షల్లో కూడా ముందు బాగా వచ్చిన ప్రశ్నలకు జవాబులు వ్రాయాలన్నారు. అప్పుడు సమయం ఉంటే మిగతా ప్రశ్నల జవాబుల కోసం ఆలోచించాలి అన్నారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో పదో తరగతి మార్కులు ఉన్నత చదువు దోహదపడతాయని తెలిపారు. ఈకార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎస్. సత్యవేణి, వైస్ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, 80 మంది విద్యార్థినులు పాల్గొన్నారు.

## రెండు గ్రామాల్లో సంచార వైద్య శిబిరాలు

**రాజవొమ్మంగి, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త**



శుక్రవారం రత్నాంపేట, మారేడుబాక గ్రామాల్లో 104 సంచార ప్రభుత్వ వైద్య శిబిరాలను నిర్వహించడం జరిగింది. 50 మంది రోగులకు వైద్య పరీక్షలను చేసి మందులను ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎం. ఎల్. హెచ్. పి. మురళీ, ఏ.ఎన్.ఎం. రామలక్ష్మీ, 104 డి.ఇ.ఒ. శ్రీనివాస్, పైలెట్ శివనకరాజు, ఆశ వర్కర్స్ పాల్గొన్నారు. శనివారం ఒ కుర్తి, ఒగిపాలెం గ్రామాల్లో సంచార వైద్య శిబిరాలు జరుగుతాయని డా. నాగార్జున, డా. పావని తెలియజేసారు. అనారోగ్య సమస్యలతో ఉన్నవారు వైద్య శిబిరం వద్దకు వచ్చి వైద్యసేవలను పొందాలని అన్నారు.

## లక్ష్మీపురం ఎఫ్ఎన్ఓపై చర్యలు తీసుకోవాలి

**- మీడియా సమావేశంలో పి.హెచ్.సి సిబ్బంది**

**ఎటపాక, ఫిబ్రవరి 27 (ప్రభాతవార్త)**



గత కొన్ని నెలలుగా తన విధుల పట్ల అలసత్వం ప్రదర్శించడమే కాకుండా తమ విధులకు ఆటంకం కలిగిస్తున్న లక్ష్మీపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న ఎఫ్.ఎన్.ఓ పై చర్యలు తీసుకోవాలని పి.హెచ్.సి సిబ్బంది అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు శుక్రవారం ఆసుపత్రి ఆవరణలో మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేసి మాట్లాడారు. సదరు ఎఫ్.ఎన్.ఓ. తన విధి నిర్వహణలో భాగంగా చేయవలసిన విధులు పాటించకుండా తమకు సహకరించకపోవడంతో తాముంతా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఈ విషయాన్ని స్థానిక వైద్యులు దృష్టికి తీసుకువెళ్లగా ఆయన ఎఫ్ఎన్ఓ కు పలుమార్లు హెచ్చరించి నోటీసులు జారీ చేసినా ఆమె ఖాతరు చేయకుండా మొండి వైఖరి అవలంబిస్తుందని, అలాగే తనపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తా..? అంటూ తమపై ఆరోపణలు చేస్తూ మానసికంగా వేధింపులకు గురిచేస్తుందని వారు ఆరోపించారు. అదేవిధంగా ఇదే విషయాన్ని ఇప్పటికే ఐటీడీఏ పీఓతో పాటు తమ శాఖ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశామని వారు మీడియా సమావేశంలో వెల్లడించారు. తక్షణమే ఈ సమస్యను పరిష్కరించి విధుల పట్ల తమకు ఇబ్బందులు లేకుండా చూడాలని వారు కోరారు. ఈ సమావేశంలో స్టాఫ్ నర్సులు డి.కళ్యాణి, ఎస్.సీత, ఎస్.ఆదిలక్ష్మి, ఫార్మసిస్ట్ జె.ఉదయలక్ష్మి, ల్యాబ్ టెక్నీషియన్ జి.నాగు, ఎంఎల్‌హెచ్‌పి ఎస్.శ్రీనివాసమూర్తి, ఎంపిహెచ్ఎస్ కె.గంగరాజు, ఎంపిహెచ్‌ఏ ఎస్.తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

## వేగితోటలో త్రాగు నీటి సమస్య పరిష్కరిస్తాం

**- టీడీపి మండల అధ్యక్షులు ఎండి జమాల్ ఖాన్**

**చింతూరు ఫిబ్రవరి 27 ప్రభాతవార్త**



వేగితోటలో త్రాగు నీటి సమస్య పరిష్కరిస్తామని చింతూరు టీ డి పి మండల అధ్యక్షులు ఎండి జమాల్ ఖాన్ అన్నారు. శుక్రవారం రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు, రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి, మాజీ ఎమ్మెల్యే భాస్కర్ సూచనలతో వేగితోట గ్రామ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మండల అధ్యక్షుడు మహ్మద్ జమాల్ ఖాన్ అధ్యక్షత వాహించారు. గ్రామ ప్రజల సమస్యలను స్వయంగా తెలుసుకుని, వాటి పరిష్కారానికి ఎమ్మెల్యే దృష్టిలో కి తీసుకెళ్లి వాటి పరిష్కారం నకు కృషి చేస్తామని జమాల్ ఖాన్ తెలిపారు. గ్రామంలో త్రాగునీటి సమస్య తీవ్రముగా ఉన్నందున, అవసరమైన ప్రాంతాల్లో బోరింగ్‌లు ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకుంటామని జమాల్ ఖాన్ తెలిపారు. ప్రజలకు మౌలిక వసతులు అందేలా పార్టీ తరఫున మరియు ప్రభుత్వ దృష్టికి ఎమ్మెల్యే ద్వారా తెలియచేసి సమస్యలు ఆ పరిష్కారం కోసం కృషిచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి మల్లెల వెంకటేశ్వరరావు, మండలతెలుగు యువ వత అధ్యక్షులు మహ్మద్ రియాజ్, మండల ఉపాధ్యక్షులు కట్ట శంకర్, మాజీ మండల అధ్యక్షుడు ఇళ్ల చిన్న రెడ్డి, మాజీ మండల కార్యదర్శి ఆకోజు నూకరాజు, రాంపచోడవరం మార్కెట్ కమిటీ సభ్యుడు పి. సాల్మన్ రాజు, మండల క్లస్టర్ ఇన్‌చార్జ్ ఒటీలనేని నరసింహారావు, యూనిట్ ఇన్‌చార్జ్ శీలం తమ్మయ్య, ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి కరణం లక్ష్మయ్య, చింతూరు గ్రామ కమిటీ అధ్యక్షుడు సోడే శ్రీను, మండల నాయకులు కారం సత్యవతి, రావులమ్మ, తుర్రం సూరి, గ్రామ పెద్దలు, పూజారులు తదితరులు పాల్గొన్నారు.

# వినతుల పరిష్కారం వేగవంతం చేయాలి - జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్‌కుమార్

**పాడేరు,ఫిబ్రవరి27, ప్రభాతవార్త**



సమీకృత గిరిజన అభివృద్ధి సంస్థలో శుక్రవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వ్యవస్థకు 95, రెవెన్యూ క్లినిక్ కు 30 వినతులు వచ్చాయి. జిల్లా కలెక్టర్ ఎ.ఎస్. దినేష్ కుమార్, అసిస్టెంట్ కలెక్టర్ సాహిత్, సంయుక్తంగా వివిధ మండలాల, గ్రామాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి వినతులు స్వీకరించారు. అర్జీ దారుల నుండి స్వీకరించిన ఫిర్యాదులను సంబంధిత శాఖ అధికారులకు అందించి త్వరితగతన పరిష్కరించాలని ఆదేశించారు. రెవెన్యూ సంబంధిత భూ సమస్యలను తక్షణమే పరిష్కరించుటకు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక నందు ప్రత్యేకంగా రెవెన్యూ క్లినిక్ ని నిర్వహించడం జరుగుతుందని మండల రెవెన్యూ అధికారులు, డిప్యూటీ తాసిల్దారులు, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు,సర్వేయర్లు,విలేజి రెవెన్యూ ఆఫీసర్లు సంబంధిత సిబ్బంది అందుబాటులో ఉంటారని, మధ్యవర్తుల ప్రమేయం లేకుండా నేరుగా ఫిర్యాదులను స్వీకరించడం, పరిష్కరించడం జరుగుతుందని కొన్ని రకాల ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించడం, పరిష్కరం కానీ ఫిర్యాదులను ఎంత గడువు గడువులోగా పరిష్కరిస్తారో తెలియజేయడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అర్జిదారులు మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోవాలి, అర్జీలు నేటికీ పరిష్కారం కాకపోయినా, ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్‌కు కాల్ చేయవచ్చన్నారు. అర్జీదారులు వారి అర్జీలు నమోదు చేసుకోవడానికి మీకోసం డాట్ ఏపీ డాట్ జీవో వి డాట్ ఇన్ వెబ్సైట్ ను సంప్రదించవచ్చన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో గిరిజన సంక్షేమశాఖ డిప్యూటీ డైరెక్టర్ పిబికె పరిమళ , జిల్లా గృహ నిర్మాణ శాఖ అధికారి పి. బాబు, భూగర్భ జల వనరుల శాఖ డిప్యూటీ డైరెక్టర్ డి. శ్రీనివాస రావు, జిల్లా వ్యవసాయాధికారి ఎస్ బి ఎస్ నంద్, డిఆర్డిఏ పిడి వి. మురళి, జిల్లా ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ డి. కృష్ణ మూర్తి నాయక్, స్వర్ణ గ్రామ స్వర్ణ వార్డు కార్యాలయాల నోడల్ ఆఫీసర్ పి ఎస్ కుమార్, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి మోహన్, ఆర్ బ్ల్యూఎస్ ఈఈ నాగేశ్వరరావు, జిల్లా ఖజానా శాఖాధికారి ప్రసాద్ బాబు, జిల్లా స్త్రీ మరియు శిశు సంక్షేమ శాఖ అధికారిణి ఝాన్సీ రామ్ పడాల్, లీడ్ బ్యాంకు మేనేజర్ మాతు నాయుడు, పలువురు తాహాసిల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

## అడ్డతీగల సీహెచ్‌సీలో బాధ్యతల మార్పు

**- డాక్టర్ పాండా సతీష్‌కు సత్కారం - డీడీఓగా డాక్టర్ పి. మహేష్ రెడ్డి బాధ్యతల స్వీకారం**

**అడ్డతీగల, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త**



పోలవరం జిల్లాలోని అడ్డతీగల సామాజిక ఆరోగ్య కేంద్రంలో పరిపాలనా మార్పులు చోటుచేసు కున్నాయి. ఉన్నత చదువుల కోసం వెళ్లనున్న డాక్టర్ పాండా సతీష్‌కు ఆసుపత్రి సిబ్బంది ఘనంగా సత్కారం నిర్వహించారు. సేవా కాలంలో ఆయన అందించిన వైద్యసేవలను స్మరించుకుంటూ సిబ్బంది అభినందనలు తెలిపారు.డాక్టర్ పాండా సతీష్ అడ్డతీగల ప్రాంతంలో సేవలందించిన కాలంలో పలు ఆరోగ్య శిబిరాలు, అవగాహన కార్యక్రమాలు చేపట్టి గ్రామీణ ప్రజలకు సమీప వైద్యసేవలు అందించడంలో కీలక పాత్ర పోషించారు. ముఖ్యంగా గిరిజన ప్రాంతాల్లో మాతృ-శిశు ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించి, సాధ్యమైనంతవరకు తక్షణ వైద్యసేవలు అందించేందుకు కృషి చేసినట్లు సిబ్బంది పేర్కొన్నారు. ఆయన ఉన్నత చదువుల కోసం వెళ్లడం వ్యక్తిగత పురోగతికి సూచికగా ఉన్నప్పటికీ, స్థానికులకు ఒక అనుభవజ్ఞుడైన వైద్యుడి సేవలు కొంతకాలం దూరమవుతున్నాయన్న భావన వ్యక్తమవుతోంది.ఈ సందర్భంగా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు డాక్టర్ పి. మహేష్ రెడ్డి డీడీఓగా (డ్రాయింగ్ అండ్ డిస్బర్సింగ్ ఆఫీసర్) పూర్తి బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు చేపట్టిన అనంతరం ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ మార్గదర్శకాలను కచ్చితంగా అమలు చేస్తూ, ఆసుపత్రి సేవలను మరింత సమర్థవంతంగా అందించేందుకు కృషి చేస్తానని తెలిపారు. హాస్పిటల్‌కు వచ్చే ప్రతి రోగి మా బాధ్యత. సిబ్బందితో సమన్వయం చేసుకుంటూ అందుబాటులో ఉండి మెరుగైన వైద్యం అందించడం మా ప్రథమ కర్తవ్యం అని స్పష్టం చేశారు.

## పాడేరు మేజర్ పంచాయతీలో ప్రత్యేక పారిశుధ్య పనులు

**పాడేరు,ఫిబ్రవరి 27, ప్రభాతవార్త**



పాడేరు మేజర్ పంచాయతీలో ప్రత్యేక పారిశుధ్య పనులు శుక్రవారం జిల్లా గ్రామ పంచాయితీ అధికారి కే.చంద్రశేఖర్రావు, డిప్యూటీ ఎంపీడీవో పాడేరు ఆర్.వి.ఎస్ రమేష్ పర్యవేక్షణలో నిర్వహించారు.పాడేరు పట్టణంలో ఉన్న ప్రతి షాపు వద్ద శుభ్రత పాటించాలని,అలాగే వారపు సంతలో ప్లాస్టిక్ వాడకాలను పూర్తిగా నిషేధించడం జరిగిందనీ ప్లాస్టిక్ వినియోగిస్తే చర్యలు తీసుకోవడం జరుగుతుందని పాడేరు ఆర్.వి.ఎస్ రమేష్ హెచ్చరించారు. ప్లాస్టిక్ వాడకం దాడులపై చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. ప్రతిషాప్‌లో కూడా ప్లాస్టిక్ కవర్లను నిషేధించాలని వ్యాపారుల్లో అవగాహన తీసుకువచ్చారు. అంతే కాకుండా వ్యాపారులు ప్లాస్టిక్ నిషేధానికి వ్యతిరేకంగా ప్లాస్టిక్ వినియోగిస్తే ఐదు వేల నుంచి పదివేల రూపాయలు వరకు జరిమానా విధించడం జరుగుతుందని వ్యాపారులకు పాడేరు ఆర్.వి.ఎస్ రమేష్ హెచ్చరించారు. పంచాయితీ కాల్వల్లో పేరుకుపోయిన వ్యర్థాలను కార్మికులచే తొలగింపచేసి శుభ్రం చేసారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశా లవిద్యార్థులకు "డ్రోన్ పైలెట్ శిక్షణ కార్యక్రమం"

**పాడేరు,ఫిబ్రవరి27, ప్రభాతవార్త**



యువత సాంకేతిక నైపుణ్యాలను అలవర్చుకోవాలనీ పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశా ల ప్రిన్సిపాల్ డాక్టర్ వనము చిట్టి అబ్బాయి పేర్కొన్నారు. పీఎం ఉ ష(జి ఐ ఈ ఐ) స్కీములో భాగంగా డిగ్రీ కళాశాలలో ద్వితీయ తృతీయ సంవత్సరం విద్యార్థునులకు ఈ నెల 23 తేదీ నుండి 27 తేదీ వరకు ఐదు రోజులు "డ్రోన్ పైలెట్ శిక్షణ కార్యక్రమం" నిర్వహించారు.ఈ శిక్షణను ఎరిస్ అగ్రో లిమిటెడ్ కంపెనీ విశాఖపట్నం వారిచే నిర్వహించారు.రిసోర్స్ పర్సన్స్ గా కే.కృష్ణారావు, జాయింట్ జోనల్ మేనేజర్, ఎం. శ్రీకాంత్ సీనియర్ ఆఫీసర్‌చే టెక్నికల్ నాలెడ్జ్, డ్రోన్ యొక్క ఇంట్రడక్షన్, డ్రోన్‌ను ఎలా ఎగురు వేయాలి, అనే అంశాలపై ఐదు రోజులు సర్టిఫికెట్ కోర్సు ను వివరించారు. శుక్రవారం చివరి రోజులో భాగంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వనము చిట్టి అబ్బాయి చేతుల మీదుగా సర్టిఫికెట్స్ ను విద్యార్థులకు అందజేశారు. కార్యక్రమంలో పీ.ఎం. ఉషా కోఆర్డినేటర్ డాక్టర్ టి.ఎన్.రసూల్, మహిళా సాధికారిక కన్వీనర్ కే.నిర్మల, కోఆర్డినేటర్ పి కోటేశ్వరరావు, సుమిత్ర లావణ్య ప్రసన్న పాల్గొన్నారు.

## విద్యారంగ, ఉద్యోగ, ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించాలి

**- పాడేరు ఐటిడిఎ ఎదుట ఎపిటిఎఫ్ ధర్నా**

**పాడేరు,ఫిబ్రవరి 27, ప్రభాతవార్త**



అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు, జి.మాడుగుల, హుకుంపేట మరియు పెదబయలు మండలాల ఉపాధ్యాయులతో పెద్ద ఎత్తునపాడేరు ఐటిడిఎ ఎదుట ధర్నా కార్యక్రమాన్ని జిల్లా అధ్యక్షులు రావుల జగన్ మోహన రావు అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు జగన్ మోహన రావు మాట్లాడుతూ ఉపాధ్యాయులకు బోధనేతర కార్యక్రమాలలో ఉపయోగించరాదని, ఉపాధ్యాయులకు కేవలం బోధనకు మాత్రమే పరిమితం చేయాలని ఆయన డిమాండ్ చేసారు. ఉన్నత పాఠశాలలలో ప్రాథమిక విద్యార్థులను కలపకుండా 6వ తరగతి నుండి 10వ తరగతి వరకు మాత్రమే కొనసాగించాలని ఆయన డిమాండ్ చేశారు అలానే ఉద్యోగ,ఉపాధ్యాయులకు 12వ పీఆర్సీ కమిషన్ ఏర్పాటు చేసి ఐఆర్ 30 శాతం ఇవ్వాలని, ప్రతీ పాఠశాలలో తెలుగు,ఇంగ్లీషు రెండు మీడియం లను కొనసాగించాలని, అల్లూరి జిల్లాలో స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలను సాయంత్రం 4 గంటల వరకు మాత్రమే ఉండాలని జగన్ మోహన్ రావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బౌడు.గంగరాజు మాట్లాడుతూ ఏకోపాధ్యాయ పాఠశాలలలో కనీసం ఇద్దరూ ఉపాధ్యాయులు ఉండే విధంగా ప్రభుత్వం కృషి చేయాలని అలానే జి ఓ నెంబర్ 3 బదులుగా 5 వ షెడ్యూల్ ప్రాంతంలో 100 శాతం ఉద్యోగ రిజర్వేషన్ గిరిజను కల్పించాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు అంబిడి.శ్యాంసుందరం, జిల్లా కార్యదర్శులు శెట్టి.శాంతకుమారి, మోదకొం డ జి. మాడుగుల మండలం, పాడేరు, హుకుంపేట మరియు పెదబయలు మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సింహాచలం నాయుడు, ధనుర్జాయ్, సోమినాయుడు పీ.. బాబురావు,ఎం. సత్యారావు, భీమరాజు,జి.. మాధవరావు (చంటి). తిరుపతి రావు మరియు ఏం. కైలాసం మరియు 4 మండలాల ఎపిటిఎఫ్ ఉపాధ్యాయ సభ్యులు పాల్గొని విజయవంతం చేసి పాడేరు తహశీల్దారు కి మెమొరాండం అందజేసి ప్రభుత్వానికి పంపించాలని కోరామని జిల్లా అధ్యక్షులు రావుల జగన్ మోహన్ రావు కోరారు.

## నేడు ఊర్లకులపాడు గ్రామంలో ఎమ్మెల్యే పర్యటన

**రాజవొమ్మంగి, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త**



రాజవొమ్మంగి మండలంలో మారేడుబాక పంచాయితీ ఊర్లకులపాడు గ్రామంలో కిడ్నీ సమస్యపై ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి శనివారం ఉదయం 11 గంటలకు పర్యటించనున్నారని ఎంపిడిఓ లోకుల యాదగిరేశ్వరరావు తెలిపారు. అన్ని శాఖల అధికారులు తప్పనిసరిగా హాజరుకావాలని ఎంపిడిఓ తెలియజేస్తున్నారు.

## ఎమ్మెల్యే బత్తులను కలిసిన మండలాల జనసేన నాయకులు

**ఎటపాక: ఫిబ్రవరి 27 ( ప్రభాతవార్త)**



రాజానగరం జనసేన ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణను గురువారం రాజమండ్రి లోని ఆయన నివాసంలో రంపచోడవరం నియోజకవర్గానికి చెందిన 12 మండలాల జనసేన పార్టీ అధ్యక్షులు, ముఖ్య నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో నెలకొన్న దీర్ఘకాలిక సమస్యలు, ముఖ్యంగా పోలవరం ప్రాజెక్టు నిర్వాసితుల వేదనను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. ముంపు మండలాలైన ఎటపాక, చింతూరు, వి.ఆర్.పురం, కూనవరం ప్రాంతాలు పోలవరం ప్రాజెక్టు వెనక జలాల ప్రభావంతో ప్రతి ఏడాది ముంపునకు గురవుతున్నాయని నేతలు ఆవేదన వ్యక్తం చేశారు. 41.5 కాంటూరు లెవల్ ప్రాతిపదికన కాకుండా ఎటపాక మండలాన్ని మొత్తంగా ఒకే యూనిట్‌గా పరిగణించి సహాయక చర్యలు చేపట్టాలని కోరారు. ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న పునరావాస ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీని తక్షణమే అమలు చేసి బాధిత కుటుంబాలకు న్యాయం చేయాలని, అర్హులైన నిర్వాసితులందరికీ భూ ప్యాకేజీ మంజూరు చేసి పెండింగ్ భూ వివాదాలను పరిష్కరించాలని కోరారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యంతో గ్రామ పంచాయతీల్లో అభివృద్ధి కుంటుపడిందని ఆరోపించారు.గ్రామాల్లో పాడైన అంతర్గత రహదారులకు యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు చేపట్టి, శాశ్వత డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు చేయాలని, మండల కేంద్రంలో తక్షణమే ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేయాలని విన్నవించారు. గుండాల ఇసుక ర్యాంప్‌లో ఇసుక కొనుగోలు చేసి తెలంగాణకు అక్రమ రవాణాపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యేను కోరారు. ముంపు మండలాల సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావించాలని, ఈ అంశాలను జనసేన పార్టీ అధినేత, ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్లాలని ఎమ్మెల్యేకు విజ్ఞప్తి చేశారు. రంపచోడవరం నియోజకవర్గం లోని పార్టీ బలోపేతం, తాజా రాజకీయ పరిణామాలపై కూడా విస్తృతంగా చర్చించారు. నేతల వినతిపై ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ సానుకూలంగా స్పందిస్తూ సమస్యల తీవ్రతను గుర్తిస్తున్నానని, క్షేత్రస్థాయిలో పరిశీలించి ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దృష్టికి అలాగే ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. నిర్వాసితులకు న్యాయం జరిగేలా కృషి చేస్తానని భరోసా ఇచ్చారు.కార్యక్రమంలో మారాసు గంగాధర్‌తో పాటు 12 మండలాల అధ్యక్షులు, ముఖ్య నాయకులు, వీర మహిళలు, జనసైనికులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో తాగునీటి శుద్ధి పరికరం ఏర్పాటు

**వి.ఆర్.పురం,ఫిబ్రవరి 27,ప్రభాతవార్త**



రేఖపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో, రోగులకు సురక్షితమైన తాగునీరు అందించేందుకు, తాగునీటి శుద్ధి పరికరం (ఆర్.ఒ వాటర్) మిషన్ ఏర్పాటు చేశారు. శుక్రవారం సంభందిత నీటి శుద్ధి పరికరాన్ని ఎంపిపి కారం లక్ష్మీ, డిప్యూటి డి.ఎం.అండ్.హెచ్ ఒ డాక్టర్ పుల్లయ్యలు ప్రారంభించారు. ఈ పరికరాన్ని ఆసుపత్రి నిర్వహణ నిధులు రూ.30 వేల రూపాయల నిధులతో ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపిపి లక్ష్మి మాట్లాడారు.ఆసుపత్రిలో ఇన్నాళ్ళుగా తాగేందుకు శుద్ధి నీరు అందుబాటులో లేకపోవటంతో, వైద్య చికిత్సల కోసం దూరాభార గ్రామాల నుండి ఆసుపత్రికి వచ్చే రోగులు నానా అవస్తలు పడ్డారన్నారు. నేటితో ఆసుపత్రికి వచ్చే రోగులతోపాటు, ఆసుపత్రి వైద్యాధికారులు, సిబ్బందికి తాగునీటి సమస్య తీరనుందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పూనెం.సరోజిని, పెద్దమట్టపల్లి సర్పంచ్ వెట్టి.లక్ష్మి, ఎంపిటిసి పూనెం.ప్రతీఫ్ కుమార్, స్థానిక వైద్యాధికారి డాక్టర్ షేక్.నిలుఫర్, ఆయుర్వేద వైద్యురాలు డాక్టర్ స్వర్ణలత, పి.హెచ్.ఎన్ భద్రకాళి, వైద్య ఆరోగ్య సిబ్బంది కారం.రత్తయ్య, సత్యనారాయణ, శ్రీను, ప్రియాంక, సుబ్బు, శాంతి ప్రియ, మీనా, వినుత, ఏసు, సిపిఎం నాయకులు కారం.సుందరయ్య, పంకు.సత్తిబాబు, గండిపుడి.లక్ష్మణ్ రావు తదితరులు పాల్గొన్నారు.

## అడ్డతీగల గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలలో వీడ్కోలు వేడుకలు

**- పదోతరగతి ఫలితాల్లో పాఠశాలకు మంచి పేరు తేవాలి - ప్రిన్సిపల్ ప్రభాకర్ పిలుపు**

**అడ్డతీగల, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త**



పాఠశాల అభివృద్ధి అనేది కేవలం భవనాల నిర్మాణం వరకు మాత్రమే పరిమితం కాదని, విద్యార్థుల ప్రతిభ, ఫలితాలే నిజమైన ప్రతిష్ఠను తీసుకువస్తాయని అడ్డతీగల గిరిజన సంక్షేమ గురుకుల బాలుర ప్రాథమికోన్నత పాఠశాల ప్రిన్సిపల్ ప్రభాకర్ స్పష్టం చేశారు. పదోతరగతి విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమం సందర్భంగా ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలి అని పిలుపునిచ్చారు.గత సంవత్సరం ఏప్రిల్ 23న ప్రిన్సిపల్‌గా బాధ్యతలు స్వీకరించినప్పటి పరిస్థితులను ఆయన వివరించారు. అప్పటికి పాఠశాలలో 19 మంది ఔట్‌సోర్సింగ్ ఉపాధ్యాయులతోనే బోధన కొనసాగుతుండగా, ప్రాథమిక వసతుల లోపం స్పష్టంగా కనిపించిందన్నారు. జూన్‌లో విద్యాసంవత్సరం ప్రారంభమైన కొద్ది రోజుల్లోనే విద్యార్థులకు సరైన భోజన వసతి లేకపోవడం గమనించి, ఉపాధ్యాయుల సహకారంతో తక్షణమే వంటశాల ఏర్పాటు చేసినట్లు తెలిపారు. తాగునీటి సదుపాయం కల్పించి, విద్యార్థులు కూర్చొని భోజనం చేసే విధంగా డైనింగ్ హాల్‌ను పద్ధతిగా తీర్చిదిద్దినట్లు చెప్పారు.పాడైపోయిన పాత భవనాలను అధికారుల ఆదేశాలతో తొలగించి, కేంద్ర ప్రభుత్వ నిధుల ద్వారా ఐదు కోట్ల రూపాయలతో నూతన భవనాల నిర్మాణానికి శ్రీకారం చుట్టినట్లు వెల్లడించారు. అదనంగా పీఎంహెచ్ఈ నిధుల ద్వారా మూడు కోట్ల రూపాయలతో తరగతి గదులు, కోటి రూపాయలతో ప్రత్యేక డైనింగ్ హాల్ నిర్మాణం జరుగుతోందని పేర్కొన్నారు. విద్యార్థులు కటిక నేలపై నిద్రిస్తున్న విషయాన్ని పై అధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు ప్రిన్సిపల్ వెల్లడించారు. వీడ్కోలు కార్యక్రమం సాంస్కృతిక ప్రదర్శనలతో ఉత్సాహంగా సాగింది. తొమ్మిదో తరగతి విద్యార్థులు పదో తరగతి వారికి బహుమతులు అందించి అభినందించారు. విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు, నాటికలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. చంద్రశేఖర్, పండు దొర తదితర విద్యార్థుల నటన ప్రశంసలు అందుకుంది. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్, విద్యా కమిటీ చైర్మన్ బచ్చల రాధాకృష్ణమూర్తి, ఎస్ఎంసి మెంబర్ అడపా లోవరాజు, ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. పదోతరగతి విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించి పాఠశాలకు కీర్తి తీసుకురావాలని అందరూ ఆకాంక్షించారు.

## జంతు హింస నివారణ చట్టంపై వ్యాసరచన పోటీలు

**రాజవొమ్మంగి, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త**



రాజవొమ్మంగి గిరిజన సంక్షేమ గురుకుల బాలికోన్నత పాఠశాలలో ప్రిన్సిపాల్ ఎస్. సత్యవేణి అధ్యక్షతన యానిమల్ రిసోర్స్ ఆర్గనైజేషన్ జై భారత జంతు సంక్షేమ సంస్థ ఆర్గనైజేషన్ కార్యదర్శి గోపాల్ ఆధ్వర్యంలో విద్యార్థినులకు జంతు హింస నివారణపై అవగాహన కార్యక్రమాన్ని పాఠశాలలో శనివారం నిర్వహించారు. జంతువులు ఆవశ్యకతను రాజవొమ్మంగి ఎస్. ఐ శివకుమార్ అవగాహనను కల్పించారు. అనంతరం విద్యార్థినులకు చిత్రలేఖన, వ్యాసరచన పోటీలను నిర్వహించడం జరిగింది. పోటీలో పాల్గొన్న విద్యార్థినులకు షీల్డ్స్, మెడల్స్ ను ఎస్. ఐ శివకుమార్, ఆర్గనైజేషన్ గోపాల్, ఆర్. సూరాబత్తుల అందించి అభినందించారు. ఈకార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎస్. సత్యవేణి, విద్యార్థినులు పాల్గొన్నారు.

విజయనగరం పార్వతీపురం మన్యం 25 వార్త

## ఈ ఏడాది లభించని వి సి ఐ గుర్తింపు

**అయోమయంలో గరివిడి పశువైద్య విద్యార్థుల భవిష్యత్తు -ముఖ్యమంత్రి చంద్రబాబు పైనే ఇంటర్ షిప్ విద్యార్థుల ఆశలు**

గరివిడి ఫిబ్రవరి,27 ప్రభాత వార్త



[illegible]

**సదుపాయాలు లేమి, రెగ్యులర్ అధ్యాపకులు కొరత తో దక్కని గుర్తింపు**

[illegible]

## రెండేళ్లలో ఒక్క కొత్త పెన్షన్ ఇవ్వలేదు..

**సీఎం స్థాయి వ్యక్తి పాత పెన్షన్ పంపిణీ చేయడం హాస్యస్పదం... మాజీ ఎంపీ బెల్లాన**

చీపురుపల్లి ఫిబ్రవరి 27 ప్రభాతవార్త



[illegible]

## ముఖ్యమంత్రి గారు మా భూ సమస్యను పరిష్కరించండి... జ అగ్రహారం ఇనాం రైతుల ఆవేదన...

చీపురుపల్లి ఫిబ్రవరి 27 ప్రభాత వార్త



[illegible] సనహాలు చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు ఇనాం రైతులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## గురుకులంలో విద్యార్థులకు.. బయట ఆహారం వల్లే అస్వస్థత... విద్యార్థుల ఆరోగ్యం సురక్షితం. అధికార్లు వివరణ

కురుపాం, ఫిబ్రవరి 27ప్రభాతవార్త.



కురుపాంలోని గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలలో విద్యార్థులు అస్వస్థతకు గురైన ఘటనపై అధికారులు స్పందించారు. శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ జె.ఉమా మహేశ్వరి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సంబంధిత శాఖల అధికారులు వివరాలు వెల్లడించారు. సమావేశానికి సీహెచ్ వైద్యాధికారి డాక్టర్ సందీప్, మొదలంగి పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ తనుజ, గురుకులం జిల్లా కన్వీనర్ బి.ధర్మారాజు, ప్రిన్సిపాల్ బి.దాలమ్మ, డిప్యూటీ ఎంపీడీఓ రమేష్‌బాబు, మండల విద్యాశాఖ అధికారి ఎస్.సత్యనారాయణ హాజరయ్యారు. ఎంపీడీఓ ఉమామహేశ్వరి మాట్లాడుతూ పాఠశాలలో ముస్తాబు కార్యక్రమాన్ని పరిశీలించిన పాఠశాల పరిసరాలు పరిశీలించి సంతృప్తికరంగా ఉన్నాయని ఆమె అన్నారు, విద్యార్థులు సిక్కు రూములు పరిశీలించగా విద్యార్థులు 6 గురు చిక్కు రూములో పడుకొని ఉన్న నేపథ్యంలో వారు వారి ఆరోగ్యం పరిశీలించగా బయట నుండి ఫుడ్డు తీసుకువచ్చి తినడంలో అస్వస్థకు గురయ్యారని అన్నారు.పాఠశాల సిబ్బందికు బయటి నుండి విద్యార్థులు ఎవరూ ఎటువంటి పచ్చడీలు, తినుబండారాలు తీసుకువచ్చిన లోనికి అనుమతి ఇవ్వరాదని ఆదేశించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ తనుజ మాట్లాడుతూ పాఠశాలలో తాగునీటి నాణ్యత, వంటగది నిర్వహణ, హాస్టల్ పారిశుధ్యంపై సమగ్రంగా పరిశీలించామని తెలిపారు. విద్యార్థులు బయట నుండి తీసుకువచ్చిన రొట్టెలు, పచ్చళ్లు వంటి ఆహారం తీసుకోవడం వల్లే వాంతులు, విరేచనాలు వచ్చినట్లు ప్రాథమికంగా నిర్ధారించామనిన్నారు. ముగ్గురు విద్యార్థులకు పాఠశాల ప్రాంగణంలోనే సెలైన్ ఎక్కించి చికిత్స అందించగా, మరో ఇద్దరిని కురుపాం సామాజిక ఆరోగ్య కేంద్రానికి తరలించి వైద్యం అందించామని తెలిపారు. ప్రస్తుతం ఒక విద్యార్థి మాత్రమే పరిశీలనలో ఉండగా, మిగతావారు పూర్తిగా కోలుకున్నారని వెల్లడించారు. గురుకులం జిల్లా కన్వీనర్ బి.ధర్మారాజు మాట్లాడుతూ పాఠశాల పరిసరాలు, మరుగుదొడ్లు, వంటశాల పరిశుభ్రంగా ఉన్నాయని వివరించారు. విద్యార్థుల ఆరోగ్య భద్రత విషయంలో ఎటువంటి నిర్లక్ష్యం లేదని స్పష్టం చేశారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా విద్యార్థులు బయట ఆహారం తీసుకురాకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. అధికారులు తల్లిదండ్రులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తున్నామని పేర్కొన్నారు.

## ముఖ్యమంత్రి గతంలో ఇచ్చిన హామీలను వీడియో రూపంలో ప్రదర్శిస్తాం

**జిల్లా పబ్లిసిటీ వింగ్ అధ్యక్షులు వలిరెడ్డి**

చీపురుపల్లి ఫిబ్రవరి 27 ప్రభాతవార్త



ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 2024 అసెంబ్లీ ఎన్నికల ప్రచారం లో చీపురుపల్లి మెయిన్ రోడ్డు లో మీటింగ్ పెట్టి చీపురుపల్లి నియోజకవర్గం ప్రజలకి ఇచ్చిన హామీలు అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు అవుతుంది ఏ ఒక్కటి పరిష్కారం కాకపోవడంతో వాటిని వీడియో రూపంలో ముఖ్యమంత్రి సభా స్థల ప్రాంగణంలో ప్రదర్శించడానికి జిల్లా కలెక్టర్ స్థానిక శాసనసభ్యులు అనుమతినివ్వాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రచార అధ్యక్షులు వలి రెడ్డి శ్రీనివాస నాయుడు కోరారు. మీరు చెప్పిన ఒక్క హామీకూడా అమలు జరగలేదు అని జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పబ్లిసిటీ అధ్యక్షులు వలి రెడ్డి శ్రీనివాస నాయుడు ఆరోపించారు. గురువారం నాడు ఆయన చీపురుపల్లి విలేకరులతో మాట్లాడుతూ ముఖ్యమంత్రిగా మీరు చీపురుపల్లి నియోజకవర్గం ఈనెల 28న వస్తున్న సందర్భముగా ప్రజలకి పబ్లిక్ మీటింగ్ లో మీరు చెప్పిన హామీలు మళ్ళీ మీకు గుర్తు చేస్తున్నాం అన్నారు. స్థానిక ఎమ్మెల్యే కళా వెంకటరావు , జిల్లా కలెక్టర్ అనుమతి ఇస్తే చంద్రబాబు నాయుడు గారు ఎన్నికలు అప్పుడు చీపురుపల్లి మెయిన్ రోడ్డు మీటింగ్ లో ప్రజలకి చెప్పిన హామీలు వీడియో వీడియో రూపంలో ముఖ్యమంత్రి సభా స్థలం వద్ద ప్రదర్శించడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. ఇచ్చిన హామీలు గుర్తు వచ్చి కొన్ని అయినా అమలు చేస్తారు అని చీపురుపల్లి ప్రజలు తరుపున డిమాండ్ చేస్తున్నాం అని శ్రీనివాసనాయుడు అన్నారు,. ఎన్నికలకి చీపురుపల్లి వచ్చినపుడు చంద్రబాబు నాయుడు చీపురుపల్లి గ్రామీణ విద్యుత్ సహకార సంఘాన్ని'ఆర్. ఇ. సి. యస్.'ని ఏ పి ఇ పి డి సి. యల్ నుంచి ఆర్. ఇ. సి. యస్.గా మారుస్తానని హామీ ఇచ్చి రెండు సంవత్సరాలు దాటిపోతున్న దాని ఊసే లేదు అన్నారు .ఎంతో మంది చీపురుపల్లి నియోజకవర్గం రైతులు వ్యవసాయ మోటార్స్ మీద ఆధార పడి వ్యవసాయం చేస్తున్నారు జిల్లాలో చీపురుపల్లి నియోజకవర్గం లో అత్యధిక వ్యవసాయ మోటార్స్ ఉన్నాయి ఆర్. ఇ. సి. యస్. వలన రైతులకు చాలా ఉపయోగం ఉంది ముఖ్యమంత్రి చెప్పిన మాట ప్రకారం మళ్ళీ ఆర్. ఇ. సి. యస్.ను పునరుద్ధరణ చెయ్యాలి అని వలిరెడ్డి డిమాండ్ చేసారు. అలాగే తోటపల్లి కాలువకోసం చంద్రబాబు గారు మాట్లాడారు తోటపల్లి కాలువ కోసం, ఈ ప్రాంతం నిరుద్యోగ యువతకి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని ఫెర్రో పరిశ్రమలు తెరిపిస్తామన్న హామీలు కూడా గాలిలో కలిసిపోయాయి అన్నారు .అలాగే చీపురుపల్లి రెవిన్యూ డివిజన్ కేంద్రం సుమారు 10 మండలాల ప్రజలు చీపురుపల్లి నియోజకవర్గం కేంద్రంలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రికి 100 పడకుల ఆసుపత్రిగా అభివృద్ధి చేయాలని కోరారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పాలనలోనే ఇన్ఫ్రాస్ట్రక్చర్ (బిల్డింగ్స్ ) కోసం సుమారు 28 కోట్ల రూపాయలు కూడా ప్రభుత్వం మంజూరు చేసినప్పటికీ కనీసం ఆ పనులు ముందుకు సాగలేదని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం రెండు సంవత్సరాల పాలనలో హామీలు అమలు కాకపోవడం వలన ఈ ప్రాంత ప్రజలు అనేక ఇబ్బందులు గురవుతున్నారని వీటి పైన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టి సారించాలని కోరారు.

## భూ దందాలు గ్రామ కంటకాలు అక్రమ రిజిస్ట్రేషన్ ఆపండి



బొబ్బిలి ఫిబ్రవరి 27 ప్రభాతవార్త

నియోజకవర్గంలో దందాలు అక్రమ గ్రామకంతలు రిజిస్ట్రేషన్ జరుగుతున్నాయని మాజీ ఎమ్మెల్యే ఎస్ వెంకట చిన్న అప్పలనాయుడు అన్నారు. శుక్రవారం స్థానిక పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ నియోజకవర్గంలో భూదందాలు ఎక్కువగా జరుగుతున్నాయని గ్రామకంతలు అక్రమ రిజిస్ట్రేషన్లు జరుగుతున్నాయని ఆయన అన్నారు. అక్రమాలకు బడా బాబులే కొమ్ముకాస్తున్నారని అందుకే అధికారులు విచ్చలవిడిగా రిజిస్ట్రేషన్ చేస్తున్నారని అన్నారు. యువత మత్తు పానీయాలు అలవాటు పడి ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని వీరికి సంబంధిత శాఖలు సరైన శిక్షలు వెయ్యకపోవడంతో పేట్రేగిపోతున్నారు అన్నారు. ఇవన్నీ జరుగుతున్న ఇటీవల కోమటిపల్లి గ్రామంలో తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ కుమారుడే గాంజాయ్ మత్తు కలవాడు పడి కాలేజీ అమ్మాయిలను మానసికంగా వేధిస్తున్నారని నిజ నిర్ధారణమైన ఆ నాయకుడు కుమారుడిని తప్పించే ప్రయత్నం ఎమ్మెల్యే చొరవతో ఇప్పుడున్న పోలీసులు వారి పేర్లు తొలగించి కేసు నమోదు చేశారు పత్రికల్లో వచ్చిన కథనాలపై జిల్లా స్థాయి అధికారులు స్పందించి వారిపై చర్యలు చేపట్టారు. సొంత కొడుకే ఆరోపించిన తల్లి చావుకు మా నాన్నని దానిని పక్కన తోసి ఆత్మహత్యగా చిత్రీకరించారని అన్నారు. సమర్థవంతంగా పనిచేసిన పోలీసు అధికారులను ట్రాన్స్ఫర్ చేయించి వత్తాసు కాస్తున్న అధికారులు నిజామతించారని ఆరోపించారు ఈ కార్యక్రమంలో మాజీ చైర్మన్ ఇంటి గోపాలరావు చావు వెంకట మురళీకృష్ణ రావు. జిల్లా వైసీపీ కార్యకర్తలు ఎస్ వేణుగోపాల్ నాయుడు తదితరులు పాల్గొన్నారు

## మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించిన పశుసంవర్ధక శాఖ జె డి

గరివిడి ఫిబ్రవరి,27 ప్రభాత వార్త



గరివిడి ఉన్నత పాఠశాలలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని జిల్లా పశు సంవర్ధక శాఖ సంయుక్త సంచాలకులు, గరివిడి మండల ప్రత్యేక అధికారి మురళీ కృష్ణ శుక్రవారం పరిశీలించారు. మెనూ ప్రకారం వండిన పులిహోర, టమోటా చట్నీ, చిక్కి ఉడికించిన గుడ్డు ను ఆయన పరిశీలించి, విద్యార్థుల ను భోజనం ఏ విధంగా ఉందో అడిగి తెలుసుకున్నారు. పదవ తరగతి వంద రోజులు ప్రణాళికకి సంబంధించి ప్రగతిని పరిశీలించారు.పాఠశాల ఇంచార్జి హెచ్ ఎం ఏ సత్య శ్రీనివాస్, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

## జాతరకు ముస్తాబైన మజ్జి గౌరమ్మ భద్రకాళి అమ్మవారు జాతరకు ఏర్పాట్లన్నీ పూర్తి చేసిన ఆలయ నిర్వహకులు



దత్తిరాజేరు ఫిబ్రవరి 27 ప్రభాతవార్త

మండలంలోని పెదమానాపురం సంతలో కొలువైన కోరిన కోర్కెలు తీర్చే తల్లిమజ్జి గౌరమ్మ భద్రకాళి జాతరకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని ఆలయ నిర్వాహకులు జెడ్పిటీసీ సభ్యురాలు రౌతు రాజేశ్వరి మరియు రౌతు జగదీష్ నాయుడు అన్నారు మార్చి ఒకటో తేదీ అనగా ఆదివారం శ్రీ మజ్జి గౌరమ్మ భద్రకాళి 21వ జాతర మహోత్సవ యాత్ర నిర్వహించడం జరుగుతుంది కావున పురోహితులు రాపాక వెంకటరమణ శర్మ శ్రీనివాస శర్మ సోదరుల ఆధ్వర్యంలో తెల్లవారు అయిదు గంటల నుండి పూజా కార్యక్రమాలు అభిషేకాలు చేపడతారు కావున చుట్టుపక్క గ్రామాలు భక్తులు వచ్చి మొక్కలు చెల్లించుకుని అమ్మ వారి ఆశీస్సులు పొందుతారని కోరుచున్నాం అనంతరం రాత్రి 9 గంటలకు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించబడతాయి కావున కమిటీ సభ్యులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరుచున్నాము.

## రాష్ట్ర స్థాయి రెజ్లింగ్ పోటీల విజేతలకు వాకాడ అభినందన

గరివిడి ఫిబ్రవరి,27 ప్రభాత వార్త



గరివిడి ఉన్నత పాఠశాల లో విద్యాభ్యాసం చేస్తున్న నలుగురు విద్యార్థులు చిత్తూరు జిల్లా లోఈ నెల మొదటి వారం లో జరిగిన రాష్ట్ర స్థాయి రెజ్లింగ్ పోటీల్లో విజేతలు గా నిలవడం పట్ల గరివిడి మండల జెడ్పిటిసి సభ్యులు వాకాడ శ్రీనివాసరావు , కొండ పాలెం వైకాపా నాయకులు పి.కుమార్, కొండ పాలెం ఉప సర్పంచ్ బమ్మిడి కార్తీక్ ,పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ రాంబాబు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏ ఎస్.శ్రీనివాస్, వ్యాయామ ఉపాధ్యాయులు మొయిద ఉదయ్ కుమార్‌లు హర్షం వ్యక్తం చేసి అభినందించారు. రాష్ట్ర స్థాయి రెజ్లింగ్ పోటీల్లో పాఠశాల కు చెందిన శ్రీ నిధి కి రజత పతకం, భార్గవి కి రజిత పతకం, కీర్తి కి క్యాంసం ,సాయి కి కాంస్య పతకాలు లభించాయి. ఈ సందర్భంగా విద్యార్థుల ప్రతిభను వారు ప్రశంసించారు.

## ఎన్నికల హామీలు అమలులో కూటమి ప్రభుత్వం విఫలం



నెల్లిమర్ల, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం అధికారం చేపట్టి రెండు సంవత్సరాల కావస్తున్నప్పటికీ ఇచ్చిన హామీలు అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని జై భారత్ భీమ్రావు పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కనిగిరి శ్రీనివాసరావు విమర్శించారు. ఆయన శుక్రవారం నెల్లిమర్లలో విలేకరులతో మాట్లాడారు. నిరుద్యోగ భృతి ఇస్తానని చెప్పి గద్దెనెక్కిన ప్రభుత్వం ఒక్కరికైనా నిరుద్యోగ భృతి ఇచ్చిందా అని ప్రశ్నించారు. సామాజిక భద్రత పెంపులో భాగంగా వివిధ సామాజిక వర్గాల వారికి చేనేత కార్మికులు, గీత కార్మికులు, చర్మ కళాకారులు, డప్పు కళాకారులు మిగిలిన సామాజిక వర్గాల వారికి కొత్త పెన్షన్లు మంజూరు చేస్తానని చెప్పిన ప్రభుత్వం ఒక్క పెన్షన్ అయినా మంజూరు చేసిందా హనీ ప్రశ్నించారు. ప్రభుత్వ వసతి గృహాలలో చదువుతున్న విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించడంలో, ప్రభుత్వ ఆసుపత్రిలో నాణ్యమైన మెరుగైన వైద్యం అందించడంలోనూ ప్రజా సమస్యల పరిష్కారం పైన దృష్టి పెట్టి ప్రజాసమస్యలు పరిష్కరించాలని శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ పార్లమెంట్ ఇంచార్జ్ చిన్నం అరుణ్ కుమార్ పాల్గొన్నారు.

## 7 గురు మందుబాబులకు 70 వేలు డ్రంక్ అండ్ డ్రైవ్ ఫైన్

సాలూరు ఫిబ్రవరి 27 ప్రభాతవార్త



మద్యం సేవించి వాహనాలు నడిపే మందుబాబులకు మత్తు దిగిపోయే భారీ షాక్ తగిలింది.వివరాల్లోకి వెళితే సాలూరు పట్టణ పరిధిలో టౌన్ పోలీస్ వారు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు.అందులో భాగంగా గత రాత్రి డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు మద్యం సేవించి వాహనాలు నడు పుతున్న ఏడుగురు వ్యక్తులపై నమోదు చేశామని శుక్రవారం టౌన్ సీఐ అప్పల నాయుడు స్థానిక విలేకరు లకు తెలిపారు.అలాగే వారిని సాలూరు జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టులో హాజరుపరచామన్నారు.ఈ మేరకు ఒక్కొక్కరికి 10 వేలు చొప్పున 70 వేలు మేజిస్ట్రేట్ ఫైన్ వేశారని క్లారిటీ ఇచ్చారు.అంతేకాకుండా మద్యం సేవించి వాహనాలు నడపరాదని హెచ్చరించారు.ప్రజల భద్రత దృష్ట్యా ఇలాంటి ప్రత్యేక డ్రైవ్‌లు చేపడతామని సీఐ తెలియజేశారు.

## గురుకులంలో వరుస అనారోగ్య ఘటనలు ఆందోళనకరం

**సమగ్ర విచారణ జరిపి విద్యార్థుల ప్రాణాలను కాపాడాలి : సిపిఎం జిల్లా కార్యదర్శి కోల్లి గంగునాయుడు**

కురుపాం, ఫిబ్రవరి27ప్రభాతవార్త



కురుపాం గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలలో విద్యార్థులు తరచూ అనారోగ్యం పాలవుతున్న ఘటనలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయని సిపిఎం జిల్లా కార్యదర్శి కొల్లి గంగునాయుడు పేర్కొన్నారు. శుక్రవారం కురుపాం సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి చికిత్స పొందుతున్న పొదిలాపు నవిత, కొండగొర్రె క్రిస్టియన్‌లను పరామర్శించారు. విద్యార్థులు అనారోగ్యానికి గురయ్యే పరిస్థితులపై వివరాలు తెలుసుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, గత నాలుగు ఐదు రోజులుగా పలువురు విద్యార్థులు వాంతులు, విరేచనాలతో బాధపడుతున్నారని తెలిపారు. నవితతో మాట్లాడగా గురువారం తీవ్ర అస్వస్థతకు గురైనప్పటికీ ప్రస్తుతం ఆరోగ్యం మెరుగుపడిందని చెప్పినట్లు వెల్లడించారు. చిన్నపిల్లలు తరచూ అనారోగ్యం పాలవడం వెనుక అసలు కారణాలు వెలికితీయాల్సిన అవసరం ఉందన్నారు. గతంలో ఇదే గురుకుల పాఠశాలలో పచ్చకామెర్ల వ్యాధి వ్యాప్తి చెంది ఇద్దరు విద్యార్థులు మృతి చెందగా, వందలాది మంది పార్వతీపురం, విశాఖ కేజీహెచ్ ఆసుపత్రుల్లో చికిత్స పొందిన ఘటనను గుర్తు చేశారు. ఆ సంఘటనకు నాలుగు నెలలు కూడా గడవకముందే మళ్లీ విద్యార్థులు అనారోగ్యం పాలవడం తీవ్రమైన నిర్లక్ష్యానికి సంకేతమన్నారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం, ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని తాగునీటి నాణ్యత, పారిశుధ్య పరిస్థితులు, వసతిగృహాల నిర్వహణపై సమగ్ర పరిశీలన చేపట్టాలని డిమాండ్ చేశారు. నీటి కాలుష్యం లేదా వాతావరణ సమస్యలు ఉంటే అవసరమైతే పాఠశాలను సురక్షిత ప్రాంతానికి మార్చాలని సిపిఎం పార్టీ తరఫున కోరుతున్నామని తెలిపారు. గిరిజన విద్యార్థుల ప్రాణాలతో ప్రభుత్వం చెలగాటం ఆడకూడదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు కోరంగి సీతారాం పువ్వల తిరుపతిరావు పాల్గొన్నారు.

## కొత్తవలసలో రైత్ బజారు ఏర్పా టుకు కృషి....ఎం ఎల్ ఎ



కొత్తవలస ఫిబ్రవరి 27 (ప్రభాత వార్త)

కొత్తవలసలో రైతు బజారు ఏర్పాటుకు కృషి చేస్తున్నట్టు ఎం ఎల్ ఏ టెలిపారు.. సుక్రువారం కొత్తవలస మార్కెట్ కమిటీ కార్యాలయంలో చైర్మన్ చొక్కాకుల మల్లు నాయుడు అధ్యక్షతన మార్కెట్ కమిటీ సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు.. మార్కెట్ కమిటీ అభివృద్ధి, రైతుల సంక్షేమంపై ఆమె సుదీర్ఘంగా చర్చించారు. మార్కెట్ కమిటీ కార్యకలాపాలను మరింత విస్తృతం చేసేందుకు పాలకమండలి సభ్యులు పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో ప్రధానంగా కొన్ని కీలక తీర్మానాలను ఆమోదించారు. మార్కెట్ కమిటీ కార్యాలయానికి శాశ్వత స్థలం కేటాయించాలని, రైతుబజార్ ఏర్పాటు, నిర్ణయించారు. ఈ విషయంలో జిల్లా ఉన్నతాధికారులతో మాట్లాడి త్వరితగతిన చర్యలు తీసుకోవాలని తీర్మానించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ వైస్ చైర్మన్ తూర్పటి ఆదిబాబు, ఎస్ కోట ,రాజూ చైర్మన్ గొర్రుపోటు సింహాచలం నాయుడు, కమిటీ డైరెక్టర్లు, అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## మొక్కజొన్న పంట పరిశీలించి - రైతులకు భరోసా ఇచ్చి జిల్లా వ్యవసాయ అధికారి జి.సత్యవతి

సాలూరు ఫిబ్రవరి 27 ప్రభాతవార్త



సాలూరు మండలంలో ఈమధ్య అకాలవర్షం అలాగే ఈదురుగాలులకు దెబ్బతిన్న మొక్కజొన్న పంటను జిల్లా వ్యవసాయ అధికారి జి.సత్యవతి పరిశీలించారు. ఈ మేరకు శుక్రవారం ఉదయం పెదబోరబంద ఇంకా శివరాంపురం రైతుసేవ కేంద్రం పరిధిలో ఉన్న దేవ్ బుచ్చంపేట అలాగే పారన్నవలస రెవిన్యూ గ్రామాల్లో పర్యటించారు.అలాగే మొక్కజొన్న పంట పెరుగుదల దశ,కంకులు ఏర్పడు దశ, కంకిపాలు పోసుకునే దశ ఇలా వివిధ దశల్లో ఉన్న మొక్కజొన్న ఈదురు గాలులు ఇంకా వర్షానికి గురయ్యాయని గుర్తించారు.అంతే కాకుండా ప్రాథమిక పంట నష్టం అంచనావేసి తదుపరి చర్యలు తీసుకొని ప్రభుత్వానికి నివేదిక సమర్పిస్తామని స్థానిక విలేకరులకు తెలిపారు.ఏఓ కె.శిరీషా వ్యవసాయ సిబ్బంది పాటు రైతులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## ఏ ఐ సాయంతో పరిశోధన పత్రాలను రాయడంపై అవగాహన



నెల్లిమర్ల, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త

కృత్రిమ మేథా, ఇన్ఫర్మేషన్ అండ్ కమ్యూనికేషన్ టెక్నాలజీని ఉపయోగించి పరిశోధనా పత్రాలను రాయడం ఎలా అనే అంశంపై ఆస్ట్రేలియా కు చెందిన న్యూ క్యాజిల్ విశ్వవిద్యాలయానికి చెందిన ప్రొఫెసర్ దాక్టర్ ఆసాది శ్రీనివాసులు వివరించారు. శుక్రవారం సెంచూరియన్ విశ్వవిద్యాలయంలో నిర్వహించిన వర్క్ షాప్ ఆన్ రైటింగ్ హై ఇంపాక్ట్ ఎస్.సి.ఐ అండ్ స్కోపస్ రీసెర్చ్ పేపర్స్ యూజింగ్ ఏఐ అండ్ ఐ.సి.టి టూల్స్ అనే అంశంపై రెండు రోజుల కార్యశాలను వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ప్రశాంత కుమార్ మహంతి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధునిక సాంకేతికత పరికరాలను ఉపయోగించి వివిధ అంశాలపై పరిశోధనలను విస్తృతం చేయాలన్నారు. అధ్యాపకులకు పరిశోధన పత్రాలు కూడా ఒక కీలకమైన అంశంగా పేర్కొన్నారు. అనంతరం ప్రొఫెసర్ శ్రీనివాసులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పరిశోధనా పత్రాలకు టైటిల్ ఎలా ఎంపిక చేయాలి, తీసుకోవాల్సిన జాగ్రత్తలు, విశ్లేషణ చేయడం ఎలా? తదితర అంశాలపై వివరించారు. ఈ కార్యక్రమంలో పలువురు అధ్యాపకులు, వివిధ కళాశాలలకు చెందిన పరిశోధకులు వివిధ అంశాలపై ఎఐ సాయంతో పలు పరిశోధన పత్రాలను తయారు చేశారు.

## "వ్యాన్ మోటార్ సైకిల్ ఢికొని ఒక వ్యక్తికి గాయాలు "

రామభద్రపురం ఫిబ్రవరి 27, ప్రభాతవార్త

రామభద్రపురం మండల పరిధిలో మేజర్ పంచాయతీ గ్రామం అయిన చొక్కాపు వీధి గ్రామస్తుడు అయిన "చొక్కాపు రామారావు" సాయంకాలం మోటార్ సైకిల్ పై బుసయవలస వెళుతుండగా ఎదురుగా వస్తున్న వ్యాన్ ఢీ కొనగా వ్యక్తికి తీవ్ర గాయాలు అయినట్టు చెప్పిరి, ఇతడిని వెంటనే 108 లో బాడంగి హాస్పిటల్ కి తరలించగా వారు మెరుగైన సేవ నిమిత్తం విజయనగరం తరలించిరి. కేసు నమోదు చేసి యున్నారు.

## పనస పెద్దికోనవలస సచివాలయంలో ఫ్రైడే..డ్రై డే

పాచిపెంట ఫిబ్రవరి 27 ప్రభాతవార్త



మండలంలో గల పనస పెద్ది కోనవలస సచివాలయం ఆవరణలో ఫ్రైడే మరియు డ్రై డే సందర్భంగా మొక్కలు నాటే కార్యక్రమం గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారి పాచిపెంట ఐసిడిఎస్ బి అనంతలక్ష్మి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆమె సచివాలయం సిబ్బంది, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది సంయుక్తంగా గ్రామంలో పలు వీధుల్లో పారిశుధ్య కార్యక్రమం చేపట్టారు .అదేవిధంగా ముస్తాబు కార్యక్రమంలో భాగంగావిద్యార్థులకు పరిశుభ్రత కొరకు అవగాహన కల్పించారు. పాఠశాలలో ఏర్పాటుచేసిన ముస్తాబుకు కావలసిన వాటితో ప్రతి ఒక్క విద్యార్థి వినియోగించుకోవాలని ఆమె కోరారు. పరిశుభ్రంగా చేతులు ముఖం కాళ్లు కడుక్కొని తమ తమ తరగతి గదులకు హాజరవ్వాలని విద్యార్థులకు అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలంటే పరిశుభ్రత అవసరమని ఆరోగ్యమే మహాభాగ్యమని ఆమె అన్నారు. ఆమె వెంట గ్రామ సచివాలయం కార్యదర్శి వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఉపాధి లేక వలసకు పట్టిన కూలీలు

దత్తిరాజేరు ఫిబ్రవరి 27 ప్రభాతవార్త

రెక్కాడితే కానీ డొక్కాడని జీవితాలు కూలి లేక ఆకలితో అల్లాడుతున్న కుటుంబాలను నెట్టుకు రావడం కష్టంగా ఉందని ఉపాధి కోసం వలసలకు వెళ్లడం తప్పడం లేదన్నారు ఈ సంవత్సరం జీ రాం.జీ గ్రామీణఉపాధి హామీ పథకం పనులు అంతంత మాత్రాన జరుగుతున్నాయని కొన్ని గ్రామాల్లో క్షేత్ర సహాయకులు లేక పనులు చేపట్టలేదని మరికొన్ని గ్రామాలో క్షేత్ర సహాయకులు ఉన్న వేతన దారులకు ఉపాధి చూపటం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు డిసెంబర్ ఒకటి నుండి ఉపాధి పనులు మొదలవుతాయి కావున మూడు నెలలు పూర్తయిన ఒక్కరోజైనా ఉపాధి పనికి వెళ్లలేదని వేతన దారులుఆవేదన వ్యక్తం చేస్తున్నారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కూలీలుకు ఉపాధి కోసంఉపాధి హామీ చట్టాన్ని తీసుకువచ్చిందని గ్రామాల్లో ఎక్కడో దగ్గర వారికి పని కల్పించి ఉపాధినందిస్తారని ప్రభుత్వం చట్టాన్ని తీసుకువచ్చారన్నారు జిల్లాలో దత్తరాజేరు మండలం వెనకబడిన మండలమని అధికారులు ప్రజాప్రతినిధులు సభల్లో ప్రసంగాలు ఇస్తారు కానీ ఆచరించడంలో ఆఖరు స్థానంలో ఉంటుందన్నారు మంత్రిగారి మండలం అని బాగా పని ఉపాధి పని దొరుకుతాదని రోజువారి వేతనకూలీ డబ్బులు ఎక్కువ వస్తాయని ఆశతో వేతన దారులు ఆశ పడ్డామని అది నరాస మిగుల్చారని వేతన దారుణం అన్నారు ఇప్పటికైనా అధికారులు స్పందించి పనులు చేయని గ్రామాలను తనిఖీ చేసి వేతనదారులకు ఉపాధి పని కల్పించాలని కోరుచున్నారు

## విద్యార్థుల సృజనాత్మకత వెలికి తీయాలి : జెడ్పీ చైర్‌పర్సన్ పి.విజయమ్మ



కంచిలి, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త: ఉపాధ్యాయులు విద్యార్థుల సృజనాత్మకత వెలికి తీసే బాధ్యతని శ్రీకాకుళం జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ పిరియా విజయమ్మ అన్నారు. శుక్రవారం కంచిలి శ్రీ విజ్ఞాన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఘనంగా జరిగిన సైన్స్ వారోత్సవాల్లో పాల్గొని ఏర్పాటు చేసిన సైన్స్ ఎగ్జిబిషన్‌ను పరిశీలించి అనంతరం మాట్లాడుతూ ఆయుర్వేదం నుండి ఏరోప్లేన్, బ్లాక్ బోర్డ్ నుండి బ్యాటరీ, కాఫీ నుండి సీసీ కెమెరా, దోస నుండి డైపర్, ఇంజిన్ నుండి ఇమెయిల్, గోలి సోడా నుండి గూగుల్, మైక్రోస్కోప్ నుండి మొబైల్, పెన్సిల్ నుండి పాప్ కార్న్, సోప్ నుండి ట్విట్టర్ వరకు ఇలా ఎన్నో సైన్స్ విషయాలు కనుగొన్న వందలాది మంది శాస్త్రవేత్తలు ఆవిష్కరణలు ఏర్పాటు చేశారు. శ్రీ విజ్ఞాన్ స్కూల్ మేనేజ్‌మెంట్ విద్యార్థుల కోసం తమ సొంత నిధులతో ఖర్చుకు వెనకాడకుండా చేస్తున్న కార్యక్రమాలు



అందరినీ ఆకట్టుకోవడమే కాకుండా ఉత్సాహపరుస్తుందని ఆమె అన్నారు. ఈ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు అన్ని రంగాల్లో ముందు ఉండడం ఎంతో ఆనందించదగ్గ విషయమని చెప్పారు. ప్రతి ఏటా ఈ పాఠశాల నుంచి నవోదయకు ఎంపిక కావడం, ఉపాధ్యాయులు, బాధ్యతతో విద్యార్థులకు బోధిస్తున్న విధానం మెచ్చుకోతగ్గదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పైల దేవదాసు రెడ్డి, జడ్పిటిసి ప్రతినిధి ఇప్పిలి లోలాక్షి కృష్ణారావు, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాదిన రామారావు, మాజీ అధ్యక్షులు బంగారు కురయ్య, సీనియర్ టీడీపీ నాయకులు జగదీష్ పట్నాయక్, కొల్లి ఈశ్వరరావు, గుమ్మడి రామదాస్, మురళీమోహన్ పట్నాయక్‌లను దుశ్శాలువ పూలమాలతో ఘనంగా సత్కరించారు. శ్రీ విజ్ఞాన్ స్కూల్ హెడ్ మిస్ ఉమా మహేశ్వరి, సిహెచ్ ఆదినారాయణ ఆధ్యాపక సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.

## కొత్తమ్మతల్లి ఆదాయం రూ.6.81లక్షలు



కోటబొమ్మాళి, ఫిబ్రవరి 27 (ప్రభాతవార్త) : స్థానిక శ్రీ కొత్తమ్మతల్లి ప్రాంగణంలో ధర్మహుండీలు 93 రోజులుగాను లెక్కించగా రూ. 6.81.751 లు ఆదాయం లభించినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి వాకచర్ల రాధాక్రిష్ణ తెలిపారు. శుక్రవారం ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ధర్మహుండీలను దేవాదాయ శాఖాదికారులు సమక్షంలో విప్పి లెక్కించారు. ఈ కార్యక్రమంలో మందస ఈవో ఎస్.నాగేశ్వరరావు, ధర్మకర్తల మండలి చైర్మన్ కోరాడ గోవిందరావు, సభ్యులు మంచాల వెంకటరావు, దేవాది లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

## నగరంలో కలెక్టర్ సుడిగాలి పర్యటన..పారిశుధ్యంపై నిర్లక్ష్యం వహిస్తే వేటు



శ్రీకాకుళం, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త: జిల్లా కేంద్రంలో కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ శుక్ర వారం ఆకస్మిక తనిఖీలతో యంత్రాంగాన్ని ఉరుకులు పరుగులు పెట్టించారు. తొలుత డీసీసీబీ కాలనీలో పర్యటించిన ఆయన కాలువల్లో పేరుకుపోయిన పూడికను చూసి అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్షణమే పూడికతీత పనులు చేపట్టాలని ఆదేశించారు. అనంతరం ప్రైవేట్ ఆర్ఓ ప్లాంట్లను పరిశీలించి,



ఆర్‌డబ్ల్యూఎస్ కెమిస్టుల ద్వారా నీటి నమూనాలను సేకరించారు. నగరంలోని అన్ని ఆర్ఓ ప్లాంట్లపై సమగ్ర నివేదిక సమర్పించాలని అధికారులను అక్కడి కక్కడే ఆదేశించారు. పీఎస్ఎన్ఎం, డగ్లస్ పాఠశాలల పరిసరాలను తనిఖీ చేసిన కలెక్టర్, కూరగాయలు, పండ్ల వ్యాపారులు రోడ్ల పక్కన నిర్లక్ష్యంగా వ్యర్థాలు వేయడంపై తీవ్రంగా స్పందించారు. వ్యర్థాలను ప్రతిరోజు మున్సిపల్ సిబ్బందికి అప్పగించాలని, లేనిపక్షంలో దుకాణాలను సీజ్ చేయాలని హెచ్చరించారు. రిమ్స్ ఆసుపత్రి పరిసరాల్లో డ్రైనేజీలు, రోడ్లను పరిశీలించిన కలెక్టర్, చెత్తను డస్ట్ బిన్లలో వేయకుండా రోడ్లపై విసిరే వారిపై భారీ జరిమానాలు విధించాలని ఆదేశించారు. ఈ విషయంలో విధుల్లో నిర్లక్ష్యం వహించే అధికారులకు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని స్పష్టం చేశారు. అనంతరం ఆర్ట్స్ కాలేజీ ప్రాంగణంలోని ఎస్టీ పోస్ట్ మెట్రిక్ బాయ్స్ హాస్టల్‌ను సందర్శించి, వంటగది, వసతి గదులను తనిఖీ చేశారు. అక్కడ జరుగుతున్న బాత్‌రూమ్ పనులపై పలు సూచనలు చేస్తూ, విద్యార్థులు తప్పనిసరిగా కాచి చల్లార్చిన నీటినే తాగాలని సూచించారు. విద్యార్థుల ఆరోగ్యం విషయంలో ఎటువంటి రాజీ పడకూడదని వార్డెన్లకు దిశానిర్దేశం చేశారు. శాంతినగర్ మున్సిపల్ పంప్ హౌస్ వద్ద ఐపీఎం (ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ప్రివెంటివ్ మెడిసిన్) బృందం సేకరిస్తున్న నీటి నమూనాలను కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. డయేరియా ప్రభావిత ప్రాంతాలతో పాటు నగరంలోని అన్ని వార్డుల నుంచి శాంపిల్స్ సేకరించాలని ఆదేశించారు. ప్రజారోగ్య పరిరక్షణే ధ్యేయంగా యంత్రాంగం పనిచేస్తోందని, నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠినంగా వ్యవహరిస్తామని ఈ సందర్భంగా కలెక్టర్ హెచ్చరించారు.

## ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించాలి



కోటబొమ్మాళి, ఫిబ్రవరి 27 (ప్రభాతవార్త) : సీపీఎస్ రద్దుచేసి ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించాలని ఏపీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దవళ సరస్వతి అన్నారు. రాష్ట్ర ఏపీటీఎఫ్ పిలుపు మేరకు స్థానిక తహసీల్ధార్ కార్యాలయం ఎదుట జలుమూరు, కోటబొమ్మాళి మండలాలకు చెందిన ఏపీటీఎఫ్ నాయకులు, ఉపాధ్యాయులు ధర్నా నిర్వహించి స్థానిక తహసీల్ధార్ అప్పలరాజుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే సీపీఎస్ విధానం రద్దు చేసి పాత పింఛన్ విధానం తీసుకు రావాలని, పెండింగ్‌లో ఉన్న బిల్లులు వెంటనే చెల్లించాలని ఉపాధ్యాయులకు యాప్‌ల భారం తగ్గించాలని, అసెస్‌మెంట్ బుక్లెట్ విధానం తొలగించాలని తదితర సమస్యలు పరిష్కరించాలని అమె కోరారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి డి.గోవిందరావు, జలుమూరు, కోటబొమ్మాళి ఏపీటీఎఫ్ నాయకులు నీల మోహన్‌రావు, ఎస్.మురళీధర్, రామారావు, శ్రీను, చల్ల కేశవరావు, నల్లబాటి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## మరమ్మత్తులు చేసి సాగునీరు అందించాలి



కోటబొమ్మాళి, ఫిబ్రవరి 27 (ప్రభాత వార్త) : 36ఆర్, 38ఆర్ వంశధార కాలువలు మరమ్మత్తులు చేసి వచ్చే ఖరీఫ్‌లో రైతాంగానికి సాగునీరు అందించాలని గోవిందపురం డీసీ కర్రి అప్పారావు తెలిపారు. శుక్రవారం మండలంలోగల 36ఆర్, 38ఆర్ వంశధార కాలువలను వంశధార డీఈ శిమ్మ శ్రీనివాసరావు, ఏఈ డి.లోకేష్‌తో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మరమ్మత్తులకు గురైన షట్టాలను పరిశీలించి మరమ్మత్తులకు అంచనాలు వేసి నివేదికను ఉన్నతాధికారులకు అందజేస్తామని అధికారులు తెలిపారు.

## విద్యారంగ నిధులు వినియోగంపై పక్క రికార్డులు ఉండాలి

### ఎమ్మెల్యే, పియుసి కమిటీ చైర్మన్ కూన



ఆమదలవలస, ఫిబ్రవరి 27, (ప్రభాతవార్త) విద్యారంగ అభివృద్ధి నిధులపై రికార్డులు పక్కాగా ఉండాలని ఎమ్మెల్యే, పియుసి కమిటీ చైర్మన్ కూన రవికుమార్ అన్నారు. శుక్రవారం అమరావతిలో వెలగపూడి సచివాలయంలోని పీయూసీ కమిటీ సమీక్ష సమావేశం ఎమ్మెల్యే, పియుసి కమిటీ చైర్మన్ కూన రవికుమార్ అధ్యక్షతన జరిగింది. గత ఐదేళ్ల వార్షిక నివేదికలు, ఆర్థిక లావాదేవీలు, పరిపాలన నిర్ణయాలు, తదితర కార్యక్రమాలపై విశ్లేషణాత్మక చర్చ జరిగింది. అదేవిధంగా బిఆర్ అంబేద్కర్ యూనివర్సిటీ, గిరిజన కోఆపరేటివ్ కార్పొరేషన్ పనితీరు, గిరిజన సంక్షేమ కార్యక్రమాలు అమలు, ఆర్థిక నిర్వహణ ప్రభుత్వ నిధులు వినియోగం వంటి అంశాలపై పియుసి కమిటీ సభ్యులు అధికారులను ప్రశ్నించారు. ఈ సందర్భంగా పియుసి కమిటీ చైర్మన్ కూన రవికుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలకు మెరుగైన సేవలు అందించే లక్ష్యంతో ఏర్పడిన పబ్లిక్ అండర్ టేకింగ్ కమిటీ నిరంతరం సమీక్షలు నిర్వహిస్తుందని అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలు పారదర్శకత సమర్థవంతమైన నిర్వహణ ప్రజా నిధులు వినియోగంపై బాధ్యతయ్నుతగా వాటిని పాటించే విధముగా ఉండాలని ఎమ్మెల్యే రవికుమార్ అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థల పనితీరును కమిటీ నిరంతరం పర్యవేక్షిస్తుందని ఎమ్మెల్యే రవికుమార్ స్పష్టం చేశారు. కమిటీ సభ్యులు, ఉన్నత విద్యాశాఖ, గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శులు, పాల్గొన్నారు.

## మనో వికాస్ జయంతి వేడుకలు




ఇచ్ఛాపురం, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త: ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఒరియా రచయిత నవలాకారుడు మనోజ్‌దాస్ 92వ జయంతి వేడుకలు నిర్వహించారు. ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో రాజేంద్ర త్రిపాఠి, దుర్యోధన దొళాయి, మోహనరావు, సంతోష్‌కుమార్, ఈశ్వరరావు, దేవరాజు, బృందావనం, లోకేష్ పాల్గొన్నారు.

## ప్రజల సమస్యలు కోసమే ప్రజాదర్బార్



ఆమదాలవలస, ఫిబ్రవరి 27 (ప్రభాతవార్త) ప్రజా సమస్యల కోసమే ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నట్లు మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తమ్మినేని గీత, సీనియర్ టిడిపి నాయకులు తమ్మినేని శ్రీనివాసరావు అన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశాలు, ఎమ్మెల్యే కూన రవికుమార్ పిలుపు మేరకు ప్రతి శుక్రవారం ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పట్టణంలో టిడిపి కార్యాలయంలో ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించి, ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. ప్రజలు అందజేసిన దరఖాస్తులను పరిశీలించి వెంటనే ఎమ్మెల్యే రవికుమార్ దృష్టికి తీసుకొని వెళ్తామని అన్నారు.అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుందని భరోసా ఇచ్చారు. ప్రజా సమస్యలు తీర్చేందుకు నిరంతరం ప్రజలకు అందుబాటులో ఎమ్మెల్యే రవికుమార్ ఉంటారని ప్రజలు నేరుగా వచ్చి తమ సమస్యలను విన్నవించుకోవచ్చనని అన్నారు. ప్రజాపాలన దిశగా కూటమి ప్రభుత్వం నిరంతరం పని చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో హనుమంతు నాగభూషణరావు, నాగళ్ళ మురళీధర్, రాడ విజయ్ కుమార్, చౌదల గోవిందరావు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## అక్షరాంధ్ర కార్యక్రమం పరిశీలన



కంచిలి, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త: అక్షరాంధ్ర కార్యక్రమం పరిశీలనకు గాను శ్రీకాకుళం నుండి అడల్ట్ ఎడ్యుకేషన్ డిడి డిప్యూటీ డైరెక్టర్ ముద్దాడ వెంకటరమణ, ఏపీడి సోమేశ్వరరావు, ఎంపీడీవో వి.తిరుమలరావు, ఏపిఎం, ఏపీఓ అంపురం అక్షర కేంద్రాన్ని పరిశీలించారు. ప్రతిరోజు అందరూ ఈ అక్షర కేంద్రాలకు వచ్చి చదువుకోవాలని కోరారు. అలాగే అక్షర కేంద్ర వాలంటీర్ల పనితీరును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అధికారులతో పాటు అక్షర కేంద్ర వాలంటీర్లు, అంపురం వెల్ఫేర్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## సంతబొమ్మాళిలో వైభవంగా శ్రీవేంకటేశ్వరుని కళ్యాణం



సంతబొమ్మాళి, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త సంతబొమ్మాళి మండల కేంద్రంలో వెలసిన శ్రీదేవి, భూదేవి సహిత శ్రీ కల్యాణ వేంకటేశ్వర స్వామి కళ్యాణం శుక్రవారం అంగ రంగ వైభవంగా జరిగింది. ప్రతి ఏటా వార్షికోత్సవం సందర్భంగా వేదం పండితులచే స్వామి వారి కల్యాణమహోత్సవం కన్నులపండుగగా నిర్వహిస్తున్నారు. గురువారం సాయంత్రం స్వామి వారి ఉత్సవమూర్తులను సంతబొమ్మాళి పుర వీధులలో తిరు వీధి నిర్వహించి విఘ్నేశ్వర పూజ, పుణ్యావచన, అంకురార్పణ కార్యక్రమం చేశారు. సంతబొమ్మాళి పండితులు బంకుపల్లి వెంకన్న బాబు ఆధ్వర్యంలో వేదపండితులు గోపాలకృష్ణ శర్మ స్వామి వారి కల్యాణం జరిపించారు. కోటబొమ్మాళి వాస్తవ్యులు బోయిన గోవిందరాజులు, శారదా దంపతులు సౌజన్యంతో ప్రతి ఏటా ఈ స్వామి వారి కళ్యాణం దగ్గరుండి జరిపించడం విశేషం. అలాగే గ్రామస్తులు, వందలాది మంది శ్రీ వెంకటేశ్వర స్వామి భక్తులు ఈ కళ్యాణంను తిలకించి స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

## భావనపాడు తీరంలో సౌర విద్యుత్ కాంతులు

### ఎన్నికల హామీ నెరవేర్చిన మంత్రులు



సంతబొమ్మాళి, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త టెక్కలి నియోజకవర్గంలో సంతబొమ్మాళి మండలంలో మత్స్యకార గ్రామాలలో వెలుగులు నింపిన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇచ్చిన హామీల మేరకు ఆయా గ్రామాలలో సోలార్ లైట్స్ (సౌర విద్యుత్ ఆధారిత దీపాలు) పంపిణీ చేశారు. ఉమిలాడ, భావనపాడు గ్రామాలలో సోలార్ లైట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మత్స్యకారులలో ఆనందోత్సాహాలు వెల్లువెత్తుతున్నాయి. కేంద్ర పౌరవిమానయాన శాఖామాత్యులు కింజరాపు రామ్మోహన్ నాయుడు సహకారంతో సాగర మాల ప్రాజెక్టులో భాగంగా తీర ప్రాంతాల అభివృద్ధిలో భాగంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టడంలో ఎంతో శుభపరిణామం తెలిపారు. భావనపాడు గ్రామానికి మంజూరైన 70 సోలార్ లైట్స్ను టూరిజం రోడ్డు హార్బర్ దగ్గరలో ఏర్పాటు చేశారు. ఇందుకు కృషి చేసిన కేంద్రమంత్రి, రాష్ట్ర వ్యవసాయ శాఖామాత్యులు కింజరాపు అచ్చెన్నాయుడుకు భావనపాడు మత్స్యకార నాయకులైన తులసీదాస్ ఆదినారాయణ, మురళీకృష్ణ, పరమేష్, చంద్రయ్య, సైన షణ్ముఖరావు, గ్రామ ప్రజలు కేంద్ర రాష్ట్ర మంత్రులకు కృతజ్ఞతలు తెలిపారు.

## విద్యాభివృద్ధిపై మంత్రి నారా లోకేష్‌కు వినతిపత్రం అందజేసిన ఎమ్మెల్యే



పాతపట్నం, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సచివాలయంలో విద్యా మరియు ఐటి శాఖా మంత్రివర్యులు నారా లోకేష్ ను ఎమ్మెల్యే మామిడి గోవిందరావు మర్యాదపూర్వకంగా కలిసి పాతపట్నం నియోజకవర్గానికి సంబంధించిన పలు ముఖ్య సమస్యలు మరియు విద్యాభివృద్ధిపై వినతిపత్రం అందజేశారు. నియోజకవర్గ పరిధిలోని కొత్తూరు మండల కేంద్రంలో డిగ్రీ కాలేజ్ మంజూరు చేయాలని, ఎంజెపిఏపిబిసి (బాలికలు) హై స్కూల్‌కు శాశ్వత భవనాల నిర్మాణం చేపట్టాలని, అబలాసింగి గ్రామంలో నూతన పాఠశాల భవనం నిర్మాణం చేయాలని కోరారు. ఎల్ఎన్ పేట మండలానికి శాఖా గ్రంథాలయం మంజూరు చేయాలని అభ్యర్థించారు. నియోజకవర్గంలో పెండింగ్‌లో ఉన్న నాడు నేడు పథకం కింద స్కూల్ భవనాల నిర్మాణ పనులను వీలైనంత త్వరగా పూర్తి చేయాలని విన్నవించారు. కాంట్రాక్ట్ మరియు ఔట్సోర్సింగ్ ఉద్యోగులను వెంటనే క్రమబద్ధీకరించి వారికి ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. నియోజకవర్గ పరిధిలో పాలిటెక్నికల్ కాలేజ్ మంజూరు చేసి స్థానిక విద్యార్థులకు సాంకేతిక విద్య అందుబాటులోకి తేవాలన్నారు. వంశధార ప్రాజెక్టు నిర్వాసితులపై నమోదైన కేసులను మానవతా దృష్టితో ఎత్తివేయాలని విజ్ఞప్తి చేశారు. నియోజకవర్గంలో విద్యా సదుపాయాలను మరింత బలోపేతం చేసి విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించాలనే లక్ష్యంతో ఈ వినతిపత్రం అందజేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు. సదరు వినతులపై మంత్రి లోకేష్ సానుకూలంగా పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే గోవిందరావు పేర్కొన్నారు.

## శ్రీ సూర్యనారాయణ స్వామి ఆలయంకు దాసురాజు విరాళం



సంతబొమ్మాళి, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త మండల కేంద్రం సంతబొమ్మాళిలో నూతనంగా నిర్మాణం చేపట్టిన ఆరోగ్య ప్రదాత శ్రీ సూర్యనారాయణ స్వామి మరువాడ పంచాయతీ సర్పంచ్, జిల్లా తెలుగు యువత నాయకులు సూరాడ ధనలక్ష్మి దాసురాజు దంపతులు విరాళం అందించారు. ఈ విరాళం వారి పిల్లలు సంధ్య,మోక్షశ్రీ చేతులు మీదుగా ఆలయ కమిటీ సభ్యులు కుచెట్టి భాను ప్రకాష్‌కు అందించారు. సంతబొమ్మాళి గ్రామంలో త్వరలో ప్రతిష్ఠ జరుగుతున్న ప్రత్యక్ష దైవం,ఆరోగ్య ప్రధాతుడు అయిన శ్రీ సూర్యనారాయణమూర్తి ఆలయం కోసం విరాళంగా అందించిన దాసురాజు కుటుంబసభ్యులుకు ఆ భానుడు నిత్యం ఆరోగ్యం ప్రసాదించాలని ఆకాంక్షిస్తున్నాము.

## చేపలతో విలువ ఆధారిత ఉత్పత్తుల తయారీపై శిక్షణ



ఆమదాలవలస, ఫిబ్రవరి 27 (ప్రభాతవార్త) జాతీయ మత్స్య అభివృద్ధి మండలి మరియు కృషి విజ్ఞాన కేంద్రం వారు చేపలు రొయ్యలతో పరిశుభ్ర పట్టుబడి, విలువ ఆధారిత ఉత్పత్తుల తయారీపై 5 రోజుల శిక్షణ కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చేపలు రొయ్యలు పరిశుభ్ర పరిస్థితులలో పట్టుబడి మరియు అమ్మకం చేపడితే వాటి నాణ్యత తక్కువ కాకుండా ఉంటుందని చేపలతో అనేక విధాలుగా ఉత్పత్తుల తయారీ ద్వారా ఆదాయం పెరుగుతుందని వాటి ద్వారా ఉత్పత్తులు తయారీ ద్వారా మార్కెట్లో డిమాండ్ ఉంటుందని శిక్షణా న నిపుణులు డాక్టర్ వీరాంజనేయులు, డాక్టర్ కోటేశ్వర్ తెలిపారు. కృషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ భాగ్యలక్ష్మి మాట్లాడుతూ చేపలను వివిధ రూపాలలో నాణ్యతను కోల్పోకుండా మార్కెట్ చేసుకోవడం ద్వారా మత్స్యకారులు ఆదాయం, ఉపాధి అవకాశాలు పెరుగుతాయని తెలిపారు. డాక్టర్ సిహెచ్ బాలకృష్ణ మాట్లాడుతూ చేపలను మానవ ఆహారంలో చాలా ప్రాముఖ్యత కలిగి ఉండే పుష్కలంగా పోషకాలు ఉంటాయని, నాణ్యతగా వినియోగదారులకు అందించే విధానం తెలిపారు. ఈ కార్యక్రమంలో కెవికె శాస్త్రవేత్తలు సిబ్బంది మరియు మహిళలు పాల్గొన్నారు.

## స్కూల్ బస్సు డ్రైవర్లకు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు




సీతంపేట, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త : స్కూల్ బస్సు డ్రైవర్లకు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించడం జరిగిందని సీతంపేట ఎస్సై వై.అమ్మనారావు శుక్రవారం తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడపడం వలన ప్రమాదాలు సంభవిస్తున్నాయని వీటిని దృష్టిలో పెట్టుకొని డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టడం జరుగుతుందన్నారు. దీనిలో భాగంగా విద్యార్థులకు పాఠశాలకు తీసుకు వెళుతున్న వాహన డ్రైవర్లకు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించి ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ద్విచక్ర వాహనాలు హెల్మెట్లు తప్పనిసరిగా ధరించాలని స్పష్టం చేశారు అదే విధంగా వాహనదారులకు రహదారి ప్రమాదాలపై అవగాహన కల్పించారు.

# శ్రీకాకుళం వార్త



## ప్రశ్నార్థకమైన సూపర్ సిక్స్... ఎక్కడ ఆ అభివృద్ధి? : మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి



పాతపట్నం, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త: రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తారని, సంపద సృష్టిస్తారని ప్రజలకు వాగ్దానాలు చేసిన చంద్రబాబు నాయుడు అధికార పీఠం ఎక్కిన తరువాత సంపద సృష్టి మాట అటుంచి అప్పులు చేయడంలో మాత్రం తన పాత రికార్డులను తానే తిరగరాస్తున్నారని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ క్రమశిక్షణ కమిటీ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. బడ్జెట్ సమావేశాల సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా చర్చ జరుగుతోందని, కూటమి ప్రభుత్వం ఏర్పడిన 20 నెలల కాలంలోనే రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అస్తవ్యస్తం అయ్యిందని, రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చేశారనే ఆరోపణలు వినిపిస్తున్నాయని ఆమె పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలు కానీ, ఇతర సంక్షేమ పథకాలు కానీ క్షేత్రస్థాయిలో అమలు కావడం లేదని ప్రజలు వాపోతున్నారని, అప్పు తెచ్చిన వేల కోట్లు రాజధాని నిర్మాణం కోసమో లేదా కొత్త పరిశ్రమల కోసమో ఖర్చు చేస్తున్నారా అంటే అదీ లేదన్నారు. రాజధాని అమరావతిలో ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదని, కొత్త ఆస్తుల సృష్టి జరగలేదన్నారు. ప్రజలకు సంక్షేమ పథకాల రూపంలో ఇచ్చింది ఏమి లేదని బడ్జెట్ సమావేశాల సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా చర్చ జరుగుతోందని ఆమె ఆవేదన వ్యక్తపరిచారు. 20 నెలలు గడుస్తున్నా పూర్తి స్థాయిలో ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇవ్వకుండా విద్యార్థులను గందరగోళంలోకి నెట్టేశారన్నారని, ఉద్యోగ మరియు ఉపాధి అవకాశాలేమీ కల్పించకుండా కనీసం నిరుద్యోగ భృతిని కూడా నిలిపివేసి యువతను నిస్సహాయ స్థితిలోకి నెట్టారన్నారని మండిపడ్డారు. ఈ విధంగా కూటమి ప్రభుత్వం విద్యార్థులు, యువతను తీవ్రంగా మోసం చేసిందని లక్షలాది మంది నిరుద్యోగులు ఉద్యోగాల కోసం ఎదురుచూస్తుంటే, ప్రభుత్వం స్పందించకపోవడం దారుణమని ఆమె అన్నారు.

## 31 మందిపై బైండోవర్ కేసులు



ఇచ్ఛాపురం, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త: ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో ఫిబ్రవరి నెలలో 31 మందిపై బైండోవర్ కేసులు నమోదు చేసినట్లు సీఐ పి.దుర్గా ప్రసాద్ చెప్పారు. ఇచ్ఛాపురం తహశీల్దార్ కార్యాలయంలో 11 మంది, కవిటి తహశీల్దార్ కార్యాలయంలో 20 మందిపై బైండోవర్ చేసినట్లు చెప్పారు. ఒక గంజాయి కేసు, ఆరు ఒరిస్సా మద్యం కేసులు, 4 ఏపీ నాన్ డ్యూటీ పెయిడ్ లిక్కర్ కేసులు నమోదు చేశామని చెప్పారు. ఎంఆర్‌పి ధరకు మించి మద్యం అమ్మితే 14405 నెంబర్‌కు సంప్రదించాలని కోరారు.

## ఉరి పోసుకుని తాపీమేస్త్రీ ఆత్మహత్య



ఇచ్ఛాపురం, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త: ఆముదాలవలస మండలం పొందూరు మండలం కింతలి గ్రామానికి చెందిన పైడి ఢిల్లేశ్వరరావు (50) అనే తాపీమేస్త్రీ ఉరిపోసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు టౌన్ ఎస్సై ఎం.ముకుందరావు చెప్పారు. గత 15 సంవత్సరాలుగా ఇచ్ఛాపురంలో తాపీ పనులు చేస్తోన్న ఢిల్లేశ్వర రావుకు ఇద్దరు కుమార్తెలుకాగా వారికి వివాహం జరిగినట్లు చెప్పారు. చేసిన అప్పులు తీర్చలేక మద్యానికి బానిసై జీవితంపై విరక్తి చెంది ఎంబ్రాన్ స్కూల్ సమీపంలో టేకు చెట్టుకు లుంగీతో ఉరి పోసుకుని మృతి చెందినట్లు చెప్పారు. మృతదేహానికి పోస్టుమార్టం చేసి బంధువులకు అప్పగించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## ముమ్మరంగా క్లోరినేషన్ పనులు



పాతపట్నం ఫిబ్రవరి 27 ప్రభాతవార్త: పాతపట్నం మేజర్ పంచాయతీ పరిధిలోని మంచినీటి సరఫరా ట్యాంకుల్లో క్లోరినేషన్ పనులు గత రెండు రోజులుగా ఈవో వి రామచంద్రరావు ఆధ్వర్యంలో పంచాయతీ సిబ్బంది ముమ్మరంగా నిర్వహించారు. ముందుగా మేజర్ పంచాయతీ పరిధిలోని 5 వాటర్ ట్యాంకుల్లో నీటి నాణ్యత పరిక్షలను నిర్వహించి, వాటర్ ట్యాంకుల్లో క్లీనింగ్ పనులను నిర్వహించారు. అనంతరం క్లోరినేషన్ కార్యక్రమాన్ని చేపట్టారు. తాగునీటి సరఫరా ద్వారా వ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నామని ఈఓ రామచంద్రరావు పేర్కొన్నారు.

## క్లోరినేషన్ తప్పనిసరి : జిల్లా పరిషత్ సిఈవో డి సత్యనారాయణ



పాతపట్నం ఫిబ్రవరి 27 ప్రభాతవార్త: జిల్లా పరిషత్ సిఈవో డి సత్యనారాయణ స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో శుక్రవారం వివిధ కార్యక్రమాల ప్రగతిపై పర్యవేక్షించారు. పాతపట్నం నియోజకవర్గ విజన్ యాక్షన్ ప్లాన్ ఛాంబర్ లో పలు విషయాలుపై సమీక్షించారు. పి4 బంగారు కుటుంబాలు, కన్సిట్యూన్సీ టాప్ ప్రయారిటీ వర్క్స్ (ఫైనాన్సియల్ ఓనాన్ ఫైనాన్సియల్ వర్క్స్ ), హౌస్ టాక్స్ కలెక్షన్ వివిధ అంశాలపై చర్చించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో మండల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం స్థానిక శివశంకర్ కోలనిలోని మంచి నీటి సరఫరా ట్యాంక్ ను పరిశీలించి సంతృప్తి వ్యక్తము చేసారు. వాటర్ ట్యాంకుల్లో క్లోరినేషన్ తప్పనిసరిగా చేయాలని అధికారులను ఆయన ఆదేశించారు.

## బోరుభద్రలో సాగు పద్ధతులపై శిక్షణా కార్యక్రమం

పాతపట్నం ఫిబ్రవరి 27 ప్రభాతవార్త:



మండలంలోని బోరుభద్ర గ్రామంలో జిల్లా వ్యవసాయ సాంకేతికత యాజమాన్య సంస్థ సౌజన్యంతో మండల వ్యవసాయ అధికారి కే సింహాచలం రబీ పంటలలో చేపట్టవలసిన సాగు పద్ధతులు మీద శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు మొక్కజొన్న, పెసర, మినుము, రాగులు పంటల్లో పాటించవలసిన యాజమాన్య పద్ధతుల గురించి సవివరంగా రైతులకు వివరించారు. తదుపరి క్షేత్ర పరిశీలన జరిపి జీరో టిల్లేజ్ మొక్కజొన్నలో విచ్చలవిడిగా యూరియా వాడకం చేయవద్దని మితంగా ఎరువులు వాడినా సరే అధిక దిగుబడులు సాధించుకోవచ్చని తెలియజేశారు. పెసర, మినుము ఐదు శాతం పూత వచ్చు సమయంలో 13 0 45 పొటాషియం నైట్రేట్ ఏడు గ్రాములు లీటర్ నీటికి కలిపి 200 లీటర్ల ద్రావణం పిచికారి చేసుకున్నట్లయితే మంచి దిగుబడి సాధించుకోవచ్చు అని సూచించారు. అదే విధంగా రాగులు సాగు చేసే రైతులు వెదజల్లు పద్ధతి లేదా గులి రాగి పద్ధతిలో సాగు చేసుకున్నట్లయితే అత్యధిక దిగుబడులు సాధించుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు వనజ, శ్రీదేవి, సర్పంచ్ ప్రతినిధి సవిరిగాన శ్రీనివాసరావు, టిడిపి నాయకులు కలమట భుజంగరావు, రైతులు భాస్కరరావు, దాలినాయుడు, సత్యనారాయణ, తిరుపతిరావు, వెంకట్రావు, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో నీటి ఎద్దడి లేకుండా ముందస్తు చర్యలు



వంగర ఫిబ్రవరి 27 ప్రభాతవార్త మండలంలో గ్రామపంచాయతీలో ఉన్న గ్రామాల్లోవేసవి కాలంలో నీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టినట్లు ఆర్డబ్ల్యూఎస్ జేఈ దుమ్మరి చిన్నయ్య అన్నారు. శుక్రవారం వంగర మండలం ఓని అగ్రహారం, మగ్గూరు గ్రామంలోన మరమ్మతులకు గురైనటు వంటిబోర్లకు మరమ్మతులు చేపట్టారు. వేసవిలో గ్రామాల్లో తాగునీటి సమస్యలు తలెత్తకుండా తక్షణమే పరిష్కరించాలని, ఎక్కడా సమస్య రాకుండా అప్రమత్తంగా ఉండాలని సిబ్బందికి ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ప్రతినిధి కాంబోతుల శ్రీనివాస రావు, మెకానిక్లు పాల్గొన్నారు.

vsp - 11_vsp - 11.qxd 2/27/2026 11:51 PM Page 1






## స్కూల్ బస్సులు, ఆటోల తనిఖీలు

**ఎలమంచిలి, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త**



పట్టణంలోని ప్రైవేటు పాఠశాలల స్కూల్ బస్సులు విద్యార్థులను తరలించే ఆటోలను తనిఖీలు నిర్వహించిన మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్, ట్రాఫిక్ ఎస్సై రామకృష్ణ. ఈ సందర్భంగా రికార్డులను పరిశీలించి రికార్డు లేని వాటికి అపరాధ రుసుమును విధించారు. వాహన డ్రైవర్లకు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీ చేశారు. అధికారులు మాట్లాడుతూ ఎవరైనా తాగి వాహనాలు నడిపి స్కూలు పిల్లలను తీసుకెళ్లిన రికార్డులు లేకుండా తీసుకెళ్లిన కఠిన చర్యలు తీసుకుంటామని స్కూల్ బస్సులు ఆటోలు నడుపుతున్న డ్రైవర్లు తప్పకుండా రికార్డులు కలిగి ఉండాలని ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని అన్నారు.

## యువకులకు కౌన్సిలింగ్ నిర్వహించిన సీఐ ధనుంజయ్‌రావు

**ఎలమంచిలి ఫిబ్రవరి 27, ప్రభాతవార్త**



పట్టణంలోని ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాల వద్ద ద్విచక్ర వాహనాలతో వేగంగా వెళుతూ విద్యార్థులను భయభ్రాంతులను గురిచేసిన ఇద్దరు బైక్ రైడర్స్ను రూరల్ ఎస్సై ఉపేంద్ర, ట్రాఫిక్ ఎస్ఐ రామకృష్ణ అదుపులోకి తీసుకున్నారు. వీరికి సర్కిల్ ఇన్స్పెక్టర్ ధనుంజయ్ రావు కౌన్సెలింగ్ నిర్వహించి ప్రమాదకరంగా ద్విచక్ర వాహనాలను నడిపిన కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. రోడ్డు భద్రతా నియమాలు పాటించకుండా ట్రాఫిక్ రూల్స్ ని వ్యతిరేకించిన ఆకతాయి పనులకు పాల్పడిన ప్రజల సౌకర్యాలకు భంగం కలిగించిన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రమాదకరంగా నడిపిన ద్విచక్ర వాహనదారులు ఇరువురికి 5035 రూపాయలు చొప్పున 10070 అపరాధ రుసుం విధించారు.

## ఏటికొప్పాక లక్క బొమ్మల క్షేత్ర పర్యటనకు బాలికోన్నత పాఠశాల విద్యార్థులు

**ఎలమంచిలి, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త**



పట్టణంలోని బాలికోన్నత పాఠశాలలో విద్యార్థినులను శుక్రవారం ఏటికొప్పాక గ్రామంలో లక్క బొమ్మల తయారీ కేంద్రానికి క్షేత్ర పర్యటన అధ్యయన యాత్ర తీసుకుని వెళ్ళినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కే సుశీల తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థినిలకు ఏటికొప్పాక గ్రామంలో లక్క బొమ్మలను ఎలా తయారు చేస్తారు అన్న వాటిపై వారికి అవగాహన కల్పించే విధంగా స్వయంగా చూపించామని తెలిపారు. ఈ క్షేత్ర పర్యటన విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బాలికోన్నత పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## విద్యుత్ కాంతులతో కలకలాడుతున్న ఉపమాక వెంకన్న ఆలయం.!





**(నక్కపల్లి, ప్రభాతవార్త)**

ఉత్తరాంధ్ర భక్తుల ఆరాధ్య దైవం శ్రీ ఉపమాక వెంకటేశ్వర స్వామి వార్షిక కళ్యాణోత్సవ భాగంగా జాతీయ రహదారి మొదలుకొని ఆలయం వరకు ఏర్పాటుచేసిన భారీ విద్యుత్ అలంకరణలో భక్తులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. గురువారం రాత్రి అంకురార్పణతో స్వామివారి సేవలో మొదలుపెట్టారు.

## ఉపమాక వెంకటేశ్వర స్వామికి సుగంధ ద్రవ్యాల పూలదండలు.!

**(నక్కపల్లి, ప్రభాతవార్త )**



మండలం లోని ఉపమాక వెంకటేశ్వర స్వామి వారి కల్యాణ వేడుకల్లో భాగంగా విశాఖపట్నం కి చెందిన చిగురుపాటి శ్రీనివాసరావు, అజిత తోపాటు నక్కపల్లి కి చెందిన మేడేటి శంకరు, భాగ్య దంపతులు సుగంధ ద్రవ్యాలతో కూడిన పూల దండలను స్వామివారికి సమర్పించారు. నెమలిపించాలు, వట్టివేళ్లు, యాలకులతో తయారుచేసిన దండలను కానుకగా ప్రధాన అర్చకులు గొట్టుముక్కల వరప్రసాదాచార్యులచే స్వామివారికి అలంకరించారు. ఈ కార్యక్రమంలో కొప్పిశెట్టి వెంకటేష్ ,గింజల లక్ష్మణరావు, కొప్పిశెట్టి బుజ్జి, కోసూరి శ్రీనివాసరావు, కక్కిరాల సురేష్, కొత్త శ్రీనివాసరావు లతోపాటు పలువురు ఉన్నారు.

## ఘనంగా శ్రీ కనకమహాలక్ష్మీ అమ్మవారి తీర్థ మహోత్సవం

**కసింకోట, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త**



మండలంలోని బయ్యవరం గ్రామంలో అనకాపల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గొల్లవిల్లి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో శుక్రవారం శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి తీర్థ మహోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా గ్రామస్తులు భక్తులు అమ్మవారికి ప్రత్యేక పూజలు జరిపారు. మధ్యాహ్నం అమ్మవారి ఆలయం వద్ద భారీ ఎత్తున అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. వైసిపి నేతలు మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్, మాజీ ఎంపీ డాక్టర్ బివి. సత్యవతి విష్ణుమూర్తి, మాజీ ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ, అనకాపల్లి ఇన్చార్జ్ మనసాల భరత్ కుమార్, వైసీపీ జిల్లా మాజీ అధ్యక్షుడు బొడ్డేడ ప్రసాద్, ఎంపీపీ కలగా లక్ష్మీ గున్నయ్య నాయుడు, వైసీపీ జిల్లా అధికార ప్రతినిధి మల్ల బుల్లిబాబు, వైసీపీ మండల అధ్యక్షులు మలసాల కిషోర్, జాజుల రమేష్, కొణతాల మురళీకృష్ణ, వైసిపి జిల్లా నాయకులు మనసాల కుమార్ రాజా తదితరులు అమ్మవారిని దర్శించుకున్నారు. వీరిని గొల్లవిల్లి శ్రీనివాసరావు, ఎంపీటీసీ గొన్నా సత్యనారాయణ శాలువాలు కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు నీటి పల్లి లక్ష్మి, మర్రిపల్లి శోభ, పి పద్మ, నీలకంఠం లక్ష్మీ, పెంటకోట శ్రీనివాసరావు, స్థానిక వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా కార్యసిద్ధి గణపతి సుబ్రహ్మణ్య స్వామి వారి విగ్రహ ప్రతిష్ట

**(ఎస్ రాయవరం,ఫిబ్రవరి27 ప్రభాతవార్త)**



మండల కేంద్రమైన ఎస్ రాయవరంలో వేయించేసి ఉన్న శ్రీశ్రీశ్రీ అలివేలు మంగ పద్మావతి సమేత వైభవ వెంకటేశ్వర స్వామి ఆలయ ఆవరణలో శుక్రవారం నూతనంగా కార్యసిద్ధి గణపతి సుబ్రహ్మణ్యస్వామి నాగబంధం విగ్రహ ప్రతిష్ట ఘనంగా నిర్వహించారు ఉదయం చేరాదివాసం పంచామృతల అభిషేకం విశేష హోమములు పూర్ణాహుతి పండితులు కళ్యాణ చక్రవర్తి ఆధ్వర్యంలో నిర్వహించారు. విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. అనంతరం అన్న సమారాధన కార్యక్రమం పాల్గొని తీర్థ ప్రసాదము స్వీకరించారు. యొక్క కార్యసిద్ధి గణపతి విగ్రహమునకు బీశెట్టి గంగరాజు దంపతులు వీరి కుమారులు ఆర్థిక సహాయం అందజేశారని.అలాగే సుబ్రహ్మణ్యస్వామివారి విగ్రహమునకు కొణతాల శ్రీనివాసరావు దంపతులు ఆర్థిక సహాయం అందజేశారని పండితులు చక్రవర్తి తెలియజేశారు.

# జనసంద్రమైన కోమల్లపూడి ఆధ్యాత్మిక క్షేత్రం..

**- శైవ క్షేత్రం ప్రారంభానికి ప్రముఖులు హాజరు..**
**- కైలాసనాధుని దర్శనానికి పోటెత్తిన భక్తజనం..**
**- అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలతో మైమరచిన భక్తజనం..**





**బుచ్చయ్యపేట, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త**

మండలంలో కోమల్లపూడి గ్రామం నేడు ప్రముఖ ఆధ్యాత్మిక క్షేత్రంగా విరాజిల్లుతుంది. జిల్లాలోనే ఇటువంటి శైవ క్షేత్రం ఇంతవరకు మరెక్కడా నిర్మించ డానికి కూడా ఎవరు సాహసించలేదు అత్యాధునిక హంగులతో సుమారు రెండు కోట్ల రూపాయల భారీ వ్యయంతో నిర్మించిన శైవ క్షేత్రం కోనేటి గట్టుపై 12 జ్యోతిర్లింగ ఆలయాలు ఆధ్యాత్మికత ఉట్టిపడుతున్న ధ్వజస్తంభం సుందరమైన ముఖద్వారం, కోనేరు చుట్టూ వాకింగ్ ట్రాక్ ఇంకా చెప్పాలంటే మరెన్నో విశేషాలు వీటన్నిటిని చూడాలంటే కోమల్లపూడి రావాల్సిందే..స్వర్గీయ తులసిరావు కోరిక మేరకే.. ఇటువంటి ఇంత సుందరమైన ఆధ్యాత్మిక క్షేత్రాన్ని నిర్మించాలని స్వర్గీయ ఆడారి తులసీరావు ఒకానొక సందర్భంలో వ్యక్తపరచడంతో తనకు దైవ సామానులైన తులసిరావు కోరికను నెరవేర్చాలని లక్ష్యంతో విశాఖ డైరీ డైరెక్టర్ గేదెల సత్యనారాయణ తన తల్లిదండ్రుల సహాయ సహకారాలతో సుమారు రెండు కోట్ల రూపాయల నిధులతో ఈ ఆలయాన్ని అత్యంత సుందరంగా సుమారు మూడు సంవత్సరాల కాలం వెచ్చించి నిర్మించడం జరిగింది. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ దైవ సమానులైన తులసిరావు కోరిక నెరవేర్చినందుకు తన జన్మ సార్థకమైనట్టు ఉందని తెలిపారు. శైవ క్షేత్రం ప్రారంభానికి ప్రముఖుల హాజరు.. జిల్లాలో ఇంత సుందరీకరమైన ఆలయం నిర్మాణానికి అహర్నిశలు కృషి చేసిన విశాఖ డైరీ డైరెక్టర్ గేదెల సత్యనారాయణ దంపతులు వేద పండితుల ఆశీర్వచనాలతో శుక్రవారం ఈ ఆలయం ప్రారంభమైంది. ఈ ఆలయ ప్రారంభానికి జిల్లా వ్యాప్తంగా అనేకమంది ప్రముఖులు హాజరు కావడం అదేవిధంగా జిల్లా నలుమూలల నుండి వచ్చిన అశేషమైన భక్తజనంతో ఆలయ పరిసరాలు, ప్రధాన రహదారి పూర్తిగా కిక్కిరిసిపోయాయి. స్వామివారి దర్శనానికి వచ్చిన ప్రతి ఒక్కరు అన్న ప్రసాదం తీసుకునేందుకు ముందస్తుగా తగిన ఏర్పాట్లు చేయడంతో వచ్చిన భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ప్రతి ఒక్కరు స్వామివారి ప్రసాదాన్ని తీసుకోవడం జరిగింది. అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు.. ఆలయ ప్రారంభోత్సవానికి వచ్చిన ప్రముఖ ప్రజా ప్రతినిధులకు స్వామివారిని చూడడానికి వచ్చిన భక్తి జనాన్ని జిల్లాస్థాయి ఎడ్ల పందాలు, తప్పెడు గుళ్ళు, చిడతలు, తోడపెద్దు సేవ, డాన్స్ బేబీ డాన్స్ వంటి సాంస్కృతిక కార్యక్రమాలు భక్త జనాన్ని అలరించాయి.

## యువతకు 20 లక్షలు ఉద్యోగాలే లోకేష్ సంకల్పం

**- మాజీ ఎమ్మెల్సీ బుద్ధ నాగ జగదీష్**

**అనకాపల్లి ఫిబ్రవరి 27 (ప్రభాతవార్త)**



పెట్టుబడులు సాధనపై ప్రపంచవ్యాప్తంగా రాష్ట్రాల మధ్య తీవ్రమైన పోటీ ఉన్నప్పటికీ అన్ని రాష్ట్రాలను అధిగమించి, జాతీయ అంతర్జాతీయ సంస్థలను పెట్టుబడులు సాధించడంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఐటీ శాఖ మాత్యులు నారా లోకేష్ చూపిన దూరదృష్టి, ప్రణాళిక, కృషి, పట్టుదల కారణంగా రాష్ట్రానికి 23 లక్షల కోట్లు పెట్టుబడులు పెట్టడానికి పారిశ్రామిక వేత్తలు ముందుకు వచ్చారని మాజీ శాసనమండలి సభ్యులు బుద్ధ నాగ జగదీశ్వరరావు శుక్రవారం ఒక తెలిపారు. దేశంలో పెట్టుబడి సాధించడంలో ఆంధ్రప్రదేశ్ దేశంలో మొదటి స్థానంలో ఉందని, రాష్ట్రానికి పెట్టుబడులు పోటెత్తడానికి చంద్రబాబు నాయుడు బ్రాండ్, లోకేష్ యువతకి ఉద్యోగాలు ఇవ్వాలని సంకల్పం, విశ్వసనీయత ప్రధాన కారణమని నాగ జగదీష్ అన్నారు. పెట్టుబడులు సాధించిన ఫ్యాక్టరీలు విశాఖ అనకాపల్లి జిల్లాలో 2300 కోట్లతో బ్లూ జెట్ హెల్త్ కేర్ ఫార్మా ఈనెల 28వ తేదీన అచ్యుతాపురం సేజ్ లో 102.48 ఎకరాలలో ఫార్మాస్యూటికల్, ఇంటర్మీడియట్, కాంటాక్ట్ డెవలప్మెంట్ తయారీ యూనిట్ ఏర్పాటు కు శంకుస్థాపన జరుగుతుందన్నారు. మరికొన్ని పరిశ్రమలు ఏర్పాటు కానున్నాయని నాగ జగదీష్ అన్నారు. దీని మూలంగా ఒక లక్ష మందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు అనకాపల్లి జిల్లా వాసులకు రానున్నాయని నాగ జగదీశ్ ఆశాభావం వ్యక్తపరిచారు.

## జనసేన నేత రామ్‌కిని కలిసిన నూకాంబిక కమిటీ సభ్యులు

**- ఆలయ ప్రతిష్ట మహోత్సవానికి రావాలని ఆహ్వానం**

**అనకాపల్లి ఫిబ్రవరి 27 :(ప్రభాతవార్త)**



ఉత్తరాంధ్ర జిల్లాల ఇలవేల్పు అనకాపల్లి గవరపాలెంలో కొలువైయున్న శ్రీ నూకాంబిక అమ్మవారి కొత్త అమావాస్య జాతర రాష్ట్ర పండుగగా గుర్తింపు పొందింది. మాజీమంత్రి, స్థానిక శాసన సభ్యులు కొణతాల రామకృష్ణ నేతృత్వం లో మార్చి 8న శ్రీ అమ్మవారి ఆలయ పునర్నిర్మాణ కలశ స్థాపన, ప్రతిష్ట మహోత్సవాలు సందర్భంగా జనసేన పార్టీ అనకాపల్లి ఇంచార్జ్ భీమరశెట్టి రామ్ కి ని శుక్రవారం స్థానిక జనసేన పార్టీ కార్యాలయంలో దేవస్థానం చైర్మన్ పీలా నాగశ్రీను (గొల్ల బాబు), ఆలయ సహ కమిషనర్ యాళ్ళశ్రీధర్ కలిసి నూకాంబిక ఆలయ పునర్నిర్మాణ మహోత్సవానికి రావాలని ఆహ్వాన పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలోఆలయ ధర్మకర్తలు సూరే సతీష్ కుమార్, దాడి రవికుమార్ పొలిమేర స్వాతి ఆనంద్ కుమార్, మారిశెట్టి శంకర్రావు, కాండ్రేగుల రాజారావు, మజ్జి జానకి శ్రీనివాసరావు, కొడుకుల శ్రీకాంత్, వడ్డాది మంగ, కోనేటి సూర్యలక్ష్మి పైడిరాజు, యర్రవరపు సంతోషి కుమారి నాగేష్, దేవస్థాన సిబ్బంది పాల్గొన్నారు.

## వైభవంగా వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ధ్వజారోహణ

**అనకాపల్లి ఫిబ్రవరి 27 (ప్రభాతవార్త)**



పట్టణం దేమునిగుమ్మం శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానములో ఫాల్గుణ శుద్ధ ఏకాదశి స్వామివారి వార్షిక కళ్యాణ మహోత్సవంలో భాగంగా శుక్రవారం ఆలయ అర్చకులు ఆధ్వర్యంలో ధ్వజారోహణం ఘనంగా జరిగింది. ఉదయం సుప్రభాత సేవ అనంతరం స్వామివారిని పెండ్లి కుమారునిగా అలంకరించి గరుడ ఆల్వార్లకు ఆగమ శాస్త్ర ప్రకారంగా పూజలు నిర్వహించిన అనంతరం ధ్వజస్తంభానికి పూజలు నిర్వహించి గోవింద నామస్మరణతో, ధ్వజారోహణ కార్యక్రమం అత్యంత వైభవంగా దేవాలయం ప్రధాన అర్చకులు పులకండం విజయబాబు, పులకండం గిరిబాబు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ చైర్మన్ బొలిశెట్టి శ్రీనివాసరావు, కార్యనిర్వహణ అధికారి కె చంద్ర తేజ, అర్చకులు పులకండం ప్రసాద్ బాబు, పులకండం రాజేష్,ట్రస్ట్‌బోర్డ్ సభ్యులు గోళి మురళి, సిహెచ్ నూకరాజు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## సిపిఆర్ చికిత్సపై విద్యార్థులకు అవగాహన

**అనకాపల్లి రూరల్, ఫిబ్రవరి 27, (ప్రభాతవార్త)**



రోటరీ క్లబ్ అనకాపల్లి, ఎన్టీఆర్ వైద్యలయం, మానస హాస్పిటల్ ఆధ్వర్యంలో శుక్రవారం గవరపాలెం జీవీఎంసీ చిన్న హైస్కూల్ విద్యార్థులకు ప్రథమ చికిత్స సిపిఆర్ ఏ విధంగా చేయాలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పట్టణ రోటరీ క్లబ్ అధ్యక్షులు బుద్ధ శ్రీనివాసరావు మాట్లాడుతూ. ప్రతి నెల సేవ కార్యక్రమంలో భాగంగ గవరపాలెం జీవీఎంసీ చిన్న హై స్కూల్ విద్యార్థులకు సిపిఆర్ చికిత్స పై అవగాహన సదస్సు నిర్వహించామని ఆయన తెలియజేశారు. ముఖ్య అతిథిగా వైద్యులు డాక్టర్లు పృథ్వి, దివాకరం మాట్లాడుతూ హార్ట్ ఎటాక్ వచ్చిన రోగులకు తక్షణమే సిపిఆర్ చేయడం వల్ల ప్రాణాలు కాపాడుకోవచ్చునని ఆయన తెలియజేశారు. సిపిఆర్ చేయడం వల్ల గుండె మళ్ల కొట్టుకొని ఊపిరితిత్తులు పనిచేసే బ్రెయిన్ కు రక్తం సరఫరా అవుతుందని తెలియజేశారు. గుండె సాధారణ స్థితికి వస్తుందని అప్పుడు దగ్గరలో ఉన్న ఆసుపత్రికి తీసుకువెళ్లాలని ఆయన తెలియజేశారు. ప్రతిరోజు వ్యాయామం చేయడం వల్ల శరీరంలో రక్తప్రసరణ సాఫీగా జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం సిహెచ్ మహాలక్ష్మి, క్లబ్ సభ్యులు బుద్ధ సత్యనారాయణ,తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన పేదలందరికి త్వరలోనే పింఛన్లు

**అనకాపల్లి ఫిబ్రవరి 27 : (ప్రభాతవార్త)**



గ్రామాలలో మౌలిక వసతులు కల్పనకు కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్ అండ్ ఇన్ఫ్రాట్రక్చర్ కార్పొరేషన్ చైర్మన్, మాజీ శాసనసభ్యులు, అనకాపల్లి నియోజవర్గం టిడిపి ఇంచార్జ్ పీలా గోవింద సత్యనారాయణ అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేష్, టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు ఆదేశాలతో తెలుగుదేశం పార్టీ ఇన్చార్జిల ఆధ్వర్యంలో శుక్రవారం టిడిపి కార్యాలయంలో ప్రజా సమస్యలపై గ్రీవెన్స్ సెల్ నిర్వహించారు. అనకాపల్లి నియోజకవర్గ తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో నియోజకవర్గ ఇన్చార్జ్ పీలా గోవింద సత్యనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రీవెన్స్ సెల్‌కు ప్రజలు వివిధ సమస్యలపై వ్రాత పూర్వకంగా ఆర్జీలు సమర్పించారు. ఈ సందర్భంగా అనకాపల్లి నియోజకవర్గంలో పలు గ్రామాలలో సామాజిక భవనాలను నిర్మించాలని వారిని కోరగా మాజీ మంత్రి, శాసన సభ్యులు కొణతాల రామకృష్ణ, పార్లమెంటు సభ్యులు సీఎం రమేష్ సహకారంతో కృషి చేస్తామని అన్నారు. అర్హులైన పేదలందరికీ పింఛన్లు, రేషన్ కార్డు, ఇండ్ల స్థలాలు మంజూరు చేస్తామన్నారు. అనకాపల్లి మండలంలోని పలు గ్రామాలలో రోడ్లు,కాలువలు నిర్మించాలని కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర గవర కార్పొరేషన్ చైర్మన్ మళ్ళ సురేంద్ర, క్లస్టర్, యూనిట్, బూత్ ఇంచార్జిలు,పెద్ద ఎత్తున ప్రజలు, టీడీపీ శ్రేణులు పాల్గొన్నారు.

## ప్రజాదర్బార్‌లో అర్జీలను స్వీకరిస్తున్న పప్పల చలపతిరావు

**ఎలమంచిలి, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త**



పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శుక్రవారం ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ ప్రజా దర్బార్ కార్యక్రమంలో మాజీ పార్లమెంట్ సభ్యులు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పప్పల చలపతిరావు పాల్గొని అర్జీలను స్వీకరించారు. పప్పల చలపతిరావు మాట్లాడుతూ ఈ ప్రజా దర్బార్ కార్యక్రమంలో మున్సిపాలిటీ పరిధిలోను మండల పరిధిలోను ప్రజలకు ఏమైనా సమస్యలు ఉంటే ఆ సమస్యలను లిఖితపూర్వకంగా తమకు తెలియజేయాలని వాటిని వీలైనంత త్వరగా పరిష్కరిస్తామని తెలిపారు.తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి రాష్ట్ర మంత్రి నారా లోకేష్ శనివారం రాంబిల్లి మండలంలో బ్లూజెట్ పరిశ్రమ శంకుస్థాపన కార్యక్రమానికి విచ్చేయుచున్నారని నారా లోకేష్ పర్యటన తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులందరూ విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గొర్లె శివన్నారాయణ మూర్తి, మండల అధ్యక్షులు ఇత్తంశెట్టి సన్యాసినాయుడు, జిల్లా అధికార ప్రతినిధి దాడి రమేష్, మండల ప్రధాన కార్యదర్శి గెంజి శ్రీనివాసరావు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గొర్లె బాబురావు, కౌన్సిలర్ మజ్జి రామకృష్ణ, క్లస్టర్ ఇంచార్జ్ కరణం రవికుమార్, గుప్త పాల్గొన్నారు.

## ఈవీఎం గోడౌన్ వద్ద సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి

**- జిల్లా రెవెన్యూ అధికారి వై సత్యనారాయణ రావు**

**అనకాపల్లి, ఫిబ్రవరి 27 (ప్రభాతవార్త):**



ఈవీఎం గోడౌన్ వద్ద సిబ్బంది అనుక్షణం అప్రమత్తంగా ఉండాలని జిల్లా రెవెన్యూ అధికారి వై సత్యనారాయణ రావు సిబ్బందిని ఆదేశించారు. జిల్లా ఎస్పీ కార్యాలయం వద్ద ఉన్న ఈవీఎం గోడౌన్ ను తనిఖీల్లో భాగంగా శుక్రవారం ఉదయం వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి జిల్లా రెవెన్యూ అధికారి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన అక్కడ పరిస్థితులను గమనించారు. సీసీ కెమెరాల పనితీరును, ప్రధాన ద్వారానికి ఉన్న సీళ్లను పరిశీలించారు. తాళాలు తీయించి గోడౌన్ లోపల భాగంలో కూడా పర్యటించారు. అక్కడి పరిస్థితులను క్షుణ్ణంగా పరిశీలించారు. భద్రతా ప్రమాణాలపై అధికారులకు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. తనిఖీ క్రమంలో లాగ్ బుక్ లో సంతకం చేశారు. భద్రతా ప్రమాణాలు, లాగ్ బుక్ నిర్వహణ ఇతర అంశాలపై నేతలతో మాట్లాడారు. భద్రపరిచిన ఈవీఎంల స్థితిగతులను జిల్లా రెవెన్యూ అధికారికి ఎన్నికల విభాగం అధికారులు వివరించారు.వివిధ రాజకీయ పార్టీల నేతలతో సమీనెలవారీ సమావేశాలలో భాగంగా రాజకీయ పార్టీల ప్రతినిధులతో శుక్రవారం ఉదయం డిఆర్ఓ చాంబరులో ఎన్నికల జాబితా నవీకరణ ప్రక్రియపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలన్నీ ప్రతి పోలింగు బూత్ నకు బూత్ లెవల్ ఏజెంటును నియమించి, ఏజెంటు వివరాలను అందించాలని కోరారు. ఓటర్ల చేర్పులు, తొలగింపులు, సవరణలు విషయంలో బూత్ లెవల్ అధికారులతో సమన్వయంతో పనిచేయాలని, ఎటువంటి పొరపాట్లకు తావులేని శుద్దమైన ఓటర్లజాబితా తయారీలో సహకరించాలని కోరారు.కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు,స్థానిక రెవెన్యూ,ఎలక్షన్‌సెల్ అధికారులు పాల్గొన్నారు.

## సిబ్బంది సంక్షేమమే మా ధ్యేయం

**- నేరుగా జిల్లా అదనపు ఎస్పీతో మాట్లాడిన సిబ్బంది**

**అనకాపల్లి, ఫిబ్రవరి 27 (ప్రభాత వార్త)**



జిల్లా పోలీసు శాఖలో పనిచేస్తున్న సిబ్బంది సంక్షేమానికి పెద్దపీట వేస్తూ, జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఆదేశాల మేరకు అమలులోకి వచ్చిన ఫోన్‌ఇన్ కార్యక్రమం జిల్లా పోలీసు కార్యాలయంలో అదనపు ఎస్పీ ఎల్.మోహన రావు స్వయంగా ఫోన్ లైన్ ద్వారా సిబ్బంది సమస్యలను ఆలకించి, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టారు. నాయకత్వానికి , క్షేత్రస్థాయి సిబ్బందికి మధ్య ఉన్న దూరాన్ని తగ్గించి, సిబ్బంది తమ వ్యక్తిగత లేదా వృత్తిపరమైన ఇబ్బందులను ఎటువంటి సంకోచం లేకుండా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువచ్చేలా ఈ ఎస్పీ సంపర్క్ వేదికను రూపొందించారు. జిల్లావ్యాప్తంగా వివిధ విభాగాల్లో పనిచేస్తున్న 10 మంది సిబ్బంది ఫోన్ నంబర్ 93469 12011 ద్వారా అదనపు ఎస్పీ తో మాట్లాడారు. సిబ్బంది ప్రధానంగా సర్వీస్ పరమైన పోస్టింగ్స్, బదిలీలు, సెలవులు కుటుంబ ఆరోగ్య సమస్యలను వివరించారు. ప్రతి సమస్యను లోతుగా విశ్లేషించిన అదనపు ఎస్పీ వాటిని నిర్దేశిత గడువులోగా పరిష్కరించాలని సంబంధిత శాఖాధికారులను ఆదేశించారు. కానిస్టేబుల్ నుండి హోమ్ గార్డు వరకు ప్రతి ఒక్కరి సమస్యను పరిష్కరించడమే మా ప్రాధాన్యత. దూర ప్రాంతాల నుండి కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా, సిబ్బంది తమ సమస్యలను నేరుగా నాతో పంచుకోవచ్చు. ప్రతి సమస్యను గోప్యంగా ఉంచుతూ త్వరితగతిన పరిష్కారం చూపుతామన్నారు. ఈ కార్యక్రమంలో ఏ.వో సి.హెచ్.తిలక్ బాబు, ఎస్సై ప్రసాద్, ఆఫీస్ సూపరింటెండెంట్ గిరి, బీమాబాయి, ప్రేయర్ సన్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## భక్తులకు మజ్జిగ పంపిణీ

**(నక్కపల్లి, ప్రభాతవార్త)**



ఉపమాక వెంకటేశ్వర స్వామి వార్షిక కళ్యాణోత్సవంలో భాగంగా దర్శనానికి వచ్చిన భక్తుల కోసం పట్నంలోని బండారు పేటకు చెందిన యువకులు స్థానిక నూకలమ్మ గుడి వద్ద మజ్జిగ పంపిణీ కార్యక్రమం చేపట్టారు. వచ్చిన భక్తులు దాహార్తిని తీర్చేందుకు మజ్జిగ పంపిణీ చేపట్టామని యువకులు తెలిపారు

## అఖండ భజన కార్యక్రమంలో నక్కపల్లి మహిళా బృందం.!

**(నక్కపల్లి ,ప్రభాతవార్త)**



తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో తిరుమల కొండపై జరుగుతున్న అఖండ భజన కార్యక్రమంలో శ్రీ వెంకట అన్నమయ్య భజన మండలి సారథ్యంలో నక్కపల్లి మహిళలు పాల్గొన్నారు. 26వ తేదీన అఖండ భజన కార్యక్రమంలో పాల్గొని ఉదయం ఒక గంట సాయంత్రం ఒక గంట భజనలు పాల్గొన్నట్లు మహిళలు తెలిపారు. ఈ అఖండ భజన కార్యక్రమానికి 15 సంవత్సరాల క్రితం దరఖాస్తు పెట్టుకుంటే స్వామివారి కృప వలన ఈనాటికీ అవకాశం దొరికిందని, దానివలన పెరుమాళ్ దర్శనం జరగడానికి అవకాశం దక్కిందని నక్కపల్లికి చెందిన మహిళా భజన బృందం సంతోషం వ్యక్తం చేశారు.